అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 15-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 227 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 26 పేజీలు వెల : 6.50

తెలంగాణ ప్రభుత్వము
మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయం, మేడ్చల్-మాల్కాజ్‌గిరి జిల్లా
ప్రకటన క్రింది టెండర్ షెడ్యూల్ పిలుపు

ఎన్ఐటి నెం. యంసియం/ఇ1/6వ ఎన్ఐటి / 2024-25, తేది: 14.08.2024
వివరాలు: తీసుకోబడిన నిర్దిష్టంగా నిర్వహించాల్సిన పనులు, అనగా., మేడ్చల్ మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైన్ పనులు **అంచనా మొత్తం (రూ.లక్షలలో)** రూ.67.40లక్షలు ప్రారంభ తేది/ముగింపు తేది మరియు బిడ్స్ స్వీకరణ కొరకు సమయం డౌన్‌లోడ్ ప్రారంభ తేది: 17/08/2024, మధ్యాహ్నం 02.30గం. చివరి తేది మరియు బిడ్స్ స్వీకరించుటకు సమయం/ధరలు : 28/08/2024,మధ్యాహ్నం 02.30గం. పేరు & చిరునామా/ ఆఫీసు ఫోన్ నెం. బి విజయలక్ష్మి, డిప్యూటీ ఈఈ ఫోన్ నెం.6301912039 తదుపరి వివరాల కొరకు చూడవలసిన ఈ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్లాట్‌ఫాం, అనగా., https://tender.telangana.gov.in లేదా మేడ్చల్ మున్సిపాలిటీ కార్యాలయం సంప్రదించగలరు.

DIPR. R.O.No.2849-PP/CL/ADVT/1/2024-25, Dt. 14-08-2024 — సం/- కమీషనర్, మేడ్చల్ మున్సిపాలిటీ.

పల్లెలు, పట్టణాల్లో పడకేసిన పాలన : కేటీఆర్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇందిరమ్మ పాలనలో రాష్ట్రంలోని పల్లెలు, పట్టణాల్లో పాలన పడకేసిందనీ, పారిశుధ్యం, డ్రెయినేజీ నిర్వహణ అధ్వాన్నంగా తయారై కంపుకొడుతున్నాయని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షులు కె.తారకరామారావు విమర్శించారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. నిధుల్లేక, పెండింగ్ బిల్లులు రాక పంచాయతీలు తీవ్ర సంక్షోభంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాపాలనంటే పంచాయతీలకు పైసలివ్వకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడటమేనా? కేంద్రం నిధులను దారిమళ్లించడమేనా? అని ప్రశ్నించారు. డెంగ్యూ, మలేరియా లాంటి విష జర్వాలు విజృంభించి ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి నెలా పంచాయతీలకు ఠంచన్ గా రూ.275 కోట్లు విడుదల చేశామని గుర్తు చేశారు. కాంగ్రెస్ పాలనలో పెండింగ్ బిల్లులు చెల్లించాలని అడిగిన పాపానికి 1800 మంది మాజీ సర్పంచులపై నిర్బంధాలు, అక్రమ అరెస్టులు మోపారని విమర్శించారు. 15వ ఆర్థిక సంఘం నుంచి అందిన రూ.500 కోట్ల నిధులను గ్రామపంచాయతీలకు ఎప్పుడు ఇస్తారని ప్రభుత్వాన్ని నిలదీశారు. ఉపాధి హామీ చట్టం, హెల్త్ మిషన్ నుంచి వచ్చిన రూ. 2100 కోట్ల కేంద్ర నిధులను ఎందుకు దారి మళ్లించాలో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. మొత్తం 12,769 పంచాయతీల్లో పేరుకుపోయిన విద్యుత్ బకాయిలే రూ.4305 కోట్లుగా ఉన్నాయని తెలిపారు. మున్సిపాలిటీల్లో రూ.1200 కోట్లకుపైగా ఉన్న పెండింగ్ బిల్లులను ఇంకెప్పుడు విడుదల చేస్తారని ప్రశ్నించారు. కనీసం కార్మికులకు వేతనాలు కూడా చెల్లించలేని దుస్థితి రాష్ట్రంలో ఉందని విమర్శించారు. ఆగష్టు 15 లోపు బకాయిలు చెల్లించకపోతే ఆందోళన చేస్తామంటున్న మున్సిపల్ కాంట్రాక్టర్ల కష్టాలను తీర్చే తీరిక ఈ ప్రభుత్వానికి లేదా? అని ప్రశ్నించారు.

FOURTH GENERATION INFORMATION SYSTEMS LIMITED

CIN : L72200TG1998PLC029999
Flat no: 301, SAAI PRIYA apart, H.No:6-3-663/7/6/301, Jaffer Ali Bagh, Somajiguda, Hyderabad - 82.

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికానికి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2.80	2.53	---	8.83
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్నుకు ముందు)	(7.08)	(4.54)	(3.47)	(13.69)
3	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ వాటాకు రూ.10/- చొప్పున)	355	355	355	355
4	రిజర్వులు (గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	---	---	---	(379.63)
5	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) బేసిక్ & డైల్యూటెడ్	(0.20)	(0.13)	(0.10)	(0.39)

గమనిక : సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజ్‌తో దాఖలుచేయబడిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పైన పేర్కొన్నవి సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు దీని సారాంశం ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 ఆగష్టు, 2024న నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. త్రైమాసికం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.fgisindia.com నందు అందుబాటులో ఉన్నాయి.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ఆదేశానుసారం
For Fourth Generation Information Systems Limited
సం/-
జి.ఎస్. సోమశేఖర రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 02441810

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-08-2024

VIRGO GLOBAL LIMITED

CIN:L74910TG1999PLC031187
Registered Office: 3-45-117,Plot No:A-23 Vikrampuri Colony,Kakaguda Hyderabad, TG 500009 IN
Email: csvirgo@yahoo.co.in, Website: virgoglobal.in, Phone: 04023814181

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (లక్షల్లో)

	వివరాలు	ముగిసిన గత సంవత్సరం 30.06.2024 ఆడిట్‌చేయనివి	గత సంవత్సరంలో ముగిసిన సంబంధిత త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	446.57	961.49	8,494.84
2	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	-23.15	6.41	31.73
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	-23.15	6.41	31.73
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	-23.15	4.81	23.76
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత)	-23.15	4.81	23.76
6	ఈక్విటీ వాటా మూలధనం	420.17	420.17	420.17
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-339.56		
8	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొప్పున) ఎ) బేసిక్:	-0.22	0.05	0.23
	బి) డైల్యూటెడ్:	-0.22	0.05	0.23

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అదర్‌డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేసిన త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజిల వెబ్‌సైట్ల వద్ద అందుబాటులో ఉంటాయి.

For Virgo Global Limited
సం/-
ఉమాశంకర్ మైలపూర్ ప్రకాష్ రావు
పూర్తికాలపు డైరెక్టర్ & సిఎఫ్ఓ

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2024

రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం

- పొలిట్‌బ్యూరో సభ్యులు నర్సింహ

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రంలో టీడీపీకి పూర్వవైభవం తెచ్చేందుకు తమ పార్టీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని ఆ పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహ తెలిపారు. ఇందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపడుతున్నామని తెలిపారు. టీడీపీ శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కట్ట వెంకటేష్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం జరిగింది. దీనికి రాష్ట్ర, జాతీయ నాయకులతో పాటు నర్సింహ హాజరై మాట్లాడారు. నాయకులు ఇంటింటికీ వెళ్లి పెద్దసంఖ్యలో సభ్యత్వ నమోదు చేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సామ భూపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జగదీష్‌రెడ్డి, వివిధ డివిజన్ల అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు చిట్టిబాబు, స్వప్నచౌదరి, సరస్వతి, మోహన్‌రావు, నారాయణ, సాంబశివరావు, గౌతం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

విషజ్వరాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- సీపీఐ(ఎం) మాజీ ఎమ్మెల్యే జూలకంటి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో విషజ్వరాల నివారణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులు వర్షాలు కురుస్తున్నాయని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని జిల్లాల్లో డెంగీ, మలేరియా వంటి విషజ్వరాలు విజృంభిస్తున్నాయని వివరించారు. ప్రభుత్వ ప్రయివేటు ఆస్పత్రుల్లో రోగులు కిక్కిరిసిపోతున్నాయని పేర్కొన్నారు. చిన్న పిల్లల నుంచి వృద్ధుల వరకు అక్కడక్కడా మరణాలు కూడా సంభవిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.

SALGUTI INDUSTRIES LIMITED

1-2-288/6/4, Domalguda, Banjara Hills, Hyderabad - 500 029
CIN: L25209TG1984PLC005048
30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు (రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	1,793.73	2,430.07	8,693.56
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	0.52	(31.59)	(41.66)
3	పన్నుకుముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.52	(31.59)	(41.66)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	13.53	(18.85)	(11.59)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	13.53	(18.85)	(11.59)
6	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/-చొప్పున)	753.67	753.67	753.67
7	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.10/- చొప్పున) (ఎ) బేసిక్:	0.18	(0.25)	(0.15)
	(బి) డైల్యూటెడ్:	0.18	(0.25)	(0.15)

గమనికలు :
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 13 ఆగష్టు, 2024న నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలపై పరిమిత సమీక్ష రిపోర్టును చట్టబద్ధమైన ఆడిటర్లు సమర్పించారు.
2) కంపెనీ సింగిల్ సెగ్మెంట్ అనగా వొవెన్ సాక్స్ తయారీని మాత్రమే ఆపరేట్ చేస్తున్నది.
3) కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద ఇతర గుర్తించిన అకౌంటింగ్ విధానాలు మరియు వర్తించు పాలసీలకు క్రింద నిర్దేశించిన కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్)కు అనుగుణంగా ఈ నివేదిక సిద్ధం చేయబడినది.
4) ప్రస్తుత సంవత్సరపు వర్గీకరణను పోల్చుటకు అవసరమైనచోట గత సంవత్సరపు అంకెలు రీగ్రూప్/ రీ-అరెంజ్ చేయబడినవి/ రీ-క్లాసిఫైడ్ చేయబడినవి.

For Salguti Industries Limited
సం/- రజితారెడ్డి సాల్గుటి
పూర్తికాలిక డైరెక్టర్
Din : 0051603

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2024

VIJAYA DIAGNOSTIC CENTRE LIMITED

CIN: L85195TG2002PLC039075
Regd. Off.: 6-3-883/F, FPA Building, Near Topaz Building, Punjagutta, Hyderabad-500082, Telangana, India. Phone: +91- 40 – 23420411/12
Website: www.vijayadiagnostic.com, Email id: ir@vijayadiagnostic.in

వాటాదారులకు 22వ వార్షిక సర్వసభ్య సమావేశం, రికార్డు తేది మరియు ఇ-ఓటింగ్ సమాచార ప్రకటన

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఏజిఎం నోటీసులో పేర్కొన్నట్లుగా వ్యాపార నిర్వహణకు సంబంధించి **విజయా డయాగ్నొస్టిక్ సెంటర్ లిమిటెడ్ ('ద కంపెనీ') యొక్క సభ్యుల 22వ వార్షిక సర్వసభ్య సమావేశం (ఏజిఎం) శుక్రవారం, 06,సెప్టెంబర్,2024 తేదీన ఉ.గం.11-00కు (ఐఎస్‌టి)** కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ (ఎంసిఏ) మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (సెబీ)చే జారీచేసిన విషయాలపై అన్ని వర్తించు సర్క్యులర్లతో చదవగల సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 మరియు చదవగల కంపెనీల చట్టం, 2013 యొక్క వర్తించు నియమాలు మరియు దానిలోపేర్కొన్న రూల్స్ అనుసరించి వీడియో కాన్ఫరెన్సింగ్ (వీసి)/ ఇతర ఆడియో విజువల్ మీన్స్ (ఓఏవిఎం) ద్వారా సదరు యాక్ట్‌లోని సెక్షన్ 103కు అనుగుణంగా ఏజిఎం నిర్వహించబడును.

సంబంధిత సర్క్యులర్స్‌ను అనుసరించి, ఏజిఎం నోటీసు మరియు బోర్డు యొక్క రిపోర్టు, ఆడిటర్ల రిపోర్టుతోసహా ఆర్థిక సంవత్సరం 2023-24 కొరకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక నివేదికలు మరియు ఇక్కడ జతచేయుటకు అవసరమైన ఇతర పత్రాలు (అనగా వార్షిక రిపోర్టు 2023-24)ను రిజిస్ట్రార్ & ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ (ఆర్టీఏ) ఆఫ్ కంపెనీ లేదా డిపాజిటరీలతో నమోదుచేసిన ఇమెయిల్ ఐడిలగల సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా 14,ఆగష్టు, 2024న పంపబడినది. పై పేర్కొన్న పత్రాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: https://www.vijayadiagnostic.com/investors/annual reportsపై, మరియు కంపెనీ యొక్క ఆర్టీఏ అయినటువంటి కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్ (కెఫిన్‌లిమిటెడ్) వెబ్‌సైట్ అనగా: https://evoting.kfintech.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా బీఎస్ఇ లిమిటెడ్: www. bseindia.com పై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ www.nseindia.comవద్ద అందుబాటులో ఉంటాయి.

ఏజిఎం సమయంలో రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఇ-ఓటింగ్ సూచనలు.

ఎలక్ట్రానిక్ విధానం ('ఇ-ఓటింగ్') ద్వారా ఏజిఎంలో ఆమోదించబడు ప్రతిపాదిత తీర్మానాలపై వారి ఓటును ఉపయోగించుటకు వసతిని కంపెనీ దీని సభ్యులకు కల్పిస్తున్నది. దిగువ పేర్కొన్న తేదీలపై (రిమోట్ ఇ-ఓటింగ్)పై కెఫిన్‌టెక్ యొక్క ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్ ఉపయోగించుటచే రిమోట్లీ వారిఓటును సభ్యులు వేయవచ్చును. తదుపరిగా, ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టం ద్వారా ఓటింగ్ వసతి ఏజిఎం (ఇన్‌స్టా పోల్) వద్ద కూడా లభించును మరియు రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారిఓటును వేయని ఏజిఎంకు హాజరు అవుతున్న సభ్యులు ఇన్‌స్టా పోల్ ద్వారా ఏజిఎంలో అందుబాటులోఉండును. ఇ-ఓటింగ్ వసతిని కల్పించుటకు ఏజెన్సీగా కెఫిన్‌టెక్ సేవలను కంపెనీ నియమించింది.

ఇఓటింగ్‌కు సంబంధించిన యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్ వివరాలతోకలిపి సమాచారం మరియు సూచనలను ఇ-మెయిల్ ద్వారా సభ్యులకు పంపబడును. అవే లాగిన్ క్రెడెన్షియల్‌ను వీసీ/ఓఏవిఎం ద్వారా ఏజిఎంకు హాజరు కావడానికి ఉపయోగించవచ్చు.

డిమేటీరియలైజ్డ్ విధానం, భౌతిక విధానంలో వాటాలను కలిగియున్న సభ్యులచే ఇన్‌స్టా పోల్‌చే రిమోట్ ఇ-ఓటింగ్ మరియు ఓటింగ్ విధానం మరియు ఇమెయిల్ అడ్రస్‌లను నమోదుచేయని సభ్యులకు ఏజిఎం నోటీసులో ఇవ్వబడినవి మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్:https://www.vijayadiagnostic.com/investors/annual reportsపై, మరియు కెఫిన్‌టెక్ టెక్నాలజీస్ లిమిటెడ్ (కెఫిన్‌టెక్) యొక్క వెబ్‌సైట్ అనగా: https://evoting.kfintech.com పై మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్ అనగా బీఎస్ఇ లిమిటెడ్:www.bseindia.comపై మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్.www.nseindia.comవద్ద అందుబాటులో ఉన్నాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ వసతి దిగువ కాలవ్యవధి సమయంలో అందుబాటులో ఉండును.

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభం	మంగళవారం, 03, సెప్టెంబర్, 2024న ఉ.9.00గం.లకు
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు	గురువారం, 05, సెప్టెంబర్, 2024న సా.5.00గం.లకు

సదరు తేది మరియు సమయం తరువాత రిమోట్ ఇ-ఓటింగ్‌కు అనుమతి ఉండదు మరియు పై పేర్కొన్న కాలవ్యవధి ముగిసిన తరువాత ఎన్ఎస్‌డిఎల్‌చే రిమోట్ ఇ-ఓటింగ్ మోడ్యూల్ డిసేబుల్ చేయబడును.

కటాఫ్ తేది అనగా శుక్రవారం, 30ఆగష్టు,2024 నాటికి డిపాజిటరీలచే నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్ ఓనర్స్ రిజిస్టర్‌లో పేరు రికార్డుకాబడిన వ్యక్తి మాత్రమే ఇన్‌స్టా పోల్‌ద్వారా ఓటింగ్ మరియు ఏజిఎంలో పాల్గొనుటకు రిమోట్ ఇ-ఓటింగ్ వసతి అందుబాటులో ఉండును.

ఇమెయిల్ అడ్రస్‌ల రిజిస్టరింగ్/ అప్‌డేటింగ్ విధానం దిగువ ఇవ్వబడినది:

ఎ) భౌతిక రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు మరియు కంపెనీతో వారి మెయిల్ అడ్రస్‌లను నమోదు/అప్‌డేట్ చేయని సభ్యులను einward.ris@kfintech.com వద్ద ఫోలియో నెంబరు మరియు పాన్‌కార్డు సెల్ఫ్ అటెస్టెడ్ కాపీని జతచేసిన వివరాలతో కంపెనీ యొక్క ఆర్టీఏకు వ్రాతపూర్వకంగా వాటిని రిజిస్టర్ /అప్‌డేట్ చేసుకోవాలి.

బి) డిమేటీరియలైజ్డ్ రూపంలో వాటాలను కలిగియున్న సభ్యులు మరియు వారి డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో వారి మెయిల్ అడ్రస్‌లను నమోదు/అప్‌డేట్ చేయని సభ్యులను వారి డిమాట్ ఖాతాలను నిర్వహిస్తున్న డిపిలతో వారి ఇమెయిల్ అడ్రస్‌లను అప్‌డేట్/ రిజిస్టర్ చేసుకోవాలి.

సి) తగిన వెరిఫికేషన్ తరువాత, మీ రిజిస్టర్డు ఇమెయిల్ అడ్రస్‌కు మీ ఇఓటింగ్ లాగిన్ క్రెడెన్షియల్స్‌ను కెఫిన్‌టెక్ ఫార్వార్డ్ చేస్తుంది.

ఏజిఎం నోటీసు డిస్పాచ్ తరువాత కంపెనీ యొక్క సభ్యుడిగా మారినా మరియు కటాఫ్ తేది నాటికి వాటాలను కలిగియున్న ఎవరైనా వ్యక్తి, ఏజిఎం నోటీసులో కల్పించిన విధానంలో యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును, అది కంపెనీ వెబ్‌సైట్ మరియు కెఫిన్‌టెక్ యొక్క వెబ్‌సైట్‌లో లభించును.

ఏజిఎం నోటీసులోని కంపెనీచే నిర్దేశించిన విధానంలో ఇ-ఓటింగ్ సూచలను ఉపయోగించుటచే వారి ఓట్లను సదరు సభ్యులు ఉపయోగించవచ్చును.

రిమోట్ ఇ-ఓటింగ్‌చే వారి ఓట్లను వినియోగించిన సభ్యులు ఏజిఎం కూడాను హాజరు కావచ్చును కానీ ఏజిఎంలో మళ్లీ వారి ఓటును వినియోగించుటకు అనుమతి ఉండదు.

రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించిన విధానం ఏజిఎం నోటీసులో అందుబాటులో ఉంటుంది. ఒకవేళ ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏమైనా సందేహాలున్నట్లయితే దయచేసి "హెల్ప్" మరియు "ఎఫ్ఏక్యూ"ను https://evoting.kfintech.com వద్ద సందర్శించి పొందవచ్చును లేదా einward.ris@kfintech.comవద్ద రాయాల్సి ఉంటుంది. రిమోట్ ఇ-ఓటింగ్‌కు సంబంధించి ఏమైనా ఫిర్యాదులు ఉన్నట్లయితే దయచేసి శ్రీ వి.రఘునాథ్ గారిని, డిప్యూటీ మేనేజర్, కెఫిన్‌టెక్నాలజీస్ లిమిటెడ్, సెలీనియం టవర్-బి, ప్లాట్ నెంబర్లు 31& 32, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, నానక్‌రామ్‌గూడ, శేరిలింగంపల్లి మండలం, హైదరాబాద్-500032, ఇండియా. టోల్ ఫ్రీ నెంబర్: 1800-4250-999, ఇ-మెయిల్: raghu.veedha@kfintech.com

ఇందుమూలంగా సెబీ(లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 రెగ్యులేషన్ 42("లిస్టింగ్ రెగ్యులేషన్స్") **శుక్రవారం, ఆగష్టు,30, 2024** రికార్డు తేదీ ప్రకారం 31, మార్చి,2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరం కొరకు డివిడెండ్ లెక్కించేందుకు ఏజిఎం ఉద్దేశం కోసం పేర్కొనబడింది. ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఒకవేళ డివిడెండ్ బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ప్రతిపాదించబడినట్లయితే దీని యొక్క డివిడెండ్ 30 రోజుల కాలపరిమితిలో నిర్ధారించబడుతుంది.

For Vijaya Diagnostic Centre Limited
సం/-
హన్స్‌రాజ్ సింగ్
కంపెనీ సెక్రటరీ & కాంప్లియన్స్ ఆఫీసర్
M. No. F11438

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.08.2024

BAMBINO AGRO INDUSTRIES LIMITED

CIN: L15440TG1983PLC004363
No.4E, Surya Towers, S.P. Road, Secunderabad - 500 003, Telephone No. 040-44363332,
Email id cs@bambinoagro.com, Website: www.bambinoagro.com

EXTRACT OF STATEMENT OF STANDALONE UN AUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30th JUNE 2024 (Rs. in lakhs)

Sl. No	Particulars	Quarter Ended 30-06-2024 Unaudited	Quarter Ended 30-06-2023 Unaudited	Year Ended 31-03-2024 Audited
1	Total Income	8146.30	7680.31	33261.20
2	Net Profit / (Loss) for the period (before Tax Exceptional and /or Extraordinary items)	472.69	440.29	1459.10
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and /or Extraordinary items)	472.69	440.29	1459.10
4	Net Profit/(Loss) for the period after tax (after Exceptional and /or Extraordinary items)	341.20	317.80	1092.92
5	Total Comprehensive Income for the period (Comprising Profit/(Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)	341.20	317.80	1092.92
6	Equity Share Capital	800.88	800.88	800.88
7	Earnings Per Share (of Rs.10/- each) (not annualised): 1. Basic	4.26	3.97	13.65
	2. Diluted	4.26	3.97	13.65

Notes:
1. The above is an extract of the detailed format of Un Audited Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the Securities and Exchange Board of India(Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015.
2. The full format of the Un Audited financial Results is available on the websites i.e. www.bseindia.com & www.bambinoagro.com.

For and on behalf of the Board of Directors of
BAMBINO AGRO INDUSTRIES LIMITED
Sd/-
SHIRISHA RAGHUVEER MYADAM
CHAIRPERSON AND MANAGING DIRECTOR
DIN: 07906214

Place: Secunderabad
Date : 14-08-2024

దేశం కోసం త్యాగం చేసిన చరిత్ర బీజేపీకుందా?

- అమరజ్యోతి యాత్ర స్వాగత కార్యక్రమంలో జగ్గారెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొనడంగానీ, దేశం కోసం త్యాగం చేసిన చరిత్రగానీ బీజేపీకుందా? అని టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి ప్రశ్నించారు. రాజీవ్‌గాంధీ దేశ ప్రజల కోసం బలిదానమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడులోని పెరంబుదూర్ నుంచి వచ్చిన 'రాజీవ్‌గాంధీ అమరజ్యోతి యాత్ర'కు బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రధాని మోడీ ఉపయోగిస్తున్న టెక్నాలజీ కూడా రాజీవ్‌గాంధీ దూరదృష్టితో తీసుకొచ్చారని గుర్తు చేశారు. రాజీవ్ గాంధీ గురించి దేశ ప్రజలకు తెలిసేలా దొర్రై ఆధ్యర్యంలో పెరంబుదూర్ నుంచి ఢిల్లీ వరకు అమరజ్యోతి యాత్ర నిర్వహిస్తున్నారని తెలిపారు. మాజీ ఎంపీ వి. హనుమంతరావు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ఇండియాను ప్రపంచ దేశాల్లో ఒకటిగా నిలబెట్టాలనుకున్నారని గుర్తు చేశారు.

18 ఏండ్లు నిండిన వారికి ఆయన ఓటు హక్కును కల్పించారని తెలిపారు. రాజీవ్‌గాంధీ అడుగు జాడల్లో నడుస్తూ రాహుల్‌గాంధీ కులగణనకు తీసుకురావాలనే ఆలోచన చేస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ ఓబీసీ అని చెబుతారనీ, కానీ వెనకబడిన వర్గాలకు ఆయన ఎప్పుడూ ఏమీ చేయలేదని విమర్శించారు. రాజీవ్ అమర జ్యోతి అర్గనై జర్ దొర్రై మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కేసీఆర్ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. ఇప్పుడు సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రం ముందుకు సాగుతుందని చెప్పారు.

MTAR TECHNOLOGIES LIMITED

✓ Total Income of Rs. 128.8 Cr in Q1 FY 2024-25

Extract of Un-Audited Financials Results for the Quarter Ended 30th June 2024 (Amount in INR in Crores)

S. No	PARTICULARS	Standalone: Quarter ended 30 Jun, 2024 Un-Audited	Standalone: Quarter ended 30 Jun, 2023 Un-Audited	Standalone: Year ended 31 Mar, 2024 Audited	Consolidated: Quarter ended 30 Jun, 2024 Un-Audited	Consolidated: Quarter ended 30 Jun, 2023 Un-Audited	Consolidated: Year ended 31 Mar, 2024 Audited
1.	Total Income from Operations	128.23	156.37	586.40	128.79	156.66	586.56
2.	Net Profit/ (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	6.33	26.66	73.22	6.21	27.28	73.04
3.	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	6.33	26.66	73.22	6.21	27.28	73.04
4.	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	4.54	19.81	56.27	4.43	20.34	56.11
5.	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	4.54	19.81	56.35	4.43	20.34	56.20
6.	Equity Share Capital	30.76	30.76	30.76	30.76	30.76	30.76
7.	Earnings Per Share (of Rs. 10/- each) (for continuing and discontinued operations) - 1. Basic:	1.48	6.44	18.29	1.44	6.61	18.24
	2. Diluted:	1.48	6.44	18.29	1.44	6.61	18.24

Note:
The above is an extract of the detailed format of Quarterly/Annual Financial Results filed with the Stock Exchanges under Regulation 33 of the SEBI (Listing and Other Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly/Annual Financial Results are available on the websites of the Stock Exchange(s) www.nseindia.com and www.bseindia.com and on company website www.mtar.in.

For and on Behalf of Board
Sd/-
Parvat Srinivas Reddy
Managing Director
DIN: 00359139

Place : Hyderabad
Date : 13 August 2024

Registered and Corporate Office: 18, Technocrats Industrial Estate, Balanagar, Hyderabad 500 037, Telangana, India; Tel: +91 40 4455 3333; E-mail: naina.singh@mtar.in; Website: www.mtar.in;
Corporate Identity Number: L72200TG1999PLC032836

Krishna Bhima Samruddhi Local Area Bank Ltd

Regd. Office:1-98/8 to 11/FC/501 & 502, 5th Floor, Fortune Chambers, Silicon Valley, Madhapur, Hyderabad -500 081, Telangana, Ph.: 040-4192 3047
Email: info@kbsbankindia.com www.kbsbankindia.com.

NOTICE TO ALL TO DORMANT / INOPERATIVE ACCOUNT HOLDERS

In order to comply with the Reserve Bank of India (RBI) guidelines on Know Your Customer (KYC) /updation of KYC, the customers of the Bank through this Public Notice are requested to submit latest KYC documents and PAN/Form 60 to the concerned KBS Bank Branch immediately, in case they have not submitted the same in the last one year.

Customers are requested to provide the following KYC documents which are "Official Valid Documents" (OVDs) to the Branch where the account is maintained.

1. Proof of Identity (Photo ID) and Mobile number
2. Proof of latest residential address along with recent passport size 'photograph' of the account holder. (Aadhaar/PAN /Passport/Voter ID/Driving licence /NREGA Card, Letter issued by NPR etc.)

Submission of the above KYC documents is essential in order to keep their accounts in 'active' status for rendering seamless services.

Please note that, as per RBI guidelines, non submission of the above documents on or before **14.11.2024** will result in "Partial Freezing" and termed as 'non-compliant' accounts for withdrawals if the necessary documents are not submitted at the Branch.

Date : 15.08.2024
Hyderabad

Sd/-
CHIEF GENERAL MANAGER

SSPDL LIMITED

SSPDL Limited — Building the big picture
(CIN: L70100TG1994PLC018540)
Regd. Office : 3rd Floor, Serene Towers, 8-2-623/A, Road No. 10, Banjara Hills, Hyderabad, Telangana - 500 034.
Telephone No. 040 - 6663 7560, E-mail: investors@sspdl.com, website: www.sspdl.com.

STATEMENT OF UNAUDITED FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED JUNE 30, 2024

Particulars	Standalone: For the Quarter Ended 30-06-2024 Unaudited	Standalone: For the Quarter Ended 31-03-2024 Unaudited	Standalone: For the Quarter Ended 30-06-2023 Unaudited	Standalone: For the Year Ended 31-03-2024 Audited	Consolidated: For the Quarter Ended 30-06-2024 Unaudited	Consolidated: For the Quarter Ended 31-03-2024 Unaudited	Consolidated: For the Quarter Ended 30-06-2023 Unaudited	Consolidated: For the Year Ended 31-03-2024 Audited
Total income from operations (net)	60.07	129.46	991.38	2,658.15	60.07	129.46	991.38	2,658.05
Net Profit / (Loss) for the Period (before Tax, Exceptional items)	(90.63)	(251.46)	(116.73)	(281.16)	(104.15)	(251.56)	(117.27)	(283.75)
Net Profit / (Loss) for the Period before tax (after Exceptional items)	(90.63)	(251.46)	(116.73)	(281.16)	(104.15)	(251.56)	(117.27)	(283.75)
Net Profit / (Loss) for the Period after tax (after Exceptional items)	(90.63)	(251.46)	(116.73)	(281.16)	(104.15)	(251.56)	(117.27)	(283.75)
Total Comprehensive Income for the Period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(90.63)	(251.46)	(116.73)	(281.16)	(104.15)	(251.56)	(117.27)	(283.75)
Equity Share Capital	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93	1,292.93
Other Equity (excluding Revaluation Reserve)	-	-	-	(1,343.44)	-	-	-	(896.05)
Earnings Per Share (after Extraordinary items) (Face Value of ₹10/- each) Basic	(0.70)	(1.94)	(0.90)	(2.17)	(0.81)	(1.95)	(0.91)	(2.19)
Diluted	(0.70)	(1.94)	(0.90)	(2.17)	(0.81)	(1.95)	(0.91)	(2.19)

Note: The above is an extract of the detailed format of Quarterly Standalone and Consolidated Financial Results filed with the Stock Exchange under regulation 33 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015. The full format of the Quarterly Standalone and Consolidated Financial Results are available on BSE Limited website **www.bseindia.com** and company's website **www.sspdl.com**

1. The above financial results were reviewed by the Audit Committee and approved and taken on record by the Board of Directors at their respective meeting held on 14th of August, 2024 and The Financial Results for the quarter ended June 30, 2024 have been reviewed by the Statutory Auditors of the Company.
2. Figures for the prior period / year have been regrouped and / or reclassified wherever considered necessary.

For **SSPDL LIMITED**
Sd/-
PRAKASH CHALLA
CHAIRMAN AND MANAGING DIRECTOR
(DIN 02257638)

Place: Hyderabad
Date : 14.08.2024

pnb Housing Finance Limited

రిజిస్టర్ ఆఫీసు: 9వ అంతస్తు, అంతరిక్ష భవన్, 22, కెజి మార్గ్, న్యూఢిల్లీ-110001.
Phones:- 011-23357171, 23357172, 23705414, Website: www.pnbhousing.com
హైదరాబాద్ బ్రాంచ్ :- పీఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, 4వ అంతస్తు, హోల్ డేవిడ్సన్ షోరూం పైన, రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు)

[illegible]

క్ర. సం.	రుణఖాతా సంఖ్య	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు	డిమాండ్ నోటీసు తేది	మొత్తం బకాయి	స్వాధీనతలోకి తీసుకున్న తేది	తనఖా ఆస్తుల యొక్క వివరణ
1.	HOU/HYDK/0718/559004 & NHL/HYDK/1219/764980 బి.ఓ: హైదరాబాద్	శ్రీ.అనంత రామయ్య శ్రీనివాసుల, తండ్రి : శ్రీనివాసుల హరిప్రసాద్, ఇ.నెం.1212, పిఎన్ఓ. 23 పార్ట్ మరియు పార్ట్, సర్వే నెం.37, పీర్జాదిగూడ, ఉప్పల్, హైదరాబాద్, తెలంగాణ-500013., ఇక్కడ కూడా అందుబాటులో:- 2-1-444/ఎ, ఫ్లాట్ నెం.202, మారుతి కల్యాణ్ అపార్ట్స్, స్ట్రీట్ నెం.4, ఫీవర్ హాస్పిటల్ సిగ్నల్ సమీపంలో, ముషీరాబాద్, హైదరాబాద్, తెలంగాణ-500044., [illegible] ... 103 నుండి 108, 6వ అంతస్తు, కృష్ణ ప్లాజా, ఖైరతాబాద్,హైదరాబాద్, తెలంగాణ-500004 ,ఇక్కడ కూడా అందుబాటులో:- ఫ్లాట్ నెం: 402, శ్రీ లక్ష్మి రెసిడెన్సీ, అనిల్ టాకీస్, బోధన్, నిజామాబాద్, తెలంగాణ, 503185.	13-05-2024	రూ. 5,59,34,318.94 (రూపాయలు ఐదు కోట్ల, యాభై తొమ్మిది లక్షల, ముప్పై నాలుగు వేల, మూడు వందల పద్దెనిమిది మరియు తొంభై నాలుగు పైసలు మాత్రమే), 13-05-2024 వరకు	12-08-2024 (లాంఛనప్రాయ స్వాధీనత)	ఆస్తి యొక్క షెడ్యూల్ :- ఐటెం నెం.1 (HOU/HYDK/0718/559004) :- నెం. 1-21/2 కలిగియున్న ఇల్లు మొత్తం, ప్లాట్ నెంబర్లు. 23 పార్ట్ & 24 పార్ట్ పైన, సర్వే నెం.37లో, విస్తీర్ణం : 180 చ.గజాలు లేదా 150 చ.మీటర్లు, 643.50 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా & 643.50 చ.అ.ల మొదటి అంతస్తు ప్లింత్ ఏరియా కలిగియున్నది, మొత్తం 1287 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్నది,పీర్జాదిగూడ గ్రామం వద్ద ఉన్నది, పీర్జాదిగూడ మున్సిపాలిటీ, మేడిపల్లి మండలం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, టి.ఎస్., మరియు సరిహద్దులు:- ఉత్తరం: 20' వెడల్పు రోడ్, దక్షిణం: ప్లాట్ నెంబర్లు: 17 & 18, తూర్పు: ప్లాట్ నెం. 23 పార్ట్, పడమర:ప్లాట్ నెం.24 పార్ట్., ఐటెం నెం.2 (NHL/HYPK/1219/764980):- నెం.103 కలిగియున్న ఆఫీసు అకామడేషన్ మొత్తం, మున్సిపల్ నెం. 6-3-1090/బి/1/103 కలిగియున్నది, (పిటిఐఎన్ నెం.1100616511), మొదటి అంతస్తుపైన, బ్లాక్ నెం.3లో, 4782 చ.అడుగుల బిల్టప్ ఏరియా కలిగియున్నది(కామన్‌ఏరియా...), మరియు 240 చ.అడుగుల కారు పార్కింగ్ స్థలం, 150 చ.గజాల అవిభాజ్య భూమిలో వాటాతోపాటు, మొత్తం 3960 చ.గజాలు లేదా 3311 చ.మీటర్ల భూమి నుండి, "లేక్ షోర్ టవర్స్"గా తెలిసిన కాంప్లెక్స్‌లో, మున్సిపల్ నెం. 6-3-1090/బి/1 (కొత్తది), 6-3-1090/బి/1 (పాతది) కలిగియున్న ప్రాంగణంలో, సోమాజీగూడ వద్ద ఉన్నది, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు ఆఫీసు అకామడేషన్ నెం.103 సరిహద్దులు:- ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఆఫీసు 102బి, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్, స్టెయిర్‌కేసు మరియు లిఫ్ట్.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 12.08.2024 — అధీకృత అధికారి, (ఎం/ఎస్ పిఎన్‌బి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్)

అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

గురువారం 15-08-2024

సమగ్ర తెలుగు దినపత్రిక



సంపుటి : 10 | సంచిక : 227 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 26 పేజీలు | వెల : 6.50



సంపాదకీయం

పెట్టుబడుల లోగుట్టు...



పన్నెండు రోజుల విదేశీ పర్యటన అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ నేతృత్వంలోని బృందం బుధవారం హైదరాబాద్‌లో అడుగుపెట్టింది. అధికారపార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు,నాయకులు, కార్యకర్తలు, ఉన్నతాధికారులు ఆ టీమ్‌కు ఘనస్వాగతం పలికారు. రాష్ట్రానికి పెట్టుబడులను ఆహ్వానించేందుకు, తద్వారా ఇక్కడి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు ఉద్దేశించిన సీఎం పర్యటన జయప్రదంగా ముగియటం హర్షణీయం. అయితే లోగుట్టు పెరుమాళ్లకెరుక అన్నట్టు పెట్టుబడులను ఆకర్షించేందుకోసమంటూ విదేశాలు పట్టుకు తిరుగుతున్న మన పాలకుల ఆర్భాట ప్రచారాలు, ప్రకటనలు వాస్తవంలో మాత్రం అందుకు భిన్నంగా ఉంటున్నాయి.

ఉమ్మడి రాష్ట్రంలో ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు అయినా, తెలంగాణ ఏర్పడ్డాక కేసీఆర్, రేవంత్‌ల పరిస్థితి అయినా ఇదే. ఇటీవల అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ముగిసిన మరుసటి రోజే సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వం లోని బృందం అమెరికాకు పయనమైంది. ఎనిమిది రోజులపాటు అక్కడ పర్యటించిన ఆయన టీమ్, ఆ తర్వాత దక్షిణ కొరియాకు కూడా వెళ్లింది. మొత్తం మీద ఆ రెండు దేశాల్లో 50కి పైగా భేటీలు, మూడు రౌండ్‌టేబుల్ సమావేశాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ పర్యటనల ద్వారా రూ.31,532 కోట్ల మేర పెట్టుబడులను ఆకర్షించామని ప్రభుత్వం వెల్లడించింది. 19 కంపెనీలతో చేసుకున్న వివిధ ఒప్పందాల ద్వారా రాష్ట్రంలో 30,750 కొత్తఉద్యోగాలు లభించనున్నాయని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) ప్రకటించింది. ఇవిగాక గత జనవరిలో దావోస్‌లో పర్యటించిన సీఎం...రూ.40,232 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయంటూ ప్రకటించారు. ఫిబ్రవరి నుంచి జులై వరకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాల విలువ మరో రూ.9,800 కోట్లంటూ పరిశ్రమల శాఖ లెక్కలేసింది.

ఇందుకు సంబంధించి మనం కొద్దిగా వెనక్కెళ్లి గతంలోకి తొంగిచూస్తే పాలకుల ప్రచారార్భాటాల్లోని డొల్లతనాన్ని అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తొలిసారి సీఎం అయ్యాక 2015లో చైనాలో పది రోజులపాటు పర్యటించారు. సెల్‌కాన్, మకనో, షాంఘై ఎలక్ట్రిక్ కార్పొరేషన్, లియో గ్రూప్ తదితర కంపెనీలతో ఆయన పలు ఒప్పందాలు చేసుకున్నారు. తద్వారా రూ.1,160 కోట్ల మేర పెట్టుబడులు వస్తాయంటూ ఊదర గొట్టారు. కానీ వీటిలో ఒక్క సెల్‌కాన్ సంస్థ తప్ప మరే కంపెనీ తెలంగాణలో పెట్టుబడులు పెట్టకపోవటం గమనార్హం. అది కూడా కేవలం రూ.160 కోట్ల విలువైన యూనిట్ మాత్రమే నెలకొల్పటం కొసమెరుపు. అదే బీఆర్ఎస్ హయాంలో పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రిగా కేటీఆర్... దావోస్‌లో 2022లో నిర్వహించిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం (డబ్ల్యూఈఎఫ్) సదస్సులో పాల్గొని, రూ.4,200 కోట్ల మేర పెట్టుబడులను ఆకర్షించినట్టు ప్రకటించారు. రూ.322 కోట్లతో హైదరాబాద్‌లోని నానక్‌రామ్‌గూడలో తెలంగాణ మొబిలిటీ వ్యాలీని జర్మనీకి చెందిన జడ్.ఎఫ్. అనే కంపెనీ స్థాపించబోతోందని ఆయన అప్పట్లో వెల్లడించారు. ఇలాంటి ఒప్పందాలు, ఉద్యోగాల కల్పనలన్నీ ఆ తర్వాత అనుకున్నంత స్థాయిలో సఫలీకృతం కాలేదన్నది అనుభవంలో తేలిన విషయం.

చంద్రబాబు హయాంలోనూ వివిధ విదేశీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నప్పటికీ అవన్నీ మన నిరుద్యోగ యువతకు పూర్తి స్థాయిలో కొలువులు కల్పించలేకపోయాయి. ఐటీరంగం ద్వారా ఏటా దాదాపు పది వేల ఉద్యోగాలను సృష్టిస్తామంటూ అప్పట్లో ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆచరణలో అది అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. దేశంలోనూ, అన్ని రాష్ట్రాల్లోనూ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేది పాలకుల తారకమంత్రం. పెట్టుబడికి ఆంక్షలులేని స్వేచ్ఛనిచ్చిన తర్వాత, మోడీసర్కార్ చట్టాలన్నింటినీ మార్చిపారేస్తున్న నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగుల బతుకులు బాగుపడేదేముంది?

ఇక్కడో విషయాన్ని మనం గమనించాలి. దేశంలోగానీ, మన రాష్ట్రంలోగానీ ఇప్పటికీ 60 నుంచి 70 శాతం మంది ప్రజలు వ్యవసాయం, దాని అనుబంధ రంగాల మీద ఆధారపడి జీవిస్తున్నారు. అయితే ఆ రంగంలో యాంత్రీకరణ పెరగటంతో ఉపాధి అవకాశాలు నానాటికీ సన్నగిల్లుతున్నాయి. ఫలితంగా ప్రజలు పనుల కోసం ఊళ్లొదిలిపెట్టాల్సిన దుస్థితి. ఈ క్రమంలో ఒక రాష్ట్రంలో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ఈ వలసలు పెరిగిపోతున్నాయి. అంతిమంగా ఇది అనేక సమస్యలకు కారణమవుతోంది. కరోనాలాంటి విపత్కర సమయాల్లో సైతం అనేక రంగాల్లో ఉద్యోగులను గాలికొదిలేస్తే, వారిని ఆదుకున్నది, అక్కున చేర్చుకున్నది వ్యవసాయరంగమే. అందువల్ల ప్రభుత్వాలు పెట్టుబడులను ఆకర్షించటంతోపాటు 'సాగు'ను బహు'బాగు' చేయటం ద్వారా ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

> చంద్రబాబు హయాంలోనూ వివిధ విదేశీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్నప్పటికీ అవన్నీ మన నిరుద్యోగ యువతకు పూర్తి స్థాయిలో కొలువులు కల్పించలేకపోయాయి. ఐటీరంగం ద్వారా ఏటా దాదాపు పది వేల ఉద్యోగాలను సృష్టిస్తామంటూ అప్పట్లో ప్రభుత్వం చెప్పినప్పటికీ ఆచరణలో అది అందని ద్రాక్షగానే మిగిలిపోయింది. దేశంలోనూ, అన్ని రాష్ట్రాల్లోనూ 'ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' అనేది పాలకుల తారకమంత్రం. పెట్టుబడికి ఆంక్షలులేని స్వేచ్ఛనిచ్చిన తర్వాత, మోడీసర్కార్ చట్టాలన్నింటినీ మార్చిపారేస్తున్న నేపథ్యంలో కార్మికులు, ఉద్యోగుల బతుకులు బాగుపడేదేముంది?

జనగణమన..!

అహింస ఎప్పటిలాగే మళ్లీ ఓసారి
చరిత బానిసత్వపు అధిపత్యంపై
గెలిచి డెబ్బై ఎనిమిది వసంతాల
స్వాతంత్ర్య సంబరాలతో ఆదర్శపు
స్ఫూర్తి అంబరాన్ని తాకుతోంది..!


నేటి విశ్వోదయమే
నా త్రివర్ణ పతాకపు
శాంతి వికాసమే ప్రేమతత్వపు
ఎవరెస్ట్ శిఖరమై నవతరపు
వర్తమానానికి భవిష్యత్ తరపు
వందే"మాతరానికి" దిక్సూచైంది.
జగతిని జాగృతం చేస్తూ
"జనగణమన"
సాక్షిగా రవీంద్రుని స్వరం దేశభక్తికి
స్వర్ణమై ప్రకాశిస్తూనే వుంది..!
భిన్నత్వంలో ఏకత్వమై
పరిమళిస్తూనే వుంది..!

మనుషులను ద్వేషపు ఆసనాలతో
రెచ్చగొట్టడం మాని,
మానవత్వపు తేజంతో
స్వేచ్ఛావాయువుల్ని పీల్చాలని
పేదరికపు సంగ్రామంలో
దేశాన్ని గెలిపించాలని
"సత్యమన్న" మహాత్ముడి మాటలు
విశ్వ గమనాన్ని నడిపిస్తున్నాయి..!

విశ్వ గురువుగా మళ్లీ మనకు
పునర్ వైభవం రావాలన్న
వివేకానంద సూక్తులే
సూర్యోదయ కిరణాల్లా
అజ్ఞానపు చీకటిని
తరిమేస్తున్నాయి..!
నేతాజీ జైహింద్ నినాదం కోట్లాది
భారతీయుల నివాసమై
ప్రతిధ్వనిస్తుంది..!
భగత్‌సింగ్ ప్రాణత్యాగం
అశోక చక్రమై
భారతీయతకు ప్రాణం పోస్తుంది..!
అంబేద్కర్ అభ్యుదయం
సమస్త జనవాళికి
చదువు మార్గం చూపెడుతుంది..!
వీరనారి ఝాన్సీ సాహసం
కోహినూర్ వజ్రమై మన జాతినంత
కవనమై కదిలిస్తుంది..
మన గుండె గడపపై జాతీయ
జెండా ఎగురుతున్న ఈ వేళ
లౌకికతత్వపు శోభ ప్రపంచమంతా
ప్రపంచమంతా ప్రభవించాలి
స్వాతంత్ర్యపు స్ఫూర్తి
వేలాది ఉద్యమాలకు ఊపిరి
పోయాలి..!!

- పి.అరుణ్‌కుమార్,
9394749536

(అ)జెండా ఊంచా రహే హమారా!



బివి రాఘవులు



ఎన్‌డిఏ ప్రభుత్వం మూడవ సారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి నరేంద్రమోడీ మొదటి స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగం ఆగస్టు 15న ఎర్రకోట బురుజు నుండి వినబోతున్నాము. ఆయన ప్రసంగం వినడానికి, మూడు రంగుల జెండా ఆవిష్కరణను తిలకించడానికి వేలమందికి ప్రత్యేకంగా ఆహ్వానాలు వెళ్లాయి. అందులో నాలుగువేల ఆహ్వానాలు ప్రత్యేకంగా రైతులకు, మహిళలకు, యువకులకు, పేదలకు వెళ్లాయని, ఈ తరగతులకు ప్రధానమంత్రి ఎంత ప్రాధాన్యతనిస్తున్నారో ఇది వెల్లడిస్తున్నదని అప్పుడే మీడియాలో కథనాలు మొదలయ్యాయి. విడ్డూరం ఏమంటే, బీజేపీ మోడీ పాలన మూలంగా ఏ తరగతులైతే ఎక్కువగా ఇక్కట్ల పాలవుతున్నారో ఆ తరగతులనే స్వాతంత్ర్య దినోత్సవ సంరంభానికి ఆహ్వానించడం.

బీజేపీ సంకీర్ణ ప్రభుత్వం జూన్ 8న ఏర్పడ్డాక గడచిన రెండు నెలల కాలంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, ముఖ్యంగా కేంద్రం 2024-25 సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు సరిగ్గా రైతులకు, మహిళలకు, యువకులకు, పేదలకు నష్టదాయకంగా ఉన్నాయి. ఇప్పుడు వీరందరికీ ఎర్రకోటపై నుండి మోడీగారు ఇచ్చే సందేశం వాతబెట్టి పసరు రాసినట్టుగా ఉంటుంది. రైతుల పరిస్థితి చూస్తే, గత మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను ఉపసంహరించాలని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని 2020లో దేశవ్యాపితంగా వీరోచిత పోరాటాన్ని సాగించారు. నెలల తరబడి ఢిల్లీ రాజధానిని దిగ్బంధనం చేశారు. ఉద్యమానికి తలొగ్గి నల్ల చట్టాలను రద్దు చేసినప్పటికీ, మోసపూరిత ఎత్తుగడలతో కాలయాపన చేసింది తప్ప, మద్దతు ధరకు చట్టబద్ధత ఇవ్వడానికి సిద్ధపడలేదు. ఇప్పుడు కూడా మోడీ ప్రభుత్వానికి అటువంటి ఆలోచన లేదనేది బడ్జెట్ ప్రసంగాలు విదితం చేస్తున్నాయి. పైపెచ్చు మొన్న బడ్జెట్‌లో ఎరువులకు సబ్సిడీ తగ్గించారు. వ్యవసాయ రంగానికి బడ్జెట్టు పెంచలేదు. ఇంకోవైపు వ్యవసాయంలోకి కార్పొరేట్లు ప్రవేశించడానికి వీలుగా అగ్రిస్టాక్ వంటి కొత్త ప్రతిపాదనలు చేశారు. రైతులు, ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి, కౌలు రైతులు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారు. వారి సమస్యలకు పరిష్కారాలు చూపకుండా, భూ వ్యాపారాన్ని వేగిరపర్చడానికి రాష్ట్రాలను ఒత్తిడి చేసేందుకు ప్రోత్సాహక పథకాలను సిద్ధం చేశారు. యువకుల పరిస్థితి మరీ అధ్వాన్నం. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలని మోడీ వాగ్దానం చేసినప్పుడు యువకులు చాలా ఆశపడ్డారు. గత దశాబ్ద కాలంలో బీజేపీ ప్రభుత్వం ఉపాధి కల్పనలో ఘోరంగా విఫలమైంది. నిరుద్యోగం పెరిగింది. ఉపాధిని పెంచే పరిశ్రమలను, ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించడం కాకుండా మేక్ ఇన్ ఇండియా వంటి స్కీములన్నీ విదేశీ కంపెనీలు, ఉపాధి సృష్టించని హైటెక్ పరిశ్రమలు పెట్టుకోవడానికి తోడ్పడుతున్నాయి. తాజా బడ్జెట్‌లో ఉపాధి సృష్టికి ప్రకటించిన స్కీంలు ప్రభుత్వ సొమ్మును ఐదు వందల పెద్ద కంపెనీల బొక్కసం నింపడానికి వినియోగపడతాయి తప్ప, యువకులకు ఉపాధినిచ్చేవి కావు.

పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఆర్థిక సర్వేలో ఆశ్చర్యం గొలిపే అంశాలు ప్రస్తావించబడ్డాయి. మన పెట్టుబడిదారుల లాభాలు ఇబ్బడిముబ్బడిగా పెరిగాయని, కానీ వారు పరిశ్రమలలో పెట్టుబడులు పెట్టడంలేదని, యంత్రాలు, పరికరాలు కొనేదానికన్నా విలాసాలకు ఖర్చు పెడుతున్నారని సర్వే వెల్లడించింది. ఇక ఎక్కడినుండి మన యువతకు ఉపాధి వస్తుంది. దేశంలోని యువతరం ఆటపాటల్లో వారు ఏం సాధించారనేది మన ప్రగతికి, దేశ ప్రతిష్టకు ఒక కొలమానం. పారిస్‌లో జరిగిన ఒలంపిక్స్‌లో మన దేశం ఒక వెండి, ఐదు కాంస్య పతకాలతోనే తిరిగి రావాల్సి వచ్చింది. రావలసిన కొన్ని పతకాలు త్రుటిలో తప్పిపోయాయి. ఎంతో సాధనచేసి పోటీల్లో పాల్గొన్న యువతీయువకులను మనం అభినందించాలి. అయితే మనం 140కోట్ల జనాభా కలిగిన, ప్రపంచంలో సంపన్న దేశాల పక్కన చేరాలని ఉవ్విళ్లూరుతున్న దేశంగా చూసుకున్నపుడు, మనం ఎక్కడు న్నామని ప్రశ్నించుకుంటే యువతరాన్ని ఎంత నిర్లక్ష్యం చేస్తున్నామో అర్థమవుతుంది. మన పాఠశాల, కళాశాలస్థాయి విద్యావిధానం ఎంత లోపభూయిష్టంగా ఉందో, మోడీ వచ్చిన తర్వాత నూతన విధానం పేరుతో అది మరింత అధ్వాన్నం ఎలా అయిందో ఆటల్లో వెనకంజ స్పష్టంగా వెల్లడిస్తుంది. యువతరం పట్ల మోడీ ప్రభుత్వ నిర్లక్ష్యం తెలియ జేస్తుంది.

ఇక మహిళలు, దళితులు, గిరిజనులు, మైనారిటీలు, ఇతర సామాజిక తరగతి గురించి చెప్పుకోనక్కరలేదు. ఈ తరగతులపై హింస, అత్యా చారాలు, నిత్యకృత్యమయ్యాయి. పితృస్వామిక భావజాలాన్ని, సనాతనవాదాన్ని గొప్పగా బీజేపీ నాయకులు, సంఘ్ పరివార్ కీర్తిస్తున్న తరుణంలో బలహీనవర్గాలపై అవమానాలు, అఘాయిత్యాలు పెరగడంలో ఆశ్చర్యం లేదు. ఆరెస్సెస్ అనుకూల పత్రిక పాంచజన్యంలో, అత్యంత దుర్మార్గమైన కుల వ్యవస్థను దేశాన్ని సమైక్యంగా ఉంచే ఒక గొప్ప వ్యవస్థగా కీర్తిస్తూ రాశారంటే బీజేపీ అధికారం చేపట్టిన తర్వాత సామాజిక అభివృద్ధి నిరోధకులకు ఎంత ధైర్యం వచ్చిందో చూడవచ్చు. గిరిజనుల పరిస్థితి మరింత దైన్యంగా మారింది. అడవులు, గనులు, కొండలను కార్పొరేట్ల లూటీకి అప్పగించడానికి, వారికి ఇచ్చిన రక్షణలన్నింటిని తొలగిస్తున్నా రు. అభ్యంతరం పెట్టినవాళ్ళపై క్రూర నిర్బంధం ప్రయోగిస్తున్నారు. ఉదాహరణకు పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులైన వేలాది గిరిజన కుటుంబాలను పునరావాసం కల్పించకుండా రోడ్డున పడేశారు. మైనారిటీలైతే బిక్కుబిక్కుమంటూ బతకాల్సిన పరిస్థితిని సృష్టించారు.

పేదలను వాడుకుని విసిరేసే వస్తువులుగా మోడీ ప్రభుత్వం చూస్తున్నది. పేదలకు ఉపయోగపడే ఉపాధి హామీ పథకానికి వరుసగా కోతలు పెడుతున్నది. ఈ బడ్జెట్టులోనూ కేటాయింపులు తగ్గించింది. ఆహార సబ్సిడీని తగ్గించింది. ప్రభుత్వ ఆర్థిక సర్వే ప్రకారమే పెట్టుబడిదారుల లాభాలు ఇరవై శాతానికి పైగా పెరుగుతుంటే, కార్మికులు, కష్టజీవుల ఆదాయాలు పడిపోయాయి. మధ్య తరగతి ఆదాయాలు సైతం ఎదుగుబొదుగు లేకుండా ఉన్నాయి. పెద్ద పెద్ద భూ యజమానుల ఆదాయాలను కలుపుకుని లెక్కగట్టినా రైతు ఆదాయాలు ఒక్క శాతం మాత్రమే పెరిగాయి. ధరలు మాత్రం ఐదు శాతంపైనే పెరుగుతున్నాయి. పేదలు ఎక్కువగా వినియోగించే ఆహార పదార్థాల ధరలు పదిశాతం పైబడి పెరుగుతున్నాయి. అంటే నిజ ఆదాయాలు ఇంకా తక్కువగా ఉన్నాయన్నమాట. కనీవినీ ఎరుగని లాభాలు గడిస్తున్న కార్పొరేట్ల నుండి అదనపు పన్నులు వసూలు చేసి పేదల ఆదాయాలను పెంచే కార్యక్రమాలు చేపట్టకుండా, ఈ బడ్జెట్‌లో వారికి మరిన్ని రాయితీలు, తాయిలాలు మోడీ ప్రభుత్వం ఇస్తున్నది. ఇది పేదలపై మోడీ చూపిస్తున్న ప్రేమలోని కుటిలత్వం.

పైన ప్రస్తావించినవన్నీ ఒక ఎత్తయితే, మోడీ ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలను విధ్వంసం చేసేందుకు తీసుకుంటున్న నిర్ణయాలు మరో ఎత్తు. మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత తీసుకుంటున్న చర్యలను చూసినా నిరంకుశ పాలనపై వేగంగా నడుస్తున్నట్లు గమనించవచ్చు. పౌర, నేర చట్టాలలో ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగే అనేక మార్పులు చేసారు. మీడియా నోరు నొక్కేందుకు కొత్త బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ప్రతిపాదిస్తున్నారు. ఒకదేశం - ఒకే ఎన్నిక కోసం రాజ్యాంగంలో తీవ్ర మార్పులు చేయడానికి సిద్ధమవుతున్నారు. మైనారిటీలకు నష్టం కలిగించే రీతిలో వక్ఫ్ బోర్డు చట్టానికి పలు సవరణలు తెస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో పౌరహక్కులను హరించే అనేక రాక్షస చట్టాలను తెస్తున్నారు. రాజ్యాంగ వ్యవస్థల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారు.

ఇటువంటి దుష్పరిపాలనను కప్పిపుచ్చుకోవడానికి స్వతంత్ర్య దినోత్సవాన్ని ప్రధానమంత్రి మోడీ ఉపయోగపెట్టుకుంటారు. వాగాడంబరంతో నిజాలను కప్పేస్తాడు. మభ్యపెట్టే వాగ్దానాలను చేస్తారు. మనకు తెలుసు మోడీ చెప్పేది ఒకటి, చేసేదొకటి అని.

అందుకే మనం కూడా ప్రజాస్వామ్యాన్ని, లౌకికవాదాన్ని, సామాజిక న్యాయాన్ని ప్రజల జీవన ప్రమాణాలను రక్షించుకునేందుకు ఈ సందర్భంగా కృతనిశ్చయులం కావాలి. ■

> మోడీ ప్రభుత్వం ప్రజాస్వామిక విలువలను విధ్వంసం చేసేందుకు తీసుకుంటున్న నిర్ణయాలు మరో ఎత్తు. మూడవసారి అధికారం చేపట్టిన తర్వాత తీసుకుంటున్న చర్యలను చూసినా నిరంకుశ పాలనపై వేగంగా నడుస్తున్నట్లు గమనించవచ్చు. పౌర, నేర చట్టాలలో ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగే అనేక మార్పులు చేసారు. మీడియా నోరు నొక్కేందుకు కొత్త బ్రాడ్‌కాస్టింగ్ బిల్లును ప్రతిపాదిస్తున్నారు. ఒకదేశం - ఒకే ఎన్నిక కోసం రాజ్యాంగంలో తీవ్ర మార్పులు చేయడానికి సిద్ధమవుతున్నారు. మైనారిటీలకు నష్టం కలిగించే రీతిలో వక్ఫ్ బోర్డు చట్టానికి పలు సవరణలు తెస్తున్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో పౌరహక్కులను హరించే అనేక రాక్షస చట్టాలను తెస్తున్నారు. రాజ్యాంగ వ్యవస్థల స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తున్నారు.

> కేంద్రం 2024-25 సంవత్సరానికి పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు సరిగ్గా రైతులకు, మహిళలకు, యువకులకు, పేదలకు నష్టదాయకంగా ఉన్నాయి. ఇప్పుడు వీరందరికీ ఎర్రకోటపై నుండి మోడీగారు ఇచ్చే సందేశం వాతబెట్టి పసరు రాసినట్టుగా ఉంటుంది. రైతుల పరిస్థితి చూస్తే, గత మోడీ ప్రభుత్వం తెచ్చిన రైతు వ్యతిరేక మూడు నల్ల చట్టాలను ఉపసంహరించాలని, మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని 2020లో దేశవ్యాపితంగా వీరోచిత పోరాటాన్ని సాగించారు. నెలల తరబడి ఢిల్లీ రాజధానిని దిగ్బంధనం చేశారు. ఉద్యమానికి తలొగ్గి నల్ల చట్టాలను రద్దు చేసినప్పటికీ, మోసపూరిత ఎత్తుగడలతో కాలయాపన చేసింది తప్ప, మద్దతు ధరకు చట్టబద్ధత ఇవ్వడానికి సిద్ధపడలేదు.

ప్రాజెక్టు పేరు మారితే చరిత్ర మారుతుందా?



నున్నా నాగేశ్వరరావు
9490098191

ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. దీని కోసం జిల్లాలో పెద్దఎత్తున సన్నాహాలు చేస్తున్నారు. మంత్రుల పర్యటనలు, ట్రయల్ రన్స్ నిర్వహిస్తూ హంగామా చేస్తున్నారు. ఈ ప్రాజెక్టు ను తెచ్చిన లేదా పూర్తిచేసిన ఘనత తమదంటే తమదేనని కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల నాయకులు, మంత్రులు, మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పోటీలుపడి మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ ఖాతాలో వేసుకోవాలని, తద్వారా రాజకీయ లబ్ది పొందాలని ఆరాటపడుతున్నారు.కానీ ఈ ప్రాజెక్టును సాధించింది ఎవరు? ప్రజల తరపున పోరాడింది ఎవరు? వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసింది ఎవరు? ఈ వాస్తవాలు నేడు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉన్నది.

గోదావరి నది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎక్కువ దూరం ప్రయాణిస్తుంది. గత కాంగ్రెస్, తెలుగుదేశం పాలకుల నిర్లక్ష్యం వలన వందల టీఎంసీల నీళ్ల వృథాగా సముద్రం పాలవుతున్నాయి. నాగార్జునసాగర్ ఎడమ కాలువ కింద 2.5 లక్షల ఎకరాల ఆయకట్టు ఉన్నప్పటికీ ఒక పంటకు కూడా గ్యారంటీ లేని పరిస్థితి. 1997 నుండి 2003 వరకు వరుసగా అనావృష్టి, కరువు పరిస్థితులు ఏర్పడి ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయి. సాగునీరే కాదు, తాగునీరు కూడా దొరకని పరిస్థితి నెలకొన్నది. ఖమ్మం జిల్లాలో సాగు, తాగునీటి సమస్య పరిష్కారానికి గోదావరి జలాలను మళ్లించటమే పరిష్కారమని చాలాకాలంగా ఉభయ కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేస్తూ వచ్చాయి.

మహాప్రస్థాన పాదయాత్ర


జిల్లా సమగ్రాభివృద్ధికి, ప్రజల చిరకాల కోరికను తీర్చటానికి తాగు, సాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధించటమే ఏకైక పరిష్కారమని సీపీఐ(ఎం) పార్టీ ఖమ్మం జిల్లా కమిటీ భావించింది. ప్రాజెక్టు కార్యరూపం దాల్చటానికి కార్యాచరణను రూపొందించింది. ఆ కార్యాచరణే మహాప్రస్థాన పాదయాత్రగా మారింది. నాటి సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి, ఖమ్మం పార్లమెంట్ మాజీ సభ్యులు కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం 2003లో దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధనే లక్ష్యంగా పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. వాజేడులో ప్రారంభమైన ఈ యాత్ర సుమారు అయిదు నెలలపాటు 46 మండలాల్లో 2600 కిలోమీటర్లకుపైగా జనప్రవాహంలా సాగి వేలాదిమందితో ఖమ్మంలో ముగిసింది. గ్రామ గ్రామాన ప్రజలు రాజకీయాలకతీతంగా యాత్రకు ఘన స్వాగతం పలికారు. సంపూర్ణ మద్దతు, సంఘీభావాన్ని తెలిపారు. గ్రామాల్లో అనేక సమస్యలు ముందుకొచ్చాయి. అంతర్లీనంగా వాటన్నింటికి దుమ్ము గూడెం ప్రాజెక్టు సాధనే గోదావరి జలాలు జిల్లాలో పారించటమే పరిష్కారంగా ఉన్నది.నాడు సాధ్యం కాదు అన్నవారే నేడు సాధించామం టున్నారు. నాటి టీడీపీ నేతలు యాత్రను అపహాస్యం చేసినా ప్రజలు బ్రహ్మరథం పట్టారు.

2004లో జరిగిన శాసనసభ ఎన్నికలలో 9 స్థానాలకు గాను కాంగ్రెస్, వామపక్షాలు అన్ని స్థానాలు గెలుపొందాయి. టీడీపీ 9 స్థానాలలో ఓటమి పాలైంది. ఖమ్మం, మధిర, భద్రాచలం సీపీఐ(ఎం) గెలుచుకున్నది. జిల్లాలో 8 స్థానాలలో కాంగ్రెస్, వామపక్షాలు కలిసి చేసినప్పటికీ ఖమ్మం అసెంబ్లీ స్థానంలో సర్దుబాటు కుదరలేదు. చతుర్ముఖ పోటీలో మహాప్రస్థాన పాదయాత్ర సారథి తమ్మినేని వీరభద్రం టీడీపీపై పదివేల మెజార్టీతో ఖమ్మం అసెంబ్లీ నుండి గెలుపొందాడు. డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే తమ్మినేని వీరభద్రం 9 మంది శాసనసభ్యులను తీసుకొని ముఖ్యమంత్రిని కలిసి దుమ్ముగూడెం ప్రాజెక్టు మంజూరు చేయమని ఒత్తిడి చేశారు. ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించి హామీ నిచ్చారు. రెండేండ్లయినా కార్యరూపం దాల్చకపోవడంతో అసెంబ్లీలో చర్చకు తెచ్చారు.2007లో దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం జిల్లా కమిటీ కలెక్టరేట్ ముట్టడికి పిలుపునివ్వగా రెండు రోజులు పదివేల మంది రైతులు పాల్గొన్నారు. అక్కడే వంటావార్పు, బస చేశారు. సీపీఐ(ఎం) ఎమ్మెల్యేలంతా వారితో పాటు భద్రాచలం ఎంపీ మిడియం బాబూరావు పాల్గొన్నారు. త్వరలో ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తానని ముఖ్యమంత్రి మాటగా జిల్లా కలెక్టర్ హామీనివ్వటంతో ఆందోళన విరమించారు.

రాజకీయ ప్రయోజనాల కోసం...

ప్రాజెక్టును వైఎస్ విడగొట్టారు. దుమ్ముగూడెం వద్ద రాజీవ్‌సాగర్ గాను, రుద్రమకోట వద్ద ఇందిరాసాగర్ గాను మార్చి నాలుగు లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు, 2.5 లక్షల ఎకరాల సాగర్ ఆయకట్టు స్థిరీకరణతో పాటు బేతుపల్లి, లంకాసాగర్, వైరా, బయ్యారం, పాలేరు చెరువుల కింద ఆయకట్టు స్థిరీకరణ, తాగునీటి అవసరాలు తీర్చటానికి రూపొందించబడింది.కార్ల యాత్ర అసెంబ్లీకి పాదయాత్రగా మారింది. ఈ రెండు ప్రాజెక్టులకు సుమారు రూ.4వేల కోట్ల అంచనాతో ప్రతిపాదించారు. రెండేండ్లయినా నిధులు కేటాయింపులు చేయలేదు. 2009లో సీపీఐ(ఎం), తెలుగుదేశం, న్యూడెమోక్రసీ పార్టీలతో కలిసి ఖమ్మం నుండి 500 కార్లతో అసెంబ్లీకి వెళ్లాలని కార్యక్రమం చేపట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించింది. అనుమతి లేదని కార్లను అడ్డుకున్నది. మూడు పార్టీల నాయకులు తమ్మినేని, తుమ్మల నాగేశ్వరరావుల సారథ్యంలో పాదయాత్ర చేపట్టారు.వీరితో పాటు ఆయా పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు వందలాదిగా కదిలారు. ఈ యాత్ర వారం రోజులు సాగి నకిరేకల్ చేరుకునేసరికి నాటి ఆర్థిక మంత్రి రోశయ్య రూ.300 కోట్లు కేటాయిస్తూ బడ్జెట్ పెట్టడంతో యాత్ర ముగిసింది. మోకాళ్ల యాత్ర చేసినా దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధ్యం కాదన్న తెలుగుదేశం నాయకులంతా ఈ పాదయాత్రలో పాల్గొనడం కొస మెరుపు.

దుమ్ముగూడెంకు అరకొరగా నిధులు కేటాయించినా పనులు మాత్రం నత్తనడకన సాగాయి. కృష్ణా జలాలను శ్రీశైలం



నుండి పోతిరెడ్డి పాడు సొరంగమార్గం ద్వారా రాయలసీమకు తరలించి, గోదావరి జలాలను నాగార్జునసాగర్‌కు తరలించి ఖమ్మం జిల్లా ప్రజలకు దుమ్ముగూడెం నీళ్లు రాకుండా దుమ్ముగొట్టే కుట్రలకు నాటి వైఎస్ ప్రభుత్వం తెరలేపింది. దాని కోసం దుమ్ముగూడెం నుండి సాగర్ టైల్‌పాండ్ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. 165 టీఎంసీలను తరలించటానికి ప్రాజెక్టు ప్రతిపాదన నిధుల కేటాయింపులు జరిగాయి. దీనిని సీపీఐ(ఎం) పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. తెలుగుదేశంతో కలిసి జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపట్టింది. జిల్లాకు వచ్చిన ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి పర్యటనను అడ్డుకున్నది.

1500 మందితో మహారైతు పాదయాత్ర

వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి మరణంతో కొంతకాలం సాగర్ టైల్‌పాండ్ ఆగిపోయింది. నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి మళ్లీ కొనసాగించే ప్రయత్నాలు చేశారు. దుమ్ముగూడెం-సాగర్ టైల్‌పాండ్ రద్దు చేయాలి, దుమ్ముగూడెం ప్రాజెక్టును పూర్తిచేయాలి, నిధులివ్వాలనే డిమాండ్‌తో 1500 మంది రైతులతో 2012లో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ రైతు మహాపాదయాత్ర చేపట్టింది. కామ్రేడ్ పోతినేని సుదర్శన్ సారథ్యంలో దుమ్ముగూడెం నుండి భద్రాచలం మీదుగా పాలేరు-ఖమ్మం వరకు 350 కిలోమీటర్లు 23 రోజులు సాగింది. ఈ యాత్రకు ప్రజల నుండి అనూహ్యమైన స్పందన వచ్చింది. ఈ యాత్రలో పాల్గొన్నవారు హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో ధర్నాకు దిగారు. అధికార యంత్రాంగంలో కదలిక వచ్చి పనులు ప్రారంభించారు.

సీతారామగా మారిన దుమ్ముగూడెం

ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఫలితంగా ఆంధ్రప్రదేశ్ రెండుగా విడిపోయి తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కేసీఆర్ ముఖ్యమంత్రిగా టీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటైంది. కేసీఆర్ ప్రభుత్వం రాజకీయ ఆర్థిక ప్రయోజనాల కోసం పెండింగ్ ప్రాజెక్టులను రీడిజైన్ పేరుతో వాటి పేర్లు, అంచనాలు మార్చివేశారు. దుమ్ముగూడెం రాజీవ్‌సాగర్, ఇందిరాసాగర్‌లను మార్చివేసి మొదట శ్రీరామ తదుపరి సీతారామ ప్రాజెక్టుగా మార్చారు. అప్పటి వరకు ఖర్చు పెట్టిన సుమారు రూ.2 వేల కోట్లు వృథా అయ్యాయి. మొదట రూ.13వేల కోట్లు తదుపరి 18 వేల కోట్లతో సీతారామ ప్రాజెక్టు డిజైన్ చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా, మహబూబాబాద్‌లో మొత్తం పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, తాగునీటి పథకాలకు రూపకల్పన చేశారు. రెండేండ్లలో పూర్తిచేస్తామని కేసీఆర్, తుమ్మల నాగేశ్వరరావులు ప్రకటించారు. పదేండ్ల బీ(టీ)ఆర్ఎస్ పాలన ముగిసినా పూర్తికాలేదు. సుమారు రూ.13 వేల కోట్లు ఖర్చు చేశారు. మొదట ప్రతిపాదించిన రోళ్లపాడు, బయ్యారం చెరువులను (బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లుగా మార్చే ప్లానును) మినహాయించారు.

పూర్తికాని ప్రాజెక్టుకు ప్రారంభోత్సవాలా?


తొమ్మిది మాసాల క్రితం 2023లో జరిగిన శాసనసభ ఎన్నికలలో బీఆర్ఎస్ ఓడిపోయింది. రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. అనూహ్యంగా ఖమ్మం జిల్లా నుండే గెలిచిన ఐదుగురిలో ముగ్గురు మంత్రులయ్యారు. ప్రాజెక్టును ఆగస్టు15కల్లా ప్రారంభమవుతుందని ప్రకటించారు. జూలూరుపాడు దాకా వచ్చిన కాల్వను అడ్డం తిప్పి ఏన్కూర్ వద్ద నాగార్జునసాగర్ ఎడమకాల్వలో కలుపుతున్నారు. దీని ఫలితంగా సత్తుపల్లి నియోజకవర్గానికి, వైరా చెరువుకు మాత్రమే నీళ్లు వెళ్తాయి. ఇది మినహా కొత్తగూడెం జిల్లాకు, వైరా, ఖమ్మం, పాలేరు, డోర్నకల్ నియోజకవర్గాలకు ఈ ప్రారంభం ద్వారా ఎకరానికి కూడా నీళ్లు రావు. ప్రధాన కాల్వకు పాలేరు వరకు భూసేకరణ పూర్తికాలేదు. ఇప్పటివరకు అయిన కాల్వకు డిస్ట్రిబ్యూటరీ కాల్వలకు 6500 ఎకరాలు భూసేకరణ జరగాలి, పనులు చేయాలి. ప్రస్తుతం బి.జి.కొత్తూరు, పూసుగూడెం, కమలాపురం పంపుహౌజ్‌లు మాత్రమే పూర్తయ్యాయి. వైరా చెరువు అలుగు పారుతోంది. నాగార్జునసాగర్ నిండింది. ఎడమ కాల్వకు తక్షణం నీళ్లవసరం లేదు. 104 కిలోమీటర్ల ప్రధాన కాల్వను పూర్తిచేసి పాలేరుకు అనుసంధానం చేస్తే రబీ సీజన్‌కు సత్తుపల్లికి కూడా నీళ్లివ్వచ్చు. అసంపూర్తిగా, అసమగ్రంగా ఉన్న ప్రాజెక్టును ప్రారంభించటమంటే పేరు కోసమో, గత ప్రభుత్వం చేయలేదు గనుక తాము చేశామని చెప్పుకోవటానికి మాత్రమే ఇది ఉపయోగపడుతుంది.

సమగ్రంగా ప్రాజెక్టును పూర్తిచేయాలి

మండల స్థాయి, గ్రామస్థాయి పాదయాత్రలు, మహాప్రస్థాన, మహారైతు పాదయాత్రలు, అసెంబ్లీకి పాదయాత్ర, హైదరాబాద్‌లో ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడులు, మండల రెవెన్యూ ఆఫీసుల దిగ్బంధనాలు, అరెస్టులు, కేసులు, నిర్బంధాలు, లాఠీ ఛార్జీలు ఎదుర్కొని ప్రభుత్వాల మెడలు వంచి ఈ ప్రాజెక్టును సాధించింది సీపీఐ(ఎం). మిగతా వామపక్షాలు కూడా తమ తమ పద్ధతుల్లో ఆందోళనలు, పోరాటాలు చేశాయి. గత కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల అసమర్థత, నిర్లక్ష్యం వలన రెండు దశాబ్దాలు గడిచినా పూర్తికాలేదు. కొత్త సీసాలో పాత సారాయిలాగా అదే నాయకులు మంత్రులుగా ఉన్నారు. ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు. రూ.4వేల కోట్లతో పూర్తయ్యే పనులు 20 వేల కోట్లు దాటుతున్నాయి. ఆగస్టు 15న అరకొరగా ప్రారంభించి వదిలేయకుండా పినపాక, కొత్తగూడెం, అశ్వారావు పేట, సత్తుపల్లి, వైరా, ఇల్లందు, ఖమ్మం, డోర్నకల్, మధిర నియోజకవర్గాలతో పాటు దుమ్ముగూడెం వైపు ప్రగళ్లపల్లి లిఫ్టును కూడా పూర్తిచేసి పదిలక్షల ఎకరాలకు నీళ్లివ్వాలి. రోళ్లపాడు, బయ్యారం, వైరా, బేతుపల్లి, లంకాసాగర్, తుమ్మల చెరువు తదితర చెరువులను అనుసంధానం చేయాలి. అప్పుడే ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది. అప్పటిదాకా సీపీఐ(ఎం) ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటుంది. ■

> మండల స్థాయి, గ్రామస్థాయి పాదయాత్రలు, మహాప్రస్థాన, మహారైతు పాదయాత్రలు, అసెంబ్లీకి పాదయాత్ర, హైదరాబాద్‌లో ధర్నాలు, కలెక్టరేట్ ముట్టడులు, మండల రెవెన్యూ ఆఫీసుల దిగ్బంధనాలు, అరెస్టులు, కేసులు, నిర్బంధాలు, లాఠీ ఛార్జీలు ఎదుర్కొని ప్రభుత్వాల మెడలు వంచి ఈ ప్రాజెక్టును సాధించింది సీపీఐ(ఎం). మిగతా వామపక్షాలు కూడా తమ తమ పద్ధతుల్లో ఆందోళనలు, పోరాటాలు చేశాయి. గత కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల అసమర్థత, నిర్లక్ష్యం వలన రెండు దశాబ్దాలు గడిచినా పూర్తికాలేదు. కొత్త సీసాలో పాత సారాయిలాగా అదే నాయకులు మంత్రులుగా ఉన్నారు. ప్రజలు మూల్యం చెల్లిస్తున్నారు. రూ.4వేల కోట్లతో పూర్తయ్యే పనులు 20 వేల కోట్లు దాటుతున్నాయి.

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
గురువారం 15-08-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 227 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 26 పేజీలు వెల : 6.50



ముస్తాబైన ఎర్రకోట

పంద్రాగస్టుకు కట్టుదిట్టమైన భద్రత

ఆరు వేల మంది ప్రత్యేక అతిథులకు ఆహ్వానం

ఆయా రాష్ట్రాలు,కేంద్ర పాలిత ప్రాంతాల నుంచి

2 వేల మంది సంప్రదాయ వేషధారణ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

78వ స్వాతంత్ర్య వేడుకల నిర్వహణకు ఢిల్లీలోని ఎర్రకోట ముస్తాబైంది. ఈ వేడుకలకు దాదాపు ఆరు వేల మంది ప్రత్యేక అతిథులను ఆహ్వానించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మువ్వన్నెల జెండాను ఆవిష్కరించనున్నారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతారు. ఈ నేపథ్యంలో ఢిల్లీలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. ఎక్కడికక్కడ చెక్‌పాయింట్లు పెట్టారు. ఇంటెలిజెన్సీ ఆదేశాల మేరకు వాహనదారులను విస్తతంగా తనిఖీ చేస్తున్నారు. రోడ్లపై భారీ స్థాయిల్లో బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఢిల్లీలో భారీగా భద్రతా బలగాలు మోహరించాయి.వివిధ రంగాల్లో రాణించిన, ప్రభుత్వ పథకాల ద్వారా ...14లో

గొంతులేని వారి గొంతుక

నవతెలంగాణ తొమ్మిదో వార్షికోత్సవ శుభ సందర్భంగా పత్రికా నిర్వహణ బందానికి శుభాకాంక్షలు, అభినందనలు. గొంతులేని ప్రజల గొంతుకగా తన అక్షర ప్రస్థానాన్ని అపూర్వంగా కొనసాగిస్తున్న ఈ పత్రిక నవతెలంగాణ. నేను, నా కలం అట్టడుగు, శ్రామిక వర్గాల అభ్యున్నతికే కషి చేశాయి. ముని మనవడు నాటకమైనా, ఊరబావి కథైనా, రంధినవలైనా, సాహిత్య విమర్శ అయినా, కవిత్వమైనా... సామాన్యుని జీవితాన్ని ప్రతిబింబించేవే. నేను అభ్యుదయ నవ సాహిత్యానికి కట్టుబడి ఉండటానికి నాటి ప్రజాశక్తి, నేటి నవ తెలంగాణ పత్రికలు నాకు నిత్యం ప్రేరణగా నిలిచాయి.



- ఇనాక్ కొలకలూరి

రాష్ట్రాలకే రాయల్టీ హక్కు

2005 నుంచి గనులు, ఖనిజ భూములపై బకాయిలు అడగొచ్చు : సుప్రీం స్పష్టీకరణ

- జులై 25 నుంచి అమలు చేయాలన్న కేంద్రం..తిరస్కరించిన సుప్రీం
- ఫెడరలిజం పరిరక్షణకు కేంద్రం జోక్యం ఉండకూడదు



వివరాలు 13లో

ప్రపంచంతోనే పోటీ

పదేండ్లలో రూ.లక్షకోట్ల ఆర్థికాభివృద్ధే లక్ష్యం

ఫ్యూచర్ సిటీదే భవిష్యత్ :

కాగ్నిజెంట్ క్యాంపస్

ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

పారిశ్రామికాభివృద్ధిలో ప్రపంచంతోనే తాము పోటీ పడుతున్నామని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వచ్చే పదేండ్లలో తెలంగాణ రూ.లక్షకోట్ల ఆర్థికాభివృద్ధి సాధించాలనేదే తమ లక్ష్యమని చెప్పారు. విదేశీ పర్యటన ముగించుకుని రాష్ట్రానికి తిరిగి వచ్చిన ఆయన బుధవారంనాడిక్కడి కోకాపేటలో కాగ్నిజెంట్ సంస్థ నూతన క్యాంపస్‌ను ప్రారంభించారు. ప్రపంచ అవసరాలు తీర్చేలా అంతర్జాతీయ విమానాశ్రయానికి సమీపంలో భవిష్యత్ నగరాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్‌కు 430 సంవత్సరాల చరిత్ర ఉందనీ, ఈ నగర వ్యవస్థాపకుడు కులీకుతుబ్ షా నుంచి తన



వరకు ఎవరు పాలించినా, వ్యవస్థలు మారినా, విధానాలతో సంబంధం లేకుండా అందరూ దీని అభివృద్ధికి కృషి చేశారని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వం మారగానే ఇక్కడి ...13లో

సీఎం బృందానికి ఘన స్వాగతం

పన్నెండు రోజుల విదేశీ పర్యటనను ముగించుకుని బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ బృందానికి శంషాబాద్ విమానాశ్రయంలో కాంగ్రెస్ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. సీఎం బృందంలో పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి ...13లో

25 కంపెనీలతో ఒప్పందాలు

రూ.36 వేల కోట్ల పెట్టుబడులు...

సీఎం రేవంత్ విదేశీ పర్యటన జయప్రదం

ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా ప్రణాళికలు

రూపొందించామన్న ప్రభుత్వం 14లో

తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్ మను సింఘ్వీ



ప్రకటించిన కాంగ్రెస్... 13లో

ఎన్నిక లాంఛనమే

హిమాచల్‌లో భంగపడి, తెలంగాణకు..



మహిళా డాక్టర్‌పై హత్యాచారానికి నిరసనగా
వేలాది మందితో పౌర కవాతు

- దోషులను కాపాడుతున్నారంటూ ఆగ్రహం

కోల్‌కతా : 'బాలికలకు సురక్షితమైన రాష్ట్రం కావాలి. రేపిస్టులకు కాదు' ఆర్‌జికర్ ఆస్పత్రిలో మహిళా వైద్యురాలిపై లైంగికదాడి, హత్యకు నిరసనగా బుధవారం కోల్‌కతాలో నిర్వహించిన పౌర కవాతులో ఈ నినాదం మార్మోగింది. ఈ కవాతులో మహిళలు బ్యా నర్లతో ముందు నడవగా వేలాది మంది వారిని అనుసరించారు. నగరంలోని ప్రముఖులు పౌర కవాతుకు పిలుపునిచ్చారు. వామపక్షాలు దీనికి పూర్తి సంఘీభావం ప్రకటించాయి. మాజీ న్యాయమూర్తి అశోక్ గంగోపాధ్యాయ, విద్యావేత్త అశోక్‌నాథ్ బోస్, పవిత్ర సర్కార్, షామిక్ బెనర్జీ, రజిత్ బెనర్జీ, వికాస్ రంజన్ భట్టాచార్య, అశోక్ ముఖర్జీ, సవ్యసాచి చక్రవర్తి, స్వప్న మోయ్ చక్రవర్తి, తపన్ బెనర్జీ వంటి రచయితలు, కళాకారులు, కవులు, సమాజిక కార్యకర్తలు, శాస్త్రవేత్తలు, వైద్యులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, వివిధ వృత్తులకు చెందిన వారు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. జూనియర్ డాక్టర్‌పై హత్యాచారం కేసులో ప్రధాన ముద్దాయిని దాచిపెడుతున్నారన్న భయం సర్వత్రా నెలకొంది. ఆర్‌జికర్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌ను శిక్షించడానికి బదులు బదిలీతో ప్రభుత్వం సరిపెట్టింది. ఈ విషయంలో పోలీసుల పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. హత్యకు గురైన మహిళా డాక్టర్ సోదరి ప్రీలా రాయ్ కూడా నిరసనలో పాల్గొన్నారు. సాటి మహిళపై అత్యాచారం, హత్య జరిగినా చలనం లేని ముఖ్యమంత్రి ఆ పదవి నుంచి తప్పుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.



కాశ్మీర్ ఎన్నికల్లో
సిక్కుల స్వతంత్ర పోటీ

- స్కూళ్ళు, కాలేజీల్లో పంజాబీని సిలబస్‌లో చేర్చాలని డిమాండ్

శ్రీనగర్ : రాబోయే జమ్మూకాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయాలని నిర్ణయించుకున్నట్లు కాశ్మీరీ సిక్కులు ప్రకటించారు. 370వ అధికరణను రద్దు చేయడానికి ముందు జమ్మూ కాశ్మీర్‌లోని స్కూళ్లు, కాలేజీల్లో పంజాబీని బోధించేవారు, కానీ అధికరణను రద్దు చేసిన తర్వాత సిలబస్ నుండి పంజాబీని తొలగించారని, తమ డిమాండ్ల గురించి పదే పదే ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసుకున్నా పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాబోయే ఎన్నికల్లో పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులను నిలబెట్టాలని నిర్ణయించుకున్నట్లు సిక్కులు వెల్లడించారు. ఈ మేరకు ఆల్ పార్టీస్ సిక్ కోఆర్డినేషన్ కమిటీ (ఎపిఎస్‌సిసి) నిర్ణయం తీసుకుంది. ఎపిఎస్‌సిసి చైర్మన్ జగ్‌మోహన్ సింగ్ రైనా మీడియాతో మాట్లాడుతూ, ఏ రాజకీయ పార్టీతోనూ తాము కలవకూడదని నిర్ణయించుకున్నామని చెప్పారు. జమ్మూ కాశ్మీర్ వ్యాప్తంగా సిక్కులు వున్న పలు చోట్ల ఇండిపెండెంట్ అభ్యర్థులను నిలబెట్టనున్నట్లు చెప్పారు. కాశ్మీర్‌పై దృష్టి పెడుతున్నామని, జమ్మూలో కూడా అభ్యర్థులను నిలబెట్టడంపై చర్చలు జరుగుతున్నాయని చెప్పారు. మెజారిటీ కమ్యూనిటీ, పహారీలు, గుజ్జార్లు, ఇతరుల నుండి మద్దతు కోరనున్నట్లు చెప్పారు. ట్రాల్, పుల్వామా, బారాముల్లా, పహల్‌గావ్, శ్రీనగర్‌ల్లో సిక్కులు అధిక సంఖ్యలోనే వున్నారని రైనా తెలిపారు. 35మంది సిక్కులు మరణించిన చత్తీసంగ్‌పొరా కేసులో సిబిఐతో సహా పలు సంస్థల దర్యాప్తు, విచారణలు జరిగినా ఇంతవరకు ఎవరినీ అరెస్టు చేయలేదని ఆయన తెలిపారు. మైనారిటీ హోదా కల్పించడంపై అనేక సంవత్సరాలుగా పోరాడుతున్నామని, కానీ 370 అధికరణ వల్ల సాధ్యం కాదని చెప్పారని, ఇప్పుడు దాన్ని రద్దు చేసినా తమ డిమాండ్లేవీ నెరవేరలేదని రైనా చెప్పారు. కాశ్మీర్‌లోని సిక్కులు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, వలసయేతర మైనారిటీలకు 700 ఉద్యోగాలిస్తామని ప్రధాని హామీ ఇచ్చారని, కానీ వలసయేతరుల్లో 80శాతం మంది సిక్కులేనని, అందుకే ప్రభుత్వం దాన్ని అమలు చేయలేదని రైనా విమర్శించారు.

జగన్ అక్రమాస్తుల కేసు
విచారణ నుంచి తప్పుకున్న సంజయ్ కుమార్



న్యూఢిల్లీ : రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, వైసిపి రాజ్యసభ సభ్యుడు వి.విజయసాయి రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ నుంచి సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ పివి సంజయ్ కుమార్ తప్పుకున్నారు. సిబిఐ కేసుల్లో తీర్పు తరువాతే ఈడి కేసుల్లో తీర్పు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే హైకోర్టు తీర్పును ఈడి సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌ను బుధవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ ధర్మాసనం ముందుకు విచారణకు వచ్చింది. ఈ క్రమంలో విచారణ నుంచి తప్పుకుంటున్నట్లు జస్టిస్ సంజయ్ కుమార్ తెలిపారు. దీంతో వచ్చే నెల మొదట్లో మరో ధర్మాసనం ఎదుట ఈ పిటిషన్‌ను జాబితా చేయాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా తెలిపారు.

సెబీ అక్రమాలపై ఆందోళన

- సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

అమరావతి : అదానీ గ్రూపు కంపెనీల్లో సెబీ చైర్మన్‌కు వాటాలు ఉన్నాయనే ఆరోపణలపై సీపీఐ దేశ వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు సీపీఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ తెలిపారు. బుధవారం విజయవాడలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిండెన్‌బర్గ్ రిపోర్టు సంచలన అంశాలను బయటపెడుతోందని తెలిపారు. అదానీని మోడీ రక్షిస్తున్నారని, ఆరోపణలు ఎదుర్కొంటున్న సెబీ చైర్మన్ తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఎంతో శక్తిమంతమైన సెబీని మోడీ నిర్వీర్యం చేస్తున్నారని, ఎన్నికల కమిషన్‌ను, ఆర్‌బిఐని అలాగే చేశారని, న్యాయ వ్యవస్థను కూడా మోడీ గుప్పెట్లో పెట్టుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి డమ్మీ అయ్యారని, ఈ నేపథ్యంలో అదానీ, సెబీ వ్యవహారంపై దేశవ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చరించారు. బంగ్లాదేశ్ ఘటనపై భారతదేశం వ్యవహరిస్తున్న తీరు సరికాదని అన్నారు. ముజీబుర్ రహ్మాన్ విగ్రహాన్ని ధ్వంసం చేయడాన్ని ఖండించారు.

ప్రస్తుత అధ్యక్షులు యూనస్ మైక్రోఫైనాన్స్‌కు ఆద్యుడని తెలిపారు. అక్కడ జరుగుతున్న ఘటనపై గోరంతలు కొండంతలు చేసి దేశంలో లౌకికవాదాన్ని దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని తెలిపారు. వయనాడ్ విలయాన్ని జాతీయ విపత్తుగా గుర్తించాలని కోరారు. ఢిల్లీలో ఆప్ మంత్రి అతిశీ పతాకావిష్కరణ చేస్తారని సిఎం చెబితే ఎల్‌జి తిరస్కరిస్తున్నారని, ఇదేమి ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు. అంబేద్కర్ పేరుతో సమానంగా జగన్ పేరు ఉండటం సమంజసం కాదని తెలిపారు. ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ కోరారు.

ఫార్మాతో హైదరాబాద్‌కు పెను ప్రమాదం

అభివృద్ధి పేరుతో కమ్మేస్తున్న కాలుష్యం

- నివారణ చర్యలు చేపట్టాలి : 'ఒక విధ్వంసం' పుస్తకావిష్కరణ సభలో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఫార్మా కంపెనీలతో హైదరాబాద్ నగరానికి పెను ప్రమాదం పొంచి ఉందని పలువురు వక్తలు ఆందోళన వ్యక్తం చేశారు. సీనియర్ జర్నలిస్ట్ చంద్రశేఖర శర్మ రాసిన "ఒక విధ్వంసం 1056/90" పుస్తకావిష్కరణ సభను బుధవారం హైదరాబాద్‌లోని ఓ హోటల్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ అభివృద్ధి పేరుతో మనిషి సృష్టిస్తున్న విధ్వంసం పర్యావరణానికి పెను సవాలుగా మారిందని పేర్కొన్నారు. పటాన్‌చెరు కాలుష్య వ్యతిరేక పోరాట ఘటనలు, సుప్రీంకోర్టు కేసు పరిణామాలను గ్రంథస్థం చేస్తూ తీసుకొచ్చిన ఈ పుస్తకం హైదరాబాద్ భవిష్యత్‌ను ప్రశ్నిస్తున్నదని పేర్కొన్నారు. కాలుష్య సమస్య పటాన్‌చెరు, ఖాజిపల్లిది మాత్రమే కాదనీ, మొత్తం నగరాన్ని ఈ భూతం చుట్టి ముట్టిందన్నారు. ఇదే చివరి తరమనే విధంగా మనిషి అన్ని వనరులను తవ్వేస్తూ ప్రకృతిని బొందల గడ్డగా మారుస్తున్నాడని విశ్లేషించారు. జీడీపీ, అభివృద్ధి అంటూ ప్రభుత్వాలు వినాశకర విధానాలను ప్రోత్సహిస్తున్నాయని పేర్కొన్నారు. గత సర్కార్ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ లాగే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుబడుల పేరిట దావోస్, ఇతర యూరప్ దేశాలకు వెళ్లి అదే ఫార్మా కంపెనీలను తీసుకొస్తున్నారని విమర్శించారు. అమెరికా లాంటి దేశాలు ఇలాంటి కంపెనీలకు అనుమతులు ఇవ్వక పోవడంతో అవి హైదరాబాద్ నగరాన్ని ఎంచుకున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ దేశంలో కాలుష్యం వెదజల్లే ఔషధాలను ఉత్పత్తి చేయకుండా భారత్ లాంటి దేశాల నుంచి దిగుమతి చేసుకుంటూ రోగాలను మనకంటగడుతున్నాయని వ్యాఖ్యానించారు. మందుల కంపెనీలు మనుషులను చంపే కంపెనీలుగా మారాయని ఆందోళన వ్యక్తం చేశారు.

గత మూడు దశాబ్దాలుగా పటాన్‌చెరు ప్రాంత ప్రజలు కాలుష్యానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నా, నగర ప్రజలు తమకేమి పట్టనట్టు వ్యవహరించడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా పౌర సమాజం ఈ మహమ్మారికి వ్యతిరేకంగా నినదించాలని పిలుపునిచ్చారు. ఆంధ్ర జ్యోతి ఎడిటర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ సామాజిక ఉద్యమాలకు వచ్చినంత స్పందన పర్యావరణ ఉద్యమాలకు రావడం లేదని అన్నారు. ప్రజలు ప్రత్యక్షంగా తమదాకా వస్తేగాని నోరుమెదపని అచేతనావస్థలోకి జారి పోయారని వ్యాఖ్యానించారు. ఎవరైనా నిలదీస్తే వారిపై అభివృద్ధి నిరోధకులంటూ ముద్ర వేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ విజయ్ మాట్లాడుతూ ఫార్మా కెమికల్ కంపెనీలు వెదజలుతున్న కాలుష్యం మూసీ ద్వారా మొత్తం నగరాన్ని చుట్టిముట్టిందని అన్నారు. మూసీ కాలుష్యంపై స్వీడిష్ శాస్త్రవేత్తలు చేసిన పరిశోధనల్లో భయంకరమైన నిజాలు బయటపడ్డాయని పేర్కొన్నారు. మనుషుల రోగాలకు కారకమయ్యే బ్యాక్టీరియా మూసీ రసాయనాలతో సహవాసం చేసి రోగనిరోధక శక్తిని పెంచుకుందని వెల్లడైందని వివరించారు. దీంతో భవిష్యత్‌లో రోగాలు ఎలాంటి మందులకు కూడా లొంగని పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. పర్యావరణ శాస్త్రవేత్త బాబురావు మాట్లాడుతూ నగరంలో కాలుష్యం వెదజల్లే కంపెనీలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు. బాధితులు ఫిర్యాదులు చేసిన సందర్భంలో నామ మాత్రంగా కేసులు నమోదు చేసి చిన్న పాటి పెనాల్టీలతో సరి పెడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సరస్వతి కవుల, సుధా తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శాఖకు మంత్రిని కేటాయించాలి

- సీఎం వద్ద ఉంటే సామాన్యులు కలిసేదెలా...
- చేవెళ్ల డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి
- రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణను ప్రకటించాలి... లేదంటే ప్రత్యక్ష పోరాటాలు చేపడతాం : తెలంగాణ గిరిజన సంఘం రౌండ్‌టేబుల్‌లో వక్తలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద గిరిజన శాఖ ఉంటే సామాన్యులు ఆయన్ను ఎలా కలవాలని పలువురు నాయకులు ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన శాఖకు మంత్రి కేటాయించకపోవడం సామాజిక వివక్ష చూపడమేనని విమర్శించారు. తక్షణమే ఆ శాఖకు మంత్రిని కేటాయించాలని డిమాండ్ చేశారు. చేవెళ్ల డిక్లరేషన్‌లో ఎస్సీ,ఎస్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. అందుకోసం ప్రభుత్వం తగిన కార్యాచరణను ప్రకటించాలని సూచించారు. లేదంటే ప్రత్యక్ష పోరాటాలకు పూనుకుంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రౌండ్‌టేబుల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీరాం నాయక్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనులకు అనేక హామీలివ్వడం ద్వారా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. తొమ్మిది నెలలైనా గిరిజన శాఖకు మంత్రిని కేటాయించలేదని చెప్పారు. గిరిజన సలహా మండలిని ఏర్పాటు చేయలేదని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్ నుంచి ఎస్టీ కమిషన్‌ను వేరు చేసి చైర్మెన్‌ను నియమించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వద్ద గిరిజన శాఖ ఉండడంతో సమస్యలను చెప్పేందుకు అవకాశం లేకుండా పోయిందన్నారు. అంబేద్కర్ అభయహస్తం కింద గిరిజనులకు రూ.12 లక్షల ఆర్థిక సాయం చేయాలని కోరారు. మంత్రిని కేటాయించకుండా, సమస్యలను పరిష్కరించ కుండా ఉంటే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. లంబాడి హక్కుల పోరాట సమితి (ఎల్‌హెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షులు మూడావత్ రాంబాల్ నాయక్, బీఆర్ఎస్ గిరిజన విభాగం సీనియర్ నాయకులు రూప్ సింగ్, సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆంగోత్ రాంబాబు, ఎల్‌హెచ్‌పీఎస్ నాయకులు రాజేష్ నాయక్, గుగులోత్ భీమా నాయక్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర నాయకులు కురాకుల శ్రీనివాస్, తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ఉపాధ్యక్షులు పాతపల్లి నరసింహ, ప్రొఫెసర్ బాలా నాయక్, తెలంగాణ గిరిజన జన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వినోద్ నాయక్, డాక్టర్ జి శంకర్, సోమలాల్ జాదవ్, సేవాలాల్ సేన నాయకులు రఘురాం రాథోడ్, మధు నాయక్ సేవాలాల్ సేన టీవీ మోహన్, గిరిజన సంస్కృతి ఎడిటర్ ఆర్ ధర్మానాయక్, గిరిజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామంటూ కాంగ్రెస్ ప్రకటించిందని గుర్తు చేశారు. చేవెళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్, మ్యానిఫెస్టోలో 16 రకాల వాగ్దానాలను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే విడుదల చేశారని చెప్పారు. గిరిజనులకు ఇచ్చిన హామీలను ఎప్పుడు అమలు చేస్తారోనని ప్రజలు ఆశతో ఎదురు చూస్తున్నారని అన్నారు. అయితే కాంగ్రెస్ నేతలు మాత్రం ప్రజా ప్రభుత్వంలో గిరిజనులకు భాగస్వామ్యం లేకుండా వివక్ష చూపుతున్నారని విమర్శించారు. ఖమ్మం జిల్లా వైరాకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తున్నారనీ, గిరిజన శాఖ మంత్రిని నియమిస్తామంటూ ఈ సందర్భంగా ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గిరిజనులకు ఇచ్చిన హామీల అమలుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రకటించాలని కోరారు. లేదంటే రాష్ట్రంలోని అన్ని గిరిజన, ఆదివాసీ సంఘాలతో ఐక్య కార్యాచరణ ఏర్పాటు చేసి ప్రత్యక్ష పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం ధర్మనాయక్ అధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆ సంఘం నాయకులు ఎం బాలు, రఘు, గోపి, రామ్ కుమార్, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



మహిళా సంఘాలు మరో అడుగు ముందుకెయ్యాలి

- మహిళా రక్షణలో సర్కారుకు చేయూతనివ్వాలి
- ఆర్థిక అభ్యున్నతిలో వాటి పాత్ర అమోఘం
- ఎగతాళి చేసేవారికి మహిళా సంఘాలే బుద్ధి చెప్పాలి
- స్త్రీనిధి భవన నిర్మాణానికి హైదరాబాద్‌లో స్థలం : స్త్రీనిధి సర్వసభ్య సమావేశంలో మంత్రి డాక్టర్ సీతక్క

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్/రాజేంద్రనగర్

ఆర్థిక భద్రతతో పాటు సామాజిక భద్రత కల్పించేలా మహిళా సంఘాలు మరో అడుగు ముందుకెయ్యాలనీ, మహిళా భద్రత కోసం ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాల్లో అవి కీలక పాత్ర పోషించాలని పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖల మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ (సీతక్క) పిలుపునిచ్చారు. బ్యాంకు మెట్లెక్కాలంటే భయపడే స్థాయి నుంచి బ్యాంకులకు, ప్రభుత్వ సంస్థలకు రుణాలిచ్చే స్థాయికి మహిళా సంఘాలు ఎదిగాయని కితాబిచ్చారు. స్త్రీనిధి భవన నిర్మాణం కోసం హైదరాబాద్‌లో స్థలం కేటాయించేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందనీ, ఈ అంశాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లి తగు నిర్ణయం తీసుకుంటామని హామీనిచ్చారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో బుధవారం స్త్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ 11వ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ..గతంలో ప్రయివేటు వడ్డీ వ్యాపారులు, మైక్రో ఫైనాన్స్ సంస్థల వద్ద అవసరాల కోసం అప్పులు చేసి మహిళలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని గుర్తుచేశారు. వారికి ఆర్థిక భరోసా కల్పించేందుకు కొప్పుల రాజు వంటి ఉన్నతాధికారులు స్త్రీనిధి ఫెడరేషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. మైక్రోఫైనాన్స్ అప్పులు వద్దనీ, స్త్రీనిధి రుణాలు ముద్దని చెప్పారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం బాగుపడుతుందని ఆకాంక్షించారు. మహిళల ఆర్థిక ప్రగతే ఆ సమాజ ప్రగతి అని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చెప్పారని, ఆ మహనీయుడి ఆలోచనల్ని తమ ప్రభుత్వం ఆచరిస్తున్నదని తెలిపారు. తమ ప్రభుత్వం మహిళలకోసం రూ.500 కే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణంవంటి ఎన్నో కార్యక్రమాలను అమలు చేస్తున్నదని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణాన్ని అవహేళన చేస్తూ కొందరు వీడియోలు రూపొందించి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా సాధికారతను తట్టుకోలేకే ఆ స్కీంపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. మహిళలకు చేయూతగా నిలిస్తే ఎందుకంత అక్కసు వెళ్లగక్కుతున్నారని ఫైర్ అయ్యారు. మహిళా సంక్షేమ పథకాలను ఎగతాళి చేస్తున్న వారికి మహిళలే బుద్ధి చెప్పాలన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంతో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని హామీనిచ్చారు.

అమ్మ ఆదర్శ కమిటీలకు ప్రభుత్వ పాఠశాలల నిర్వహణ బాధ్యతలు అప్పజెప్పిన తర్వాత పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడ్డాయన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల యూనిఫామ్ కుట్టు పనులను మహిళా సంఘాలకు అప్పజెప్పామనీ, జత కుట్టు కూలీని రూ. 50 నుంచి రూ. 70 పెంచామని వివరించారు. మహిళా శక్తి క్యాంటీన్‌లను జిల్లాలకు విస్తరిస్తామని హామీనిచ్చారు. 17 రకాల వ్యాపారాల్లో మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చి వారిని మరింత ఆర్థికంగా బలోపేతం చేస్తామని భరోసానిచ్చారు. మహిళా సంఘాలకు రూ. 2 లక్షల రుణబీమా, రూ.10 లక్షల ప్రమాద బీమాను సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందని గుర్తు చేశారు. 63 లక్షల మంది మహిళా సభ్యులు అనుకుంటే కానిది లేదనీ, ఒక్కమాట మీద నిలిస్తే పెనుమార్పులు సాధ్యమని చెప్పారు. వరంగల్, దిశ ఎన్‌కౌంటర్లతో సమాజం మారలేదన్నారు. పాఠశాల గదుల నుంచే మార్పు మొదలయ్యేలా పాఠ్యాంశాలు బోధిస్తామన్నారు. మహిళల మీద నేరాలు జరుగకుండా ఉండేందుకు రాష్ట్రవ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపడతామన్నారు. అందులో మహిళా సంఘాలు కీలక పాత్ర పోషించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేశ్ కుమార్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, స్త్రీనిధి క్రెడిట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్ అధ్యక్షులు జి.ఇందిర, మేనేజింగ్ డైరెక్టర్ విద్యాసాగర్ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు, స్త్రీనిధి మహిళా సభ్యులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలనుపరిష్కరించాలి



- ఉద్యోగులను తెలంగాణకు తెచ్చిన సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు : టీఎన్జీవో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్, ముజీబ్
- హైదరాబాద్‌లో ముగిసిన ఏఐఎస్‌జీఈఎఫ్ సమావేశాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ డిమాండ్ చేశారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించడం ద్వారా అవన్నీ పరిష్కారమయ్యేలా చూస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్న 122 మంది తెలంగాణ ఉద్యోగులను వెనక్కి తీసుకొచ్చిన రేవంత్‌రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాలు గురువారం ముగిశాయి. ఆ సంఘం అధ్యక్షులు సుభాష్ లాంబ, ప్రధాన కార్యదర్శి ఎ శ్రీకుమార్‌తోపాటు 24 రాష్ట్రాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్వర్, ముజీబ్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం (సీపీఎస్)ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను విడుదల చేయాలని కోరారు. ఐదేండ్లకు ఒకసారి వేతన సవరణ జరగాలని సూచించారు. ఉద్యోగులు, పెన్షనర్లకు నగదు రహిత వైద్య సదుపాయాన్ని కల్పించాలని చెప్పారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదాయపు పన్ను పరిమితిని రూ.10 లక్షలకు పెంచాలన్నారు. ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణను ఆపాలని కోరారు.

గ్రంథాలయం, మార్కెటింగ్ కమిటీ, ఎయిడెడ్ సంస్థల ఉద్యోగులకు 010 పద్దు ద్వారా వేతనాలను చెల్లించాలని చెప్పారు. నూతన జిల్లాలకు అదనపు క్యాడర్ స్ట్రెంత్‌ను మంజూరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, ముత్యాల సత్యనారాయణగౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె లక్ష్మణ్, బుచ్చిరెడ్డి, హైదరాబాద్ నగర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీకాంత్, పి హరి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి విక్రమ్, నాయకులు కురాడి శ్రీను, శంకర్, ఆదిలాబాద్ అధ్యక్షులు అశోక్, సంగారెడ్డి అధ్యక్షులు జావిద్‌అలీ, నిజామాబాద్, నాగర్‌కర్నూల్, మంచిర్యాల, మహబూబ్‌నగర్ అధ్యక్ష, కార్యదర్శులు కిషన్, శేఖర్, వెంకటేశ్, లక్ష్మణ్, శ్రీహరి, రామ్మోహన్, రాజీవ్‌రెడ్డి, చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

తుంగభద్రకు తాత్కాలిక గేటు!

- ఐదు ప్లేట్లుగా నిర్మాణం
- మూడు సంస్థల్లో సాగుతున్న పనులు

కర్నూలు : కర్ణాటక రాష్ట్రం హోస్పేట్ వద్ద తుంగభద్ర జలాశయాన్ని 1954లో నిర్మించారు. ఈ డ్యామ్ 19వ గేట్ ఈ నెల 10న రాత్రి 11 గంటల సమయంలో చైన్‌లింక్ తెగిపోవడంతో ఊడిపోయి వరద నీటిలో కొట్టుకుపోయింది. ఆ గేటు ద్వారా లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా పోతోంది. 12వ తేదీ ఉదయం నుంచే నిపుణులు రంగంలోకి దిగారు. కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు, అధికారులు నిర్ణయించారు. అందుకు సిడబ్ల్యుసి నుంచి ఆమోదం లభించింది. డ్యాము గేట్ల నిపుణులు కన్నయ్య నాయుడు పర్యవేక్షణలో పనులను ప్రారంభించారు. ప్రస్తుతం గేటు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. గేటు పొడవు 60 అడుగులు, వెడల్పు 20 అడుగులు. మొత్తం గేటును ఒకేసారి తయారు చేయడం సాధ్యం కాదని భావించిన అధికారులు ఐదు ప్లేట్లుగా గేటు ఫ్యాబ్రికేషన్ పనులు చేస్తున్నారు. ఆ పనులు మూడు సంస్థల్లో సాగుతున్నాయి. మూడు ప్లేట్లను బళ్లారిలోని జిందాల్ స్టీల్స్, ఒక ప్లేటును హిందుస్థాన్ కంపెనీ, మరో గేటును హోస్పేటలోని నారాయణ ఇంజనీరింగ్ కంపెనీ చేస్తున్నాయి. 12 అడుగుల నీటి ప్రవాహం ఉండగానే గేట్లను అమర్చాలని అధికారులు నిర్ణయించారు. అలా అమర్చగలిగితే జలాశయంలో 60 టిఎంసిల నీటిని నిల్వ చేయవచ్చని యోచిస్తున్నారు. నీటి ప్రవాహం ఉన్న సమయంలో గేటును అమర్చడం కష్టమని, అయినా సాహసం చేస్తున్నామని చెబుతున్నారు. కొట్టుకుపోయిన గేటు స్థానంలో తాత్కాలిక గేటు ఐదు ప్లేట్లను ఉంచి వెల్డింగ్ చేసేలా ప్రణాళికలు రూపొందించారు. సిబ్బంది, కార్మికులు నీటిలోకి దిగేందుకు వీలుగా ప్రత్యేక ప్లాట్‌ఫారంను ఏర్పాటు చేయనున్నారు. తాత్కాలిక గేటును అమర్చడానికి రెండు క్రేన్లను వినియోగించనున్నారు. వాటిని ఇప్పటికే డ్యాము వద్ద సిద్ధంగా ఉంచారు.

కొత్త దరఖాస్తుదారులకీ గృహజ్యోతి ఇవ్వండి

- విద్యుదుత్పత్తిలో జాగ్రత్తలు తీసుకోండి
- జెన్‌కోలో టెక్నికల్ కమిటీ ఏర్పాటు : సమీక్షా సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారికి కూడా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌కు సంబంధించిన గృహజ్యోతి పథకాన్ని వర్తింప చేయాలని ఉప ముఖ్యమంత్రి, విద్యుత్, ఆర్థిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారుల్ని ఆదేశించారు. బుధవారంనాడిక్కడి మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయా సంస్థల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. జెన్‌కో నిర్వహించే విద్యుదుత్పత్తి సంస్థల్లో, ముఖ్యంగా జెన్‌కోలో సాంకేతిక సమస్యల పరిష్కారానికి ముగ్గురు సభ్యుల నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ కమిటీ క్షేత్రస్థాయిలో అధ్యయనం చేసి, ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై నివేదికలు ఇవ్వాలని సూచించారు. దాని ఆధారంగానే జెన్‌కో సీఎండీ నిర్ణయం తీసుకుని, విద్యుదుత్పత్తికి అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ యూనిట్-1లో జనరేటర్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయాలా...లేక కొత్తది కొనుగోలు చేయాలా... అనే అంశాన్ని టెక్నికల్ కమిటీ పరిశీలిస్తుందని తెలిపారు. 2023 డిసెంబర్‌కు ముందు గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల అమలుకు సంబంధించి తప్పనిసరిగా ఈ ప్రభుత్వానికి నివేదించాలని ఆదేశించారు. నిర్ణయాలను అమలు చేసే సమయంలో సీఎండీలు తప్పనిసరిగా ఎనర్జీ సెక్రెటరీని సంప్రదించాలని సూచించారు. జల విద్యుత్ కేంద్రాల్లో సాంకేతిక సమస్యలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, ఇందులో ఎలాంటి అలసత్వం వహించొద్దన్నారు. ఎస్పీడీసీఎల్ ఆధ్వర్యంలో 227 సబ్‌స్టేషన్ల నిర్మాణానికి ప్రక్రియ మొదలైందనీ, దానిలో 113 సబ్ స్టేషన్లకు స్థల సమస్య లేదనీ, మిగతా వాటికి కలెక్టర్లు స్థలాలు కేటాయించాల్సి ఉందన్నారు. కాళేశ్వరం, ఇతర లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు వినియోగిస్తున్న విద్యుత్, అవుతున్న ఖర్చుకు సంబంధించి నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో ఎనర్జీ సెక్రెటరీ సందీప్‌కుమార్ సుల్తానియా, ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ, ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్‌రెడ్డి, ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నవచిత్రం

సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లే తంగలాన్


విక్రమ్

విక్రమ్ విలక్షణ నటనకు చిరునామా. ఆయన నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి తదితన చిత్రాలెన్నో నటుడిగా ఆయన ప్రత్యేకతను చూపించాయి. ఎప్పటికప్పుడు సరికొత్తగా ప్రేక్షకుల్ని అలరించే ఆయన 'తంగలాన్'తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందించారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్ పై నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. ఈ సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ హీరోయిన్లుగా నటించారు.
స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నేడు (గురువారం) వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ నేపథ్యంలో హీరో విక్రమ్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

నేను నటించిన శివపుత్రుడు, అపరిచితుడు, నాన్న, ఐ వంటి మూవీస్ లాగే తంగలాన్ ఒక డిఫరెంట్ మూవీ. ఇదొక ఎమోషనల్ మూవీ. రా కంటెంట్‌తో ఉంటుంది. ఈ స్క్రిప్ట్ చేసిన తర్వాత రంజిత్ ఒక ట్రాన్స్‌లోకి వెళ్లిపోయాడు. సినిమా గ్రామర్ పాటించని సినిమా ఇది. పాటలు, ఫైట్స్, ఇంటర్వెల్ బ్లాక్, క్లైమాక్స్ ఇలా పా.రంజిత్ డిజైన్ చేయలేదు. ఈ సినిమా నాకొక బ్యూటిఫుల్ ఎక్స్‌పీరియన్స్.

నేను ఇప్పటిదాకా ఇలాంటి మూవీ చేయలేదు. ఇంత కష్టపడి చేయలేదు. దానికి కారణం..మా డైరెక్టర్ పా.రంజిత్. ఆయన నా దగ్గరకు ఒక కమర్షియల్ కథ తీసుకురాలేదు. పా.రంజిత్ కెరీర్‌లో కమర్షియల్ మూవీస్‌తో పాటు ఆర్టిస్టిక్ మూవీస్ చేస్తూ బ్యాలెన్స్‌గా కెరీర్ సాగిస్తున్నారు. తన సినిమాలతోనే దర్శకుడిగా ఆయన ఐడియాలజీ, స్పెషాలిటీ చూపించారు. పా.రంజిత్ చేసిన గొప్ప సినిమాల్లో తంగలాన్ ఒకటి అవుతుంది.

ప్రేక్షకుల్ని తంగలాన్ తన ప్రపంచంలోకి తీసుకెళ్తుంది. జ్ఞానవేల్ నాకు ఇలాంటి మంచి సినిమా ఇచ్చినందుకు థ్యాంక్స్. ఇది మా కాంబినేషన్‌లో ఫస్ట్ మూవీ. ఇందులో రెండు క్యారెక్టర్స్ చేశాను. క్యారెక్టర్స్‌లో సహజంగా కనిపించేందుకు శారీరకంగా చాలా శ్రద్ధ తీసుకున్నాను.

ఇదొక బ్యూటిఫుల్ అడ్వెంచరస్ మూవీ. డైరెక్టర్ రంజిత్ తన ఆర్ట్ ఫామ్‌లో అందంగా రూపొందించాడు. మీకు సర్‌ప్రైజ్‌గా ఉండాలని సినిమా గురించి ఏమీ రివీల్ చేయడం లేదు. ఈ సినిమాలో అడ్వెంచర్, మెసేజ్, మ్యాజిక్, ఎమోషన్స్ ఉన్నాయి. ఇది పాన్ ఇండియా కాదు వరల్డ్ స్టేజీ మీదకు తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారు జ్ఞానవేల్ రాజా.మీరు థియేటర్స్‌కు వచ్చినప్పుడు తప్పకుండా ఈ కంటెంట్‌తో కనెక్ట్ అవుతారు.

సీజనల్ వ్యాధుల నిరోధానికి పటిష్ట నిఘా

సీఎస్ శాంతికుమారి



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీజనల్ వ్యాధుల నిరోధానికి పటిష్టమైన నిఘా పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. పచ్చదనం కార్యక్రమం, సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలపై బుధవారం ఆమె జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పాఠశాలలు, హాస్టళ్లు సందర్శించి వ్యాధులు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని సూచించారు. అక్కడ ఆహారం, పారిశుధ్యంపై తనిఖీ చేయాలన్నారు. రెస్పాన్స్ టీంలను యాక్టివేట్ చేయాలని కోరారు. అన్ని ప్రభుత్వాస్పత్రుల్లో నాణ్యమైన సేవలందేలా సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రయివేటు ఆస్పత్రులు దోపిడీ చేయకుండా ఆ ఆస్పత్రుల యాజమాన్యాలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు కలెక్టర్లను అభినందించారు. వీధి కుక్కలకు స్టెరిలైజేషన్ కార్యక్రమం చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

విద్యావ్యవస్థ ఆగమైంది : డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో విద్యావ్యవస్థ ఆగమైపోయిందని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు విమర్శించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ర్యాంకింగ్ ఫ్రేమ్ వర్క్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా సంస్థల పనితీరు దీనికి అద్దం పడుతున్నదని తెలిపారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ర్యాంకు 70వస్థానానికి పడిపోయిందన్నారు. మిగతా యూనివర్సిటీల పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలిపారు. అగ్రికల్చర్ విభాగంలో ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ 37వ స్థానానికి దిగజారిందని చెప్పారు. కళాశాలల విభాగంలో టాప్-100లో తెలంగాణ నుంచి ఒక్క కాలేజీ కూడా ఎంపిక కాలేదని విమర్శించారు. రాష్ట్రంలోని యూనివర్సిటీల్లో 2400 ఖాళీలు వెక్కిరిస్తున్నాయనీ, ఓయూలో 1268 పోస్టులకు 848 ఖాళీలు, కాకతీయలో 403 పోస్టులకు 293 ఖాళీలున్నాయని వివరించారు. ఖాళీలపై రాష్ట్ర సర్కారు హైపవర్ కమిటీలు వేసి కాలంవెళ్లదీస్తున్నదని విమర్శించారు. కనీసం వీసీలను కూడా నియమించలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. రూ.7510 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, ఉపకార వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయని చెప్పారు. రాష్ట్రంలో 14,028 స్కూళ్లలో విద్యార్థినులకు టాయిలెట్స్ కూడా లేవన్నారు. 24వేల టీచర్ పోస్టుల భర్తీ ఏమైందని ప్రశ్నించారు. రాష్ట్రంలో 30 వేల ప్రభుత్వ పాఠశాలల్లో 29 లక్షల మంది విద్యార్థులుంటే.. 10 వేల ప్రయివేటు స్కూళ్లలో 30 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీల పట్ల నిర్లక్ష్యం వీడి రీసెర్చ్ కోసం నిధులు కేటాయించాలనీ, వీసీల నియామకం పూర్తి చేయడంతో పాటు స్కూళ్లలో టీచర్ల నియామకం చేపట్టాలని డిమాండ్ చేశారు.

జమ్ముకాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్

- ఆర్మీ కెప్టెన్ మృతి



జమ్ము : జమ్ము కాశ్మీర్‌లోని దొడా జిల్లాలో అస్సార్ అడవుల్లో ఉగ్రవాదులతో బుధవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆర్మీ కెప్టెన్ ఒకరు మరణించారు. మరో పౌరుడు గాయపడ్డాడు. ఈ ఎన్‌కౌంటర్‌లో నలుగురు తీవ్రవాదులను మట్టుబెట్టారు. రాష్ట్రీయ రైఫిల్స్, జమ్ము కాశ్మీర్ పోలీసుల బృందం సంయుక్తంగా తనిఖీలు చేస్తుండగా ఈ ఎన్‌కౌంటర్ సంభవించింది. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశం నుండి రైఫిల్‌ను, కొంత మందుగుండు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం సాయంత్రం తీవ్రవాదులతో మొదలైన కాల్పులు బుధవారం ఉదయం వరకు కొనసాగాయి. ఆ ప్రాంతంలో ఇప్పటికీ గాలింపు చర్యలు కొనసాగుతునే వున్నాయి. మరణించిన వ్యక్తిని 48 రాష్ట్రీయ రైఫిల్స్‌కి చెందిన కెప్టెన్ దీపక్‌సింగ్‌గా గుర్తించారు. తీవ్రంగా గాయపడిన సింగ్‌ను తొలుత మిలటరీ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ ఆయన మరణించారు.

శివ్‌ఘర్-అస్సార్ ప్రాంతంలో విదేశీ ఉగ్రవాదుల బృందం దాక్కుందనే సమాచారం రావడంతో వారిని వెతికేందుకు సంయుక్త బృందం గాలింపు చర్యలు చేపట్టింది. ఆ సందర్భంగా దట్టంగా వున్న అటవీ ప్రాంతంలో ఈ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుందని అధికారులు తెలిపారు. ఈ తుపాకుల హెూరులో ఒక పౌరుడు కూడా గాయపడ్డాడు. రక్తంతో తడిసిన నాలుగు బ్యాక్‌పాక్‌లను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఎం-4 కార్బైన్‌లు కూడా దొరికాయని అధికారులు తెలిపారు. అస్సార్‌లోని నదికి సమీపంలో తీవ్రవాదులు మాటు వేశారని, పొరుగున గల ఉధంపూర్ జిల్లాలోని పాట్నీటాప్‌కు సమీపంలో గల అడవుల నుండి వారు దొడా జిల్లాలోకి ప్రవేశించారని అధికారులు వెల్లడించారు. అక్కడ భద్రతా బలగాలు, తీవ్రవాదుల మధ్య కాల్పులు జరిగిన తర్వాత తప్పించుకోవడానికి ఇటువైపునకు వచ్చారని తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆరుగంటల సమయంలో తీవ్రవాదులతో భద్రతా బలగాలు కమ్యూనికేషన్ ఏర్పాటు చేసుకున్నారని, వారిని లొంగిపోవాల్సిందిగా కోరారని, ఆ తర్వాత అరగంటకే ఎన్‌కౌంటర్ ప్రారంభమందని చెప్పారు. బుధవారం ఉదయం వరకు కాల్పులు కొనసాగుతునే వున్నాయని చెప్పారు. స్వాతంత్ర్య దినోత్సవ సంబరాల వేళ జమ్ము కాశ్మీర్‌లో భద్రతా బలగాలు హై అలర్ట్‌ను ప్రకటించాయి.

18న సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు

- ప్రభుత్వ ఉత్తర్వులు జారీ

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను ఈనెల 18న తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ప్రతి సంవత్సరం ఆగస్టు 18న జయంతి ఉత్సవాలు, ఏప్రిల్ 2వ తేదీన వర్ధంతి కార్యక్రమం నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు. స్టేట్ ఫెస్టివల్‌గా ఈ ఉత్సవాలను నిర్వహించనున్నట్టు వెల్లడించారు.

SOUTH INDIAN Bank

Kukatpally Branch
Plot No.541 & 542, Unit No. G2 & G3, 6th Phase
KPHB Colony, Kukatpally, Hyderabad-500 072

Gold Auction

Whereas, the authorized officer of **The South Indian Bank Ltd.**, issued Sale notice(s) calling upon the borrower to clear the dues in gold loan availed by him. The borrower had failed to repay the amount, notice is hereby given to the borrower and the public in general that the undersigned will conduct auction of the gold ornaments strictly on **"As is What is Basis"& "Whatever there is Basis"& "Without recourse Basis"**. The auction will be conducted at our Kukatpally Branch on **17.08.2024 at 03:00 pm to 04:00pm.**

SL no	Borrower Name	Account No.	Gold Gross Weight	Gold Net Weight
1	Katakam Tejaswini	0514 653 48714	158.17	135 grms
2	Katakam Tejaswini	0514 653 48836	46.83	41.00 grms
3	Katakam Tejaswini	0514 653 48837	53.06	50.00 grms
4	Katakam Tejaswini	0514 653 48838	63.99	57.00 grms
5	Katakam Tejaswini	0514 653 48866	53.8	50.9 grms
6	Katakam Tejaswini	0514 653 48867	13.9	13.2 grms
7	Katakam Tejaswini	0514 653 49556	111.63	101.65 grms
8	Katakam Tejaswini	0514 653 49658	158.42	146.30 grms
9	Katakam Tejaswini	0514 653 49659	86.20	74.00 grms
10	Katakam Tejaswini	0514 653 49660	63.00	56.00 grms
11	Katakam Tejaswini	0514 653 49952	24.02	22.10 grms
12	Katakam Tejaswini	0514 653 49979	145.87	126.00 grms
13	Katakam Tejaswini	0514 653 50029	34.08	28.00 grms
14	Katakam Tejaswini	0514 653 49897	115.48	92.5 grms

Please Contact: **040-23051174, 7032585539** for more information, detailed terms& conditions

Sd/- Branch Manager, The South Indian Bank Ltd.

VICEROY HOTELS

VICEROY HOTELS LIMITED

CIN: L55101TG1965PLC001048
Regd.Off: 8-2-120/112/88 & 89, Aparna Crest, 3rd Floor, Road No. 2, Banjara Hills, Hyderabad – 500 034, Telangana; Ph: 040 40204383
Website: www.viceroyhotels.in | **Email:** info@viceroyhotels.in

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా వైస్రాయ్ హెూటల్స్ లిమిటెడ్ యొక్క 59వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజీఎం") తేది **09, సెప్టెంబర్, 2024, సోమవారం ఉ.11-00 గం.కు (ఐఎస్‌టి)** వీడియో కాన్ఫరెన్స్ (విసి)/ దృశ్య శ్రవణ మాధ్యమాల ద్వారా (ఓఎవిఎం) ఏజీఎంలోని నియమాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా నిర్వహించబడును.

కోవిడ్-19 విపత్కర పరిస్థితుల దృష్ట్యా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్ తేది:5, మే,2020 మరియు దీనితో పాటుగా చదవదగిన సర్క్యులర్స్ తేది:8,ఏప్రిల్,2020, 13,ఏప్రిల్,2020, జూన్15,2020, సెప్టెంబర్,28,2020, డిసెంబర్31,2020, జూన్23, 2021, డిసెంబర్08,2021, మే5, 2022 మరియు 13,మే,20222 (వీటన్నింటిని కలుపుకొని "సర్క్యులర్స్"గా రిఫర్ చేసుకోవాలి) దీనికి అనుగుణం విసి/ఓఎవిఎం ద్వారా సభ్యుల యొక్క భౌతిక హాజరు లేకుండా ఉమ్మడి వేదిక లేకుండా 59వ ఏజిఎం నిర్వహించబడును.

పైన పేర్కొన్న సర్క్యులర్స్‌కు సమ్మతిగా ఏజిఎం నోటీసు మరియు వార్షిక నివేదిక యొక్క ఎలక్ట్రానిక్ కాపీలు కంపెనీ వద్ద/ డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద అందుబాటులో ఉన్న వాటాదారులందరి ఇ-మెయిల్ చిరునామాలకు 14-08-2024 తేదీన సెబి సర్క్యులర్ తేది:12,మే,2020 ప్రకారం పంపించడం జరిగింది.

కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 91కు అనుగుణంగా, సభ్యుల యొక్క రిజిస్టర్& కంపెనీ యొక్క వాటాల బదిలీ పుస్తకాలు **తేది:03-09-2024 నుంచి 09-09-2024 వరకు (రెండు రోజులు కలుపుకొని)** వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహణ నేపథ్యంలో మూసివేయబడి ఉంటాయి.

విసి/ఓఎవిఎం ద్వారా ఏజిఎం హాజరయ్యేందుకు వీలుగా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) వారు సౌకర్యాన్ని కల్పిస్తున్నారు. సభ్యులంతా దీనికి సంబంధించిన యాక్సెస్‌ను www.evotingindia.comవద్ద పొందవచ్చును.

కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 108 ప్రకారం మరియు సెబి (ఎల్ఓఆర్‌డి) రెగ్యులేషన్స్,2015లోని రెగ్యులేషన్ 44 ప్రకారం కంపెనీ వారు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఓటింగ్ నమోదుచేసేందుకు వీలుగా నోటీసులో పేర్కొన్న నిబంధనలకు అనుగుణంగా మరియు ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ లిమిటెడ్ (సిడిఎస్ఎల్) ఎలక్ట్రానిక్ ఓటింగ్ విధానం ద్వారా ఓటు నమోదు చేసే అవకాశాన్ని కల్పిస్తున్నారు. రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేసే సౌకర్యంతో పాటుగా ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఇ-ఓటింగ్ విధానాన్ని సిడిఎస్ఎల్ వారి ద్వారా కల్పించబడుతుంది. సభ్యులంతా దిగువ అంశాలను అంశాలను గమనించాల్సిందిగా కోరడమైనది.

1) 59వ ఏజిఎం నోటీసులో పేర్కొన్న అంశాలకు అనుగుణంగా వాణిజ్య నిర్వహణలో భాగంగా ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా ఏజిఎం నిర్వహించబడును.
2) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం **06-09-2024 తేదీన**, ఉ.గం.9-00కు ప్రారంభమవుతుంది.
3) రిమోట్ ఇ-ఓటింగ్ విధానం **08-09-2024 తేదీన**, సా.గం.5-00కు ముగిస్తుంది.
4)ఓటింగ్ నిర్ధారణ కోసం ఎలక్ట్రానిక్ విధానం లేదా ఏజిఎం ద్వారా కటాఫ్‌తేదీగా **02-09-2024** నిర్ణయించబడింది.
5) కంపెనీ యొక్క వాటాలను కలిగివున్న వ్యక్తి మరియు కంపెనీ నుంచి ఏజిఎం నోటీసు పొందిన తర్వాత helpdesk.evoting@cdslindia.comకు మెయిల్ పంపించి యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందవచ్చును.
6) ఏజిఎం కొనసాగుతున్న సమయంలో సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యూల్ అందుబాటులో ఉంటుంది మరియు విసి సౌకర్యం ద్వారా ఏజిఎంకు హాజరైన సభ్యులు, ఎవరైతే రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా తీర్మానాలపై ఓటు నమోదు చేయలేదో వారంతా, ఏజిఎం కొనసాగుతున్న సమయంలో ఓటింగ్ నమోదు చేయవచ్చును. ఏజిఎం కంటే ముందుగా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఓటింగ్ నమోదు చేసినవారు ఏజిఎంకు హాజరు కావొచ్చును మరియు మరోసారి ఓటు నమోదు చేసేందుకు అనుమతించబడరు.
7) సభ్యులు ఎవరైతే వారి యొక్క ఇ-మెయిల్ చిరునామాలను రిజిస్టర్ చేసుకోలేదో వారంతా సంబంధిత డిపాజిటరీలు/కంపెనీ/రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా ఆర్తీ కన్సల్టెంట్స్ ప్రయివేట్ లిమిటెడ్ వద్ద రిజిస్టర్ చేసుకోవాలి. ఈక్రమంలో 2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క వార్షిక నివేదికను 59వ వార్షిక సర్వసభ్య సమావేశం నోటీసుతో పాటుగా పొందవచ్చును.
8) ఏజిఎం నోటీసు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.viceroyhotels.com వద్ద మరియు సిడిఎస్ఎల్ యొక్క వెబ్‌సైట్ htttps://www.evotingindia.com/ వద్ద కూడా అందుబాటులో ఉంటుంది.
9) ఇ-ఓటింగ్‌కు సంబంధించి తరుచుగా అడిగిన ప్రశ్నలు (ఎఫ్ఏక్యూ) మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ కోసం వాటాదారులంతా డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద సంప్రదించి https://www.evotingindia.co.in వద్ద నుంచి పొందవచ్చును లేదా శ్రీ ఐఎల్ఏ రవీంద్రబాబు, సిఎఫ్ఓ, 10ఎ, ట్రాంక్విల్ నెస్ట్ కామకోటి నగర్, మూడో మెయిన్ రోడ్డు, పళ్లికరణై, చెన్నై, కాంచీపురం-600010, తమిళనాడు, ఇ-మెయిల్ ఐడి:secretarial@viceroyhotels.in **ఫోన్ నెంబర్: +91 9949046999.**

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల కొరకు మరియు తరఫున
For Viceroy Hotels Limited
సం/-
రవీందర్ రెడ్డి కొండారెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్ & సిఇఓ
(DIN: 00040368))

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2024

NAGARJUNA AGRITECH LIMITED

CIN: L01119TG1987PLC007981
Regd.off: 56, Nagarjuna Hills, Panjagutta, Hyderabad, Telangana, 500082
URL: www.nagarjunaagritechlimited.com, email:csnatl2020@gmail.com

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి ఆదాయం	0.61	73.66	45.62	246.51
2	పూర్తి వ్యయాలు	16.9	-136.99	116.29	318.3
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం)(పన్ను & మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-7.88	218.53	-69.78	-44.38
4	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-7.88	-199.98	585.53	417.35
5	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలతరువాత)	-7.88	-258.98	585.53	358.35
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్నుతరువాత)	-7.88	-239.28	585.53	378.05
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	93691000	93691000	93691000	93691000
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1) బేసిక్ 2) డైల్యూటెడ్	-0.08	-2.76	6.25	3.82

గమనిక:
1) 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికంకొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు ఆడిట్‌కమిటీచే సమీక్షించబడినవి మరియు 13.08.2024 నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఆర్థిక ఫలితాలు సిద్ధంచేయబడినవి.
2) ఇండియాలో సాధారణంగా ఆమోదించిన ఇతర అకౌంటింగ్ విధానాలుమరియు అందులోని జారీచేసిన సంబంధిత రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013లోని ఐఎన్‌డిఏ ఎస్-34- ఇంటీరిమ్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్ సెక్షన్ 133లోని పేర్కొన్న గుర్తించిన మరియు మెజర్‌మెంట్ ప్రిన్సిపల్స్‌ను అనుసరించి పై ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3) కంపెనీ యొక్క వ్యాపార స్వభావం డెవలపింగ్ గేమింగ్ సాఫ్ట్‌వేర్.
4) పోల్చుట నిమిత్తం గత కాలవ్యవధి అంకెలు అవసరమైనచోట రీగ్రూప్‌చేయబడినవి.
5) కంపెనీ సింగిల్ సెగ్మెంట్‌ను నిర్వహిస్తున్నది, కావున సెగ్మెంట్ రిపోర్టింగ్ అవసరంలేదు.

For Nagarjuna Agritech Limited
సం/-
డా.కె వి ఎల్ఎన్ రాజు
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 13-08-2024

SAMPRE NUTRITIONS LIMITED

CIN No.: **L15499TG1991PLC013515**
Regd Office: Plot No. 133, Industrial Estate, Medchal - 501401, Telangana.
www.sampreltd.com Email: gurbani@gurbanigroup.in

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు మూడు నెలల కొరకు ఆడిట్‌చేయని (స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్) ఆర్థిక ఫలితాల యొక్క సారంశం రూ.లక్షల్లో

క్ర.సం	వివరాలు	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30/06/2024	స్టాండ్‌అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30/06/2023	స్టాండ్‌అలోన్: ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31/03/2024	స్టాండ్‌అలోన్: ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31/03/2023	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30/06/2024	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31/03/2024
1.	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం (నికర)	453.74	745.26	2526.49	3717.90	453.74	2526.49
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	24.64	(79.48)	56.53	41.73	9.89	48.76
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	24.64	(79.48)	56.53	41.73	9.89	48.76
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికరలాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	24.64	(79.48)	30.95	34.70	9.89	23.18
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	24.64	(79.48)	30.95	34.70	9.89	23.18
6.	ఈక్విటీ వాటామూలధనం	897.00	687.00	727.00	687.00	897.00	727.00
7.	ఇతర ఈక్విటీ	--		1527.71	1428.75	--	1519.93
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున)						
	బేసిక్	0.27	(1.16)	0.43	0.61	0.11	0.32
	డైల్యూటెడ్	0.27	(0.84)	0.33	0.37	0.11	0.24

గమనికలు:
1) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన 30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం మరియు మూడు నెలలకు స్టాండ్‌అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక నమూనా పై పేర్కొన్న వాటికి సారాంశం. ముగిసిన త్రైమాసికం మరియు ఆర్థిక సంవత్సరానికి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల పూర్తి ఫార్మాట్ వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: (www. bseindia.com) లో అందుబాటులో ఉన్నాయి.
2) త్రైమాసిక కాలంలో మినహాయింపుగల మరియు అసాధారణ ఐటంలు లేవు.

For Sampre Nutritions Limited
సం/-
బ్రహ్మ గుర్బానీ,
మేనేజింగ్ డైరెక్టర్

తేది:13-08-2024
ప్రదేశం: మేడ్చల్

MANOR ESTATES AND INDUSTRIES LIMITED

Regd.Office: S.No.321, Kallakal Village, Toopran Mandal, Medak Dist.,Telangana - 502336, India
CIN: L45400TG1992PLC014389 Phone: 8897642711 Email: meilmedak@gmail.com Website: www.meilmedak.in

30.06.2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్‌అలోన్ ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో ఇపిఎస్ మినహా)

వివరాలు	ముగిసిన త్రైమాసికం 30-06-2024 (ఆడిట్‌చేయనివి)	సంబంధిత త్రైమాసికం Qrtr 30-06-2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరం 31-03-2024 (ఆడిట్‌చేసినవి)	ముగిసిన సంవత్సరం 31-03-2023 (ఆడిట్‌చేసినవి)
ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం (నికర)	-	4.21	4.25	2.87
కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	(15.74)	(10.96)	(55.95)	(60.01)
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(15.74)	(10.96)	(55.95)	(60.01)
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల ఐటంల తరువాత)	(15.74)	(10.96)	(55.95)	(60.01)
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(15.74)	(10.96)	(55.95)	(60.01)
చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	823.50	823.50	823.50	823.50
రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపిన విధంగా) రివాల్యూషన్ రిజర్వును మినహాయించి)	(1,105.97)	(1,050.02)	(1,105.97)	(1,050.02)
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)				
(ఎ) బేసిక్	(0.19)	(0.13)	(0.68)	(0.73)
(బి) డైల్యూటెడ్	(0.19)	(0.13)	(0.68)	(0.73)

1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.08.2024న నిర్వహించిన వారి సంబంధిత సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. **2)** సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్స్ రిక్వైర్‌మెంట్) రెగ్యులేషన్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ముగిసిన త్రైమాసికం ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్: www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.meilmedak.in పై అందుబాటులో ఉంటాయి. **3)** ఎల్ఓడిఆర్ రెగ్యులేషన్స్‌లోని రెగ్యులేషన్ 52(4)లో పేర్కొన్న ఇతర లైన్ ఐటంల కొరకు సంబంధిత డిస్‌క్లోజర్లను స్టాక్ ఎక్స్ఛేంజీలు (బాంబే స్టాక్ ఎక్స్ఛేంజీల)లకు అందించబడ్డాయి మరియు దీని యుఆర్ఎల్‌లో యాక్సెస్ చేయవచ్చును. **4)** కంపెనీ సింగిల్ సెగ్మెంట్‌లో రియల్ ఎస్టేట్ మరియు కన్‌స్ట్రక్షన్ ఆక్టివిటీ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నది.

సం/-
రిషబ్ అగర్వాల్
పూర్తికాలిక డైరెక్టర్
DIN: 06963740

ప్రదేశం: మెదక్
తేది: 14-08-2024

భాస్కర్ ఆగ్రోకెమికల్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్: ఫ్లాట్ నెం.73, వెస్టన్ హోమ్స్, 3వ అంతస్తు, కావూరి హిల్స్, ఫేజ్-2, జూబ్లీహిల్స్, హైదరాబాద్-500033, తెలంగాణ.
CIN: L24219TG1988PLC008331 Website: www.bhaskaragro.com

జూన్ 30, 2024తో ముగిసిన 3 నెలలు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు (Rs. In Lakhs)

క్రమ సంఖ్య	వివరాలు	3 నెలల ముగింపు 30-06-2024 ఆడిట్ కాని	3 నెలల ముగింపు 31-03-2024 ఆడిట్ కాబడిన	3నెలల ముగింపు 30-06-2023 ఆడిట్ కాని	సంవత్సరం ముగింపు 31-03-2024 ఆడిట్ కాబడిన
1.	కార్యకలాపాల నుండి ఆదాయం (స్థూల ఆదాయం)	1167.23	951.46	733.44	6668.67
2.	మొత్తం ఆదాయం	1167.23	951.46	733.44	6668.67
3.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) అసాధారణమైన ఐటమ్స్ మరియు పన్నులకు ముందు	(235.17)	(123.80)	(270.08)	265.35
4.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) పన్నుకు ముందు, అసాధారణమైన ఐటమ్స్ తరువాత	(235.17)	(123.80)	(270.08)	265.35
5.	కాలవ్యవధి కొరకు నికరలాభం (నష్టం) పన్ను మరియు అసాధారణమైన ఐటమ్స్ తరువాత	(178.01)	(89.85)	(203.49)	174.18
6.	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	0.17	(1.56)	0.75	0.68
	ఈక్విటీ వాటా మూలధనం	519.80	519.80	519.80	519.80
7.	రిజర్వు, రీవాల్యుయేషన్ రిజర్వ్ మినహా	484.33	687.07	465.33	687.07
8.	ప్రతి షేరుపై రాబడి				
	బేసిక్	(3.42)	(1.72)	(3.91)	3.34
	డైల్యూటెడ్	(3.42)	(1.72)	(3.91)	3.34

గమనిక:
1. పై ఆర్థిక నివేదికలను ఆడిట్ కమిటీ పరిశీలించడం జరిగింది, ఆగష్టు14, 2024న జరిగిన సమావేశంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ దీనిని ఆమోదించారు. జూన్ 30, 2024తో ముగిసిన 3 నెలలు ఫలితాలను మా స్టాట్యుటరి ఆడిటర్లు పరిమితంగా పరిశీలించడం జరిగింది.
2. పైన తెలిపినవి, సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఫైల్ చేయబడిన క్వార్టర్లీ ఫైనాన్షియల్ రెగ్యులేషన్ యొక్క సవిస్తారమైన ఫార్మెట్‌లో నుండి తీసుకోబడిన సారం మాత్రమే. 3 నెలల ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు BSE లిమిటెడ్ వారి వెబ్‌సైట్ (https://www.bseindia.com) నందు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.bhaskagro.com నందు అందుబాటులో కలవు.
కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంలకు ముందు)	754.69	766.32	798.04	2957.61
పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	754.69	766.32	798.04	2957.61
పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటెంల తరువాత)	508.73	569.37	593.07	2207.44
కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైజింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	508.73	569.37	593.07	2207.44
ఈక్విటీ వాటా మూలధనం	225.00	225.00	225.00	225.00
గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివాల్యూయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	20263.06
వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) (రూ.ల్లో)				
1. బేసిక్ :	22.61	25.31	26.36	98.11
2. డైల్యూటెడ్ :	22.61	25.31	26.36	98.11

కంపెనీ యొక్క ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల యొక్క కీ నంబర్లు:

(రూ॥ లక్షలలో)

వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం 30.06.2024 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.03.2024 ఆడిట్‌చేసినవి	ముగిసిన త్రైమాసికం 30.06.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2024 ఆడిట్‌చేసినవి
ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	3366.65	3342.97	2826.60	12425.46
పన్నుకు ముందు లాభం	675.79	731.18	698.97	2730.97
పన్ను తరువాత లాభం	500.71	555.05	518.05	2036.53

గమనిక: సెబీ (లిస్టింగ్ అండ్ అధర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలు చేయబడిన 30 జూన్, 2024తో త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల (స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్) యొక్క వివరణాత్మక నమూనాకు పై పేర్కొన్నవి సారాంశం. పై పేర్కొన్న ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు బిఎస్ఇ స్టాక్ ఎక్ఛేంజీ వెబ్‌సైట్ అనగా www.bseindia.com మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.veljan.in పై కూడాను అందుబాటులో ఉన్నాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
సం/-
యు. శ్రీ క్రిష్ణ,
ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ & సిఇఓ
DIN: 008880274

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-08-2024

CDG Petchem Limited

Regd. & Corp Office: Shyam Arihant, 1-8-304 to 307/10&11, Pattigadda Road, Secunderabad-500003
Telangana, India, Tel: 040-27909001, 66494900/1/2, Email: corporate@dugargroup.net
CIN:L51100TG2011PLC072532

30 జూన్, 2024తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్ చేయనివి 30.06.2024	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేసినవి 31.03.2024	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30.06.2023	స్టాండ్అలోన్: ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31.03.2024	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం ఆడిటచేయనివి 30.06.2024	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేసినవి 31.03.2024	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికం ఆడిట్‌చేయనివి 30.06.2023	కన్సాలిడేటెడ్: ముగిసిన సంవత్సరం ఆడిట్‌చేసినవి 31.03.2024
1.	ఆపరేషన్‌ల నుడి పూర్తి ఆదాయం (నికర)	269.67	264.51	475.77	1,607.81	642.26	733.47	1,064.54	4,126.47
2.	పన్నుకు ముందు నికర లాభం	(45.24)	42.87	1.60	(95.05)	(45.47)	(45.23)	(2.79)	(59.36)
3.	పన్నుల తరువాత నికర లాభం	(48.39)	(39.46)	1.14	(91.64)	(48.43)	(41.27)	2.50	(55.28)
4.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(48.39)	(39.46)	1.14	(91.64)	(48.43)	(41.27)	2.50	(55.28)
5.	ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున)	307.75	307.75	307.75	307.75	307.75	307.75	307.75	307.75
6.	బ్యాలెన్ షీట్స్‌లో చూపినట్లుగా ఇతర ఈక్విటీ								
7.	కాలవ్యవధి కొరకు వాటా ఒక్కింటికి రాబడి (ముఖ విలువ రూ.10/- చొప్పున) బేసిక్ & డైల్యూటెడ్ (రూ.)	(1.57)	(1.40)	0.04	(2.98)	(1.57)	(1.80)	0.08	(1.80)

కంపెనీకి పై పేర్కొన్న కాలవ్యవధుల కొరకు రిపోర్టుకు ఏదేని మినహాయింపుగల లేదా అసాధారణ ఐటంలు లేవు.


ముఖ్యాంశాలు:
1. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియుడిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీతో దాఖలుచేసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్న వాటికి సారాంశం. త్రైమాసికం యొక్క ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్లు: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: (www.procurepoint.in) పై కూడా లభించును.
2. జూన్, 2024తో ముగిసిన త్రైమాసికపు ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసుచేయబడినవి మరియు ఆ తరువాత 13 ఆగష్టు,2024 తేదీన నిర్వహించబడిన వారి సంబంధిత సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి. కంపెనీ యొక్క ఆడిటర్లు ఆర్థిక ఫలితాలకు సంబంధించి పరిమిత సమీక్షను నిర్వహించారు.
3. ప్రస్తుత కాలవ్యవధుల అంకెలను పోల్చుటకు వీలుగా అవసరమైనచోట గత కాలవ్యవధుల అంకెలు రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.

For CDG Petchem Limited
సం/-
మనోజ్ కుమార్ దుగర్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00352733

ProcurePoint E - Sourcing

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 13 ఆగష్టు, 2024

స్వరాజ్యం కోసం సాగిన సుదీర్ఘపోరాటంలో పరోక్షంగా, ప్రత్యక్షంగా పాల్గొన్న మహిళలెందరో. పాలక పక్షాలకు వ్యతిరేకంగా ప్రత్యక్ష కార్యాచరణకు దిగిన వారికి ప్రతిఫలంగా పలురకాల శిక్షలు లభించాయి. భారత జాతీయోద్యమానికి సహాయ, సహకారాలు అందించి ప్రపంచానికి తెలియకుండా ఉండిపోయిన ఆడపడుచులు ఎందరో. ఆ తల్లుల త్యాగాలు ఎంత శ్లాఘనీయమైనవైనా అధికారిక చిట్టాలకెక్కి అక్షరరూపం ధరించక పోవడంతో వారి వివరాలు తర్వాతి తరానికి అందుబాటులో లేకుండా పోయాయి. ప్రత్యక్ష పోరులో శిక్షలకు గురైన వారి వివరాలు మాత్రం ఆనాటి ప్రభుత్వ, పోలీసుల రికార్డులలో నిక్షిప్తమై ఉన్నందున కొంతలో కొంత ఆ యోధురాండ్ర సమాచారం లభ్యం అవుతుంది. ఈ విధంగా ప్రభుత్వ, పోలీసు రికార్డుల ఆధారంగా తయారైన గ్రంథాలలో స్థానం పొందిన తెంగాణ రాష్ట్రానికి చెందిన ముస్లిం మహిళా యోధులు కొందరు. ఈ రోజు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వారి పరిచయం క్లుప్తంగా నేటి మానవిలో...



సేకరణ: సయ్యద్ నశీర్ అహమ్మద్ రచించిన 'భారత స్వాతంత్ర్యోద్యమంలో తెలంగాణ ముస్లిం యోధులు' పుస్తకం నుండి

స్వాతంత్ర్యోద్యమంలో తెలంగాణ ముస్లిం మహిళా యోధులు

తొలి మహిళా మంత్రిగా...



మసుమా బేగం... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి మహిళా మంత్రి, తొలి ముస్లిం మంత్రి, మొత్తం భారత దేశంలోనే మంత్రి పదవిని చేపట్టిన తొలి ముస్లిం మహిళ అయిన ఈమె 1902 అక్టోబర్ 7న హైదరాబాద్‌లో జన్మించారు. తల్లి తయ్యిబా బేగం, తండ్రి ఖదీవ్ జంగ్. విద్యావంతురాలు, సంఘసేవకురాలైన తల్లి ద్వారా ఈమె ప్రభావితమయ్యారు. తయ్యిబా పత్రికల్లో వ్యాసాలు, నాలుగు నవలలు కూడా రాశారు. తండ్రి వైద్యశాఖలో ఉప డైరెక్టర్‌గా చేశారు. ఈమె కుటుంబం మొత్తం రాజకీయ నేపథ్యం కలిగిందే. మాసుమా 9 ఏండ్ల వయసులో లేడి హైదరి క్లబ్‌లో సభ్యురాలిగా చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడంతో పాటు విద్యావ్యాప్తికి నడుం కట్టారు. 1921లో విద్యావ్యాప్తి కోసం అంజుమన్- యే- ఖవాతీన్ సంస్థకు అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టారు. 1927లో అఖిల భారత మహిళా సంస్థ హైరదాబాద్ నగర శాఖ ఏర్పాటు చేసి పలు బాధ్యతలను నిర్వహించారు. లండన్ ఉమెన్స్ కాన్ఫెరెన్స్ అహ్వానం మీద లండన్ వెళ్లారు. జాతీయోద్యమంలో భాగంగా ఉనికిలోకి వచ్చిన పలు సంఘాలలో ఆమె సభ్యురాలయ్యారు. 1952లో షాలిబండ నియోజకవర్గం నుండి పోటీ చేసి గెలిచారు. తర్వాత మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మంచి వక్త, కార్యదక్షురాలుగా ఖ్యాతిగాంచిన మాసుమా బేగం అఖిల భారత మహిళా సంస్థ నేతగా అనేక దేశాలు కూడా పర్యటించారు.

తెలంగాణ ప్రజాపోరుకు తోడ్పడిన మోధురాలు



రజియా బేగం... 1916లో హైదరాబాద్ సంస్థానంలో జన్మించారు. ఆమె తల్లిది హైదరాబాద్ కాగా, తండ్రి ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందినవారు. నైజాం సంస్థానంలో ఈయన న్యాయాధికారి. తల్లిదండ్రులిచ్చిన స్వేచ్ఛతో రజియా తన అన్నదమ్ములతో పాటు చిన్ననాటనే స్వతంత్రభావనలు అలవర్చుకున్నారు. నిగార్ ఉర్దూ పత్రికను రహస్యంగా చదువుతూ చైతన్యం పొందారు. తమీర్ అనే గోడ పత్రికను ప్రారంభించారు. చిన్న చిన్న కథలు కూడా రాసేవారు. స్వయం కృషితో విద్యనభ్యసించిన రజియా తనకు నచ్చని ఆచారాలను తీవ్రంగా వ్యతిరేకించే వారు. బజ్మె ఏహ బాబ్ అనే సంస్థను స్థాపించి అనేక సామాజిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. అన్నదమ్ములతో కలిసి జాతియోధ్యమంలో భాగమయ్యారు. తర్వాత కమ్యూనిస్టు పార్టీవైపుకు మొగ్గుచూపి కార్యక్రమాల్లో పాల్గొనేవారు. నిషేధంలోనూ పార్టీకి అండగా నిలబడ్డారు. అనేక కష్టాలు అనుభవించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇండియన్ యూనియన్‌లో నైజాం సంస్థానం విలీనం కోరుతూ జరిగిన పోరాటంలో తన వంతు పాత్ర పోషించారు. పోరాటం విరమించిన తర్వాత ఉమెన్స్ కాలేజీలో లెక్చరర్‌గా చేరారు. 1966లో యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీలో చేరారు. పర్షియన్ పీహెచ్‌డీ ఇరాన్‌లో చేశారు.

విలీనోద్యమంలో జైలుకెళ్లీ...



నఫీస్ ఆయేషా బేగం.. హైదరాబాద్‌కు చెందిన స్వాతంత్ర్య సమర వీరుడు జనాబ్ హమీద్ ఆలీఖాన్ కుమార్తె. తండ్రి ప్రభావంతో ఆమె హైదరాబాద్ కేంద్రంగా సాగిన జాతీయోద్యమంలో భాగస్వాములయ్యారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించాక ఇండియన్ యూనియన్లో చేరడానికి నిరాకరించిన నైజాం సంస్థానాధీశుల పట్ల నఫీస్ నిరసన వ్యక్తంచేశారు. నైజాం సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని, నైజాం నివాసులంతా భారతదేశ పౌరులుగా పరిగణించబడాలని ఆమె ఆకాంక్షించారు. దీని కోసం జరిగిన ఉద్యమంలో భాగం పంచుకున్నారు. హైదరాబాద్ కేంద్రంగా సాగిన ఆ ఉద్యమం జాతీయోద్యమ చరిత్రలో విలీనోద్యమంగా పరిగణించబడింది. ఈ ఉద్యమంలో పాల్గొన్న నఫీస్‌ను 1948, సెప్టెంబర్16న అరెస్టు చేసి హైదరాబాద్ సెంట్రల్ జైలులో నిర్బంధించాయి. చివరకు నైజాం సంస్థానం ఇండియన్ యూనియన్‌లో విలీనమైంది. ఆ స్వాతంత్ర్య సమరయోధురాలు, విలీనోద్యమకారిణి పూర్తి వివరాలు తెలియలేదు. ప్రముఖ చరిత్ర పరిశోధకురాలు డాక్టర్ సరోజిని రేగాని సంపాదకత్వంలో WHO'S WHO OF FREEDOM STRUGGLE IN ANDHRA PRADESH శీర్షికతో 1978లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రచురించిన ప్రథమ సంపుటంలో ఆమె స్థానం పొందింది. ఈ విధంగా ఆ సంపుటంలో స్థానం పొందగలిగిన ఏకైక ముస్లిం మహిళ నఫీస్ అయేషా బేగం కావడం విశేషం.

ప్రజా పోరాటాలకు బాసటగా నిలిచిన యోధురాలు



జమాలున్నీసా బాజి... ఇండియన్ యూనియన్‌లో నైజాం రాష్ట్రం విలీనం కోరుతూ సాగిన ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా ఆ క్రమంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కూడా ప్రజల పక్షం వహించిన ముస్లిం మహిళా ఉద్యమకారులలో ఈమె ఒకరు. జమాలున్నీసా 1915లో హైదరాబాద్‌లో జన్మించారు. తండ్రి నైజాం సంస్థానంలో న్యాయాధికారి. కుటుంబంలోని పెద్దలు ఆచార సంప్రదాయాలు పాటించినా తల్లిదండ్రులు ఉదార స్వభావులు. తండ్రి నుంచి లభించిన స్వేచ్ఛతో భారత స్వాతంత్ర్యోద్యమంలో భాగమయ్యారు. మతపరమైన ఛాందసాలకు వ్యతిరేకంగా ఉద్యమించారు. పెండ్లి తర్వాత ఆమె కొన్ని రోజులు ఇంటికే పరిమితం కావల్సి వచ్చింది. అప్పుడు కూడా పుస్తకాలు చదివేవారు. తర్వాత తిరిగి ఉద్యమంలో పాల్గొన్నారు. సాహిత్య సమావేశాలకు కూడా హాజరయ్యేవారు. కమ్యూనిస్టు భావాలకు ఆకర్షితులయ్యారు. 1946లో కమ్యూనిస్టు పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. అన్ని రంగాల్లో సమానత్వం సమసమాజం ద్వారా మాత్రమే సాధ్యమని నమ్మిన ఆమె ఎంతో నిబద్ధతతో మున్ముందుకు సాగారు. నిర్బంధంలోనూ పార్టీ కోసం పని చేశారు. తెలంగాణ సాయుధ పోరాటం ముగిసిన తర్వాత మహిళా సంఘం ఏర్పాటుకు కృషి చేశారు.

నిజాం గడ్డ మీద విదేశీవస్త్రాలను తగులబెట్టిని సాహసి



ఫక్రుల్ హాజియా హసన్... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో స్వయంగా పాల్గొనడమే కాకుండా తన బిడ్డలను విముక్తిపోరాటం దిశగా ముందుకు సాగడానికి ప్రేరణగా నిలచిన తల్లులు అరుదుగా కన్పిస్తారు. జాతీయోద్యమంలో స్వయంగా పాల్గొనడంతో పాటు 'హైద్రాబాద్ హసన్ సోదరులు'గా విఖ్యాతిగాంచిన ముగ్గురు కుమారులను స్వాతంత్ర్య సమరయోధులుగా తీర్చిదిద్దిన ఈ తల్లి చరితార్థులయ్యారు. ఇరాన్ నుండి ఇండియా వచ్చి స్థిరపడిన కుటుంబానికి చెందిన హాజియా 1870లో జన్మించారు. ఉత్తరప్రదేశ్ నుండి హైదరాబాద్ వచ్చిన అమీర్ హసన్ను వివాహం చేసుకుని హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. భర్త అమీర్ హసన్ హైదరాబాద్ సంస్థానంలో ఉన్నతాధికారి, ఆయన ఉద్యోగరీత్యా వివిధ ప్రాంతాలను పర్యటిస్తున్నందున ఆమె కూడా ఆయా ప్రాంతాలలోని ప్రజల భాషల పట్ల అమితా సక్తి చూపుతూ ఉర్దూతోపాటు ఆంగ్లం, మరాఠీ, కన్నడ, గుజరాతీ, భాషలే కాకుండా తెలుగును కూడా నేర్చుకున్నారు. ఈ సందర్భంగా మహిళల దుస్థితిని గమనించిన ఆమె ముఖ్యంగా బాలికల అభ్యున్నతికి కృషి ఆరంభించారు. బాలికల లో విద్యాభివృద్ధికై పలు పాఠశాలలు పెట్టించడానికి కృషి సల్పారు. జాతీయోద్యమంలోనూ చురుకైన పాత్ర పోషించారు. 1920లో మహాత్ముని పిలుపు మేరకు హైదరాబాద్ నగరంలోని త్రూప్ బజార్లోని తమ నివాసంలో విదేశీ వస్త్రదహనం గావించారు. ఖిలాఫత్ -సహాయనిరాకరణ ఉద్యమాల లోనూ చురుకైన పాత్ర వహించారు. ఆజాద్ హింద్ ఫౌజ్ యోధులు అరెస్టులకు గురైనప్పుడు వారి విడుదల కోసం సరోజినీ నాయుడి సహకారంతో ఎనలేని కృషి సల్పారు. నాయకులు అందరూ ఆమెను ఆప్యాయంగా 'అమ్మా జాన్' అని సంబోధించే వారు. ఈమె 1970లో కన్నుమూశారు.

ప్రపంచంతోనే పోటీ

(మొదటిపేజీ తరువాయి)

నుంచి పెట్టుబడులు అక్కడి తరలిపోతాయనే చర్చను కొందరు ప్రారంభించారనీ, కానీ తన పోటీ పొరుగురాష్ట్రాలతో కాదనీ, ప్రపంచంతోనే అని స్పష్టం చేశారు. 1992లో ఐటీ పరిశ్రమలకు నాటి ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి శంకుస్థాపన చేస్తే, ఆ తర్వాత వచ్చిన ముఖ్యమంత్రులు చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డి దాని అభివృద్ధిని కొనసాగిస్తూ, సైబరాబాద్ నిర్మించారని తెలిపారు. తాము నూతనంగా నిర్మించబోయే భవిష్యత్ సిటీలో ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన విస్తరణ జరుగుతుందని స్పష్టం చేశారు. పదిరోజుల తన విదేశీ పర్యటనలో రూ.31,500 కోట్ల పెట్టుబడులు పెట్టి, 30,750 మందికి పైగా ఉద్యోగావకాశాలు కల్పించేలా ఒప్పందాలు జరిగాయన్నారు. త్వరలోనే మరిన్ని ఒప్పందాలు జరుగుతాయనీ, పెట్టుబడులకు సంబంధించి సమావేశాల నిర్వహణ కోసం ఇన్వెస్టర్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కాగ్నిజెంట్ సంస్థ విస్తరణకు ప్రభుత్వం తరఫున పూర్తి మద్దతు ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో అత్యధిక ఉద్యోగాలు కల్పిస్తున్న రెండో సంస్థగా కాగ్నిజెంట్ గుర్తింపు పొందిందనీ, 2002లో హైదరాబాద్‌లో ప్రారంభమైన ఈ సంస్థ లక్ష మందికిపైగా ఉద్యోగాలు కల్పించిందని చెప్పారు. తాము నిర్మించే భవిష్యత్ (ఫ్యూచర్) సిటీలో కూడా కాగ్నిజెంట్ ప్రాంగణం ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రం, దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలంటే పారిశ్రామిక విధానం పారదర్శకంగా ఉండాలని, పెట్టుబడిదారులను ప్రోత్సహించే విధానం ఉండాలని తమ ప్రభుత్వం విశ్వసిస్తుందని తెలిపారు. అందుకే ప్రభుత్వం మారినా విధానాల్లో మార్పు చేయలేదనీ, ఇంకా వేగంగా, పారదర్శకంగా, పట్టుదలతో తాము పనిచేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ హైదరాబాద్ నగరం ఒక్క రోజులో అభివృద్ధి చెందలేదనీ, అంచలంచలుగా ఎదుగుతూ వచ్చిందని చెప్పారు. దావోస్ పర్యటనలో తాము కాగ్నిజెంట్ సీఈవో రవికుమార్, కాగ్నిజెంట్ అమెరికన్ ప్రెసిడెంట్, ఈవీపీ సూర్య గుమ్మడితో క్యాంపస్ విస్తరణపై చర్చించామన్నారు. కేవలం ఆరునెలల్లోనే వారు స్పందించి ఇక్కడ క్యాంపస్ విస్తరణ పూర్తి చేసి, మరిన్ని ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ వంటి విభిన్న రకాల ప్రతిభను అన్వేషిస్తున్నదనీ, దానికి అవసరమైన నైపుణ్యాల అభివృద్ధికి వసతులు కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కాగ్నిజెంట్ ఈవీపీ, కాగ్నిజెంట్ అమెరికాస్ ప్రెసిడెంట్ సూర్య గుమ్మడి మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్‌కు 3.46 లక్షల మంది ఉద్యోగులు ఉంటే, దానిలో భారతదేశంలో 2.40 లక్షల మంది, వారిలో 57 వేల మంది హైదరాబాద్‌లోనే ఉన్నారని వివరించారు. దానిలోనూ 39 శాతం మంది మహిళలే ఉన్నారని చెప్పారు. హైదరాబాద్‌తో తమది వ్యూహాత్మకమైన పెట్టుబడి అనీ, స్థానికంగా ప్రతిభావంతులైన యువతకు ఉపాధి కల్పిస్తూ, ప్రపంచవ్యాప్తంగా ఏఐ, ఎంఎల్, డేటా ఇంజినీరింగ్, ఐవోటీలో కట్టింగ్ ఎడ్జ్ సమస్యలకు ఈ కేంద్రం పరిష్కారం చూపిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



సీఎం బృందానికి ఘన స్వాగతం

(మొదటిపేజీ తరువాయి)

దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ఆర్థికశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణరావు, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్ రంజన్ తదితరులున్న సంగతి విదితమే. అమెరికా, దక్షిణ కొరియాల్లో పర్యటించిన వచ్చిన వీరికి పలువురు ఎంపీలు, ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలిచ్చి స్వాగతం పలికారు.

ఎమ్మెల్సీల నియామకాన్ని నియంత్రించలేం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణలో ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి గవర్నర్ నామినేట్ చేయడాన్ని నియంత్రించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. గవర్నర్ నిర్ణయాన్ని ఆపలేమని పేర్కొంది. అయితే, తెలంగాణలో ఎమ్మెల్సీల నియామకానికి సంబంధించి హైకోర్టు ఇచ్చిన ఆదేశాలపై సుప్రీంకోర్టు స్టే ఇచ్చింది. తుది తీర్పునకు లోబడే తదుపరి నియామకాలు ఉండాలని పేర్కొంది. తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ శాసనమండలికి సభ్యులను గవర్నర్ నామినేట్ చేయకుండా ఆదేశాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్ కుమార్, కుర్రా సత్యనారాయణలు దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రసన్న బాలచంద్ర వరాలేలతో కూడిన ధర్మాసనం విచారించింది. కోర్టు తుది ఆదేశాలు ఇచ్చే వరకూ హైకోర్టు ఆదేశాలపై స్టేటస్ కో ఇవ్వాలని పిటిషనర్ల తరపు సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ కోరారు. అయితే, ధర్మాసనం హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తామనగా దీనికి సిబల్ అభ్యంతరం వ్యక్తంచేశారు. "అభ్యంతరం ఎందుకు ? మీరు ఆదేశాలకు వ్యతిరేకంగా వచ్చారు కదా మేం స్టే ఇస్తాం"అని ధర్మాసనం ప్రశ్నించింది. అలా చేయడం వల్ల మళ్లీ నూతన సిఫారసులు చేసే అవకాశం ఉందని సిబల్ తెలిపారు. "శాసనమండలిలో పిటిషనర్ల నియామకాన్ని గవర్నర్ నిరాకరించినందున దావా వేయడానికి వారు అర్హులు. పిటిషనర్లను కాకుండా గవర్నర్ వేరే వారిని నియమించే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం సిఫారసు చేసిన ఇద్దరు వ్యక్తుల నియామక గెజిట్‌ను కూడా హైకోర్టు రద్దు చేసింది. ప్రస్తుతం అదే వ్యక్తుల్ని నియమించాలని కాంగ్రెస్ ప్రభుత్వం యత్నం చేస్తోంది" అని సిబల్ వాదనలు వినిపించారు. స్టేటస్ కో ఇవ్వడం వల్ల ఉపయోగమేమీ లేదని జస్టిస్ విక్రమ్ నాథ్ తెలిపారు. ఇవ్వకపోతే కొత్త వారిని నియమించడమో, దీనికి కాలపరిమితి అయిపోతుందనో లేదా ఇంకేదైనా చెబుతారని సిబల్ తెలిపారు. "మరిన్ని చెప్పనిద్దాం. మీకు పోటీగా మరింత మంది సీనియర్ న్యాయవాదులు ఉన్నారు కదా, వారిని కూడా రానిద్దాం. ఏం చెబుతారో చూద్దాం" అని విక్రమ్‌నాథ్ వ్యాఖ్యానించారు. సిబల్ పట్టుబడుతున్నారని యథాతథ స్థితి కొనసాగించాలంటే, ఎవరి ద్వారా అని జస్టిస్ విక్రమ్‌నాథ్ మళ్లీ ప్రశ్నించారు. గవర్నర్ ద్వారా అని సిబల్ సమాధానమివ్వగా, అలా అయితే హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తే ఏమవుతుందని న్యాయామూర్తి పేర్కొన్నారు. తీర్పును నిలిపిస్తే మరో సమస్య వస్తుందని అప్పుడు పిటిషనర్‌ను నియమించాల్సి వచ్చే అవకాశం ఉంటుందని సిబల్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు ఆదేశాలకు పిటిషనర్ వ్యతిరేకం కాబట్టి హైకోర్టు తీర్పుపై స్టే ఇస్తామని న్యాయమూర్తి తెలిపారు. అనంతరం "కోర్టు తుది ఉత్తర్వులు వచ్చే వరకూ హైకోర్టు తీర్పుపై స్టే అమలులో ఉంటుంది" అని జస్టిస్ విక్రమ్ నాథ్ ఆదేశాలు జారీ చేశారు. అయితే, గవర్నర్ మరొకరిని నియమిస్తారని సిబల్ పేర్కొనగా, దానిని ఆపలేమని జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. పిటిషనర్ నియామకం సరైనదే కాబట్టి నియంత్రిచొచ్చని సిబల్ పేర్కొనగా, దానికి న్యాయమూర్తి అంగీకరించలేదు. గవర్నర్ తాజా నామినేషన్‌ను కోర్టు ఆపలేదని జస్టిస్ విక్రమ్‌నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్ర మంత్రివర్గం సిఫారసు చేస్తే ఆ నియామకంలో గవర్నర్ పాత్ర ఉండదని సుప్రీంకోర్టులో లార్జర్ బెంచ్ ముందు కేసు పెండింగ్‌లో ఉందని సిబల్ ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లి, కేసులో విజయం సాధిస్తే న్యాయంగా పిటిషనర్ అర్హుడని తెలిపారు. సిబల్ సూచనను మంజూరు చేయలేమని ధర్మాసనం స్పష్టం చేసింది. అనంతరం విచారణ పూర్తయ్యే లోపు చేసే ప్రతి నామినేషన్ తుది తీర్పునకు లోబడి ఉండాలని ధర్మాసనం ఆదేశాలను సవరించింది. ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ తదితరులకు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో కౌంటరు దాఖలు చేయాలని తదుపరివిచారణ వాయిదా వేసింది.

రాష్ట్రాలకే రాయల్టీ హక్కు

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

గనులు, ఖనిజ భూములపై రాయల్టీ వాపస్ విషయంలో అత్యున్నత న్యాయస్థానంలో రాష్ట్రాలకు భారీ విజయం దక్కింది. 2005 ఏప్రిల్ 1 నుంచి రాయల్టీ బకాయిలను కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రాలు కోరవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు బుధవారం కీలక తీర్పు వెలువరించింది. రాయల్టీపై ఇటీవల సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ఈ ఏడాది జులై 25 నుంచే అమలు చేయాలన్న కేంద్రం అభ్యర్థనను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. కేంద్రం, గనుల కంపెనీలు ఇవ్వాల్సిన బకాయిలను రానున్న 12 ఏండ్లలో దశల వారీగా చెల్లించాలని స్పష్టం చేసింది. అలాగే.. వీటిపై ఎలాంటి పెనాల్టీలు విధించొద్దని రాష్ట్రాలను ఆదేశించింది. ధర్మాసనం 1957 నాటి మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) చట్టం నుంచి స్వతంత్రంగా మైనింగ్ భూములు, క్వారీలపై పన్ను విధించే రాష్ట్రాల అధికారాన్ని సమర్థించింది.ఖనిజాలపై పన్ను విధించడంపై కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాన్ని పరిష్కరించింది. ఫెడరలిజం పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకోకుండా పన్నులు విధించే రాష్ట్రాల హక్కులను రక్షించాలని సుప్రీం కోర్టు ధర్మాసనం నొక్కి చెప్పింది. దీంతో దీర్ఘకాలిక సమస్య పరిష్కారమైంది.ఖనిజాలు, ఖనిజ నిక్షేపాలు గల భూములపై రాయల్టీ విధించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి మాత్రమే ఉందని 1989లో సుప్రీంకోర్టు తీర్పు తేల్చింది. దీన్ని వ్యతిరేకిస్తూ కొన్ని రాష్ట్రాలు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఆ పిటిషన్లపై విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ అభయ్ ఓకా, జస్టిస్ బివి నాగరత్న, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్, జస్టిస్ ఎస్‌సి శర్మ జస్టిస్ ఎజి మసిహ్‌తో కూడిన తొమ్మిది మంది న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం గనులు, ఖనిజాలపై రాయల్టీ విధించే అధికారం రాష్ట్రాలకే ఉందని, కేంద్రానికి ఆ హక్కు లేదని జులై 25న 8-1 మెజారిటీతో తీర్పు ఇచ్చింది.అయితే, ఈ తీర్పును 1989 నుంచి వర్తింపజేయాలని, గనులు, ఖనిజాలపై అప్పటి నుంచి కేంద్రం నుంచి విధించిన రాయల్టీ సొమ్మును వాపస్ ఇవ్వాలని కొన్ని రాష్ట్రాలు డిమాండ్ చేశాయి. దీన్ని కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. రాయల్టీ వాపస్ ఇస్తే ఒక్క ప్రభుత్వ రంగ కంపెనీలే రూ. 70 వేల కోట్లు తిరిగి చెల్లించాల్సి వస్తుందని, అలా చేయడం ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లకు తీరని దెబ్బ అవుతుందని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకు తెలిపారు. అంతేగాక.. ఖజానా ఖాళీ అయి, పౌరులపై అధిక ధరల భారం పడుతుందని వివరించారు. తీర్పును గత నెల 25 నుంచి వర్తింపజేయాలని అభ్యర్థించారు.

మహిళలపై దాడుల నిరోధానికి కఠిన చట్టాలు

పాఠశాల స్థాయిలోనే నైతిక విలువలు నేర్పాలి : గాంధీలో డాక్టర్ల నిరసనకు మంత్రి సీతక్క సంఘీభావం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

మహిళల భద్రతకు మరింత కఠిన చట్టాలను రూపొందించి అమలు చేస్తామని మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క తెలిపారు. అదే సమయంలో దాడుల నిరోధానికి దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమని అభిప్రాయ పడ్డారు. తరగతి గదుల నుంచే పిల్లలకు నైతిక విలువలను, మహిళల పట్ల గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు. అందుకోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పట్ల గౌరవాన్ని పెంపొందించాలని సూచించారు. అందుకోసం తమ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా పాఠ్యాంశాల్లో అవసరమైన మార్పులు తీసుకురావాల్సిన అవసరముందని సూచించారు. కోల్‌కతాలో మహిళా వైద్యురాలిపై లైంగిక దాడి ఘటనకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ డాక్టర్లు, సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు చేపట్టిన నిరసనకు ఆమె సంఘీభావం ప్రకటించారు. ఇందులో భాగంగా బుధవారం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోల్‌కతా ఘటన తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని తెలిపారు. దేవతతో సమానమైన మహిళలు ఇప్పుడిప్పుడే బయటికి వస్తున్నారని చెప్పారు. వైద్యురాలిపై లైంగికదాడి హేయమైన ఘటన అంటూ అలాంటివి మహిళలను మళ్లీ మధ్య యుగాలకు తీసుకెళ్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. వైద్యులకు తాము అండగా నిలబడతామని హామీ ఇచ్చారు. తప్పు చేసిన వారు ఎవరైనా సరే..ఉపేక్షించకూడదని చెప్పారు. మహిళల భద్రత గురించి సమాజంలో ప్రతి ఒక్కరి ఆలోచన మారాలనీ, ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. తమ ప్రభుత్వం డ్రగ్స్ నియంత్రణకు కట్టుబడి పని చేస్తున్నట్టే మహిళల భద్రత కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. పని ప్రదేశాల్లో మహిళల భద్రత కోసం కషి చేయాలని కోరారు. మహిళలపై దాడులు చేస్తే కఠినాతి కఠినమైన శిక్షలు పడతాయన్ని భయం, భక్తి ఉండాలనీ, అలా ఉన్నప్పుడే అఘాయిత్యాలు నివారించబడతాయని ఆమె అభిప్రాయపడ్డారు.



కోల్‌కతా హత్యాచార ఘటనపై దర్యాప్తు షురూ

కోల్‌కతా : ఆర్జీ కార్ మెడికల్ కాలేజీని సందర్శించిన సీబీఐ, ఎఫ్ఎస్-ఎల్ బృందం దేశవ్యాప్తంగా కలకలం రేపిన కోల్‌కతా ఆర్జీ కార్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్ హత్యాచార ఘటనపై దర్యాప్తు వేగవంతమైంది. ఈ కేసును హైకోర్టు ఆదేశాలతో సీబీఐకి అప్పగించడంతో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. కోల్‌కతా హైకోర్టు ఆదేశాల నేపథ్యంలో ఈ కేసు దర్యాప్తును సీబీఐ చేపట్టింది. దర్యాప్తు బాధ్యతను స్వీకరించిన వెంటే సీబీఐ ఢిల్లీ నుంచి ప్రత్యేక వైద్య, ఫోరెన్సిక్ బృందాన్ని ఘటనా ప్రాంతానికి పంపింది. ఇక కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసు దేశ వ్యాప్తంగా పెనుదుమారం రేపుతున్నది. ఈ కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఘటన జరిగి ఐదు రోజులు అయినప్పటికీ, దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నది. కేసు డైరీని సాయంత్రంలోగా, ఇతర డాక్యుమెంట్లను బుధవారం ఉదయం 10 గంటల్లోగా సీబీఐకి అప్పగించాలని ఆదేశించింది.ఈ ఉదంతంపై కాంగ్రెస్ నేత పవన్ ఖేరా స్పందించారు. నిర్భయ ఘటన అనంతరం కఠిన చట్టాలు తీసుకురావడంతో పరిస్థితి మెరుగుపడుతుందని అనిపించినా, కథువా, ఉన్నావ్, హత్రాస్, లలిత్ పూర్ వంటి ఘటనలు దిగ్భ్రాంతి కలిగించాయని, దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు వెలుగుచూడటం విచారకరమని అన్నారు. కోల్‌కతా ఘటన దారుణ ఉదంతమని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్లు ప్రజలను ఆరోగ్యంగా ఉండేలా శ్రమిస్తుంటే మనం వారి భద్రతను కాపాడలేకపోతున్నామని వ్యాఖ్యానించారు.

కేరళకు హై అలర్ట్


తిరువనంతపురం : కేరళ అంతటా రానున్న 72 గంటల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని భారత వాతవరణ శాఖ (ఐఎండీ) బుధవారం హెచ్చరించింది. రాష్ట్రంలో కొన్ని ఎంపిక చేసిన జిల్లాలకు ఐఎండి ఆరెంజ్, ఎల్లో అలర్ట్ ప్రకటించగా, రాష్ట్రంలోని మొత్తం 14 జిల్లాలను రెడ్, ఆరెంజ్ అలర్ట్‌లో ఉంచుతున్నట్లు ముఖ్యమంత్రి పినరయి విజయన్ చెప్పారు. వయనాడ్ విపత్తును దృష్టిలో ఉంచుకుని . కేరళ ప్రభుత్వం పలు ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంది. హైరేంజ్‌లు, కొండ ప్రాంతాలను నిశితంగా పర్యవేక్షించాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని ముఖ్యమంత్రి ఆదేశించారు. కొండచరియలు విరిగిపడే ప్రమాదం ఉన్నందున వాయనాడ్ జిల్లాలోని పుత్తుమలలో నివాసితులను ముందస్తు జాగ్రత్తగా సహాయక శిబిరానికి తరలించినట్టు తెలిపారు.

తెలంగాణ నుంచి రాజ్యసభకు అభిషేక్ మను సింఘ్వీ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలంగాణ నుంచి రాజ్యసభ ఉప ఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ప్రముఖ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ పేరును ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఈ ఉప ఎన్నికలో అభిషేక్ మను సింఘ్వీని బరిలో నిలపాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నిర్ణయించారని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. ఈ మేరకు బుధవారం కెసి వేణుగోపాల్ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్‌కు ఉన్న బలం బట్టి అభిషేక్ మను సింఘ్వీ ఎన్నిక లాంఛనమే.తెలంగాణ నుంచి తనను రాజ్యసభకు పంపాలని కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయంపై అభిషేక్ సింఘ్వీ ఎక్స్ వేదికగా స్పందించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు ఆ పార్టీ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతోపాటు ఆ పార్టీలోని సీనియర్లందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గతంలో హిమాచల్‌ప్రదేశ్ నుంచి అభిషేక్ మను సింఘ్వీ రాజ్యసభకు వెళ్లారు. ఆయన పదవి కాలం ఈ ఏడాది ఫిబ్రవరిలో ముగియడంతో మళ్లీ హిమాచల్ ప్రదేశ్ నుంచే పోటీ చేశారు. అయితే అక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే హ్యాండ్ ఇచ్చారు. కాంగ్రెస్, స్వతంత్ర ఎమ్మెల్యే బీజేపీకి ఓటు వేశారు. దీంతో ఆ ఎన్నికలో స్వల్ప మెజార్టీతో ఓటమి చెందారు. హిమాచల్‌ప్రదేశ్‌లో భంగపడిన అభిషేక్ మను సింఘ్వీ, తెలంగాణలో బయటపడనున్నారు.

వినేశ్ ఫోగట్‌కు నిరాశే..



అనర్హత పిటిషన్ తిరస్కరణ



పారిస్ : ఒలింపిక్స్ పోటీల్లో భాగంగా రెజ్లింగ్‌లో తనపై విధించిన అనర్హతను సవాలు చేస్తూ వినేశ్ ఫోగట్ చేసిన అభ్యర్థనను కోర్ట్ ఆఫ్ ఆర్బిట్రేషన్ ఫర్ స్పోర్ట్స్ (సీఏఎస్) తిరస్కరించింది. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను బుధవారం కొట్టివేసింది. పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్ ఫ్రీస్టైల్ 50 కేజీల విభాగంలో 100 గ్రాములు అదనంగా బరువు ఉందని వినేశ్‌పై అనర్హత వేటు పడింది. ఆ నిర్ణయాన్ని సవాల్ చేయడంతోపాటు ఫైనల్లో ఓడిన లోపెజ్ (క్యూబా)తో కలిసి తనకు రజత పతకం ఇవ్వాలని వినేశ్ అప్పీలు చేసింది. కాస్ తీర్పు వచ్చేదాకా పారిస్‌లోనే ఉండాలని ఫోగట్ నిర్ణయించింది. అయితే తీర్పు వ్యతిరేకంగా రావటంతో..ఆమె ఏ విధంగా ముందుకెళ్తారన్న దానిపైనే సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

మధ్యంతర బెయిల్ ఇవ్వలేం

కేజ్రీవాల్ కేసులో సుప్రీం స్పష్టం

- సీబీఐకి నోటీసులు జారీ
- 23కు విచారణ వాయిదా

నవతెలంగాణ - న్యూఢిల్లీ బ్యూరో



మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు బుధవారం చుక్కెదురైంది. ఆయనకు మధ్యంతర బెయిల్ ఇవ్వలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సీబీఐ అరెస్టుపై కేజ్రీవాల్ పిటిషన్‌ను పరిశీలించేం దుకు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం అంగీకరించింది. ఈ మేరకు ఆయన పిటిషన్‌పై సీబీఐకి కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ అంశంపై సీబీఐ ప్రతిస్పందన తెలపాలని కోరుతూ కేసు విచారణను ఈ నెల 23కి వాయిదా వేసింది.

కేజ్రీవాల్ తరపున సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. ఇటువంటి "ప్రత్యేక అరెస్టును బీమా అరెస్టు అని పిలుస్తారు. 2023 ఏప్రిల్ లో కేజ్రీవాల్‌ను సీబీఐ విచారించిన తర్వాత, ఈ ఏడాది మార్చిలో డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఈడీ) ఆయనను అరెస్టు చేసింది. ఈడీ కేసులో బెయిల్ ఆదేశాలు కూడా పొందారు. మరికొన్ని గంటల్లో విడుదలకానున్న సమయంలో సీబీఐ అరెస్ట్ చేసింది. ఈ అరెస్టుకు ఎలాంటి కారణం లేదని, మే 10న మనీలాండరింగ్ నిరోధక కేసు (పిఎమ్ఎల్ఎ)లో ఆయనకు మధ్యంతర బెయిల్ లభించింది. తర్వాత జులైలో సుప్రీంకోర్టు నుంచి మధ్యంతర బెయిల్ లభించింది. సీబీఐ కేసులో కింది కోర్టు కూడా బెయిల్ మంజూరు చేసింది. ఇలా మూడు బెయిల్ ఆదేశాలు పొందారు" అని సింఘ్వీ అన్నారు.

అసమ్మతి, విద్వేషాన్నిపారదోలాలి

విచ్ఛిన్నకర ధోరణులను తిరస్కరించాలి..

సమాజంలో అందరినీ కలుపుకుని పోవాలి

78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా

రాష్ట్రపతి ద్రౌపదిముర్ము పిలుపు



న్యూఢిల్లీ : సమాజంలో పాతుకు పోయిన పలు సామాజిక వ్యవస్థల్లోని విచ్ఛిన్నకర ధోరణులను తిరస్కరించాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపిచ్చారు. దేశ 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమె బుధవారం రాత్రి దేశ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. అందరినీ కలుపుకుని పోయేందుకు నిర్ణయాత్మక చర్యలను బలోపేతం చేయాల్సిన అవసరం వుందని నొక్కి చెప్పారు. భారతదేశంలో రాజకీయ ప్రజాస్వామ్యం స్థిరమైన పురోగతిని ఆమె ప్రముఖంగా పేర్కొంటూ, సామాజిక ప్రజాస్వామ్యం దిశగా ముందుకెళ్ళడాన్ని ఇది ప్రతిబింబిస్తోందని అన్నారు. వైవిధ్యత, బహుళత్వం విషయంలో దేశం వృద్ధి చెందుతూ సమగ్ర దేశంగా ముందుకు సాగుతోందన్నారు. సామాజిక న్యాయం అనేది నరేంద్ర మోడీ ప్రభుత్వానికి అత్యధిక ప్రాధాన్యత కలిగిన అంశమని, ఎస్‌సి, ఎస్‌టిలు, ఇతర వెనుకబాటుకు గురైన వర్గాల అభ్యున్నతికి మోడీ సర్కార్ అనూహ్య రీతిలో చర్యలు తీసుకుంటోందని చెప్పారు. 'సామాజిక ప్రజాస్వామ్యం పునాదిగా లేకపోతే రాజకీయ ప్రజాస్వామ్యానికి తావు లేదు.' అన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వ్యాఖ్యలను ఆమె ఉటంకించారు. రాజకీయ ప్రజాస్వామ్యం నిలకడగా పురోగతి సాధించడమంటే సామాజిక ప్రజాస్వామ్యం స్థిరీకరణ దిశగా సాధించిన పురోగతికి సాక్ష్యంగా నిలుస్తుందని అన్నారు.

మన సామాజిక జీవితంలోని ప్రతి కోణంలోనూ అందరినీ కలుపుకుని పోయే స్ఫూర్తి అంతర్లీనంగా వుందన్నారు. మనకు గల వైవిధ్యత, బహుళతలతో ఒక సమగ్ర దేశంగా కలిసికట్టుగా మనం ముందుకు సాగుతున్నామన్నారు. అందరినీ కలుపుకుని పోయే ఒక సాధనంగా దృఢమైన కార్యాచరణ వుండాలన్నారు. ఇంతటి వైవిధ్యత నెలకొన్న విస్తారమైన మన భారతదేశంలో వివిధ సామాజిక వర్గాలపై అసమ్మతి, విద్వేషాలను రెచ్చగొట్టే ధోరణులను మనం నిర్ద్వంద్వంగా తిరస్కరించాలని పిలుపిచ్చారు.

సమాజంలో వెనుకబాటుకు గురైన వర్గాల అభ్యున్నతికోసం ఉద్దేశించిన పలు ప్రభుత్వ పథకాలను ఈ సందర్భంగా ముర్ము ఉదహరించారు. ప్రత్యేకంగా గిరిజన గ్రూపుల సామాజిక,ఆర్థిక పరిస్థితుల మెరుగుదలపై దృష్టి పెడుతూ తీసుకువచ్చిన ప్రధాన మంత్రి జనజాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ (పిఎం-జెఎఎన్‌ఎంఎఎన్) సహా పలు పథకాల గురించి పేర్కొన్నారు. పాకీ పనిని నిర్మూలించడానికి ఉద్దేశించిన నమస్తే పథకాన్ని కూడా ఆమె ప్రస్తావించారు. లింగ బేధం లేకుండా న్యాయం అందరికీ అందాలని, జరగాలని ఆమె ఆకాంక్షించారు. భారతీయ సమాజంలో మహిళలు సమానంగా చూడబడుతున్నా సాంప్రదాయ పక్షపాతాలు ఇంకా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రభుత్వ కృషి వల్ల గత దశాబ్ద కాలంలో మహిళల సంక్షేమం కోసం బడ్జెట్ కేటాయింపులు మూడు రెట్లు పెరిగాయన్నారు. మహిళా కార్మికుల ప్రాతినిధ్యంపెరిగిందని, ఆడపిల్లల జననాల సంఖ్యకూడా మెరుగైందన్నారు. మహిళల సాధికారత దిశగా గణనీయమైన చర్యగా నారీ శక్తి వందన అభియాన్ (మహిళా రిజర్వేషన్ యాక్ట్)ను ఆమె పేర్కొన్నారు. ప్రధాన మంత్రి ఇంటర్న్‌షిప్ పథకాన్ని కూడా ప్రశంసించారు. దేశవ్యాప్తంగా కోటి మందికిక పైగా యువతకు నైపుణ్యాల అభివృద్ధికి, పని నేర్చుకోవడానికి ఈ పథకం ఉద్దేశించబడిందని చెప్పారు.

ఈ ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలను ప్రస్తావిస్తూ, ఇంత పెద్ద స్థాయిలో దాదాపు 97కోట్ల మంది ప్రజలు నిర్భయంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవడమంటే సుస్థిరమైన, ఆదర్శప్రాయమైన ప్రజాస్వామ్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. రైతులను అన్నదాతలుగా కీర్తిస్తూ, భారతదేశ వ్యవసాయ రంగం స్వావలంబనలో వారి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. రోడ్లు, రైల్వేలు, ఓడరేవులతో సహా మౌలిక సౌకర్యాలన్నీ గణనీయంగా మెరుగుపడ్డాయని, మౌలిక సదుపాయాల రంగంలో పురోగతి సాధించామని చెప్పారు. వ్యూహాత్మకమైన ప్రణాళికలు, సమర్థవంతమైన పనితీరు వల్లనే సాధ్యమైందన్నారు. ప్రపంచంలోనే ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలిచామన్నారు.

ముస్తాబైన ఎర్రకోట



(మొదటిపేజీ తరువాయి)

లబ్ది పొందిన వారిలో కొందరిని కేంద్రం ప్రత్యేక అతిథులుగా ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. ఇటీవల పారిస్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న దేశ క్రీడాకారులకూ ఆహ్వానం పంపింది. దాదాపు 400 మంది పంచాయతీరాజ్ సంస్థల మహిళా ప్రతినిధులను ప్రత్యేక అతిథులుగా ఆహ్వానించినట్లు సంబంధిత మంత్రిత్వ శాఖ తెలిపింది. సుమారు 45 మంది లఖ్‌పతీ దీదీలు, 30 మంది డ్రోన్ దీదీలను కూడా ఆహ్వానించినట్లు గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ అధికారులు వెల్లడించారు.

ఈ ఘనమైన వేడుకను చూడటానికి వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన దాదాపు 2,000 మంది సంప్రదాయ వేషధారణలో హాజరయ్యేందుకు ఆహ్వానించారు. మైగవ్, ఆకాశవాణి భాగస్వామ్యంతో రక్షణ మంత్రిత్వ శాఖ నిర్వహించిన వివిధ ఆన్‌లైన్ పోటీల్లో విజేతలుగా నిలిచిన 3,000 మంది కూడా వేడుకల్లో భాగమవుతారు. యువత, ఆదివాసీ సమాజం, రైతులు, మహిళలు, ఇలా రకరకాల జీవన విధానాలకు చెందిన వారు ప్రత్యేక అతిథులుగా రానున్నారు. వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల సహకారంతో వేర్వేరు రంగాల్లో ఘనత సాధించిన వారు కూడా ప్రత్యేక అతిథులుగా వేడుకలకు హాజరవుతారు.

ఎర్రకోటకు రాగానే ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, రక్షణ శాఖ కార్యదర్శి గిరిధర్ అరమానే స్వాగతం పలుకుతారు. ఢిల్లీ ప్రాంత జనరల్ ఆఫీసర్ కమాండింగ్(జీఓసీ)లెఫ్టినెంట్ జనరల్ భవనీశ్ కుమార్‌ను ప్రధానమంత్రికి రక్షణ శాఖ కార్యదర్శి పరిచయం చేస్తారు. ఢిల్లీ ప్రాంత జీవోసీ నరేంద్ర మోడీని సెల్యూటింగ్ బేస్‌కు తీసుకువెళ్తారు. అక్కడ సంయుక్త అంతర్‌సేవలు, ఢిల్లీ పోలీసు సిబ్బంది ప్రధానమంత్రికి జనరల్ సెల్యూట్ చేస్తారు. తరువాత ప్రధాన మంత్రి గౌరవ వందనాన్ని స్వీకరిస్తారు.

ప్రధానమంత్రికి గౌరవ వందనాన్ని సమర్పించే బృందంలో సైనిక, నౌకాదళ, వాయుసేన, ఢిల్లీ పోలీసు నుంచి ఒక్కో అధికారి, 24 మంది సిబ్బంది చొప్పున ఉంటారు. గౌరవ వందనానికి కమాండర్ అరుణ్ కుమార్ మెహతా నేతృత్వం వహిస్తారు. ఆర్మీ బృందానికి మేజర్ అరుణ్ సింగ్, నౌకాదళ బృందానికి లెఫ్టినెంట్ కమాండర్ గులియా భావేశ్ ఎన్‌కె, వాయుసేన బృందానికి స్క్వాడ్రన్ లీడర్ అక్షర ఉనియల్ నేతృత్వం వహిస్తారు. ఢిల్లీ పోలీసు బృందానికి అదనపు డీసీపీ అనురాగ్ ద్వివేది నేతృత్వం వహించనున్నారు.

గౌరవ వందనం స్వీకరించిన అనంతరం ప్రధాన మంత్రి ఎర్రకోట ప్రాంగణంలోకి వెళ్తారు. అక్కడ రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనీల్ చౌహాన్, చీఫ్ ఆఫ్ ది ఆర్మీ స్టాఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, చీఫ్ ఆఫ్ ది నేవల్ స్టాఫ్ అడ్మిరల్ దినేశ్ కే త్రిపాఠి, చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ విఆర్ చౌదరి అభినందనలు తెలుపుతారు. జాతీయ జెండాను ఎగురవేయడానికి ఢిల్లీ ప్రాంత జీఓసీ ప్రధానమంత్రిని వేదిక వద్దకు తీసుకువెళ్తుంది.

జాతీయ జెండా ఎగురవేయడానికి ప్రధానమంత్రికి లెఫ్టినెంట్ సంజీత్ సింగ్ సహాయకులుగా ఉంటారు. 1,721 ఫీల్డ్ బ్యాటరీ(సెరిమోనియల్)కు చెందిన శౌర్యవంతులైన సైనికులు ఒకేసారి 21 గన్ సెల్యూట్ చేస్తారు. ఇందుకు దేశీ 105 ఎంఎం లైట్ ఫీల్డ్ తుపాకులను ఉపయోగిస్తారు. ఎగురవేసిన తరువాత మువ్వన్నెల జెండా 'రాష్ట్రీయ వందనం' అందుకుంటుంది. ప్రధానమంత్రి జాతీయ జెండాను ఎగురవేయగానే భారత వాయు సేనకు చెందిన రెండు ధ్రువ్ అధునాతన తేలికపాటి హెలికాప్టర్లు లైన్ ఆస్టన్ పద్ధతిలో వేదికపై పూలరేకులను చల్లుతాయి.

అనంతరం ప్రధానమంత్రి జాతినుద్దేశించి ప్రసంగిస్తారు. ఆయన ప్రసంగం ముగిసిన తర్వాత నేషనల్ కాడెట్ కోర్స్ (ఎన్‌సిసి)కి చెందిన కాడెట్లు జాతీయ గీతాన్ని ఆలపిస్తారు. దేశవ్యాప్తంగా వివిధ పాఠశాలలకు చెందిన మొత్తం 2,000 మంది బాల, బాలిక క్యాడెట్లు(ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ఈ వేడుకల్లో పాల్గొంటారు. వీరు ప్రాకారానికి ఎదురుగా ఉన్న జ్ఞాన్‌పథ్‌లో కూర్చుంటారు. వీరు మువ్వన్నెల రంగుల్లో ఏర్పడతారు. నేషనల్ సర్వీస్ స్కీమ్(ఎన్‌ఎస్‌ఎస్)కు చెందిన 500 మంది వాలంటీర్లు కూడా కార్యక్రమంలో భాగమవుతారు.

సీపీఐ(ఎం) నుంచి ఆర్.రఘు బహిష్కరణ

పార్టీ రాజకీయ విధానం, పార్టీ కార్యక్రమంపై విభేదాలు ఉన్నాయనే నెపంతో పార్టీ విచ్ఛిన్నకర కార్యకలాపాలకు పాల్పడుతున్న ఆర్.రఘును పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి కృష్ణా జిల్లా కమిటీ బహిష్కరించింది. గతంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, జిల్లా కార్యదర్శిగాను ఉన్న పరిచయాలను ఉపయోగించు కుని పార్టీని నష్టపరిచే చర్యలకు ఆయన పాల్పడుతున్నారు.ఆయన లేవనెత్తిన విషయాలను పార్టీ ఆయనతో చర్చించి సరిదిద్దేందుకు పలు ప్రయత్నాలు చేసింది. వాటిని సరిదిద్దుకోకపోగా పార్టీ విచ్ఛిన్న కార్యకలాపాలు తీవ్రతరం చేసినందున పార్టీ ప్రాథమిక సభ్యత్వం నుంచి బహిష్కరించాలని ఈ రోజు (14 ఆగష్టు) ఉయ్యూరులో జరిగిన కృష్ణా జిల్లా కమిటీ సమావేశం ఏకగ్రీవం గా తీర్మానించింది.ఈ సమావేశానికి పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు యం.ఎ. గఫూర్, ఏపీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు హాజరయ్యారు.

ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో డ్రగ్స్ వ్యతిరేక కళాయాత్ర

- 21న ప్రారంభం
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి జూపల్లి



నవతెలంగాణ-కల్చరల్

ప్రజా నాట్యమండలి ఆధ్వర్యంలో ఈ నెల 21 నుంచి సెప్టెంబర్ 21 వరకు హైదరాబాద్‌లో 'డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం.. సమాజాన్ని మేల్కొలుపుదాం' పేరిట కళాయాత్ర నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన గోడ పత్రికను బుధవారం హైదరాబాద్ రవీంద్ర భారతిలోని కళాభవన్‌లో పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కళా యాత్రలో 20 మంది కళాకారులు.. హైస్కూల్, కళాశాలలు, బస్తీలు, కాలనీల్లో నృత్యాలు, నాటికలు ఇతర కళా రూపాలతో ప్రదర్శనలు ఇస్తారని నిర్వాహకులు తెలిపారు. గోడ పత్రిక ఆవిష్కరణలో ఆహ్వాన సంఘం సలహాదారు డిజి.నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి ఎం.మారన్న, పీఎన్‌ఎం నాయకులు పి.మల్లేష్, జబ్బార్ పాల్గొన్నారు.

25 కంపెనీలతో ఒప్పందాలు.. రూ.36 వేల కోట్ల పెట్టుబడులు...

- సీఎం రేవంత్ విదేశీ పర్యటన జయప్రదం
- ప్రపంచం దృష్టిని ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించామన్న ప్రభుత్వం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించటమే లక్ష్యంగా సాగిన ముఖ్యమంత్రి రేవంత్ విదేశీ పర్యటన జయప్రదమైంది. గతంలో ఎన్నడూ లేనంతగా తెలంగాణకు పెట్టుబడులు భారీగా వెల్లువెత్తాయని ప్రభుత్వం ఈ సందర్భంగా వెల్లడించింది. రేవంత్ బృందం మొత్తం 25 కంపెనీలతో ఒప్పందాలు చేసుకోగా, రూ.36 వేల కోట్ల మేర పెట్టుబడులు వచ్చాయని ముఖ్యమంత్రి కార్యాలయం (సీఎంవో) తెలిపింది. రేవంత్ అమెరికా పర్యటనలో రూ.31,502 కోట్ల పెట్టుబడులు రాగా.. చివరి రెండు రోజుల దక్షిణ కొరియా పర్యటనలోనూ అదే రకమైన స్పందన వచ్చింది. దక్షిణ కొరియాకు చెందిన ప్రపంచస్థాయి కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయి. రూ.4,500 కోట్ల పెట్టుబడులకు అక్కడి కంపెనీలు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్నాయి. దీంతో అమెరికా, దక్షిణ కొరియా పర్యటనల్లో కలిపి మొత్తం రూ.36 వేల కోట్ల పెట్టుబడులను తెలంగాణ సాధించింది. ఫలితంగా ఆయా రంగాల్లో కొత్త సంస్థలు, కొత్త పరిశ్రమలతో వేలాది కొత్త ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రానున్నాయి.

కాగా సీఎం రేవంత్ గత జనవరిలో దావోస్‌లో నిర్వహించిన వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ వార్షిక సదస్సులో సైతం పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆ సందర్భంగా చేసుకున్న ఒప్పందాలతో రాష్ట్రంలో రూ.40,232 కోట్ల పెట్టుబడులకు పలు కంపెనీలు తమ సంసిద్ధతను వ్యక్తం చేశాయి. తాజాగా అమెరికా, దక్షిణ కొరియా పర్యటనలతో మరో రూ.36 వేల కోట్ల ఒప్పందాలు జరిగాయి. దీంతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలల్లోనే రూ.76,232 కోట్ల పెట్టుబడుల లక్ష్యాన్ని చేరుకున్న ప్రభుత్వం సరికొత్త రికార్డును నమోదు చేసింది. తద్వారా దేశంలోనే పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిన తెలంగాణ అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

కంపెనీలకు సీఎం భరోసా...

దక్షిణ కొరియాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి బృందం ప్రధానంగా ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఇంధన స్టోరేజీ, టెక్స్‌టైల్ రంగాలపై దృష్టి సారించింది. ఆయా రంగాల్లో దక్షిణ కొరియాకు ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ సందర్భంగా పలు కంపెనీలతో సీఎంతోపాటు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చర్చలు, సంప్రదింపులు జరిపారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించి, రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం పంచుకోవాలని ఆహ్వానించారు. తెలంగాణలో పెట్టుబడులకు ముందుకొచ్చే కంపెనీలకు తమ ప్రభుత్వం తగిన సహకారం అందిస్తుందని భరోసానిచ్చారు. దీంతో అమెరికన్ కంపెనీల తరహాలోనే కొరియన్ కంపెనీల నుంచి భారీ స్పందన లభించింది.

గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

సీఎం చర్చలతో హ్యుందాయ్ మోటార్స్ తెలంగాణలో మెగా ఆటోమోటివ్ పరీక్షా కేంద్రం ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. తమ కంపెనీ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటు చేయటం ద్వారా గ్లోబల్ హబ్‌గా ఎంచుకుంటామని ప్రకటించింది. కొత్త టెస్టింగ్ వాహనాలను తయారు చేసే సదుపాయం తెలంగాణలో అందుబాటులో ఉంటుందంటూ ఆ సంస్థ సంతృప్తిని వ్యక్తం చేసింది.

ఫ్యాషన్ సిటీకి పదెకరాల కేటాయింపు

వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కులో వస్త్ర తయారీ పరిశ్రమలను నెలకొల్పుతున్న యంగ్‌వన్ కంపెనీ హైదరాబాద్‌లో ఫ్యాషన్ సిటీని ఏర్పాటు చేస్తామని ప్రకటించింది. అందుకు అవసరమయ్యే పదెకరాల స్థలాన్ని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు సమీపంలో కేటాయిస్తామని ముఖ్యమంత్రి హామీనిచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం తరఫున సమ్మతిని తెలుపుతూ ఆయన ఒక లేఖను యంగ్‌వన్ కంపెనీ చైర్మెన్‌కు అందజేశారు.

'కాస్మోటిక్స్'కు పరస్పర సహకారం

కాస్మోటిక్స్ ఇండస్ట్రీలో దక్షిణ కొరియాకు ప్రత్యేక స్థానముంది. ఆ రంగంలో పేరొందిన కంపెనీల పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి అక్కడ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో కాస్మోటిక్స్ తయారీ పరిశ్రమలు నెలకొల్పేందుకు వీలుగా పరస్పర సహకారాన్ని ఆయన కోరారు. తెలంగాణలో వీటి తయారీకి ఉన్న అవకాశాలు, సాధ్యాసాధ్యాలను అన్వేషించాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కొరియన్ బ్యూటీ ఇండస్ట్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది.

ఇతర కంపెనీల ప్రణాళికలు...

ఇదే సందర్భంగా మరో మూడు కొరియన్ కంపెనీలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు తమ ప్రణాళికలను ప్రకటించాయి. డాంగ్‌బాంగ్ ఫార్మా కంపెనీ రూ. 200 కోట్ల పెట్టుబడితో ఏపీఐ తయారీ కేంద్రాన్ని రాష్ట్రంలో నెలకొల్పుతామని ప్రకటించింది. జేఐ టెక్ కంపెనీ ఎల్ఈడీ మెటీరియల్ తయారీ ప్లాంట్‌తోపాటు రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ కేంద్రం ఏర్పాటుకు ముందుకొచ్చింది. రూ.100 కోట్ల పెట్టుబడులు పెడతామంటూ ఆ సంస్థ ప్రకటించింది. చావి కంపెనీ హైదరాబాద్‌లో ఈవీ ఛార్జింగ్ ఇన్‌ఫ్రాని ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించింది.

చర్చలు.. భవిష్యత్ ప్రణాళికలు...

ఎల్ఎస్ గ్రూప్, పోస్కో, ఎల్జీ, శ్యామ్‌సంగ్, సీ అండ్ టీ, శ్యామ్‌సంగ్ హెల్త్‌కేర్, క్రాఫ్టన్, యూయూ ఫార్మా, జీఎస్ కాల్టెక్స్ కంపెనీల ప్రతినిధులతోనూ ముఖ్యమంత్రి బృందం చర్చలు జరిపింది. భవిష్యత్ విస్తరణ ప్రణాళికలో భాగంగా తెలంగాణను పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా ఎంచుకోవాలని సీఎం ఆయా కంపెనీల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

తమ పర్యటనలో భాగంగా కొరియాలోని చెంగియాచియోన్ స్ట్రీమ్ రీడెవలప్‌మెంట్, హాన్ రివర్‌ఫ్రంట్ బ్యూటిఫికేషన్ ప్రాజెక్టులను ముఖ్యమంత్రి బృందం సందర్శించింది. అక్కడ అనుసరించిన కొన్ని అద్భుతమైన నమూనాలను సీఎం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం వాటిని పరిగణనలోకి తీసుకోవాలని సీఎం నిర్ణయించారు. ఆయా ప్రాజెక్టుల అభివృద్ధికి అనుసరించిన విధానాలు, వాటిని నిర్వహిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కొరియన్ నేషనల్ స్పోర్ట్స్ యూనివర్సిటీని కూడా ముఖ్యమంత్రి సందర్శించారు. ఇటీవల నిర్వహించిన ఒలింపిక్స్‌లో విజేతలైన వారిలో ఎంతోమందిని ఆ వర్సిటీ తీర్చిదిద్దింది. మన రాష్ట్రంలోనూ అదే తరహాలో స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసేందుకు సీఎం యోచిస్తున్నారు.

పిజ్జా గమ్యస్థానంగా పిజ్జాడెన్

ప్యారడైజ్ సర్కిల్‌లో అలరిస్తున్న మెనూ



నవ తెలంగాణ - హైదరాబాద్

హైదరాబాద్‌లో ప్రియమైన పిజ్జా గమ్యస్థానంగా తమ పిజ్జా డెన్ విశేష గుర్తింపును పొందిందని ఆ సంస్థ నిర్వాహకులు ఎస్ ప్రీతేష్, ఎస్ జైశ్వల్ తెలిపారు. సికింద్రాబాద్‌లోని ప్యారడైజ్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన తమ అవుట్‌లెట్‌లో రుచికరమైన, వైవిధ్యభరితమైన పిజ్జాలు లభ్యమవుతాయన్నారు. నగరంలోని సందడిగా ఉండే ఈ ప్రాంతంలోని తమ పిజ్జాడెన్ స్థానికులను, పర్యాటకులను అహ్లాదకరమైన మెనూతో ఆకర్షిస్తోందన్నారు. క్లాసిక్ మార్గరీటా నుండి భారతీయ స్టైల్ దేశీ మసాలా వినూత్న టాపింగ్స్ తమ ప్రత్యేకతలని తెలిపారు. స్పైసీ పనీర్, మెక్సికన్‌లు ఎక్కువగా ఇష్టపడే పిజ్జాలుగా వినియోగదారుల నుంచి గుర్తింపు పొందాయన్నారు. పదార్థాలు అత్యున్నత నాణ్యతతో ఉంటాయనీ, ప్రతి ముద్ద రుచిగా ఉంటుందన్నారు. స్నేహపూర్వక సిబ్బందితో, త్వరిత సేవలు లభిస్తాయన్నారు. స్నేహితులు, కుటుంబ సభ్యులతో కలిసి సమావేశాలు నిర్వహించుకోవడానికి ఉల్లాసవంతమైన వాతావరణ ఉంటుందన్నారు. అదే విధంగా ఇంట్లో తయారు చేసిన ప్రపంచ స్థాయి ఐస్‌క్రీములు, అహారోత్పత్తులు అందుబాటులో ఉంటాయన్నారు.

ఐరాసలో భారత రాయబారిగా పర్వతనేని హరీశ్

న్యూఢిల్లీ: తెలుగు వ్యక్తి అరుదైన ఘనత సాధించారు. ఐఎఫ్ఎస్ అధికారి పర్వతనేని హరీశ్ న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితిలో భారత రాయబారి/ శాశ్వత ప్రతినిధిగా నియమితుల య్యారు. ఈ విషయాన్ని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ ఓ ప్రకటనలో వెల్లడించింది. 1990 క్యాడర్ ఐఎఫ్ఎస్ బ్యాచ్‌కు చెందిన హరీశ్.. ప్రస్తుతం జర్మనీలో భారత రాయబారిగా పనిచేస్తున్నారు.

జీకేఆర్ వర్సెస్ ఏఎమ్ఆర్

బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, కేంద్ర మంత్రి, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి మధ్య అసలు పొసగడం లేదా? ఆయన పదేపదే ప్రెస్‌మీట్లు పెట్టడం జీకేఆర్‌కు నచ్చడం లేదా? అందుకే ఏలేటి తన అడ్డాను బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి అసెంబ్లీకి మార్చుకున్నారా? ఉన్నదే ఎనిమిది మంది ఎమ్మెల్యేలు.. వారిలోనూ సఖ్యత కొరవడిందా? అసెంబ్లీ సమావేశాలను రాష్ట్ర అధిష్టానం లైటుగా తీసుకున్నదా? "ప్రశ్నిస్తున్న తెలంగాణ" కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హాజరు కాకపోయినా కిషన్‌రెడ్డి పెద్దగా పట్టించుకోలేదా? పార్టీ పిలుపులను పట్టించుకోకుండా ..ముగ్గురు ఎమ్మెల్యేల బృందం సుంకిశాలకు పోవడం వెనుకున్న ఆంతర్యమేమిటి? మిగతా వారు ఎందుకు పోలేదు? వంటి ప్రశ్నలు, సందేహాలన్నీ ఆ పార్టీలో తారాస్థాయికి చేరుకున్న అంతర్గత పోరుకు సంకేతాలుగా కనిపిస్తున్నాయి.

ఎమ్మెల్యేలను లైట్‌గా తీసుకుంటున్న కిషన్‌రెడ్డి!

- బీజేపీ ఆఫీసు నుంచి అసెంబ్లీకి అడ్డా మార్చిన ఏలేటి
- పార్టీ పిలుపును పక్కనబెట్టి సుంకిశాలకు ముగ్గురు ఎమ్మెల్యేలు
- మా దారి మాదే అంటున్న మిగతా ఎమ్మెల్యేలు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో బీజేపీకి ఎనిమిది మంది ఎమ్మెల్యేలున్నారు. ఒక్క రాజాసింగ్ మినహా అందరూ తొలిసారి ఎన్నికైన వారే. రాజాసింగ్‌కు ఆ పార్టీలో రాష్ట్రస్థాయి నాయకులతో ఉన్న విభేదాలు, తెలుగులో మాట్లాడలేరనే కారణంతో ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వైపు జాతీయ నాయకత్వం మొగ్గుచూపింది. ఆయన కూడా యాక్టివ్‌గానే ఉన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో వరుసగా ప్రెస్‌మీట్లు పెడుతూ హడావిడి చేశారు. ఆ తర్వాత ఏమైందో ఏమోగానీ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన ప్రెస్‌మీట్లు పెట్టడం లేదు. తన అడ్డాను బీజేపీ ఆఫీసు నుంచి అసెంబ్లీలోని బీజేపీ ఎల్పీ కార్యాలయానికి మార్చుకున్నారు. అసెంబ్లీ మీడియా హాల్‌ను తన ప్రెస్‌మీట్లకు వాడుకుంటున్నారు. దీని వెనుక కిషన్‌రెడ్డికి, ఆయనకు మధ్యలో చెడటమే కారణమని బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. కిషన్‌రెడ్డి తీరు పట్ల మొదటి నుంచీ ఎమ్మెల్యేలు గుర్రుగానే ఉన్నారు. తాము గెలవగానే కనీసం విష్ చేయలేదనే ఆక్రోశాన్ని కూడా ఒకరిద్దరు ఎమ్మెల్యేలు సన్నిహితులు, మీడియా ప్రతినిధుల వద్ద వెళ్లగక్కుకున్నారు. గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యేలంతా హాజరయ్యారు. కేంద్ర మంత్రి ఆ సమయంలో గవర్నర్‌కు తమను కనీసం పరిచయం చేయకపోవడంపై ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ఇటీవల జరిగిన రాష్ట్ర పదాధికారుల సమావేశానికి ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. రైతులకు రుణమాఫీ చేయడంలో రాష్ట్ర సర్కారు వైఫల్యం చెందిందని చెబుతూ 'ప్రశ్నిస్తున్న తెలంగాణ' అనే పేరుతో కిషన్‌రెడ్డి ప్రారంభించిన కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హాజరు కాలేదు. బీజేపీ శ్రేణులు, నాయకులు హర్ ఘర్ తిరంగా యాత్రలో పాల్గొనాలని రాష్ట్ర నాయకత్వం పిలుపునిచ్చింది. అందులో భాగంగానే బీజేవైఎం ఆధ్వర్యంలో తలపెట్టిన బైకు ర్యాలీలో బీజేపీ సంస్థాగత కార్యదర్శి చంద్రశేఖర్‌జీ, ముఖ్యనేతలు పాల్గొన్నారు. ఎమ్మెల్యేలు మాత్రం ఆ కార్యక్రమానికి డుమ్మాకొట్టారు. రామారావు పాటిల్, పాల్వాయి హరీశ్‌బాబులను వెంటపెట్టుకుని సుంకిశాల ప్రాజెక్టు సందర్శనకు మహేశ్వర్‌రెడ్డి వెళ్లారు. మిగతావారు వారితో కలిసిపోలేదు. కరవమంటే కప్పకుకోపం..విడవమంటే పాముకు కోపం అన్న చందంగా పార్టీలో పరిస్థితి తయారు కావడంతో మిగతా ఎమ్మెల్యేలు మధ్యేమార్గంగా ఉంటున్నారు.

అసెంబ్లీలోనూ ఎవరికి వారే యమునా తీరే

రాష్ట్రంలో నెలకొన్న ప్రధాన సమస్యలపై చర్చించడంలోనూ, తమ పార్టీ వాయిస్‌ను ప్రజల్లోకి తీసుకుపోవడంలోనూ ప్రతిపక్ష పార్టీలు అసెంబ్లీని ఒక బలమైన వేదికగా చూస్తాయి. ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టే విధంగా ప్రత్యేకంగా సన్నద్ధమై ఆయా పార్టీల సభ్యులు వస్తారు. కానీ, మొన్నటి అసెంబ్లీ సమావేశాల్లో బీజేపీ ఎమ్మెల్యేల్లో అదేం కనిపించలేదు. అసెంబ్లీలో ఎలా ముందుకెళ్లాలనే దానిపై రాష్ట్ర అధిష్టానంగానీ, ముఖ్య నాయకత్వంగానీ ఎలాంటి గైడ్‌లైన్స్ ఇవ్వకపోవడం వల్లనే ఇలా జరిగిందనే విమర్శ బాహాటంగానే వినిపిస్తున్నది. దీంతో ఆ పార్టీ ఎమ్మెల్యేలు తమకు అవకాశం వచ్చినప్పుడు ఎవరేం మాట్లాడారో అర్థం కాని పరిస్థితి. తమకు నిధులు ఇవ్వడం లేదనీ, తన నియోజకవర్గాన్ని మహారాష్ట్రలో కలిపేయాలని పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడటం వివాదాస్పదమైంది. గోదావరి నీళ్లన్నింటినీ దక్షిణ తెలంగాణకు తరలించుకుపోతున్నారనీ, ఉత్తర తెలంగాణకు తీరని అన్యాయం చేశారని మాట్లాడం చర్చనీయాంశమైంది. మరొక ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి నిధులన్నింటినీ దక్షిణ తెలంగాణకే తరలించుకుపోతున్నారనీ, ఉత్తర తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. కొందరు ఎమ్మెల్యేలు రేవంత్‌రెడ్డి సర్కారును మెచ్చుకుంటూ మాట్లాడటం కూడా కనిపించింది. అసెంబ్లీలో పార్టీ వాయిస్ అంటూ లేకుండా ఎవరికివారే యమునా తీరే అన్నట్టుగా మాట్లాడటంతో బీజేపీ పార్టీపై ప్రజల్లో వ్యతిరేక భావన పెరిగింది. మరోవైపు బీజేపీకి చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌తో టచ్‌లో ఉన్నారనే చర్చ కోడై కూస్తున్నది. ఎవరు ఎటైనా పోనీ నా దారి నాదే..వచ్చామా? పోయామా? మిగతా ఎమ్మెల్యేలతో నాకేం సంబంధం? అన్నట్టుగా రాజాసింగ్ వ్యవహరిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను చూస్తుంటే బీజేపీలో పాత, కొత్త నేతల మధ్య ఆధిపత్య పోరు స్టిల్ నౌ కొనసాగుతున్నదని ఇట్టే అర్థమవుతున్నది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | ఆగష్టు 15, 2024 | www.navatelangana.com

'ఇస్రో ఏర్పాటులో డా.విక్రమ్ సారాభాయ్ కీలక పాత్ర'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఇస్రో ఏర్పాటులో భారతీయ అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ సారాభాయ్ కీలక పాత్ర పోషించారని రూక్ట్ బాసర్ యూనివర్సిటీ మాజీ వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎ.అశోక్ గుర్తు చేశారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం పురస్కరించుకుని నగరంలో బుధవారం కేరళ, త్రివేంద్రంకు చెందిన ఇస్రో శాస్త్రవేత్తలకు అవార్డులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఐఎస్ఆర్ఓ శాస్త్రవేత్తలు డాక్టర్ బి.ప్రదీప్ కుమార్, డాక్టర్ పి.శ్రీలతతో పాటు ఓయూ ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ప్రొఫెసర్ సి.చంద్రశేఖర్, ప్రొఫెసర్ పి.నవీన్ కుమార్ లకు 'డాక్టర్ విక్రమ్ సారాభాయ్ మెమోరియల్-2024' అవార్డును తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు, ప్రముఖ తెలంగాణ హైకోర్టు న్యాయవాది గద్దిగూటి ఎట్టయ్య అందజేసి, శాలువాతో సత్కరించి జ్ఞాపికతో శాస్త్రవేత్తలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డి.రామకృష్ణ, కాలేజ్ ఆఫ్ కమ్యూనికేషన్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'54 సంఘాలతో ఉద్యోగ జేఏసీ ఏర్పాటుపై ఏఐటీయూసీ హర్షం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రభుత్వాలు, పాలకులు మారినా ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో అన్ని సంఘాలతో ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేసి ప్రభుత్వంతో చర్చలు జరిపేందుకు 15 మందితో స్టీరింగ్ కమిటీ వేసి భవిష్యత్తులో పోరాటాలు, ఆందోళనలు ప్రభుత్వంతో సామరస్య చర్చల కోసం 54 సంఘాలతో ఉద్యోగ జేఏసీ ఏర్పాటు చేయడం హర్షించదగ్గ పరిణామమని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధుల వేతనాలు, అలవెన్సులు తీసుకుంటూ లక్షలాది రూపాయలు పొందుతున్నారని, కానీ ఉద్యోగులు, పాలకులు, ప్రభుత్వాలు మారినా ఉద్యోగులు తమ సర్వీసు కాలం పని చేస్తూ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు, బాధలు కలుగకుండా ప్రభుత్వాలు ఇచ్చే జీ.ఓలు, ఉత్తర్వులను అమలు చేస్తూ ప్రభుత్వాలకు మంచి పేరు తెస్తున్న ఉద్యోగులకు మాత్రం ఆశించిన మేరకు వేతనాలు పెరగక ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

కోఠి ఈఎన్‌టీ ప్రభుత్వాస్పత్రిలో

ఓపీ రోగుల ఇబ్బందులు..





నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

కోఠిలోని ఈఎన్‌టీ ఆస్పత్రిలో ఉదయం 11.30 గంటలకు ఇతర జిల్లాల నుండి వచ్చిన రోగులకు ఓపీ మూసివేయడంతో ఓపీ గేటుకు తాళం వేసి ఉండటంతో తీవ్ర నిరాశకు గురయ్యారు. సిద్దిపేట, మేడ్చల్, నల్లగొండ జిల్లాల నుండి వచ్చిన రోగులకు జూడాల సమ్మె ఎఫెక్ట్ ఇచ్చింది. తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాల నుండి ఆస్పత్రికి విచ్చేస్తున్న రోగులను దృష్టిలో ఉంచుకొని ఓపీ సేవల సమయం పెంచాలని కోరుతున్నారు..

ఓపీ సమయాన్ని పెంచాలి

రాజు చారి,ఘట్ కేసర్

తెలంగాణ నుండే కాకుండా ఇతర రాష్ట్రాల నుండి సుదూర ప్రాంతాల నుండి రోగులు వస్తున్న తరుణంలో కోఠి ఈఎన్‌టీ దవాఖానాలో ఓపీ వైద్య సేవల సమయాన్ని పెంచేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి కనీసం 3. నుండి నాలుగు గంటలకు పైగా ప్రయాణించి వచ్చే వారు సమయం అయిపోయిందంటూ ఓపి మూసివేయడంతో తీవ్ర నిరాశతో వెనుదిరుగుతున్నారు.

చెవి నొప్పితో ఇక్కడికి వచ్చా..

లాడి లింగమ్మ, శాలిగౌరారం మండలం, నల్లగొండ జిల్లా



చెవి నొప్పి అధికంగా ఉండటంతో వైద్య సేవల కోసం నల్లగొండ జిల్లా నుండి కోఠి ఈఎన్‌టీకి వస్తే 11.15 గంటలకే ఓపీ గేటు మూసి వేయడంతో ఓరి చెవుడా ఇదేమి కష్టం వచ్చిందని భాధపడింది. తీవ్ర అవస్థలు పడుతూ నగరానికి చేరుకుంది తీరా ఇక్కడ చూస్తే ఓపీ మూసి వేశాం. లేపు ఉదయం ఓపీ ఉంటుందని అనడంతో నిరాశతో వెనుదిరిగింది.

నాలుగు గంటలు ప్రయాణించి వచ్చా..

నరసింహా రెడ్డి, సిద్దిపేట

చెవిపోటుతో బాధపడుతుండటంతో కోఠిలోని ఈఎన్‌టీ దవాఖానాలో వైద్య సేవలు పొందేందుకు గాను సిద్ది పేట నుండి నాలుగు గంటలు ప్రయాణించి ఇక్కడికి వచ్చాను. తీరా చూస్తే 11.30 గంటలకే ఓపీ గేటుకు తాళం వేసి ఉంది. అంత దూరం నుండి వచ్చాను తిరిగి వెళ్ళాలన్నా ప్రయాణపు ఖర్చులు వృధా చెవి నొప్పి తగ్గకపోగా ఆర్థిక భారం పడిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఎన్టీకి దూర ప్రాంతాల నుండి వస్తున్న తరుణంలో ఓపీ సమయాన్ని పెంచితే బాగుంటుంది.

ఉద్యోగులు నిర్దేశించిన నిర్ణీత కాల వ్యవధిలో హాజరుకావాలి

- జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆకస్మిక తనిఖీ చేసిన మేయర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉద్యోగులు ఉదయం 10:30 గంటల వరకు విధులలో ఉండాలని జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి స్పష్టం చేశారు. బుధవారం ఉదయం జీహెచ్‌ఎంసీ ప్రధాన కార్యాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్‌లో గల కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్ ఉద్యోగుల హాజరును పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ స్వయంగా పలు విభాగాల్లోకి వెళ్లి ఉద్యోగులు విధులకు హాజరైనది, లేనిది పరిశీలించారు. ఏ సమయానికి వచ్చారంటూ పలు సెక్షన్లలో పనిచేస్తున్న వారిని ఒక్కొక్కరిని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉద్యోగులు తప్పనిసరిగా ఆఫీస్ పని వేళలు పాటించాలన్నారు. క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించబోమన్నారు. ప్రతి రోజు అన్ని విభాగాల హాజరు రిజిష్టర్‌ను పరిశీలిస్తున్నామన్నారు. ప్రతి విభాగం నుండి ఉదయం 10:45 గంటలలోపు ఉద్యోగుల హాజరు రిజిస్టర్‌లను మేయర్ చాంబర్‌కు తప్పనిసరిగా పంపాలని ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్‌లోని కంట్రోల్ రూం, సీ.పీ.ఆర్వో కార్యాలయం, సిటిజన్ సర్వీస్ సెంటర్, ట్రెజరీ విభాగాలను మేయర్ తనిఖీ చేశారు. ఆయా విభాగాలలో పూర్తి స్థాయిలో ఉద్యోగులు నిర్దేశించిన నిర్ణీత సమయంలోగా హాజరై విధులలో ఉండడంతో మేయర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. మేయర్ వెంట ఓ.ఎస్.డి విజయ్ కృష్ణ , సీపీఆర్వో ముర్తుజా అలీ, ఓ.ఎస్.డి అనురాధ తదితరులున్నారు.

కాంగ్రెస్ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం

- జాతీయ కాంగ్రెస్ నిర్ణయంతోనైనా రాష్ట్రంలో కులగణన ప్రారంభించాలి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్



నవతెలంగాణ-ముషీరాబాద్

దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రధాన డిమాండ్‌తో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల్లో కాంగ్రెస్ తరపున పర్యటించి కులగణన సాధనకై దేశవ్యాప్తంగా జాతీయ స్థాయిలో ఉద్యమిస్తామని నిన్న ఢిల్లీలో జరిగిన కాంగ్రెస్ పార్టీ పీసీసీ, ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయం తీసుకోడాన్ని తాము సంపూర్ణంగా స్వాగతిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. బుధవారం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్ బాలరాజు గౌడ్‌తో కలిసి జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షులు కాంగ్రెస్ ముఖ్యమంత్రులతో జరిగిన అత్యున్నత సమావేశంలో దేశవ్యాప్తంగా సమగ్ర కులగణన కోసం అన్ని రాష్ట్రాల్లో పర్యటించి దేశవ్యాప్తంగా కులగణన ఉద్యమాన్ని ఉధృతం చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించడం చాలా హర్షనీయమని బీసీలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా కులగణన కోసం కాంగ్రెస్ కూడా ముందుకు రావడం చాలా హర్షించదగ్గ పరిణామన్నారు. బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలగోని బాలరాజు గౌడ్ మాట్లాడుతూ కులగణనపై రాహుల్ గాంధీ మొదటి నుంచి సానుకూలంగా ఉన్నారని కులగణన ఏజెండా తోటే దేశవ్యాప్తంగా ఉద్యమిస్తానని పేర్కొనడం చాలా హర్షించదగ్గ విషయమన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతోనైన రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కదిలి వచ్చి వెంటనే కులగనణ ప్రారంభించి కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని మా ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీల అందరిని కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో అయిలి వెంకన్న గౌడ్, ఏలికట్టే విజయ్ కుమార్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు మాదేశి రాజేందర్, బాల గాని వెంకటేష్ ఇంద్రమ్ రచక తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్ అభివృద్ధికి ఐక్యతతో పని చేయాలి

- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గం అభివృద్ధికి ఐక్యతతో కలిసి పనిచేయాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ముషీరాబాద్ నియోజకవర్గంలోని ముషీరాబాద్ డివిజన్ పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎంపీ డాక్టర్ లక్ష్మణులతో కలిసి ప్రారంభించారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గాన్ని సమిష్టిగా అభివృద్ధి చేసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అభివృద్ధికి అత్యధిక నిధులు కేటాయిస్తుందని ప్రత్యేక చొరవతో డివిజన్ అభివృద్ధిలో పాల్గొంటామన్నారు. నియోజకవర్గంలో మంచినీటి డ్రైనేజీ పైప్‌లైన్ పనులు ప్రారంభిస్తామని ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ మాట్లాడుతూ.. నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. ఇప్పటికే పలు అభివృద్ధి పనులను ప్రారంభించామని త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సుప్రియ నవీన్ గౌడ్, బీఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ, స్థానిక డివిజన్ ప్రెసిడెంట్ శ్రీధర్ రెడ్డి, కార్యదర్శి ఆకుల అరుణ్ కుమార్, మీడియా ఇన్‌చార్జీ మచ్చుకుర్తి ప్రభాకర్, అధికారులు ఈఈ శ్రీనివాస్, జీహెచ్‌ఎంసీ డీఎంసీ కాదిర్, డిఈ గీత, మురళి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పునకు వ్యతిరేకంగా నిరసన



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెంటనే రద్దు చేయాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళ పల్లి రవి డిమాండ్ చేశారు. ఈ మేరకు తెలంగాణ మాల అడ్వకేట్‌ల ఆధ్వర్యంలో మంబా అశోక్ కుమార్ అధ్యక్షతన బుధవారం ఇందిరా పార్కు ధర్నా చౌక్ వద్ద న్యాయ వాదుల రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈ దీక్షలో మాల సంఘా జాతీయ అధ్యక్షులు చెన్నయ్య, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్ళ పల్లీ రవి, హాజరై మాట్లాడుతూ.. వర్గీకరణకు వ్యతిరేకంగా ఏ,బీ,సీ,డీ వర్గీకరించవద్దని సుప్రీం కోర్టులో పిటిషన్ వేశామని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో మొదట వర్గీకరణ బిల్లు ప్రవేశపెడతా అని చెప్పడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఆగస్టు 21 నాడు భారత్ బంద్‌కు మద్దతుగా పాల్గొంటామన్నారు. ఎస్సీల పెరిగిన జనాభా ప్రకారం రిజర్వేషన్లు 30 శాతం పెంచాలన్నారు. ప్రయివేట్ రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు రాష్ట్రాలలో కుల గణన చేసిన తర్వాతనే వర్గీకరించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 75 సంవత్సరాలుగా మమ్మల్ని మోసం చేస్తూనే ఉన్నాయన్నారు. సుప్రీంకోర్టు వెంటనే తీర్పును వెనక్కి తీసుకోపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలు అడ్వకేట్లు పాండు చంద్రశేఖర్, అశోక్ కుమార్ , మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి మంచాల వెంకటస్వామి, బాలకిషన్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ మాలలు ఐక్యవేదిక, తదితర నాయకులు పాల్గొన్నారు.

మనోహర్ రాక్రే.. అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) దిగ్భ్రాంతి

- శ్రద్ధాంజలి ఘటించిన సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-ధూల్‌పేట్

సామాన్య ప్రజలు ఆపదలో ఉన్నపుడు వారికి అండగా ఉండి శక్తిమేరకు సహకరించే మనోహర్ రాక్రే అకాల మరణం పట్ల సీపీఐ(ఎం) హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు పి.నాగేశ్వర్, జియగూడ సీపీఐ(ఎం) నాయకులు అత్తాపూర్ రాజేష్‌లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.రాక్రే గుండెపోటుతో మరణించిన విషయం తెలుకున్న సీపీఐ(ఎం) జియగూడా కమిటీ నాయకులు డి. సాంబ య్య, పి.కురుమూర్తి, జి.రాములు, శ్రీను తదితరులు కలిసి వారి ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ సందర్భంగా జియగూడ అభివృద్ధికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఆయన మరణం పేద ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు.

దోమలగూడ మున్సిపల్ క్వార్టర్స్ కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ-ముషీరాబాద్

మున్సిపల్ క్వార్టర్స్ కార్యవర్గం ఎన్నికలు మున్సిపల్ క్వార్టర్స్‌ద లాల్ బహదూర్ శాస్త్రి కమ్యూనిటీహాల్‌లో బస్తీ కమిటీ చైర్మెన్ పి.శాంతికుమార్ పర్యవేక్షణలో బస్తీ ఎన్నికలు జరిగాయి. అధ్యక్షుడిగా పానుగంటి ప్రభాకర్, ప్రధాన కార్యదర్శిగా జె. నరేష్‌కుమార్, యూత్ అధ్యక్షుడిగా జె. శ్రీధర్రావు, ప్రధాన కార్యదర్శిగా జి. మనోజ్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మున్సిపల్ క్వార్టర్స్ సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామన్నారు.

పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు..

- నాంపల్లి ఏరియా ప్రభుత్వ ఆస్పత్రి ఇన్‌చార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని నాంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జీ సూపరింటెండెంట్ డాక్టర్ గిరిధర్ తెలిపారు. బుధవారం ఆస్పత్రిలో ఆయన చాంబర్‌లో మాట్లాడుతూ.. పేద రోగులకు వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఆస్పత్రిలో జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, క్యాజువాల్టీ, అత్యవసర వైద్య విభాగం, చిన్న పిల్లల విభాగం, అవుట్ పేషెంట్ విభాగము, ప్రసూతి విభాగం, ఎముకల విభాగం, కంటి విభాగం, అత్యవసర వార్డు,దంత వైద్య విభాగం, ప్రసూతి వార్డు ఈ.ఎన్.టీ విభాగం, ఉన్నాయని తెలిపారు. రోగులందరికీ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేస్తున్నమన్నారు. ఆస్పత్రిలో మొత్తము పడకల సంఖ్య 100 ఉన్నట్లు తెలిపారు. వ్యాధి నిర్ధారణ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. డిజిటల్ ఎక్స్-రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్.ల్యాబోరేటరి పరీక్షలు రోగులకు అందుబాటులో ఉన్నాయన్నారు. రోగులకు కార్పొరేట్ ధీటుగా వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జీ ఆర్ఎంఓ డాక్టర్ నజియా తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఆన్ లైన్ శిక్షణ

- నేషనల్ స్కిల్ అకాడమీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సాయి శ్రీమాన్ రెడ్డి

నవతెలంగాణ-హిమాయత్ నగర్

దేశ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని కంప్యూటర్ సాఫ్ట్ వేర్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ కోసం 80 శాతం ఫీజు రాయితీతో పాటు ఒక కోర్సు జాయిన్ అయినా అభ్యర్థులకు మూడు కోర్సులు నేర్చుకునే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఆన్ లైన్ దరఖాస్తులు కోరబడుతున్నాయని నేషనల్ సిల్క్ అకాడమీ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ సాయి శ్రీమన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ప్రోగ్రామ్ ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న పూర్తి చేసిన విద్యార్థులకు సరికొత్త కంప్యూటర్ సాఫ్ట్ వేర్ టెక్నాలజీతో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తుందన్నారు. మెరుగైన ఉద్యోగాల కోసం దేశ విదేశాలలో కంప్యూటర్ సాఫ్ట్ వేర్ రంగంలో రాణించేందుకు ప్రతి ఒక్క విద్యార్థి నేర్చుకోవాల్సిన 100కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ కోర్సుల నుండి ఏ కోర్సు అయినా ఎంపిక చేసుకోవచ్చునని, డిప్లొమా ఇన్ సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, పీజీ డిప్లొమా సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్, మాస్టర్ ప్రోగ్రాం సాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ తో పాటు 100కి పైగా లేటెస్ట్ సాఫ్ట్ వేర్ సర్టిఫికేషన్ కోర్సులు వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, బిజినెస్ అనలిటిక్స్, దేవోప్స్ ఇంజనీరింగ్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్, బ్లాక్ చెయిన్, డీప్ లెర్నింగ్, సెలీనియం, సేల్స్ ఫోర్స్, జావా, ఒరాకిల్, అమెజాన్ వెబ్ సర్వీసెస్ ఇంజనీరింగ్, సొల్యూషన్ ఆర్కిటెక్ట్, పవర్-బిఐ, గేమ్ డెవలపింగ్, డిజిటల్ మార్కెటింగ్ వంటి తదితర వందకు పైగా అంతర్జాతీయ సాఫ్ట్ వేర్ కోర్సులు ఉన్నాయని, ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్ లైన్‌లో శిక్షణ అందించబడుతుందని, తద్వారా పరీక్షలను నిర్వహిస్తారని, ఇందులో విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వం ఆమోదించిన సర్టిఫికేట్‌ను అందజేస్తారన్నారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి ఆరు నెలలు వరకు ఉంటుందని, వివిధ సాఫ్ట్ వేర్ సబ్జెక్ట్ లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తుందన్నారు. ఈ ప్రోగ్రాం ప్రత్యేకత వెనకబడిన వర్గాల వారికి ఫీజులో రాయితీ లభిస్తుందని ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈబీసీ, ఓబీసీ, మైనార్టీ సామాజిక వర్గాలకు చెందిన యువతి, యువకులు, వికలాంగులు, మహిళా అభ్యర్థులు, మాజీ సైనికులు, వారి పిల్లలకు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80 శాతం ఫీజు తగ్గింపునకు అర్హులన్నారు.ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్, డిప్లొమా, పీజీ కోర్సులు చదువుతున్న, పూర్తి చేసిన ఆసక్తి గల అభ్యర్థులు www.national-skillacademy.in వెబ్ సైట్, ఆన్ లైన్‌లో అప్లై చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9505800050, 9505800047 ఫోన్ నెంబర్లను సంప్రదించగలరని ఆయన కోరారు.

సుల్తాన్ బజార్ ప్రసూతి ఆస్పత్రి ఇన్‌చార్జి సూపరింటెండెంట్‌గా డాక్టర్ సుజాత

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



కోఠిలోని సుల్తాన్‌బజార్ ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రి ఇన్‌చార్జీ సూపరిం టెండెంట్ డాక్టర్ సుజాత బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సూపరింటెండెంట్ రాజ్యలక్ష్మి బదిలీ కావడంతో ఇన్‌చార్జీ సూపరింటెండెంట్ గా డాక్టర్ సుజాత బాధ్యతలు చేపట్టారు. బుధవారం వారు మాట్లాడుతూ.. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తామని తెలిపారు.

డ్రగ్స్, గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ముషీరాబాద్

డ్రగ్స్ గంజాయి నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకోవాలని పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కె ఎస్ ప్రదీప్ అన్నారు. ఈ మేరకు ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ లో డ్రగ్స్ నిర్మూలన కు కఠిన చర్యలు తీసుకోవాలని అవగాహన సదస్సు పోస్టల్ ఆవిష్కరణ గావించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షులు కెఎస్ ప్రదీప్ ముషీరాబాద్ పీఎస్ పరిధిలోని నిర్మానుష్య ప్రాంతాలు, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాలుగా మారాయని, కొన్ని వీధులలో గంజాయి, డ్రగ్స్‌ను విచ్చలవిడిగా యువత డ్రగ్స్ తీసుకుంటున్నారని తెలిపారు. ఈ ఏరియాలో ప్రత్యేక దృష్టి సారించి, రాత్రి వేళల్లో పెట్రోలింగ్ చేయాలని కోరారు. డ్రగ్స్ సరఫరా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఐ రాంబాబు మాట్లాడుతూ నగరంలో గంజాయి తీసుకుంటున్న యువత సంఖ్య పెరిగిందని, వీటి నిర్మూలనకు ప్రత్యేక కృషి చేస్తున్నామన్నారు. గంజాయి సరఫరా చేసే వారిపై ఉక్కుపాదం మోపుతామని అన్నారు. ఇప్పటికే చాలా మందిని అరెస్టు చేశామని చెప్పారు. అందరం కలిసి డ్రగ్స్, గంజాయి తదితర మత్తుపానియాలని నిర్మూలన చేద్దామన్నారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ గ్రేట్ హైదరాబాద్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.రవికుమార్, బి.ఎస్ కృష్ణ, ముషీరాబాద్ అధ్యక్షులు కిరణ్, నాయకులు రాజు, దేవరాజ్, మనోహర్, రాము తదితరులు పాల్గొన్నారు.

'విష జ్వరాలను ఎదుర్కోవడానికి హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి'

ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రానికి విష జ్వరాలు పట్టుకున్నాయని, నన్ను కాపాడు నాన్న అని తండ్రితో మొర పెట్టుకున్నా బ్రతికించుకోలేని 16 సంవత్సరాల పూజ మృతికి కారకులెవ్వరు అని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ బుధవారం ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాపితంగా విష జ్వరాలు విజృంభిస్తున్నాయని, వర్షా కాలంలో ఇది మామూలు అయినా ప్రభుత్వ యంత్రాంగం సరైన పద్ధతిలో స్పందిచడం లేదని విమర్శించారు. డెంగ్యూ మరణాలు పెరిగాయని, ప్రభుత్వం మాన్ సూన్ యాక్షన్ ప్లాన్ మీద శ్రద్ధ చూపకపోవడంతో డెంగ్యూ, చికెన్ గున్యా తదితర విష జ్వరాలు వస్తున్నాయని, మలే రియా, టైఫాయిడ్, వైరల్ ఫీవర్, కలరా, హైపటైటిస్ ఏ అండ్ బి, కంజేన్ టివైటిస్, స్మాల్ పాక్స్ తదితర రోగాలు పొంచి ఉన్నాయని హెచ్చరించారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైమరీ హెల్త్ సెంటర్స్, ప్రభుత్వ హాస్పిటల్స్, బస్తీ దవాఖనాలు, అన్నింటా తగు వైద్య సిబ్బందిని నియమించి, రోగ నిర్ధా రణ సెంటర్లు మెరుగుపరచాలని, అన్ని రకాల మందులు ఉచితంగా అందేలా తగు ఏర్పాట్లు చేయాలని, ఢిల్లీ తరహాలో మెరుగైన బస్తీ దవాఖనాలు అన్ని చోట్లా ఏర్పాటు చేయాలని కోరారు. ఆరోగ్య శిబిరాల ఏర్పాటు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని, రాజకీయాలకు అతీతంగా అందరిని కలుపుకుని ప్రజారోగ్య రక్షణ చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

సీజనల్ వ్యాధుల మందులను అందుబాటులో ఉంచాలి



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

సీజనల్ వ్యాధుల మందులను అందుబాటులో ఉంచాలని హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటా చారి అన్నారు. కింగ్ కోఠిలోని జిల్లా ఆస్పత్రిని హైదరాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటాచారి బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగుల నమోదు రిజిస్టార్‌ను, రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, మందుల వివరాల వివరాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేంద్రనాథ్‌ను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి వ్యాధులకు మందులను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు డెంగ్యూ, మలేరియాతో ఇబ్బంది పడే రోగులకు రక్త పరీక్షలు నిర్వహించి వారికి వైద్యం అందించాలని సూచించారు. రోగులకు వైద్యం అందించేందుకు వైద్యులు, స్టాఫ్ నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు అందుబాటులో ఉండాలని కోరారు. జ్వరంతో వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ సాధన తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాప్య వైద్య శిబిరం..




నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వృద్ధాప్యంలో సాధారణంగా వచ్చే అనారోగ్య సమస్యలకు ఆయుష్ వైద్య విదానాల ద్వారా సులువైన వైద్యం అందిస్తున్నారని గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ అన్నారు. బుధవారం కోఠి ఇసామియా బజార్ ప్రభుత్వ పాలి క్లినిక్ ఆయుర్వేద ఆస్పత్రిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వృద్ధుల ప్రత్యేక ఆరోగ్య సంరక్షణ అందించడంపై దృష్టి సాధించాలని వైద్యులకు సూచించారు. ఈ వైద్య శిబిరంలో రక్తపోటు, మధుమేహం, మోకాళ్ళ నొప్పులు బాధపడుతున్న 105 మందికి వృద్ధులను పరీక్షించి మందులను ఉచితంగా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ మయూర, డాక్టర్ శ్రీనివాసరావు ఫార్మసిస్టు సునీత తదితరులు పాల్గొన్నారు.

మధురనగర్ సీఐగా జి. శ్రీనివాస్ బాధ్యతలు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వెస్ట్ జోన్ పరిధిలోని పంజాగుట్ట డివిజన్, మధురనగర్ పోలీస్ స్టేషన్ కు నూతన ఇన్‌స్పెక్టర్‌గా జి. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. 2009 బ్యాచ్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చేరి ,హ్యాబిట్స్ ,అఫ్జల్గంజ్, గాంధీ నగర్, కామాటిపుర ,ఉమాయున్ నగర్ , ఐటీ సెల్ లో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తూ ,ఇప్పుడు మధురానగర్ సీఐగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా నవతెలంగాణ విలేకరితో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. మధుర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 17 మంది రౌడీషీటర్లు ఉన్నట్టు రికార్డులో తెలిసిందని, వారిని త్వరలో పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి, ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు చేయకుండా హెచ్చరిస్తానన్నారు అదేవిధంగా మధుర నగర్ పీఎస్ పరిధిలో హాస్టల్స్ అనేకం ఉన్నట్టు తెలిసిందని, ప్రతి హాస్టల్‌కూ సిబ్బందితో వెళ్లి పరిశీలిస్తానని, ఎలాంటి తప్పు జరిగినా హాస్టల్ యాజమాన్యంపై చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేస్తానన్నారు. రహమత్ నగర్ బస్ స్టాప్ లైబ్రరీ పక్కన వైన్స్ దుకాణం నడుస్తున్నదని, దానిని కూడా పరిశీలించి ఉదయం ,సాయంత్రం పోలీసులను అక్కడ ఏర్పాటు చేస్తానని.. వాహనదారులకు ఎలాంటి అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటానని తెలిపారు.



మాతృభూమి కోసం తన ధన, మాన, ప్రాణాలను త్యాగం చేసిన భరతమాత ముద్దుబిడ్డలకు వందనం.. అభివందనం.

ఏ దేశమేగినా.. ఎందుకాలిడినా.. ఏ పీఠమెక్కినా.. ఎవ్వరేమనినా..పొగడరా నీ తల్లి భూమి భారతిని.. నిలుపరా నీ జాతి నిండు గౌరవము..

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

గవర్నర్‌ను కలిసిన మేయర్ డిప్యూటీ మేయర్



నవతెలంగాణ-ఓయూ

రాజ్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను బుధవారం సాయంత్రం మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు.

ఆటల పోటీలను ప్రారంభించిన కార్పొరేటర్ సతీమణి



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

బోరబండ డివిషన్‌లోని ఎస్ఆర్ఆర్ పురం సైట్- 5 లోగల పీజేఆర్ గ్రౌండ్ లో బుధవారం నిర్వహించిన హై స్కూల్ క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్, బాబా సతీమణి హబీబా సుల్తానా హాజరై టాస్ వేసి క్రికెట్ పోటీని ప్రారంభించారు. ఈ పోటీలలో స్థానికంగా ఉన్న హై స్కూల్ విద్యార్థులు క్రికెట్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఐజాజ్ బేగ్, నరసింహ, కాసుల మహేష్, హిదాయత్, కవిత, సైయ్యద్ అహ్మద్, ప్రసన్న, వహీదా తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఆర్మీ కల్నల్ భూమి కబ్జా.. ఆరుగురు అరెస్ట్..



నవతెలంగాణ-బేగంపేట్

నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి ఓ రిటైర్డ్ ఆర్మీ కల్నల్ భూమిని రిజిస్ట్రేషన్ చేసి కబ్జా చేసిన ఆరుగురు భూ కబ్జా దారులను కార్ఖానా పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి భూమికి సంబంధించిన నకిలీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకుని నకిలీ డాకుమెంట్ల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయించారు. బుధవారం నార్త్ జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్, అడిషనల్ డీసీపీ పీ.అశోక్తో కలిసి డీ సీపీ కార్యాలయంలో మీడియాకు వివరాలు వెల్లడించారు. హైదరాబాద్ ఈదీ బజారుకు చెందిన ఉబెద్ బిన్ మహమ్మద్, బోయిన్ పల్లికి చెందిన షేక్ రవూఫ్ పాషా , బాన్సువాడకు చెందిన రతాకాంత్ సాయినాథ్, నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ అబీద్, హైదరాబాద్ రసూల్ పురకు చెందిన షేక్ అమీద్, బాన్సువాడకు చెందిన బానోతు భీమ్ సింగ్‌లు ఒక ముఠా ఏర్పడి భూ కబ్జాలకు పాల్పడుతున్నారు. ముఠా సభ్యులు 1982 కు ముందు బయోమెట్రిక్, ఫోటోలు ఎలాంటి సదుపాయాలు లేకుండా రిజిస్టర్ చేసిన ఖాళీ స్థలాలను గుర్తించి వాటి డాక్యుమెంట్లను సంపాదిస్తారు. డాక్యుమెంట్లలలో ఉన్న పేర్లకు సరిపోయే విధంగా నకిలీ ఆధార్ కార్డులు పాన్ కార్డులు సృష్టించి డాక్యుమెంట్లు తయారు చేస్తారు. తయారుచేసిన డాక్యుమెంట్లతో ముఠాలోని సభ్యులే కొనుగోలు చేస్తున్నట్టుగా రిజిస్ట్రేషన్ ఆఫీస్‌కు వెళ్లి ఆ భూమిని రిజిస్ట్రేషన్ చేసి తిరిగి వేరే వ్యక్తులకు విక్రయిం చి డబ్బులు గడుస్తున్నారు.

ఇదిలా ఉండగా ఓ రిటైర్డ్ సైనిక ఉద్యోగి అయిన కల్నల్ ఓలేటి కృష్ణారావు కార్ఖానా పరిధిలోలోని గన్ రాక్ ఎంక్లేవ్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ వద్ద 450 చదరపు గజాల స్థలాన్ని కొనుగోలు చేసి 1982లో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే అతను రిటైర్ కావడంతో తరచూ చెన్నై వెళ్లి అక్కడే కొద్ది రోజులు తమ కొడుకులతో కలిసి ఉండి తిరిగి సిటీకి వస్తుంటాడు. ఇదిలా ఉండగా నిందితుల్లో ఉబెద్ బిన్ అహ్మద్, షేక్ రావూఫ్ పాషాలు కృష్ణారావు సంబంధించిన ఖాళీ స్థలాన్ని గుర్తించారు. నిందితుల్లో రతాకాంత్ సాయినాథ్ వయసు కృష్ణారావు వయసుతో సరిగ్గా సరిపోడంతో ఆయన ఆధార్ కార్డుపై రతాకాంత్ ఫోటోను మార్చి నకిలీ ఆధార్ కార్డు తయారు చేశారు. తర్వాత నిజామాబాద్‌కు చెందిన మహమ్మద్ హబీబ్‌ను కొనుగోలుదారుడిలాగా సృష్టించి ఈ భూమిని అతనికి విక్రయిస్తున్నట్టుగా డాక్యుమెంట్ తయారు చేశారు. అందుకు షేక్ అమిద్, భానోత్ భీమ్ సింగ్ లు సాక్షులుగా పేర్కొంటూ సేల్ డీడ్ తయారు చేశారు. డాక్యుమెంట్‌లో రత్నకాంత్ సాయినాథ్‌ను కృష్ణారావుగా పేరు మార్చి ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి ఈ ల్యాండ్‌ను మహమ్మద్ హబీబ్‌కు కృష్ణారావు విక్రయించినట్టు ఈ ఏడాది మే నెల 10 రిజిస్టర్ చేయించారు.

వెలుగు చూసిందిలా...

కాగా చెన్నై నుంచి వచ్చిన కృష్ణారావు తన ల్యాండ్ కు సంబంధించిన ఈసీ డాకుమెంట్లు తీసుకోగా, అందులో తన ల్యాండ్ వేరే వ్యక్తికి విక్రయించినట్టు గుర్తించారు. వెంటనే సబ్ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసి అనంతరం కార్ఖానా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరిపి నిందితులను చాకచక్యంగా పట్టుకుని విచారించగా నేరాన్ని అంగీకరించారు. దీంతో వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఇటీవల కాలంలో భూకబ్జాలు చాలా పెరిగిపోయాయని, భూబకాసురులు ఖాళీ స్థలాలు కనిపిస్తే వాటిని కబ్జా చేసి విక్రయిస్తున్నారని డీసీపీ రష్మి పెరుమాళ్ తెలిపారు. ఓపెన్ ప్లాట్స్ ఉన్న వారు తమ స్థలాల చుట్టూ ప్రహరీ నిర్మించి హద్దులు ఏర్పాటు చేసుకోవాలని, అలాగే తరచూ వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఈ కేసును ఛేధించడంలో కృషి చేసి పోలీసులను ఆమె అభినందించారు.నార్త్‌జోన్ అడిషనల్ డీసీపీ పీ.అశోక్, తిరుమలగిరి ఏసీపీ రమేష్, కార్ఖానా ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ ,ఎస్ఐ రవికుమార్ పాల్గొన్నారు.



హర్‌ఘర్ తిరంగా అభ్యాన్‌లో భాగంగా సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని బీజేపీ నాయకులు శుభ్రపరిచి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ దీపిక, సీనియర్ నాయకులు రామకృష్ణ , పిల్ల నాగేష్ , చిన్న వీరయ్య వీర వర్ధన్ వాసు రాజేష్ నరేందర్ సురేష్ వెంకట్ మదన్ విశాలిని నర్సింగ్ ప్రశాంత్ పాల్గొన్నారు. అనంతరం వెస్ట్ మారేడ్పల్లి లో నెహ్రూ నగర్ పార్క్‌లో సీనియర్ సిటిజన్స్ కు జాతీయ జెండాలను పంఎవఎఱ. అలాగే వెస్ట్ మారేడ్‌పల్లి బ్లాక్స్‌లో ఇంటింటికి జెండాలు పంచి హర్‌ఘర్ నినాదాలతో ముందుకు కదిలారు.

నవతెలంగాణ-బేగంపేట

ఓయూలో శిథిలావస్థకు మెస్

- వర్షాలతో పైకప్పు నుంచి లీకేజీలు
- వ్యర్థాలతో నిండి ఉన్న రూఫ్
- అధికారులు చోద్యం చూస్తున్నారంటూ విమర్శలు
- భయాందోళనకు గురవుతున్న విద్యార్థులు







నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షంతో పరిశోధన విద్యార్థుల మెస్ శిథిలావస్థకు చేరుకుని ప్రమాదకరంగా మారింది. రీసర్చ్ స్కాలర్స్ మెస్ పైకప్పు (రూఫ్) నుండి వాన నీరు కురుస్తోంది. అయితే కనీసం ఓయూ అధికారులు స్పందించక పోగ అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. దీన్ని నిరసిస్తూ మంగళవారం పీహెచ్డీ విద్యార్థులు వర్షపు నీరు కురుస్తున్న టేబుల్ మీదే కూర్చొని భోజనం చేస్తూ నిరసన వ్యక్తం చేసిన విషయం తెల్సిందే. గత కొన్ని సంవత్సరాలుగా ఈ మెస్ రూఫ్ లీకేజీలతో ఉండగా మరొక వైపు రూఫ్ పై వర్షపునీరు కూడా నిలిచి పోయి ,వ్యర్థాలతో నిండి ఉంది. కనీసం దానిని తొలగించే నాథుడే కరువైయ్యారు. ఇక మెస్ గోడలు కూడా తడిసిపోయి, బీటలు వారి పట్టుత్వం కోల్పోయి ప్రమాదకరంగా ఉన్నాయి.

విద్యార్థుల మొర ఆలకించే నాథుడెవరు..?

పలువురు పరిశోధక విద్యార్థులు మాట్లాడుతూ మెస్‌లో వాటర్ లీకేజీ అంశంపై జరుగుతున్నా యూనివర్సిటీ అధికారులు ఇప్పటికీ స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం జూలై నెలలో కూడా ఇదే తరహాలో కురిసిన వర్షాల నేపథ్యంలో అప్పుడు కూడా రీసర్చ్ స్కాలర్స్ మెస్ లో ఇదే పరిస్థితి నెలకొని ఉన్నదని.. దానిపైన విద్యార్థులు 26 జులై 2023 రోజు ఆందోళన చేశారని తెలిపారు. అయితే సంవత్సరం గడుస్తున్న సమస్యను పరిష్కరించలేదని మండిపడ్డారు. తక్షణమే రీసెర్చ్ స్కాలర్స్ మెస్ లోకి వచ్చి వర్షపు నీటిలో తమతో పాటుగా భోజనం చేయాలని పరిశోధక విద్యార్థులు డిమాండ్ చేశారు. మీ పిల్లలకి ఇలాంటి వసతులతో విద్యను అందిస్తున్నారా ? అంటు ఘాటుగా అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ విశ్వవిద్యాల యాలు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల చెందిన విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని యూనివర్సిటీలపై చిన్న చూపు తగదని వారాన్నరు. రీసర్చ్ స్కాలర్స్ మెస్ భవనం శిథిలావస్థకు చేరుకున్నదని.. దానిని మార్చాలని మాజీ వీసీ ప్రొ. దండబోయిన రవీందర్ యాదవ్ ఇతర అధికారులకు విద్యార్థులు పలుసార్లు విన్నవించుకున్న సమయంలో అదే వాటర్‌లో కూర్చొని తింటే సమస్య ఏంటని విద్యార్థులని ప్రశ్నించి సమస్య పరిష్కరించకుండా పెడచెవిన పెట్టారని ఆరోపించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఆవిర్భవించిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు సరైన సమయంలో వీసీలను నియమించకుండా, అవసరమైన నిధులు కేటాయించకుండా, టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా నూతన హాస్టల్, మెస్ భవనాలు నిర్మించకుండా మౌలిక వసతులు కల్పించకుండా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అది గుర్తించిన విద్యార్థులు గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించారన్నారు.





కాంగ్రెస్ ప్రభుత్వంతోనైనా మార్పు వస్తుందా ?

మార్పు పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ ఉన్నత విద్యను అభివద్ధి చేస్తామని హామీ ఇచ్చారు కానీ దానికి భిన్నంగా బడ్జెట్‌లో విద్య రంగానికి కేవలం 7.3 శాతం మాత్రమే కేటాయించారని విద్యార్థులు అంటున్నారు. ఎనిమిది నెలలు గడుస్తున్నా విద్యాశాఖ మంత్రిని నియమించలేదని.. ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి రెగ్యులర్ విధులను నియమించకుండా గత ప్రభుత్వం అవలంబించిన విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నదని మండిపడ్డారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు రెగ్యులర్ వీసీలను నియమించి అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాల సమస్యలను పరిష్కరించాలని పరిశోధక విద్యార్థులు నెల్లి సత్య, చేవెళ్ల యాదగిరి, క్రాంతి, తిరుపతి, ప్రశాంత్ , నాగరాజు కోరుతున్నారు.

మరమ్మతులు మరిచి పోయి..కమీషన్స్ పనులపై దృష్టి..!

ఇక పీహెచ్డీ విద్యార్థుల మెస్ ఇలా ఉంటే పీజీ, యూజీ ,విద్యార్థుల మెస్‌లు సహితం ఇదే దుస్థితి నెలకొంది. ఓయూ అధికారులు నూతన వీసీలు వచ్చినప్పుడు వీసీ లార్జ్, వీసీ ఛాంబర్ లు వారి అభిరుచులకు అనుగుణంగా మరమ్మతుల పేరుతో లక్షలాది రూపాయలు వెచ్చిస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తు న్నారు. ఏకంగా ఇంటీరియల్స్, నిద్రించే బెడ్స్, దానిపై బెడ్ షీట్స్ ,సోఫా సెట్‌ల కోసం లక్షలు వెచ్చిస్తున్నారు. తప్ప వసతి గహాల్లో కనీస సౌకర్యాలు కల్పించడం లేదని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొందరయితే నూతన భవనాల నిర్మాణం పేరుతో కమీషన్స్ కోసం ,తాటి కాయ అంత సైజ్‌లో శిలాఫలకం పై పేర్ల కోసం తప్ప నిజాం కాలం నాటి వసతి గహాల్లో కనీస సౌకర్యాలు కల్పనపై దృష్టి సారించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తు తున్నాయి.

ప్రభుత్వ హాస్టళ్లలో వారానికోసారి ఎమ్మెల్యేలు, అధికారులు బసచేయాలి

- బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్



నవతెలంగాణ-ఓయూ

రాష్ట్రంలోని సాంఘీక సంక్షేమ, గిరిజన,వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖల వసతి గృహాలలో విద్యార్థులకు అవసరమైన కనీస సౌకర్యాలు, మౌలిక వసతులు మెరుగుపరచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ కోరారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం నియమించిన ప్రత్యేక అధికారులు, స్థానిక ఎమ్మెల్యేలు సంక్షేమ వసతి గృహాలను తరచుగా సందర్శించి వారానికి ఒకసారి అక్కడ బస చేసి అక్కడి ఇబ్బందులను,అవసరమైన వసతుల గురించి తెలుసుకోవాలని కోరారు. వసతి గృహాల నిర్వహణను మెరుగుపరచడంతోపాటు పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో అధికారులు ప్రత్యేకశ్రద్ధ తీసుకోవాలన్నారు. వసతి గృహాల విద్యార్థుల చదువులు మరింతగా మెరుగుపరచేందుకు అవసరమైన చోట ట్యూటర్లను ఏర్పాటు చేయాలని, చదువుల పట్ల విద్యార్థులకు శ్రద్ధ పెరిగేలా చూడాలని ఆయన కోరారు.



'హుష్‌పూర్' ఉమెన్ సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులు ప్రారంభం

నవతెలంగాణ-కంటోన్మెంట్

హీరావి పింక్ స్టోర్ ప్రయివేటు లిమిటెడ్ చెన్నై ఆధ్వర్యంలో 'హుష్‌పూర్' బ్రాండ్ పేరుతో ప్రత్యేక మహిళల సీక్రెట్ వెల్నెస్ ఉత్పత్తులను మొట్టమొదటిసారిగా ప్రారంభించారు. కంటోన్మెంట్ టి వోలీ గార్డెన్స్ మోక్ష్ బాంక్వెట్స్‌లో బుధవార హెరావి పింక్ స్టోర్ ప్రయివేటు లిమిటెడ్ వ్యవస్థాపకుడు, ఎండీ, సీఈవో రాధాకష్ణన్, డైరెక్టర్ వెంకటేశన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధాకష్ణన్ మాట్లాడుతూ మొట్టమొదటి వారు ప్రత్యేక మహిళల రహస్య సంరక్షణ ఉత్పత్తులను దక్షిణ భారతదేశం ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో ప్రారంభించిన సిరీస్‌లో ఇది రెండోదన్నారు. మొదటి లాంచ్ చెన్నైలో 6 జూలై 2024న జరిగిందన్నారు. దక్షిణ భారతదేశంలో 125 ఫ్రాంచైజీ స్టోర్‌లను ప్రారంభించే యోచనలో ఉన్నామని తెలిపారు. 2025-26 నాటికి భారతదేశం మొత్తం కవర్ చేయనున్నామని వివరించారు. వెయ్యి మంది మహిళా పారిశ్రామికవేత్తల ఫ్రాంచైజీ భాగస్వామిగా ప్రపంచ బ్రాండ్‌గా మార్చడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలోని వివిధ అవుట్‌లెట్‌లలో తమ ఉత్పత్తుల లభ్యతను సులభతరం చేయడానికి, వివిధ ప్లాట్‌ఫారమ్‌లలో ఆన్‌లైన్ లభ్యత కోసం సూపర్ స్టాకిస్ట్ కు వెళ్లామన్నారు.

సీఈవో రాధాకష్ణన్ 25 సంవత్సరాల కార్పొరేట్ అనుభవంతో మహిళల సాధికారత కోసం ప్రత్యేకంగా ఏదైనా చేయాలనే దక్పథం, నమ్మకం గల వ్యక్తి. పరిశ్రమపై అవగాహనతో భారతదేశ రహస్య వెల్‌నెస్ ఉత్పత్తులను ప్రారంభించేందుకు దానిని విప్లవాత్మకంగా మార్చడానికి తన నైపుణ్యాన్ని ఉపయోగిస్తున్నారు. మరొక వ్యవస్థాపకుడు వెంకటేష్ ప్రసిద్ధ వ్యాపారవేత్త. మహిళా సాధికారత వైపు అడుగులు వేశారు. 25 సంవత్సరాలకు పైగా అనుభవం ఉంది.

యూజీసీ నెట్ తప్పనిసరనే నిర్ణయాన్ని విరమించుకోవాలి



- ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్.

నవతెలంగాణ-ఓయూ

యూజీసీ నెట్ స్కోర్‌ల ద్వారా మాత్రమే పీహెచ్‌డీ విద్యార్థులను చేర్చుకోవాలనే ఓయూ ఇటీవలి తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఏఐఎస్ఎఫ్ ఓయూ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ లక్ష్మీనారాయణ కు వినతి పత్రం అందజేశారు. కేటగిరి 2 పీహెచ్డీ అడ్మిషన్ నోటిఫికేషన్ ఇచ్చి ఎంట్రన్స్ టెస్ట్ అడ్మిషన్ ప్రక్రియ త్వరతగతిన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి గ్యార నరేష్ ఓయూ అధ్యక్షులు లెనిన్ కార్యదర్శి నెల్లి సత్య మాట్లాడుతూ. ఇటీవలే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన యూజీసీ నెట్ పేపర్ లీకేజీ అయ్యి ఎగ్జామ్‌ను రద్దు చేశాం న్నారు. అంతేకాకుండా కరోనా సంక్షోభం తర్వాత నిర్వహించిన యూజీసీ నెట్ ఎగ్జామ్ లో అనేకమైన సాంకేతిక పరమైన సమస్యలు తలెత్తాయని చెప్పారు. యూజీసీ నెట్ ఎగ్జామ్ కేవలం ఇంగ్లీష్, హిందీ భాషలలో నిర్వహించడం కారణంగా ఉత్తర భారతదేశం విద్యార్థులు ఎక్కువగా లాభం పొందడం.. మిగతా భాషలకు చెందిన విద్యార్థులకు అర్హత సాధించడానికి నష్టం చేకూరుస్తుందన్నారు. ఈ నిర్ణయం వలన యూనివర్సిటీలో స్వయంప్రతిపత్తి దెబ్బతినే అవకాశం కూడా ఉందన్నారు. ఓయూ సహాయ కార్యదర్శి ఆరెకంటి భగత్, నాయకులు రాధాకృష్ణ పాల్గొన్నారు.



ఓయూలో ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవం

- పాల్గొన్న ఇస్రో శాస్త్రవేత్తలు

నవతెలంగాణ-ఓయూ

ఓయూలో బుధవారం ఘనంగా జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఇస్రో శాస్త్రవేత్తలు హాజరై శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన అభివృద్ధి తీరుతెన్నులు వివరించారు. ఇంజినీరింగ్ కళాశాల ఈసీఈ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఇస్రో శాస్త్రవేత్త డాక్టర్ పి. శ్రీలత మాట్లాడుతూ ఇస్రో పరిశోధనల్లో భాగస్వామ్యం అయ్యేందుకు విద్యార్థులకున్న అవకాశాలను వివరించారు. మరో ఇస్రో శాస్త్రవేత్త పి. ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ భారత అంతరిక్ష సాంకేతికర అభివృద్ధిలో డాక్టర్ విక్రమ్ సారాభాయ్ పాత్రను హైలైట్ చేశారు. చంద్రునిపై నీటిని కనుగొనటం, చంద్రుని దక్షిణ ధ్రువంపై మొదటి ల్యాండింగ్, మార్స్ మిషన్లు వంటి విజయాలను ప్రస్తావించారు. అంతరిక్ష పరిశోధనలో ఇస్రో ప్రపంచానికి నాయకత్వం వహిస్తోందని అన్నారు. విద్యార్థులు విమర్శనాత్మకంగా ఆలోచించేలా ప్రోత్సహించాలన్న ఆయన ఇస్రో గత, వర్తమాన, భవిష్యత్తు ప్రయత్నాల సమగ్ర అవలోకనాన్ని వివరించారు. కార్యక్రమానికి ఓయూ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పైడిమర్రి. చంద్రశేఖర్ అధ్యక్షత వహిస్తూ విశ్వవిద్యాలయంలోని అత్యాధునిక మౌలిక సదుపాయాలు, అంతరిక్ష పరిశోధనలో విద్యార్థులకు మద్దతు ఇచ్చే సౌకర్యాలను హైలైట్ చేశారు. విజయవంతమైన చంద్రయాన్-3 మిషన్‌కు గుర్తుగా కార్యక్రమాన్ని నిర్వహించినందుకు ప్రొఫెసర్ పెరుమల్ల.నవీన్ కుమార్‌ను ప్రొ. పి.చంద్రశేఖర్ అభినందించారు. కన్వీనర్ ఆచార్య పి. నవీన్ కుమార్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఇస్రోతో ఓయూతో కలిసి పనిచేసి సందర్భాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా ప్రొ. పి.నవీన్ కుమార్, ప్రొఫెసర్ పి.చంద్రశేఖర్,పి. ప్రదీప్ కుమార్, డాక్టర్ పి. శ్రీలత లకు భారతదేశం లో అంతరిక్ష పరిశోధనకు అందించిన కృషికి గుర్తింపుగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ తరపున 2024కి గాను డాక్టర్ విక్రమ్ సారాభాయ్ స్మారక అవార్డును అందించారు. తెలంగాణ స్టేట్ అకాడమీ ఆఫ్ స్కిల్స్ అండ్ ట్రైనింగ్ , డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ , తెలంగాణ ప్రభుత్వం, తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్, ఐఈటీఈ ఓయూ స్టూడెంట్స్ ఫోరం, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ తో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అశోక్, సిటిజన్స్ కౌన్సిల్ అధ్యక్షుడి ఈ. గట్టియ్య పాల్గొన్నారు.

విద్యార్థులు నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలి



- లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మెన్ డా.కె.సదానంద్
- ఘనంగా ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకలు..

నవతెలంగాణ-ఓయూ

విద్యార్థులు బాల్యం నుండే నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని అప్పుడే ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగగలరని లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థల చైర్మెన్ డా.కె.సదానంద్ అన్నారు. లిటిల్ ఫ్లవర్ విద్యా సంస్థ ఓల్డ్ అల్వాల్‌లో బుధవారం పాఠశాల ప్రాంగణంలో 'ఇన్వెస్టీచర్ సెర్మనీ వేడుకను' ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. ఈ వేడుకలో డైరెక్టర్ కె .శరత్ చంద్ర భార్గవ్, వైస్ ప్రిన్సిపాల్ శివిలీ రాయ్‌తో కలిసి చైర్మెన్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

ఉత్తమ నాయకత్వ లక్షణాలు కలిగిన నాయకుడు ఆత్మవిశ్వాసంతో, ఆత్మగౌరవానికి ప్రాధాన్యతనిస్తూ, తన సమూహానికి, దేశానికి ఎనలేని సేవ చేస్తాడనడంలో అతిశయోక్తి లేదన్నారు. మార్గం తెలిసిన మనిషి చక్కటి బాటని చూపి, దిశా నిర్దేశం చేస్తాడని, అతడే ఉత్తమ నాయకుడు కాగలడని ఇటువంటి ఉత్తమ లక్షణాలు కలిగిన విద్యార్థి నాయకులను విచక్షణతో ఎంచుకున్న విద్యార్థులైన మీరందరూ అభినందనీయులు అన్నారు. విద్యార్థి నాయకులుగా పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి శుభాకాంక్షలు తెలియజేశారు . పాఠశాల ప్రారంభ దశ నుండి ఈ వేడుకను ఎంతో సమర్థవంతంగా, ఆహ్లాదకర వాతావరణంలో తాము నిర్వర్తిస్తున్నామన్నారు. తమ విద్యా సంస్థ నాణ్యమైన విద్యతో పాటు సాహిత్య, సామాజిక, సాంస్కృతిక అంశాలలో ప్రతిభ కనపరుస్తున్న విద్యార్థుల నైపుణ్యానికి మెరుగులు దిద్దుతున్నామని, తమ విద్యాసంస్థలోని ప్రతి విద్యార్థి ఉత్తమ పౌరునిగా ఎదగటానికి తమ వంతు కృషి చేస్తూ, వారి వెన్నంటే ఉంటున్నామన్నారు. డైరెక్టర్ కె. శరత్ చంద్ర భార్గవ్ విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు అందజేస్తూ పాఠశాలలో వారు చేపట్టవలసిన నిర్వర్తించవలసిన బాధ్యతలను తెలుపుతూ వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు మార్చ్ ఫాస్ట్, డ్రిల్, పిరమిడ్, ఒలింపిక్ క్రీడోత్సవాల ప్రాముఖ్యత కలిగిన అంశాలను ప్రదర్శించి, ఆహుతుల మన్ననలను అందుకున్నారు. ఈ కార్యక్రమం జాతీయ గీతంతో ముగిసింది.

ఓయూ ఖగోళ శాస్త్ర విభాగంలో అంతరిక్ష దినోత్సవం



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ ప్రభుత్వం టీజీసీఓఎస్టీ ఆర్థిక సహకారంతో ఖగోళ శాస్త్ర విభాగంలో బుధవారం జాతీయ అంతరిక్ష దినోత్సవాన్ని నిర్వహించారు. అంతరిక్ష పరిశోధనలో భారతదేశం సాధించిన అద్భుతమైన విజయాన్ని జరుపుకోవడానికి అంకితం చేశారని ఇది ఆవిష్కరణ, శాస్త్రీయ పరిశోధన, జాతీయ గర్వం స్ఫూర్తిని సూచిస్తుందన్నారు. గత ఏడాది ఆగస్టు 23న చంద్రయాన్-3 మిషన్ విజయవంతంగా ప్రయోగించిన సందర్భంగా గౌరవప్రదమైన ప్రధాని ఆగస్టు 23ని జాతీయ అంతరిక్ష దినోత్సవంగా ప్రకటించారని వక్తలు గుర్తు చేశారు. ఈ వర్క్‌షాప్‌లో సైన్స్ డీన్ ఫ్యాకల్టీ సీనియర్ ప్రొ. డి. కరుణ సాగర్, మెంబర్ సెక్రటరీ, టీజీసీఓఎస్టీ, ఐ ఎస్ ఎస్ శ్రీలక్ష్మి , ప్రిన్సిపాల్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ ప్రో.బోయిళ్ళ వీరయ్య ,కన్వీనర్ డాక్టర్. కె. చెన్నా రెడ్డి, విభాగం హెడ్ డాక్టర్. డి. శాంతి ప్రియ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లో సైన్స్ అండ్ టెక్నాలజీని ప్రోత్సహించడానికి టీజీసీఓఎస్టీ ఎల్లప్పుడూ ఆర్థిక సహాయాన్ని అందించడానికి సిద్ధంగా ఉంటుందని శ్రీలక్ష్మి చెప్పారు. ఎన్ఆర్ఎస్సీ నుండి డాక్టర్ ఈశ్వర్ దాస్ స్పేస్ డేటా విశ్లేషణ , జియోసైన్స్‌లో అప్లికేషన్‌లు, భూమి విపత్తులు అర్థం చేసుకోవడం గురించి మాట్లాడారు. అంతరిక్ష డేటా ప్రాముఖ్యత, సాధారణ ప్రజలకు దాని అప్లికేషన్ గురించి వివరించారు.బిట్స్ - పిలానీ హైదరాబాద్ క్యాంపస్ డాక్టర్ రుచి జైన్ దే మైక్రోగ్రావిటీ, రేడియేషన్ హైపర్ గ్రావిటీకి సూక్ష్మజీవుల స్వీకరణను అర్థం చేసుకోవడానికి అంతరిక్షంలోకి మైక్రోబయాలజిస్ట్ చేసిన ప్రయాణం గురించి మాట్లాడారు. ఈ వర్క్‌షాప్‌కు వివిధ పాఠశాలలు మరియు కళాశాలల నుండి 120 మందికి పైగా పాల్గొన్నారు.

మూసీ పక్కనున్న బస్తీలను తొలగించబోమని ప్రభుత్వం ప్రకటించాలి

- సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ నేత పి.నాగేశ్వర్

నవతెలంగాణ-ధూల్‌పేట్

మూసీ పక్కనున్న బస్తీలను తొలగించబోమని ప్రభుత్వం ప్రకటించాలని సీపీఐ(ఎం) గోషామహల్ జోన్ నేత పి.నాగేశ్వర్ అన్నారు. స్థానిక బస్తీ వాసులతో కలిసి సీపీఐ(ఎం) అధ్వర్యంలో కరపత్రం విడుదల జేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల నివాస హక్కుల రక్షణకు పోరాడటం ద్వారానే ఇండ్లు నిలబెట్టుకోవడం సాధ్యమన్నారు. మూసీకి 50 మీటర్ల వరకు, మూసీ పక్కనున్న బస్తీవాసుల ఇండ్లు తొలగించే కుట్ర లో భాగంగానే ఇటీవ వివిధ శాఖల అధికారులు ఎస్.ఈ.ఎస్.సర్వే చేసారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పేద ప్రజలు అప్రమత్తమై సీపీఐ(ఎం) అధ్వర్యంలో ఈ నెల 17 జీహెచ్ఎంసీ కమిషనర్ ఆఫీస్ వద్ద నిర్వహించే ధర్నాకు బాధిత ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ ధర్నాకు ముఖ్య నాయకులుగా సీపీఐ(ఎం) హైదరబాద్ సౌత్ జిల్లా కార్యదర్శి ఎం.డి.అబ్బాస్, కార్వాన్, బహదూర్‌పుర, మలక్‌పేట్, చార్మినార్, గోషామహల్ నియోజవర్గాల నుండి బాధిత ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కానున్నారని చెప్పారు.

మన దేశాన్ని అత్యుత్తమంగా మారుద్దాం
శాంతికి, దయకు మారుపేరుగా నిలుపుదాం
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-కూకట్‌పల్లి

బుధవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో.. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కూకట్‌పల్లి నియోజకవర్గానికి చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులు, సుమారుగా 30 మందికి, రూ.10 లక్షల19,500 లు విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.

విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యం



● ఎస్సై మురళీ

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి వివేకానంద నగర్, భాష్యం విద్యార్థులకు ఇంట్రా స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా.. కబడ్డీ, కోకో, క్రికెట్ మొదలైన ఆటల ప్రదర్శనలు జరిగాయి. ఈ కార్యక్రమానికి కూకట్‌పల్లి ఎస్.ఐ మురళి హాజరై, విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని తెలియజేశారు. గెలిచిన విద్యార్థినీ, విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమానికి జెడ్.ఇ.డి.శిరీషా, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు హాజరై విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించారు.

రాంకీ ప్రతినిధులతో ఎమ్మెల్యే సమీక్ష



● రాంకీ సిబ్బంది, జీహెచ్‌ఎంసీ అధికారుల సమన్వయ లోపంతో పనులు కుంటుపడటంపై ఎమ్మెల్యే అసంతృప్తి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పారిశుధ్య పనుల నిర్వహణ సమస్యలపై, భవన నిర్మాణాల వ్యర్థాల తరలింపుపై వివేకానంద నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో రాంకీ సంస్థ ప్రతినిధులతో, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పారిశుధ్య పనుల నిర్వహణ నిర్లక్ష్యంపై, రాంకీ సంస్థ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించామని తెలిపారు. పారిశుధ్య పనుల నిర్వహణపై అలసత్వం ప్రదర్శించకూడదని, అలసత్వం ప్రదర్శిస్తే సహించే ప్రసక్తే లేదని, కాలనీలలో పేరుకపోయిన చెత్త, కుప్పలు తొలగించుటలో రాంకీ సిబ్బంది, జీహెచ్‌ఎంసీ అధికారుల మధ్య సమన్వయ లోపంతో, పారిశుధ్యం పనులు కుంటు పడటంపై ఎమ్మెల్యే గాంధీ తీవ్ర అసంతృప్తిని వెలిబుచ్చారు. రాంకీ సంస్థ ఉద్యోగులకు అనుభవము లేకపోవడం.. సరైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేసుకోలేకపోవడంపై, జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, త్వరితగతిన సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవన నిర్మాణాల వ్యర్థాల తరలింపు ట్రాక్టర్ డ్రైవర్ల సమస్యలను పరిష్కరించాలని, వారికి తగిన న్యాయం చేయాలని తెలిపారు. చెత్త కుప్పలు పేరుకపోకుండా చూడాలని, జీహెచ్‌ఎంసీ శానిటేషన్ సిబ్బంది, రాంకీ సంస్థ ఉద్యోగులు సమన్వయంతో, పని చేసి పారిశుధ్య పనులు నిర్వహణలో అంతరాయం కలగకుండా, తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రతి కాలనీని స్వచ్ఛ కాలనీగా తీర్చిదిద్దాలని ఎమ్మెల్యే తెలియచేశారు. కాలనీలలో, బస్తీలలో, ప్రధాన రహదారులపై చెత్త కుప్పలు పెరుకపోవడంతో వర్షాల వలన డ్రయినేజీలో చెత్త నుంచి నీటి ప్రవాహం సాఫీగా సాగకుండా వరదలకు కారణం అవుతుందని తెలిపారు. అదేవిధంగా అంటురోగాలు ప్రబలే ప్రమాదం పొంచి ఉందని తెలియచేశారు. పారిశుధ్య పనుల నిర్వహణ ఇక నుంచి సక్రమంగా జరిగేలా చూడాలని, ఏఎంఓహెచ్ పర్యవేక్షణ ఎల్లప్పుడు ఉండాలని ఎమ్మెల్యే తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్‌చ, రాంకీ సంస్థ ప్రతినిధులు వైస్ ప్రెసిడెంట్ హరికృష్ణ, వైస్ ప్రెసిడెంట్ సత్య, భూపాల్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత డ్రైవింగ్ 'ఎల్‌ఎంవీ, హెచ్‌ఎంవీ కోర్సుల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం..

● మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా షెడ్యూల్డ్ కులాలు సేవా సహకార సంఘం ద్వారా నిరుద్యోగ పెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు, ట్రాన్స్ జెండర్ కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, హకీంపేట్ నుంచి ఉచిత డ్రైవింగ్ "లైట్ మోటార్ వెహికిల్ (ఎల్‌ఎంవీ), "హెవీ మోటార్ వెహికిల్ (హెచ్‌ఎంవీ)" కోర్సులతో శిక్షణ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ శిక్షణ 38 రోజులు (304 గంటలు), "లైట్ మోటార్ వెహికిల్ (ఎల్‌ఎంవీ), "హెవీ మోటార్ వెహికిల్ (హెచ్‌ఎంవీ)" కోర్సులతో శిక్షణ కాలం పూర్తయిన తర్వాత సంబంధిత రవాణాశాఖ ద్వారా అర్హులకు పర్మినెంట్ లైసెన్స్ ఉచితంగా అందజేయనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణా సమయంలో ఉచిత భోజన, వసతి సదుపాయం కల్పించనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణ డ్రైవరు ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, టీఏ అండ్ జెడ్ఎస్‌టీసీ, హకీంపేట్‌లో ఇవ్వనున్నారు. "లైట్ మోటార్ వెహికిల్ లైసెన్స్" పొందడానికి 18-35 ఏండ్ల లోపు ఉండాలనీ, కనీస విద్యార్హత 8వ తరగతి ఉత్తీర్ణులు, లెర్నింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ (ఎల్‌ఎల్‌ఆర్)తో పాటు కులం సర్టిఫికెట్,, ఆదాయం సర్టిఫికెట్ (ఏడాది లోపు), ఆధార్ కార్డ్, విద్యార్హతల సర్టిఫికెట్లు, 03 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలని సూచించారు. "హెవీ మోటార్ వెహికిల్" లైసెన్స్ పొందడానికి 20-35 ఏండ్ల లోపు కలిగి ఉండి, కనీస విద్యార్హత పదో తరగతి ఉత్తీర్ణులు, లైట్ మోటార్ వెహికిల్ లైసెన్స్ పొంది ఏడాది పూర్తయి ఉండాలని తెలిపారు. బ్యాడ్జి నెంబర్, లెర్నింగ్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ (ఎల్‌ఎల్‌ఆర్)తో పాటు కులం సర్టిఫికెట్, ఆదాయం సర్టిఫికెట్ (ఏడాది కాలం లోపు), ఆధార్ కార్డ్, విద్యార్హతల సర్టిఫికెట్లు, 3 పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలు జత చేయాలని సూచించారు. ఆసక్తి గల నిరుద్యోగ షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు, ట్రాన్స్‌జెండర్లు కార్యనిర్వహణ సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార సంఘం, కలెక్టరేట్‌లో ఈ నెల 20వ తేదీ వరకు కార్యాలయ పని వేళల్లో పూర్తి సర్టిఫికెట్లు సమర్పించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యావంతులైన, నిరుద్యోగులైన షెడ్యూల్డ్ కులాల యువతీ, యువకులు, ట్రాన్స్ జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

షార్ట్ సర్క్యూట్‌కు గురైన నిర్వాహకులకు ఆర్థిక సహాయం అందజేత..



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీశ్రీ నగర్ లో షాట్ సర్క్యూట్ వల్ల ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం జరిగింది. కిరాణ షాపు కాలిపోయింది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృష్ణారావు, స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి కలసి సంఘటనా స్థలానికి చేరుకుని, అగ్ని ప్రమాదానికి గురైన కిరాణా షాప్ ప్రాంతాన్ని సందర్శి ంచారు. ప్రమాద వివరాలను షాపు నిర్వాహకులను అడిగి తెలుసుకని తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలో కుటుంబ పోషణ కోసం, జీవనోపాధి కోసం, ఏర్పాటు చేసుకొని కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈమేరకు ప్రమా దానికి గురైన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబానికి తమ వంతుగా రూ. 10,000 లను ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఉపాధి అవకాశాలు కల్పించాలి



● మల్కాజిగిరి ఎంపీ.ఈటల రాజేందర్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ప్రయివేటు సంస్థలు అండగా నిలబడాలని మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ నిర్వాహకులకు సూచించారు. ఈ మేరకు బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్‌లోని మెట్టుకానీ గూడ గ్రామ సమీపంలో ప్రొప్రైటర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. టి.ఆర్.హెచ్ ఫుడ్ ప్రొడక్ట్స్ ఇండియా.. నూతన కంపెనీని ఆయనతో పాటు బీజేపీ మేడ్చల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ జేకే.శేఖర్ యాదవ్ స్థానిక కార్పొరేటర్, గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు రావుల శేషగిరి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహారెడ్డిలు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కంపెనీలు పెట్టి నిరుద్యోగ ప్రజలకు ఉపాధి కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత, చింతల్ డివిజన్ అధ్యక్షులు పత్తి సతీష్ ,జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, మాణిక్ బంధుమిత్రులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన



● ట్రాఫిక్ సీఐ ముత్తు

నవతెలంగాణ-కూకట్‌పల్లి

విద్యార్థి దశనుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఏర్పరచుకోవాలని కూకట్‌పల్లి ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ తెలిపారు. మంగళవారం కూకట్‌పల్లి వివేకానంద నగర్ భాష్యం హై స్కూల్ విద్యార్థినీ, విద్యార్థులకు ,పాఠశాలలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ ముత్తు యాదవ్ మాట్లాడుతూ.. మైనర్ బాలికలు, బాలురు వాహనాలు నడుపవద్దని తెలిపారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపకూడదని, అతివేగం ప్రమాదకరమని తెలియజేశారు. ట్రాఫిక్ నిబంధనల గురించి, ట్రాఫిక్ సింబల్స్ చిహ్నాలు గురించి విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులు చదువు పై శ్రద్ధ చూపించాలని, లక్ష్యాన్ని చేరుకోవాలంటే సమయున్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో ఎన్నికల సందడి ...!



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ఉత్సాహంగా హెడ్ బాయ్, గర్ల్ ఎన్నిక...క్యూలో నిలబడి ఓటు వేసిన స్కూల్ విద్యార్థులు వజ్రాయుధమైన ఓటు ప్రాముఖ్యతను విద్యార్థి దశ నుంచే తెలుసుకోవాలని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మండ వ శ్రీనివాస గౌడ్ పేర్కొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని వివేకానంద విద్యా మందిర్ హై స్కూల్‌లో ఎన్నికల సందడి నెలకొంది. బుధవారం స్కూల్‌లో హెడ్ బాయ్, హెడ్ గర్ల్‌లకు ఎన్నికలు నిర్వహించారు. 2024-2025 సంవత్సరానికి గాను ఈ ఎన్నికలు నిర్వహించారు. ఉదయం నుంచి స్కూల్లో ఎన్నికల సందడి ఏర్పడింది.

అసెంబ్లీ ఎన్నికల తరహాలో స్కూల్‌కు చెందిన విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎన్నికలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులు ఓటు వేశారు. ముఖ్యంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండవ. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ..విద్యార్థులకు ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కల్పించడానికి ఓటు హక్కు దుర్వినియోగం కాకుండా సరైనటువంటి వ్యక్తులకు ఓటు ఎలా వేయాలో ఓటును అమ్ముకుంటే ఎంత నష్టపోతామో వారికి తెలియ పరచే విధంగా వారికి వివరించారు. అలాగే విద్యార్థులందరూ ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండెంట్ ఎం సునీత, వైస్ ప్రిన్సిపాల్ లత, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం



● కాంగ్రెస్ కూకట్‌పల్లి ఇన్‌చార్జీ బండి రమేష్

నవతెలంగాణ-బాలానగర్

సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన నాగరాజు తనయుడు రాజుకు ముఖ్యమంత్రి సహాయనిధి రూ. 60 వేల చెక్కును బుధవారం బాలానగర్‌లోని పార్టీ కార్యాలయంలో కూకట్‌పల్లి కాంగ్రెస్ ఇన్‌చార్జి బండి రమేష్ చెక్కును బాధ్యత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురైన నిరుపేదలు ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స చేయించుకునే ఆర్థిక సోమత లేని పేదలు ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కింద రూ. 60 వేలు మంజూరు అయ్యాయి. ఈ మేరకు బండి రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరుపేదలైన అనారోగ్యంతో బాధపడుతున్న వారికి భరోసా కల్పించాలన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సహాయం అందజేస్తున్నారని బండి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మాజీ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య రామారావు, మగ్దూం, అరుణ్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

సీఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ నుంచి చీఫ్ సెక్రెటరీ శాంత కుమారి జిల్లా కలెక్టర్లతోపాటు సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా, టైఫాయిడ్ లాంటి వ్యాధులు ప్రబలకుండా వాటికి కారణమయ్యే దోమలను నివారించడానికి తరచుగా ఫాగింగ్ చేస్తూ మురికి నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచాలనీ, ఆహార పరిశుభ్రత లాంటి జాగ్రత్తలు తీసుకోవాలనీ, ప్రజల్లో చైతన్యం కల్పించాలనీ, విషాయాలను ఇంటింటికీ తెలియజేయాలని, ఇందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ వైద్య అధికారులు, మున్సిపల్ సిబ్బంది, గ్రామ పంచాయతీ అధికారులు రోజువారీగా సర్వే నిర్వహించి పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ అత్యవసర పరిస్థితులను అనుగుణంగా అంబులెన్సులను, మందులను రాపిడ్ టెస్ట్ కిట్లను సిద్ధంగా ఉంచుకోవాలనీ, ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికైనా అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రతి పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి పరిశుభ్రత, ఆహార ఆరోగ్య విషయాలపై ప్రత్యేక మండల అధికారులను నియమించి సర్వే నిర్వహించాలని ఆదేశించారు. దీనికి సంబంధించి అత్యవసరమైన ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి రోజువారీ సమాచారాన్ని అందించాలని ఆదేశించారు. ఈ వీసీలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాధికా గుప్తా, డీఎంఅండ్‌హెచ్‌ఓ రఘునాథ స్వామి, సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర్య సమరయోధులను మరవద్దు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

త్యాగమూర్తులు స్వతంత్ర సమరయోధులను ఎన్నటికీ మరవద్దు అని కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్ అన్నారు. మూసాపేట్ డివిజన్ మహిళా మోర్చ ఆధ్వర్యంలో.. మోతీ నగర్ నుంచి కబీర్ నగర్, పీఆర్‌నగర్ హమాలి బస్తీ మోతి నగర్ చౌరస్తా వరకు, పెద్ద ఎత్తున నిర్వహించిన తిరంగా యాత్రలో ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ కోడిచెర్ల మహేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో మంది త్యాగఫలం కారణంగా, నేటి మన దేశ ప్రజలంతా స్వతంత్రంగా జీవిస్తున్నారని, ఆ త్యాగమూర్తులైన స్వాతంత్ర సమరయోధులను మనం ఎన్నటికీ మరువవద్దని విద్యార్థులకు సూచించారు. ఈ దేశ స్వతంత్రం కోసం పాటుపడిన నేతాజీ సుభాష్ చంద్రబోస్, చంద్రశేఖర్ ఆజాద్, భగత్ సింగ్, సుకుదేవ్, రాజ్ గురు, గాంధీ ఇంకా ఎంతోమంది జీవితాలను స్ఫూర్తి ప్రాయంగా తీసుకొని దేశభక్తులుగా ఎదగాలి. ఈ ప్రపంచంలోనే మన దేశం ఉన్నతంగా, అగ్రగామిగా ఉండే విధంగా ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. మన దేశం అగ్రస్థానంలో తీర్చిదిద్దేది మనమేనని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో నలంద పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనిత, ఉపాధ్యాయులు కరెస్పాండంట్ ఫణిధర్, బీజేపీ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు సద్గుణ రెడ్డి, రాష్ట్ర డేటా సెల్ నాయకులు విజయ భవాని, డివిజన్ ఉపాధ్యక్షులు శోభ రాజన్, జానకి, వాసవి, హేమలత, పాల్గొన్నారు.

30న హెచ్‌ఎల్ పరిశ్రమలో యూనియన్ ఎన్నికలు



నవతెలంగాణ-బాలానగర్

ఐఎన్‌టీయూసీ యూనియన్ మద్దతిస్తూ... ఈ నెల 30వ తేదీన హెచ్ఎల్ పరిశ్రమలో జరబోయే యూనియన్ ఎన్నికల్లో హిందుస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ (హెచ్‌ఏడబ్ల్యూ) యూనియన్‌కు ఐఎన్‌టీయూసీ యూనియన్ మద్దత్తు ప్రకటించింది. నిన్న రీజినల్ లేబర్ కమిషనర్ కార్యాలయంలో నామినేషన్ వేసిన ఐఎన్‌టీయూసీ నాయకులతో సమావేశమై తమ మహాకూటమి యూనియన్‌కు మద్దత్తు ఇవ్వాల్సిందిగా కోరారు. ఐఎన్‌టీయూసీ నాయకులు తమ అధిష్టానంతో మాట్లాడి తమ కార్యవర్గ సభ్యులతో చర్చించిన అనంతరం యూనియన్ ఎన్నికల పోటీ నుంచి తప్పుకొని మహాకూటమి అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ కు బేషరతుగా మద్దత్తు ప్రకటించారు. వన్ ఇండస్ట్రీ వన్ యూనియన్‌లో భాగంగా తాము కూడా మహాకూటమి యూనియన్స్ అయినా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్, ఎంప్లాయిస్ ట్రేడ్ యూనియన్, ఇండిపెండెంట్ ఎంప్లాయిస్ యూనియన్‌కి సపోర్ట్ చేస్తున్నామని నాలుగు యూనియన్స్ కలిసి హెచ్‌ఏడబ్ల్యూ యూనియన్ బ్యానర్ పై మషాల్ గుర్తు పై ఎన్నికల్లో పోటీచేస్తున్నాము అని హెచ్ఎల్ ఎంప్లాయిస్ యునియన్ (ఐఎన్‌టీయూసీ) ప్రధానకార్యదర్శి కర్క నాగరాజు తెలిపారు.

వ్యక్తి అదృశ్యం..




నవతెలంగాణ-ధూల్ పేట్

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్ ఇంద్ర నగర్ ప్రాంతానికి చెందిన కప్పరి అంజనేయులు(24). ఈ నెల 8వ తేదీ ఉదయం ఇంట్లో నుండి బయటికి వెళ్లి ఎంతకీ తిరిగి రాలేదు. దీంతో కుటుంబీకులు స్థానికంగా రక్త సంభందులతో వాకాబు చేశారు. ఫలితం లేక పోవడం తో స్థానిక పోలీసులకు పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ముస్తాబు

● నేడు 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
● జాతీయ జెండాను ఆవిష్కరించనున్న
● ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి



నవతెలంగాణ-సిటీబ్యూరో

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మేడ్చల్-మల్కాజిగిరి కలెక్టరేట్ ముస్తాబైంది. ఉదయం 9 గంటలకు ముఖ్య అతిథి ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరేయనున్నారు. అనంతరం ఎమ్మెల్సీ, జిల్లా కలెక్టర్ గౌతమ్ జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడనున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో చిన్నారులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించనున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు అవార్డులను ప్రధానం చేయనున్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శిస్తారు.

జీవో నెం 510తో నష్టపోయిన ఉద్యోగులకు న్యాయం చేయాలి

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

వైద్య ఆరోగ్య శాఖ లో నేషనల్ హెల్త్ మిషన్ సిబ్బంది 17514 మంది ప్రజల ఆరోగ్యం కోసం నిత్యం సేవలు అందిస్తున్న వారిని 2018లో వచ్చిన జీఓ నెం510తో ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న 4వేల మంది ఉద్యోగులకు న్యాయం చేయాలని ఎన్‌హెచ్‌ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్‌సోర్సింగ్ యూనియన్ ఏఐటీయూసీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎస్.బాలసుబ్రమణ్యం డిమాండ్ చేశారు . ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నర్సింహ ఎన్‌హెచ్‌ఎం ఉదోగుల సమస్య పరిష్కారం కోసం ఏఐటీయూసీ యూనియన్ నాయకులుతో సమావేశం ఏర్పాటు చేయాలని ప్రభుత్వ అధికారులను కోరారు.



వర్షాకాలంలో వ్యాధులు విజృంభించే ప్రమాదం

- అత్యంత జాగ్రత్తగా ఉండాలి
- అపోలో డాక్టర్ కృష్ణ స్వరూప్ రెడ్డి



నవతెలంగాణ- జూబ్లీహిల్స్

వర్షాకాలంలో వ్యాధులు విజృంభించే ప్రమాదం ఉందని, అత్యంత జాగ్రత్తగా ఉండాలని అపోలో క్రెడిల్ అండ్ చిల్డ్రన్స్ ఆస్పత్రి (జూబ్లీహిల్స్) సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిక్స్, నియోనాటాలజీ డాక్టర్ కే.కృష్ణ స్వరూప్ రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ జూన్ నుంచి సెప్టెంబరు వరకు వర్షాలు పడతాయని.. ఈ వర్షాలు వేడి నుంచి ఉపశమనం కలిగిస్తాయని పేర్కొ న్నారు. అయినా ఈ కాలంలో అనారోగ్య సమస్యలు, ఇన్‌ఫెక్షన్లకు ఆస్కారం ఉందన్నారు. తేమ, నీరు, బ్యాక్టీరి యా, ఇతర వ్యాధికారక క్రిములతో ప్రమాదం కలదన్నారు. సరైన సంరక్షణ చర్యలు అవసర మన్నారు. కాని పక్షంలో తీవ్రమైన అనారోగ్య సమస్యలకు దారి తీయవచ్చన్నారు. అనారోగ్యంతో పాటు మరణాలు కూడా పెరుగుతాయ న్నారు. ఈ మేరకు దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు.. వాటి నివారణకు తీసుకో వాల్సిన జాగ్రత్తలను వివరించారు.

"దోమల ద్వారా సంక్రమించే వ్యాధులు..

డెంగ్యూ (బ్రేక్ బోన్ ఫీవర్) :

డెంగ్యూ వైరస్ (ఫ్లావి వైరస్ కుటుంబం) ఆడ ఏడిస్ ఈజిప్టి దోమ పగటిపూట కుట్టడం ద్వారా వ్యాపిస్తుంది.

వ్యక్తిగత పరిశుభ్రత:

క్రమం తప్పకుండా స్నానం చేయాలి. గోళ్లను కత్తిరించు కోవాలి. వ్యక్తిగతంగా పరిశుభ్రతంగా ఉండాలి.

ఉపరితలాలను శుభ్రపరచండి:

ఇంట్లోనూ కార్యాలయాలలోనూ ఉపరితలాలను శు భ్రంగా ఉంచుకోవాలి. క్రిమి సంహారక మందులు చల్లాలి.

నిలువ నీటిని తొలగించండి:

కంటైనర్లు, కుండలు, ఏవైనా ఇతర వస్తువులను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలి. వాటిని ఖాళీ చేస్తూ ఉండాలి.

రోగ నిరోధకత:

వర్షాకాలం ముందు ప్రతి సంవత్సరం ఇన్ఫ్లుఎంజా (ఫ్లూ) కోసం టీకాలు వేయించుకోవాలి. గతంలో టైఫాయిడ్, హెపటైటిస్ ఏ, వేసుకోకపోతే వేసుకోవాలి. ముందస్తుగా వైద్యులను సంప్రదించండి లక్షణాలను గుర్తించండి: రుతు పవన సంబంధిత వ్యాధుల సాధారణ లక్షణాల గురించి తెలుసుకోవాలి. ముందుగా వైద్య సలహాలు తీసుకోండి. సకాలంలో రోగనిర్ధారణ.. సకాలంలో కచ్చితమైన రోగ నిర్ధారణ పొందండి. సూచించిన విధంగా చికిత్స తీసుకోవాలి. రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు ఏవైనా సమస్యలను ముందుగానే గుర్తించడానికి వర్షాకాలంలో రెగ్యులర్ హెల్త్ చెకప్‌లు చేయించుకోవాలి.

కమ్యూనిటీ చర్యలు కమ్యూనిటీ పరిశుభ్రత:

బహిరంగ ప్రదేశాల్లో చెత్త, నీరు నిలువ ఉండకుండా చూసేందుకు కమ్యూనిటీ క్లీన్-అప్ డ్రైవ్‌లో పాల్గొనండి. కమ్యూనిటీలో రుతుపవన వ్యాధులు, నివారణ చర్యలపై అవగాహన కల్పించండి. ఈ జాగ్రత్తలు తీసు కోవడం ద్వారా అప్రమత్తంగా ఉండటం ద్వారా సాధారణ వ్యాధుల నుంచి సురక్షితంగా ఉండవచ్చు. వర్షాకాలాన్ని ఆస్వాదించవచ్చు." అని వివరించారు.







'బ్యాంక్ ఆఫ్ బరోడా మొదటి డిజిటల్ బ్యాంక్ ప్రారంభం'

- బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ వినాయక్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ) మొదటి డిజిటల్ బ్యాంకును చందానగర్ లో ప్రారంభించి నట్లు బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ వినాయక్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్ ద్వారా కస్టమర్లు భౌతిక, డిజిటల్ సేవలను ఎల్లవేళలా పొందేందుకు సౌల భ్యంగా ఉంటుందన్నారు.కస్టమర్ల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన డిజిటల్ బ్రాంచీ ద్వారా పూర్తి స్వేచ్ఛ వాతావరణంలో ప్రత్యక్షంగా పరోక్షంగా సేవలు పొందవచ్చన్నారు.బ్యాంక్ ఆఫ్ బరోడా 117వ వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించు కుని, గత జూలై 20న ముంబైలోని హార్నిమాన్ సర్కిల్‌లో మొదటి డిజిటల్ శాఖను ప్రారంభిం చామని తెలిపారు. దేశ వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు కింద 7 డిజిటల్ శాఖలను ప్రారం భించాలని బ్యాంకు లక్ష్యంగా పెట్టుకుందన్నారు. డిజిటల్ బ్యాంకులు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సమర్థవంతమైన సేవలను అందిస్తాయన్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా 63.97 శాతం స్టాక్ ఓవర్ తో 17 దేశాలలో 7 వేల సెంటర్లతో 165 మిలియన్ల కస్టమర్లతో విరా జిల్లుతుందన్నారు.ఈ కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్, జోనల్ హెడ్ రితీష్ కుమార్, సీనియర్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్స్, జోన్ రీజినల్ సిబ్బంది, బ్యాంకు కస్టమర్లు పాల్గొన్నారు.





స్వాతంత్ర్య ఫల వృక్షాలను
1857 నుండి దేశ భక్తులు
నాటుతూ వచ్చారు
నారుగా వారి ఆయుస్సును
నీరుగా పోసి ఎదిగి ఈ వృక్షం
నవభారత భారత జాతికి
దేశ భక్తి నరనరాన ప్రవహించాలని
ఆశించారు

ఒక్కొక్కరు ఒక్కోరీతిదేశ
స్వాతంత్ర్యానికి అడుగు జాడలు వేసి
గమ్యం దేశ దాస్య శృంఖలాలు తెంచే
బాహు బలులు నాటి యువత
ఆఫలాలు తింటూ నేటి యువత
డెబ్బై యేడేళ్లయింది అని ఆపండ్ల
రసాలను మద్యంగా త్రాగుతున్నారు
సమాజమాదేశ భక్తులెవరుమే
మొరుగమని భ్రమలోకి జారుకున్నారు
పాలకులకు జాతీయ గీత
మాలపించరాదు

పాఠశాలలు పంద్రాగష్టుని జెండా ఎగరేసి
మిఠాయిలు పంచి నాటి స్వతంత్ర ధీర
శూర పౌరుష వంతుల వల్లనే మనం
స్వేచ్ఛను భవిస్తున్నామని
ప్రసంగాల ద్వారా తెలపడం
తక్కువైయింది

ఇప్పుడు మళ్ళీ ఉద్యమించాలి భరతజాతి
శక్తి వంచనను కూల్చిదేశ
శక్తిపటిష్టం కోసం
ఈ దినం ప్రతిజ్ఞ చేద్దాం లెండి
పిడికిలి బిగించి జై హిందంటూ
ఈ విధంగా జాతీయ గీతం పాడదాం
వందే మాతరం
జై హింద్ జై భారత్

-మీటీవీ స్వామి





నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం | ఆగస్టు 15, 2024 | www.navatelangana.com



స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని పాతబస్తీ మదీనా చౌరస్తాలోని మహమ్మద్ క్యాప్ మార్ట్ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ మదీనా చౌరస్తా నుంచి చార్మినార్ వరకు ఐదు వేల నాలుగు వందల స్క్వేర్ మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించిన క్యాప్ మార్ట్.. నవతెలంగాణ-ధూల్ పేట్

జీహెచ్ఎంసీ పరిధిలోని హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, సంగీత్, నాటక అకాడమీ న్యూఢిల్లీ ప్రజా పరిషత్ సంయుక్తంగా కార్యక్రమం హర్ ఘర్ తిరంగాలో భాగంగా జీహెచ్ఎంసీ పరిధిలోని హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఇందులో దాదాపుగా 200 మంది కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ప్రయివేటు కాలేజీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెడ్డి , రాజేశ్వర్ రెడ్డి, ప్రజా పరిషత్ ఎడిటర్ లక్ష్మీ నివాస్ గద్దె తదితరులు పాల్గొన్నారు. వక్తల ప్రసంగం అనంతరం బుల్లి తెర నటులు మల్లాది భాస్కర్ టీమ్ వివిధ స్కిట్ లు చేశారు.



'డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం'

- సీడీని ఆవిష్కరించిన జీహెచ్ఎంసీ కమిషనర్

నవతెలంగాణ-సిటీబ్యూరో


'డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం' కళా యాత్ర ఆడియో సాంగ్స్ సీడీని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ యువకులు, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా వారిని చైతన్యపర్చే విధంగా పాటలను రూపొందించడం అభినందనీయమన్నారు. ప్రజానాట్య మండలి ఆధ్వర్యంలో ఈనెల 21 నుండి సెప్టెంబర్ 21 వరకు (నెలరోజుల పాటు) 'డ్రగ్స్‌ను నిర్మూలిద్దాం - సమాజాన్ని మేలుకొలుపుదాం' అనే శీర్షికతో గ్రేటర్ హైదరాబాద్‌లో కళాయాత్రను నిర్వహిస్తున్నారు. యాత్రకు సంబంధించిన ఆడియో సీడీనీ బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కమిషనర్ ఆవిష్కరించారు. డ్రగ్స్ ప్రమాదాన్ని వివరిస్తూ, మనల్ని మనం కాపాడుకుంటూ ఈ సమాజాన్ని కాపాడవలసిన కర్తవ్యాన్ని గుర్తుచేస్తూ రచయితలు రాసిన గీతాలను సీడీ రూపంలో అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ పాటలను విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్లి డ్రగ్స్ వల్లా కలిగే అనార్థాలను వివరిస్తారు. ఈ యాత్ర హైస్కూల్, కాలేజీల్లో, కాలనీ, బస్తీలల్లో రోజుకు మూడు ప్రదర్శనలు ఇవ్వనున్నారు. ఈ కళాయాత్రలో 20 మంది కళాకారులు ఉంటారు. ఒక 1 గంట 30 నిమిషాలపాటు నృత్యాలు, నాటికలు, పాటలతో పాటు తదితర కళా రూపాలతో ప్రజలను చైతన్య పరుస్తారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం సలహాదారులు డీ.జీ నరసింహారావు, ప్రజానాట్య మండలి రాష్ట్ర సహాయ కార్యదర్శి పీ. కళ్యాణ్ ఆహ్వాన సంఘం ప్రధాన కార్యదర్శి ఎం. మారన్నతోపాటు తదితరులు పాల్గొన్నారు.



పంద్రాగస్టుకు 4వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు

- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ ఆంక్షలు
- వేడులకు హాజరయ్యేవారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



పంద్రాగస్టును పురస్కరించుకుని పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 4వేల మంది పోలీసులతో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. అదనపు పోలీస్ బలగాలను మోహరించారు. వేడుకలు గోల్కొండకోటలో జరగనున్న నేపథ్యంలో పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. పలు ప్రాంతాల్లో అదనంగా సీసీకెమెరాలను ఏర్పాటు చేశారు. అనుమానిత ప్రాంతాలల్లో సిబ్బందిని అప్రమత్తం చేశారు. 15న ఉదయం 8గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌కు వెళ్లనున్నారు. అక్కడి నుంచి గోల్కొండ కోటాలో జరిగిరే కార్యక్రమాలల్లో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని అన్ని చర్యలు చేపట్టారు. అదనంగా గ్రేహౌ ండ్స్, అక్టోపస్ బృందాలను రంగంలోకి దించారు. వేడుకలకు హాజరయ్యేవారు ఎలాంటి ప్లాస్టిక్ వస్తువులు, బ్యాగ్‌లను వెంట తీసుకుని రావద్దని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎలాంటి వదంతులను నమ్మొద్దని సూచించారు. పలు ప్రాంతాలల్లో ట్రాఫిక్ ఆంక్షలను విధించామని, వేడుకల్లో పాల్గొనే వారు పోలీసులు సూచించిన మార్గాల్లో వెళ్లాలని, ప్రత్యేకంగా కేటాయించిన పార్కింగ్ స్థలాలల్లో వాహనాలను నిలుపాలని కోరారు.

డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ అరెస్టు



- 256 గ్రాముల, కొకైన్, ఎండీఎంఏ, ఎల్ఎస్‌డీ, చెరాస్ డ్రగ్స్ స్వాధీనం

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర కమిషనరేట్ పరిధిలో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్‌తోపాటు మరో ఇద్దరిని నార్కొటెక్, బంజారాహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి 36 గ్రాముల కొకైన్, 140గ్రాముల ఎండీఎంఏ,ఆరు ఎల్ఎస్‌డీ పిల్స్, 32గ్రాముల చెరాస్, 41గ్రాముల మియావ్-మియావ్ డ్రత్‌తోపాటు ఎక్స్‌సి మాత్రలు, కారు, రూ. 2,260నగదుతోపాటు తదితర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

బుధవారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల మేరకు నైజీరియాకు చెందిన ఓఫోజర్ స్పోర్ట్ కోటాపైఐ 2016లో న్యూఢిల్లీకి వచ్చాడు. అక్కడి నుంచి 2018లో బెంగుళూర్‌కు వచ్చిన నిందితుడు కొన్ని ఫుట్‌బాల్ మ్యాచెస్ ఆడాడు. కానీ అందులో సక్సెస్ కాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. సులువుగా డబ్బులు సంపాదించాలని డ్రగ్స్‌పై దృష్టి సారించాడు. మధ్యప్రదేశ్‌కు చెందిన అన్సాకిషన్, ఆసీఫ్ ఖాన్‌తో చేతులు కలిపిన నిందితుడు బెంగుళూర్ నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు ముగ్గురుని అరెస్టు చేశారు. ఈ సమావేశంలో డీసీపీ వైవీఎస్ సుధీరా,ఇన్‌స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

రౌడీ షీటర్ హత్య కేసును ఛేదించిన పోలీసులు



- స్థలం విషయంలో వివాదమే కారణం..
- సుపారీ తీసుకున్న ముఠాలోని 8 మంది అరెస్ట్

నవతెలంగాణ-హయత్‌నగర్

ఓ స్థలంలో జరిగిన గొడవ వల్లే రౌడీ షీటర్ హత్యకు గురైనట్టు పోలీసుల విచారణలో తేలింది. కేసును ఎస్‌వోటీ, బాలాపూర్ పోలీసులు ఛేదించారు. ఈ ఘటన రాచకొండ కమిషనరేట్ పరిధిలోని మహేశ్వరం జోన్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. 11 మంది నిందితుల్లో 8 మందిని పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం హైదరాబాద్ ఎల్‌బీనగర్‌లోని సీపీ క్యాంప్ కార్యాలయంలో రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు వివరాలు వెల్లడించారు. కంచన్‌బాగ్‌లో నివాసముం టున్న ఖాజా రియాజోద్దీన్ (రౌడీ షీటర్)కు మీర్‌పేటలోని షరీఫ్‌నగర్‌కు చెందిన షేక్ మహ్మద్ హమీద్ మధ్య ఆరు నెలలుగా వివాదం నడుస్తోంది. బాలాపూర్‌లోని ఓ స్థలంలో వాటర్ ట్యాంక్ విషయంలో గొడవ తలెత్తింది. ఈ క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఇరువురు కేసులు పెట్టుకున్నారు. ఆ స్థలం దక్కించుకోవాలంటే ఖాజా రియాజోద్దీన్‌ను అడ్డు తొలగించుకోవాలని హమీద్ పథకం వేశాడు. ఇందులో భాగంగా గోల్కొండ, చార్మినార్, షరీఫ్‌నగర్‌కు చెందిన 10 మంది పాత నేరస్థులతో కలిసి ఒక ముఠాగా ఏర్పడ్డాడు. రియాజొద్దీన్‌ను హత్య చేస్తే రూ.13 లక్షలిసానని వారితో హమీద్ ఒప్పందం చేసుకు న్నాడు. అడ్వాన్స్‌గా రూ.2.50లక్షలు ఇచ్చాడు. ఆ తర్వాత వారు ఉత్తంప్రదేశ్‌లో పిస్టల్ కొనుగోలు చేశారు. నగరంలో కొబ్బరి కాయలు కొట్టే కత్తిని కొనుగోలు చేసిన నిందితులు అదును కోసం ఎదురు చూడసాగారు. ఈ నెల 8న ద్విచక్ర వాహనంపై కంచన్‌బాగ్‌కు వచ్చిన రియాజొద్దీన్‌ను ఫాలో అయ్యారు. బాలాపూర్ స్టేషన్ పరిధిలోకి రాగానే దాడి చేశారు. రియాజొద్దీన్ కండ్లల్లో కారం కొట్టి కత్తితో పొడిచి పిస్టల్‌తో కాల్చారు. దాంతో రియాజొద్దీన్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సంఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. మృతుని కుటుంబసభ్యుల ఫిర్యాదుతో బాలాపూర్ పోలీసులతో పాటు మహేశ్వరం జోన్ పోలీసులు, ఐటీ సెల్, ఎస్ఓటీ బృందాలు రంగంలోకి దిగాయి. 8 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి కత్తి, కారు, ఆరు సెల్ ఫోన్స్, రూ.4,,02,500 స్వాధీనం చేసుకుని నిందితులను రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు షేక్ మహ్మద్ హమీద్ ప్రస్తుతం దుబాయ్‌లో ఉన్నాడని, యూపీకి చెందిన మరో ఇద్దరు పరారీలో ఉన్నట్టు సీపీ తెలిపారు. ఈ సమావేశంలో మహేశ్వరం జోన్ డీసీపీ సునీతా రెడ్డి, ఎస్ఓటీ డీసీపీ మురళీధర్, అడిషనల్ డీసీపీ సత్యనారాయణ, ఏసీపీ లక్ష్మీకాంత్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్‌లు పాల్గొన్నారు.

జేబీఎస్,ఎంజీబీఎస్ మార్గంలో రైళ్ల రాకపోకల మధ్య సమయం తగ్గించాలి

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ మెట్రో రైలు భోగిల సంఖ్యను 3 నుండి 6 పెంచాలని నేడు సీపీఐ (ఎం) ముషీరాబాద్ జోన్ కమిటీ ఆధ్వర్యంలో చిక్కడపల్లి మెట్రోస్టేషన్ వద్ద సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నగర కమిటీ సభ్యులు ఆర్.వెంకటేష్ మాట్లాడుతూ ప్రయాణికులు జేబీఎస్ ఎంజీబీఎస్ లైన్ మార్గంలో గతంలో ట్రెన్‌కు ట్రెన్‌కు మధ్యలో 10 నుంచి 12 నిమిషాల సమయంలో వచ్చేవని ప్రస్తుతం 15 నిమిషాల కంటే ఎక్కువ సమయం పడుతుందని, దీని ద్వారా విద్యార్థులు ఉద్యోగస్తులు సమయానికి గమ్యస్థానం చేరుకోలేకపోతున్నారు. మెట్రో రైలు రాకపోకల మధ్య సమయం పెరగడంతో ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. జేబీఎస్ ఎంజీబీఎస్ మార్గంలో రైళ్ల రాకపోకల మధ్య సమయాన్ని తగ్గించి ట్రిప్పుల సంఖ్యను పెంచాల్సిన సీపీఐ (ఎం) కోరుతున్నది. ఈ కార్యక్రమంలో పార్టీ ముషీరాబాద్ జోన్ కార్యదర్శివర్గ సభ్యులు కే.రమేష్, టి.మహేందర్ జోన్ నాయకులు వెంకటయ్య, మల్లయ్య , వీరయ్య, శ్రీరాములు, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.





IN THE COURT OF THE IX ADDL CHIEF JUDGE, CITY CIVIL COURT AT HYDERABD
I.A.NOs. 626 AND 627 OF 2024
IN
O.S.NO. 37 OF 2015

Between:
1. Guvvala Shivaraj (died as per L.R)
2. Guvvala Priyanika
.... Petitioners/ Plaintiffs

And
G. Pushpalatha W/o. Late G. Shiva Raj and others
....Respondents/Defendants

To,
1. G. Pushpalatha W/o. Late G. Shiva Raj, aged about 41 years, Occ: Household,
2. G. Sudhir Kumar, S/o. Late G. Shiva Raj, aged about 26 years, Occ: employee, Both are R/o. H.No. 11-1-888/A, Front Side Portion in ground floor, Afzal Sagar, Mallepally, Hyderabad, Telangana State.

Please take notice,
That the above Petitioners/Plaintiffs have filed the above suit against the Respondents/ Defendants 1 and 2 for Partion of the suit schedule property into 3 equal shares and to allot one such share to the Plaintiff No.1 here in. And the same is decreed on 27-12-2023 inspite of the same the respondents/ defendants 1 and 2 are not cooperating with the Petitioner/Plaintiff No.2 as such the Petitioner/Plaintiff No.2 have filed IAs No.626 and 627 of 2024 Under order 20 Rule 18 CPC to pass final decree in terms of the decree and also appoint an Advocate Commissioner to CPC to pass final decree in terms of the decree and also appoint an Advocate Commissioner to deviod the suit schedule property by metes and boundaries and submit the plan to the Honourable court to enable Honourable Court to allot one such share to the Petitioner/ Plaintiff No.2 herein in the interest of Justice.

The above both the Petitions i.e., IA No. 626 and 627 of 2024 in OS No.37 of 2015 are posted to 30-8-2024 for the apperance of respondents/defendants 1 and 2 and submit any of their objections, failing which the court will proceed further and pass appropriate orders on merits in the interest of Justice

SUIT SCHEDULE PROPERTY
All that Portion of house premises bearing MCH No.11-1-888/A, admeasuring about 372 square yards or 310.99 sq.meters, situated at Afzal Sagar, Mallepally, Hyderabad, Telangana State and bounded by,
North : Portion of Property MCH No.11-1-888/A (Sold)
South : Road
East : Road
West : Portion of Property.

Counsel for the Petitioner/Plaintiff No.2
N.BHASKARA RAO
G. KRISHNA MURTHY
Advocates
Flat No.G-4, CSR Estates
Plot No.42, Huda Complex,
Saroornagar, Hyderabad-035
Cell : 9848257456, 9849117426

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE SIDDIPET
AT: SIDDIPET
I.A.NO.535 OF 2023
IN
O.S.NO.58 OF 2019

BETWEEN:
GATTU NAGARANI
...PETITIONER/PLAINTIFF
AND
IRUKULA ANJAMMA & Others
...RESPONDENTS/ DEFENDANTS

TO
R-2.SMT PADMAVATHI, W/o. Venkateshwarlu, Aged about 55yrs, Occ:House wife R/o H.No. 18-1-337/20, Arundathi colony, Uppuguda, Hyderabad.

NOTICE
Please take notice that the Petitioner herein had filed the above petition against the Respondent No.2 and the same is posted to 03.09.2024 and you hereby called upon to appear in the court **on 03.09.2024 at 10:30 a.m.** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.
[BY ORDER OF THE COURT]
CHERUKU RAMESH
ADVOCATE
Plot No.13 & 35, Beside Polytechnic College for woman, Badangpet, Balapur, R.R.District
Mobile No: 9440760282.

IN THE COURT OF THE HONOURABLE DISTRICT JUDGE AT NIRMAL
I.A. No. 59 of 2023
in
O.O.P. No. 1 of 2023

Between:-
The Wisdom Resorts Private Limited.
... Petitioner/petitioner
And
Grampanchayath Basar and others
.. Respondents/respondents

To,
3. Ms. Harika w/o not known, aged about 33 years, occ: not known, residing at Flat No. 401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad.
4. Mr. Tilak Sahani s/o Kuldeep Sahani, aged about 27 years, occ: nil, residing at Flat No.401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad

Take notice that the above petition has been coming for your appearance. The notices sent to you on this address several times were returned. The case stands posted to **30-08-2024 at 10.30.** a.m. for your appearance. On that day you may appear in person or through an advocate. If you do not appear the Court will go ahead with the case as per law.
Sd/
S. Sudarshan and
S. Govardhan
Advocates
Priyadarshini Nagar, Nirmal

IN THE COURT OF HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE SIDDIPET DISTRICT,
AT: SIDDIPET
I.A.NO.536 OF 2023
IN
O.S.NO.58 OF 2019

BETWEEN:
GATTU NAGARANI
...PETITIONER/PLAINTIFF
AND
IRUKULA ANJAMMA & Others
...RESPONDENTS/ DEFENDANTS

TO
R-2.SMT PADMAVATHI, W/o. Venkateshwarlu, Aged about 55yrs, Occ:House wife R/o H.No. 18-1-337/20, Arundathi colony, Uppuguda, Hyderabad.

NOTICE
Please take notice that the Petitioner herein had filed the above petition against the Respondent No.2 and the same is posted to 03.09.2024 and you hereby called upon to appear in the court **on 03.09.2024 at 10:30 a.m.** either personally or through authorized counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.
[BY ORDER OF THE COURT]
CHERUKU RAMESH
ADVOCATE
Plot No.13 & 35, Beside Polytechnic College for woman, Badangpet, Balapur, R.R.District
Mobile No: 9440760282.

IN THE COURT OF THE HONOURABLE DISTRICT JUDGE AT NIRMAL
I.A. No. 58 of 2023
in
O.O.P. No. 1 of 2023

Between:-
The Wisdom Resorts Private Limited.
...Petitioner/petitioner
And
Grampanchayath Basar and others.
.Respondents/respondents

To,
1. Ms. Harika w/o not known, aged about 33 years, occ: not known, residing at Flat No.401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad.
2. Mr. Tilak Sahani s/o Kuldeep Sahani, aged about 27 years, occ: nil, residing at Flat No. 401, 4th floor, Asafjahi towers, opposite to ICCI Bank, VTC, Khairatabad, Banjara Hills, Hyderabad

Take notice that the above petition has been coming for your appearance. The notices sent to you on this address several times were returned. The case stands posted to **30-08-2024 at 10.30 a.m.** for your appearance. On that day you may appear in person or through an advocate. If you do not appear the Court will go ahead with the case as per law.
Sd/
S. Sudarshan and
S. Govardhan
Advocates
Priyadarshini Nagar, Nirmal

IN THE COURT OF THE HON'BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT:
AT: HYDERABAD
E.P.No.135 of 2023
IN
O.S.No.2149 OF 2009

BETWEEN:
P.Laxman Rao
...Decree-Holder
AND
Y.Chandrasekhar and another
...Judgment-Debtor

To the Public at large.
Notice is hereby given to the general public that the attached immovable property the portion of House No.17-1-30/1/D, Edi Bazaar, Hyderabad will be sold in public auction by the Court Bailiff of the above said Honorable court **on 01-10-2024 at 2.30PM** in the court hall of the Hon'ble XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.

SCHEDULE OF PROPERTY
All that the portion of House No. 17-1-30/1/D, Edi Bazaar, Hyderabad admeasuring 43.47 Sq.Yards or 36.34 Sq.Mts bounded by: North:Portion of House South: House of Somaiah, East:60' wide Road, West: Portion of House The terms and conditions with regard to the above said public auction may be ascertained from the Bailiff of the Court.
//BY ORDER OF THE COURT//
S.AMARENDER REDDY
ADVOCATE
H. No. 4-9-776/AR/P9 Plot No.9, Road 1, Anjali Residency, Bagh HayathNagar, Near Veeranna Gutta, Hayath Nagar, R.R.Dist. 501 505 Mob No.98494 18837.

IN THE COURT OF THE HON'BLE IInd SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT,
AT: HYDERABAD
I.A.No.46 of 2024
In
O.S.No.1117 of 2015

Between:
M/s.Hussain Constructions Farms & Resorts Ltd
...Petitioner/Defendant
And
K.Ramakrishna & others
...Respondents/Plaintiffs

NOTICE
To,
1.K.Ramakrishna, S/o.Late K.Narasimulu, aged about 71yrs, Occ:Retd.Govt Servant, R/o.Flat No.101 & 102, Ist Floor of H.No. 11-8-000, Red Hills, Nampally,Hyd
2.K.Sreeramulu, S/o.Late K.Narasimulu, aged about 67 yrs, Occ:Retd. Govt Employee, R/o. Flat No. 202, 2nd Floor of H.No. 11-5-600, Red Hills, Nampally,Hyd
3.K.Venugopal, S/o.Late K.Narasimulu, aged about 60yrs, Occ: Govt Employce, R/o.Flat No. 303, 3rd Floor of H.No.11-3-600, Red Hills, Nampally, Hyd
4.K.Gurumurthy, S/o.Late K.Narasimulu, aged about 54 yrs, Occ: Govt Employee, R/o.Flat No. 201, 2nd Floor of H.No.11-5-600, Red Hills, Nampally, Hyd
5.K.Ganesh, S/o.Late K.Narasimulu, aged about 62 yrs, Occ: Carpenter, R/o.Flat No.502, 5th Floor of H.No.11-6-600, Red Hills, Nampally, Hyd.
6.K.Seshagiri, S/o.Late K.Narasimulu, aged about 50 yrs, Occ: Petty Business, R/o.Flat No. 401, 4th Floor of H.No.11-5-600, Red Hills, Nampally, Hyderabad.

Please take notice that the above named petitioner filed petition under section 33 of Indian Stamp Act and the case is posted **to 04-09-2024.** You are hereby directed to appear in the above Court on the said date **at 10-30 A.M.** in person or through pleader to answer by filing counter. If you fail to appear, the matter will be heard and determined in your absence.
// ORDER OF THE COURT//
SYED ALTAF MEHDI,
Advocate,
18-14-149/B/1/2, G.M.Nagar, Kanchan Bagh, Hyd-500 058, T.S. Cell No: 98490 98562

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR RANGA REDDY DISTRICT PRESENT SRI.M.SANTHOSH., AT: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST.
DISPUTE/RA.NO:398 OF 2023

BETWEEN:
M/S.CHANDANA DURGA CHITS PVT LTD., Rep by its Foreman/ Legal Manager Sri. Nethi Ram Murthy.
...DISPUTANT
VERSUS
1.Mohamed Imam, S/o.Mohamad Omersab, R/o.H.No.19-1, Giri Nagar, IDPL Colony, Qutbullapur, Hyderabad.
2.Shaganti Sahadev, S/o.Anjaiah, R/o.H.No.6-1-129/1, Shobana Colony, Balanagar, Hyderabad., and H.No.1-5-315/34, Surya Nagar Colony, Old Alwal, Secunderabad-500010.
3.Shaganti Yadagiri, S/o.Anjaiah, R/o.H.No.11-1-2/9, Samatha Nagar, Zinkalawada, Balanagar, Hyd
4.Shaganti Dasharatha, S/o. Anjaiah, R/o.H.No.11-1-2/14-1, Samatha Nagar, Zinkalawada, Balanagar, Hyderabad
...OPPONENTS

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.10,30,735-00 the same is posted to **Date: 03-09-2024** for your appearance before the office of DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, RANGA REDDY DISTRICT: At: PRASHANTH NAGAR, I.E. KUKATPALLY: RANGA REDDY DIST, **at 12-00 PM.** If you fail to attend the office of Deputy Registrar of Chits/Arbitrator on that day the above dispute will be heard and decided exparte.
(BY THE ORDER OF DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR)
Sd/-
VADYALA SRINIVAS REDDY
Advocate
9-6-64/1, ALIVELU NILAYAM, ROAD NO.3, D.B.NAGAR, OPP: SANTOSHNAGAR, HYD-59.
98488 72146 COUNSEL FOR THE DISPUTANT

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE-CUM-VII ADDL. JUDICIAL MAGISTRATE OF FIRST CLASS, RANGAREDDY DISTRICT, AT: HAYATHNAGAR
O.S.NO.644 OF 2024

Between:
1.A Bhanumathi Chellayamma W/o Late A Krishnama Charyulu aged 63 yrs, Occ: House hold R/o Plot No 2 H No 4-12-495 High Court Colony Vanasthali puram Hyderabad
2.A Sesha Padmalaya D/o Late A.Krishnama Charyulu W/o Satuluri Gowra Chandra aged 31 yrs, Occ: House hold R/o Plot No 2 HNo 4-12-495 High Court Colony Vanasthalipuram Hyd
...Plaintiffs
AND
1.All Concerned
2.The Thasildar Abdullahpurmet Mandal Hyderabad District
...Defendants

To
1.All Concerned
2.The Thasildar Abdullahpurmet Mandal Hyderabad District
...Defendants

Please take Notice that the Plaintiffs have filed above Suit to declare them as legal heirs and successors to the estate of deceased late A Krishnama Charyulu declare the Plaintiffs as legal heirs and successors to the estate of deceased late A Krishnama Charyulu inrespect of schedule property. The said OS is posted to 12-9-2024 for your appearance. Therefore, both of you are here by directed to appear before the Hon'ble Court either in person or through duly authorized Pleader **on 12-9-2024 at 10-30 a.m.** without fail as otherwise the case will be heard and decided on merits.

SCHEDULE OF THE PROPERTY
All that the piece and parcel of land bearing Plot No 89 admeasuring 200.sq yards equivalent to 167.23 sq meters in Sy Nos 644,645 and 646 situated at Turkayamjal Village and Gram panchayat Hayathnagar Revenue Mandal Ranga Reddy District bounded by North: Plot No 90, South: Plot No 88, East : 30' Wide Road ,West : Plot No 56
"BY ORDER OF THE COURT"
CH SRINIVAS
Advocate
H.No. 23-75, SBI Colony, Netaji Nagar, Gaddiannaram, Hyderabad-60. Cell:7842446155.
Counsel for the Plaintiffs

BEFORE THE HON'BLE MOTOR VEHCILE ACCIDENT CLAIMS TRIBUNAL CUM XI ADDL DISTRICT JUDGE: RANGAREDDY DISTRICT:
AT: L.B.NAGAR
O.P.NO.143 OF 2021

Between:
Sri Madnani Shyam and another
...Petitioners
And
Alli Venkatesh and others
...Respondents

To
Kalappa, S/o Ramappa (Respondent No.3)
Aged about 59 yrs, Occ: Driver R/o H.No. 97/B/1, Bahadurpura, Hyderabad

NOTICE
Whereas the above named Petitioners have filed the above OP No.143 of 2021 against you and others for compensation and the same is posted to 19-08-2024 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed **on 19-08-2024 at 10-30 A.M.,** failing which the matter will be heard and decided exparte.
(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
Advocate
Flat No.G-6, Om Chaitanya Samrudhi Apartments, beside New Horizon High School, Langer House, Hyderabad.
Cell No. 9849564092

BEFORE THE HON'BLE MOTOR VEHCILE ACCIDENT CLAIMS TRIBUNAL CUM XI ADDL DISTRICT JUDGE: RANGAREDDY DISTRICT:
AT: L.B.NAGAR
O.P.NO.142 OF 2021

Between:
Sri Madnani Shyam and another
...Petitioners
And
Alli Venkatesh and others
...Respondents

To
Kalappa, S/o Ramappa (Respondent No.3)
Aged about 59 yrs, Occ: Driver R/o H.No. 97/B/1, Bahadurpura, Hyderabad

NOTICE
Whereas the above named Petitioners have filed the above OP No.142 of 2021 against you and others for compensation and the same is posted to 19-08-2024 for your appearance. You are hereby directed to appear before the Hon'ble court either in person or through an Advocate duly instructed **on 19-08-2024 at 10-30 A.M.,** failing which the matter will be heard and decided exparte.
(BY ORDER OF THE COURT)
P.MADHUSUDHAN REDDY
Advocate
Flat No. G-6, Om Chaitanya Samrudhi Apartments, beside New Horizon High School, Langer House, Hyderabad.
Cell No. 9849564092

IN THE COURT OF HON'BLE III ADDITIONAL SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT: SECUNDERABAD
O.S.NO.42 of 2019

1)Mrs.Jane Stephenson(Since died per Lrs)
2)Jude Stephenson & Others
...Plaintiffs
AND
Mrs.Suma Hessing and anthoer
...Defendants

TO
1)Mrs.Suma Hessing alias Mrs Sumalath Hessing W/O. Clive Hessing
2)Mr Clive Hessing S/o.Mr.Leo Hessing, Both R/o.401, Sai Krishna Residencey, Kapra, Secunderabad-500062 And Also Residing at Flat No.503, 5thFloor, Crescent Jyotika Apartment, Behind Raghavendra Tiffins, Defense Colony, Secunderabad-500094.
(DEFENDANT NO.1 &2)

Please take notice that the above named Plaintiffs have filed the above case against the Defendants herein for Recovery of money and same is coming up for marking of documents through PW-1 and same is posted **to 19-08-2024** for your appearance either in person or through your counsel **at 10-30 AM** in the above Hon'ble court and raise any objections for marking of the said documents, if you fail to appear either in person or through your counsel on the above said date and time, the court will pass orders against you in your absence.
"By the court order"
Sd/-
SRI.G.BALESH
Advocate,
Office at: Flat No.201, H.NO.10-3-40/C, Maruthi Apartment, East Marredpally, Secunderabad-500 026. Ph: 98489 92415
Counsel for Plaintiffs



సాయి కిడ్స్ స్కూల్‌లో 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం



నవతెలంగాణ-అల్వాల్

దేశ ప్రధాని మోడీ పిలుపు మేరకు మచ్చబొల్లారం 133 డివిజన్‌లోని సాయి కిడ్స్ పాఠశాలలో బుధవారం 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం నిర్వహించారు. ఈ సదర్భంగా రాష్ట్ర ఎస్సీ మోర్చా సోషల్ మీడియా కన్వీనర్ పద్మిని విద్యార్థులకు 350 జాతీయ జెండాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి భారతీయుడి గుండెల్లో జెండా గర్వంగా ఎగరాలని ఆకాంక్షిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి పౌరుడు దేశం కోసం త్యాగం చేయడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. నాటి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగల ఫలితమే నేడు మనం స్వేచ్ఛా వాయువు పీలుస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమ నిర్వహణకు సహకరించిన పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మల్లేష్, ప్రిన్సిపాల్ అనిత, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, మల్లికార్జున్ గౌడ్, అజయ్ రెడ్డి, మల్లికార్జున్ యాదవ్, అనిల్ రాజ్, ప్రకాష్ చౌదరి, సుజాత, ప్రసన్న, గొల్ల ఆనంద్, అజిత్ సాయి, ప్రదీప్, రమేష్, జస్వంత్ యాదవ్ తదితరులున్నారు.































చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి ఆయన నివాసంలో బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. తర్వాత పూల మాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి, ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపీని కలిసిన వారిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు అన్నారు.

నవతెలంగాణ- బడంగ్‌పేట్

రెడ్ హాట్ కిచెన్ రెస్టారెంట్ ప్రారంభం



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సామ నగర్‌లో ఏర్పాటు చేసిన నూతన "రెడ్ హాట్ కిచెన్" రెస్టారెంట్‌ను బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యజమాని శ్రీనివాస్, వినీష్ రెడ్డి, పార్టీ నాయకులు రఘురాం నేత, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, శ్రీనివాస కాలనీ ప్రతినిధి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదలకు ఎంతో మేలు



- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

సమాజంలోని పేద కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయ నిధి పథకతంతో ఎంతో మేలు చేకూరుతుందని మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న నాదర్ గ్రామానికి చెందిన ఎలకొండ మల్లారెడ్డి, చిర్ర శ్రీనివాస్, మోత్కాని అశోక్, సునందలకు సీఎంఆర్ఎఫ్ నుండి రూ.1లక్ష విలువైన ఎల్‌వోసి చెక్కులు మంజూరయ్యారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబలకు ఆ చెక్కులను అందజేశారు. సందర్భంగా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వాలు అధికారంలో ఉన్న పేద ప్రజలను ఆదుకున్నప్పుడే ఆ ప్రభుత్వానికి విలువ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరేష్ చారి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కల బెడద, కుక్క కాటు
నివారణకు ముమ్మర అవగాహన కార్యక్రమాలు

- జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగరంలో కుక్కల బెడద, కుక్కకాటు నివారణకు పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాట సంబంధిత అధికారులను ఆదేశించారు. అడిషనల్, జోనల్ కమిషనర్‌లతో బుధవారం కమిషనర్ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో కుక్కల బెడద, కుక్క కాటు నివారణ చర్యలు తీసుకోవడం కోసం ముందుగా విద్యా సంస్థలు, మహిళా సంఘాలు, రెసిడెన్షియల్ అసోసియేషన్ ప్రతినిధులకు అవగాహన కల్పించేందుకు షెడ్యూల్ తయారు చేసి స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. స్టెరిలైజేషన్ అయిన కుక్కల మానసిక పరిస్థితి ఏ విధంగా ఉంటుందో పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. కుక్కల బెడద ఉన్న వారు జీహెచ్ఎంసీ హెల్ప్ లైన్/ కాల్ సెంటర్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. అట్టి సమాచారం మేరకు క్షేత్ర స్థాయి అధికారులను అప్రమత్తం చేసి సమస్య పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కుక్కల ఫీడింగ్ ఇచ్చే ఏజెన్సీలను గుర్తించాలన్నారు. అర్బన్ లూ సంస్థకు పీపీపీ పద్ధతిలో టాయిలెట్స్ నిర్మాణానికి 23 ప్రదేశాల్లో అనుమతి ఇవ్వడం జరిగిందని, ఇప్పటి వరకు వాటి నిర్మాణాలు చేపట్టక పోవడానికి గల కారణాలు తెలుసుకొని వెంటనే అట్టి పనులు చేపట్టేందుకు జోనల్ కమిషనర్లు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సేకరించిన స్థలం అనుకూలంగా లేని పక్షంలో ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించేందుకు ఏజెన్సీ, జోనల్ కమిషనర్లు సంయుక్తంగా పరిశీలించాలన్నారు. స్థలం గుర్తించిన వెంటనే పనులు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు.

అనాథాశ్రమాలకు
నాగార్జున స్కూల్ విద్యార్థుల వితరణ



నవతెలంగాణ-సిటీబ్యూరో

వనస్థలిపురంలోని నాగార్జున మాంటిస్సోరి ఐఐటీ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు బుధవారం సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీలోనే సేఫ్ అనాథ బాలికల ఆశ్రమానికి నాలుగు క్వింటాల బియ్యం, 30 కేజీల కందిపప్పును విరాళంగా అందజేశారు. నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విట్టల్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఇటీవల పాఠశాలలో చారిటీ డే నిర్వహించారు. విద్యార్థులు సేకరించిన సరుకులకు తోడుగా యాజమాన్యం మరికొంత కలిపి ఈ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ గుమ్మకొండ విట్టల్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారులకు సమాజం పట్ల అవగాహన కల్పించినప్పుడు పిల్లలు బాధ్యతగల పౌరులుగా అభివృద్ధి చెందుతారని పేర్కొన్నారు. సమాజంలో అభాగ్యుల పట్ల ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని సూచించారు. చిన్నారుల మానసిక వ్యక్తిత్వ వికాసానికి తమ పాఠశాలలో పలు కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగార్జున విద్యాసంస్థల సిఏఓ ఏ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజశేఖర్, ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్, పాఠశాల ఇంచార్జి ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బడంగ్‌పేట్

మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలోని అనాథలకు నాగార్జున స్కూల్ విద్యార్థులు నిత్యావసర వస్తువులను అందజేసినట్లు మీర్‌పేట్ నాగార్జున స్కూల్ విద్యా సంస్థల చైర్మెన్ గుమ్మకొండ వితల్ రెడ్డి తెలిపారు. బుధవారం మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్‌పేట్‌లో ఉన్న మాంటిసోరి ఐఐటీ ఒలంపియాడ్ పాఠశాల విద్యార్థులు బడంగ్‌పేట్ పరిధిలో ఉన్న నాదర్ గుల్ గ్రామంలోని మాతృ దేవోభవ అనాథ ఆశ్రమంలో ఉన్న అనాథలకు నాగార్జున స్కూల్ విద్యార్తులు 10 క్వింటాళ్ల బియ్యం, 60కిలోల కంది పప్పు, 30కేజీల వంట నూనెను విరాళంగా అందజేశారు. నాగార్జున స్కూల్ విద్యా సంస్థల చైర్మెన్ విఠల్ రెడ్డి జన్మదినం సందర్భంగా ఇటీవల పాఠశాలలో చారిటీ డే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లలు,పెద్దలు తమ జన్మదిన వేడుకలను అనాథ ఆశ్రమంలో జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యా సంస్థల సీ.ఏ.ఓ, ఏ.శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్.రాజ శేఖర్,ఆశ్రమ వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు గిరి, పాఠశాల ప్రిన్సిపల్ డి.మహేష్, ఇంచార్జిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



నూతన శఖానికి నాంది స్వాతంత్ర్య దినోత్సవం

- ఉప్పల శ్రీనివాస గుప్త



నవతెలంగాణ- నాగోల్

స్వాతంత్ర దినోత్సవం ప్రతి భారతీయ పౌరునికి నూతన శఖానికి నాంది పలుకుతుందని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. 77వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ.. భారతదేశం బ్రిటిష్ సామ్రాజ్యం కింద సంవత్సరాల తరబడి అనుభవించిన బానిసత్వంతో 15 ఆగస్టు 1947 న విముక్తి పొంది కొత్త జీవితాన్ని ఆరంభించిందన్నారు. స్వాతంత్రం పొందడం అంత తేలికైన పని కాదని.. మహాత్మా గాంధీ, జవహర్లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, లాలా లజపతిరాయ్, లాల్ బహదూర్ శాస్త్రి, రాణీ లక్ష్మీబాయి, బాలగంగాధర్ తిలక్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ లాంటి వారి నిస్వార్థ కృషితో వచ్చిందన్నారు. దేశ ప్రజలు తమ సొంత భూమిలో బానిసలుగా పని చేస్తూ, అణిచివేత, హింసకు గురికావడం తట్టుకోలేక స్వాతంత్ర సమరానికి దారి తీసిందని వివరించారు.

స్వాతంత్ర ప్రయాణంలో కీలక భాగమైన భారతీయ స్వాతంత్ర బిల్లును బ్రిటిష్ పార్లమెంట్ ఆమోదించి భారతదేశానికి స్వాతంత్రం ప్రకటించడం, జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి మొదటి ప్రధానమంత్రిగా ప్రమాణం స్వీకారం చేశారని గుర్తుచేశారు. స్వాతంత్ర సమరయోధుల నిరంతరం, నిశ్చయాత్మకమైన సంవత్సరాల పాటు అహింసాత్మక ప్రయత్నాలతో భారతదేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. అప్పటినుండి జాతీయ జెండాను ఎగరవేయడం, సమరయోధులను స్మరించుకోవడం సాంప్రదాయకమైన నృత్యాలు, కసరత్తులు, పోరాటం, జాతీయ గీతాలను ఆలపించడం మొదలైన వాటితో భారతదేశం అంతటా స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటారని అన్నారు.

గుర్రంగూడ చౌరస్తాలో
నో సిగ్నల్





- జన సంచారం ఉన్న ప్రాంతం కావడంతో నిత్యం ప్రమాదాలు
- తీవ్ర గాయాలు, మృత్యువాత పడుతున్న ప్రజలు, విద్యార్థులు
- త్వరగా ట్రాఫిక్ పోలీస్, సిగ్నల్ లైట్ ఏర్పాటు చేయాలని కోరుతున్న స్థానికులు



నవతెలంగాణ- నాగోల్

నాగార్జున సాగర్ హైవే మీద ఉన్న గుర్రంగూడ చౌరస్తాలో సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రాంతంలో పేరున్న ఇంజినీరింగ్, కాలేజీ, స్కూల్స్, వ్యవసాయ కూలీ రైతులు ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలతో రాకపోకలు జరుపుతుండడంతో ట్రాఫిక్ రద్దీ నెలకొంటుంది. ట్రాఫిక్ పోలీస్, సిగ్నల్స్ లేకపోవడంతో పాటు అనువైన చోట కాకుండా కొంత దూరంలో ఎగువ, దిగువ ప్రాంతంలో యూటర్న్ ఏర్పాటు చేయడం పట్ల గుర్రంగూడ నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లేవారు.. గుర్రంగూడ నుండి బీఎన్‌రెడ్డి వైపు వెళ్లే వారు యూటర్న్ తిరిగి రావడానికి సమయం పడుతుంది. దీంతో వాహనదారులు రాంగ్ రూట్లో వెళ్లడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా, మరి కొంతమంది తీవ్ర గాయాలకు గురై ఆస్పత్రుల్లో చేరుతున్నారు.

ప్రతి వారంలో 3, 4 ప్రమాదాలు..

ప్రధానంగా యూటర్న్ ఎగుడు దిగుడు మార్గంలో ఉండడం పట్ల ప్రతి వారంలో కనీసం 3, 4 ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. సాయంకాల సమయంలో చీకటి పడిందంటే చాలు ఆ దారి గుండా వెళ్లాలంటే ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని తీవ్ర భయాందోళనకు గురవుతూ వెళ్లాల్సి వస్తుందంటూ గుర్రంగూడ కూడలి పరిసర ప్రాంతాల కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గడిచిన రెండు రోజుల కిందట యాక్సిడెంట్‌లో ఒక వ్యక్తి మృతి చెందగా, మృతుని తల్లి తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలో ఓ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నట్లు తెలిసింది. అదేవిధంగా బుధవారం ఉదయం ఓ స్కూల్ పిల్లాడు తీవ్రంగా గాయాలపాలయ్యాడు. బాలాపూర్ మండలం గుర్రంగూడ చౌరస్తా మీర్‌పేట్ పోలీస్ పరిధిలో ట్రాఫిక్ సిగ్నల్స్ లేకుండా కేవలం యూ టర్న్ మాత్రమే ఉండటంతో నిత్యం రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. యూటర్న్ మార్చి గుర్రంగూడ చౌరస్తాలో సిగ్నల్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న లాభం లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సబ్ పోలీస్ స్టేషన్ లేదు..

ఇక్కడ సబ్ పోలీస్ స్టేషన్ కూడా లేదు. రోజు ఒక యాక్సిడెంట్ తో ప్రజలు మృత్యువాత పడుతున్నారు. మరికొందరు తీవ్ర, స్వల్ప గాయాలతో బయట పడుతున్నారు. ఇక్కడ ఎంవీఎస్ఆర్, స్ఫూర్తి, సీవీఆర్, శ్రీ హిందూ వంటి పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలు ఉండటంతో వాహనాల సంచారం ఎక్కువ ఉంది. ఇసుక టిప్పర్ లారీలు కూడా విపరీతంగా తిరుగుతూ ఉంటాయి. వీధి దీపాలు వెలగడం కూడా వెలగడం లేదు. దీనికి తోడు రాత్రి వేళల్లో ట్రాన్స్‌జెండర్ల సమస్య కూడా ఉందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు స్పందించి గుర్రంగూడ ప్రధాన కూడలిలో సిగ్నల్ ఏర్పాటు చేసి, ట్రాఫిక్ పోలీసు సిబ్బందిని నియమించాలని పలువురు కోరుతున్నారు.

సిగ్నల్ ఏర్పాటు కోసం గతంలో ఏసీబీని కలిశాం..

ఇప్పుడే కాదు గతంలో కూడా సిగ్నల్ ఏర్పాటు చేయాలని అప్పటి ఏసీబీ ని కలిశాం. కానీ రాజకీయ నాయకుల స్వలాభం కోసం సిగ్నల్ వ్యవస్థను ఆపడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు గమనించి.. ఇక్కడ సిగ్నల్ ఏర్పాటు చేస్తే ఎంతోమంది ప్రాణాలను కాపాడిన వారు అవుతారు.



- ఎం. రాఘవేంద్రరావు, టీచర్స్ కాలనీ గుర్రంగూడ

యూటర్న్‌లు అనువుగా లేక రాంగ్ రూట్‌లో వెళ్తున్నారు..

గుర్రంగూడ నుంచి బీఎన్‌రెడ్డి నగర్ వైపు వెళ్లడానికి మరియు గుర్రంగూడ నుండి ఇబ్రహీంపట్నం వైపు వెళ్లాలంటే సంబంధిత అధికారులు ఏర్పాటు చేసిన యూటర్న్ లు వాహనదారులకు అనువుగా లేవు. దీంతో రాంగ్ రూట్లో వెళ్లడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఈ ప్రమాదాల వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోగా.. కొంతమంది తీవ్ర గాయాలపాలై లక్షల రూపాయలు ఖర్చులు పెట్టి ప్రాణాలను కాపాడుకున్నారు. గతంలో ఈ ప్రమాదాలపై సంబంధిత అధికారులకు మొరపెట్టుకున్న ఏ మాత్రం ఫలితం లేకపోయింది. ఇప్పటికైనా స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు స్పందించి గుర్రంగూడ ప్రధాన కూడలిలో సిగ్నల్, ట్రాఫిక్ పోలీసులును ఏర్పాటు చేయాలి.



- కె. సుధాకర్ రెడ్డి, టీచర్స్ కాలనీ గుర్రంగూడ

నిత్యం ప్రమాదాలే జరుగుతున్నాయి..

ప్రతినిత్యం సాగర్ కాంప్లెక్స్ నుండి ఇంజాపూర్ వరకు ఏదో ఒక రకంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీంతో ఎంతో మంది ప్రాణాలను కోల్పోగా మరి కొంతమంది స్వల్ప గాయాలతో ప్రాణాలతో బయటపడుతున్నారు. దీనికి ప్రధాన కారణం కూడా ప్రధాన కూడలిలో సిగ్నల్ వ్యవస్థ లేకపోవడం. సంబంధించిన అధికారులు ఏర్పాటు చేసిన యూటర్న్ వాహనదారులకు సులువుగా లేకపోవడం. యూటర్న్ వరకు తిరిగి వచ్చేందుకు సమయం పడుతుందని చాలా మంది రాంగ్ రూట్లో వెళున్నారు. ఇలా ఎన్నో ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి.



- వెంకట్ రెడ్డి, గుర్రంగూడ

ప్రభుత్వ
పాఠశాలలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలి



చెన్నోజు శ్రీనివాసులు

నవతెలంగాణ - హస్తినాపురం

ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని కార్పొరేట్ విద్యా నియంత్రణ జేఏసీ చైర్మెన్ చెన్నోజు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రతిభ నిలయాలు అయినటువంటి గురుకుల పాఠశాలలో నాసిరకం, నాణ్యతలేని ఆహారం, దుర్గంధపూరితమైన పరిసరాలతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీంతో వేలాది మంది విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చికిత్స అందక పాము, తేలు, దోమ కాట, విష జ్వరాలు, ఫుడ్ పాయిజనింగ్ అని తెలియక భయాందోళనలతో విద్యార్థుల ప్రాణాలు పోతుంటే రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతో నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని మండిపడ్డారు. విద్యారంగంలో నాణ్యతా ప్రమాణాలు పాటించి.. పేద విద్యార్థులకు సరియైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రత్యేక చొరవ చూపాలన్నారు. వసతి గృహాలను మొదలు కొని ప్రతి ప్రభుత్వరంగ పాఠశాలలో జరుగుతున్న పలు పరిణామాల దృష్ట్యా ప్రభుత్వం కలుగజేసుకొని వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా గురుకుల పాఠశాలలో ఎలాంటి అవాంఛనీయమైన ఘటనలు చోటుచేసుకోకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని శ్రీనివాసులు కోరారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలని వినతి

నవతెలంగాణ-బడంగ్‌పేట్

రానున్న వినాయక చవితి పండుగ సందర్భంగా బాలాపూర్ నుండి చాంద్రాయణగుట్ట మీదుగా బాలాపూర్ గణేషుడు కొలువుదీరనున్న నేపథ్యంలో రోడ్డు అస్తవ్యస్తంగా, గుంతల మయంగా ఉన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరుతూ హైదరాబాద్ ఇంచార్జి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, అదే విధంగా జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలిని కలిసి వినతి పత్రం అంద జేసినట్లు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం మేయర్ మాట్లాడుతూ గతంలో రోడ్డు మరమ్మతు పనులు చేపట్టినా వర్షాలు రావడం వలన రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందన్నారు.అందుకు బీటీ రోడ్డుకు బదులుగా సీసీ రోడ్డు వేసి శాశ్వత పరిష్కారం చేయాలని కోరారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్, కమిషనర్ ఆమ్రపాలిలు సానుకూలంగా స్పందించారని మేయర్ తెలిపారు.





సురభి పార్క్‌లో మొక్కలు నాటిన కార్పొరేటర్



నవతెలంగాణ - వనస్థలిపురం

బీఎన్‌రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎస్‌కేడి నగర్ సురభి పార్క్‌లో కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి బుధవారం మొక్కలు నాటారు. పార్కులోకి వచ్చే కాలనీవాసులు విశ్రాంతిగా కూర్చునేందుకు కార్పొరేటర్ సొంత నిధులతో పార్కులో సిట్టింగ్ బెంచీలను ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సృష్టిలో మనుషులే కాదు సకల జీవరాసులు వాటి జీవన విధానం ఆనందంగా, ఆరోగ్యంగా ఉండాలంటే స్వచ్ఛమైన గాలి, నీరు కావాలన్నారు. గాలి కలుషితం కాకుండా స్వచ్ఛంగా ఉండాలంటే కచ్చితంగా మొక్కలను నాటాలని సూచించారు.

తర్వలోనే పార్క్ అభివృద్ధికి, కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రఘురాం నేత, నరసింహారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, కాలనీ ప్రతినిధులు సుధాకర్ రెడ్డి, శ్రీధర్ రావు, అమరేందర్ రెడ్డి, కృష్ణారావు, కాంతారావు, వెంకట్ రమణ, సోమిరెడ్డి, నారాయణ, అమర్నాథ్, నారాయణరెడ్డి, శ్రీనివాసరావు, పవన్ కుమార్, రామచంద్రమూర్తి, శేషప్ప తదితరులు పాల్గొన్నారు.

అమ్మాయిల పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూత

- ఉప్పల శ్రీనివాస్ గుప్త

నవతెలంగాణ - నాగోల్

నిరుపేద అమ్మాయిల పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేయూత ఇస్తున్నట్టు టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షుడు, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మెన్ ఉప్పల శ్రీనివాస గుప్త తెలిపారు. హైదరాబాద్‌లోని నాగోల్‌లో ఉప్పల శ్రీనివాస్ గుప్త క్యాంపు కార్యాలయంలో రామంతపూర్ డివిజన్‌కు చెందిన నాను ప్రకాశ్, సుజాతల కుమార్తె సోనీ వివాహం కోసం సహాయం చేయాలని కోరుతూ బుధవారం ఉప్పల శ్రీనివాస్ గుప్తను మర్యాదపూర్వకంగా కలిశారు. స్పందించిన ఉప్పల శ్రీనివాస గుప్త వారి ఆర్థిక పరిస్థితులను అడిగి తెలుసుకుని.. వెంటనే అమ్మాయి తల్లీదండ్రులకు మంగళసూత్రం, మెట్టెలు, చీర, గాజులను అందజేశారు.

అదేవిధంగా కామారెడ్డి జిల్లా పల్వంచ మండలం సింగాయి పల్లి గ్రామానికి చెందిన జోడీ రామాగౌడ్ నర్సవ్వ దంపతుల కుమార్తె వెంకట లక్ష్మీ వివాహానికి పూస్తే, మట్టెలు, చీర, గాజులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ ఉప్పల ఫౌండేషన్ ద్వారా అనేక పేద కుటుంబాలకు చెందిన వారికి పూస్తే, మట్టెలు ,చీర, గాజులను అందజేసినట్టు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజు కుమార్, నగేష్, కిషన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ






నవతెలంగాణ-కూకట్‌పల్లి

తిరంగా ర్యాలీలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ముందుగా 78వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా, ప్రారంభమైన హర్ ఘర్ తిరంగ కార్యక్రమం విస్తృత ఉద్యమం గా పరిణామం చెందిందని, విక్షిత్ భారత్ ఏ2047 కోసం, భారత్ చేస్తున్న ప్రయాణంలో మును పెన్నడూ లేనంతగా నేడు మనం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో, 'హర్ ఘర్ తిరంగా' ప్రచారం ప్రజా ఉద్యమంగా మార్చబడింది. స్వాతంత్ర్య దినోత్సవం రోజున అందరూ ప్రతి ఇంటిపైన 'తిరంగ' వెయ్యాలని కోరారు. విద్యార్థులతో కలిసి భారత్ మాతాకి జై అని నినాదాలు చేశారు. ర్యాలీలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు అరటి పండ్లు, బిస్కెట్లు స్వయంగా రాజేశ్వరరావు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెనడీ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు, అధ్యాపకులు, మైత్రి నగర్ కాలనీ వాసులు, స్థానిక బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సమానత్వం ఎలా సాధ్యం?

అసమానతలు మరింత పెరుగుతాయి

- ఇప్పటికీ భర్తీ కాని రిజర్వ్‌డ్ కోటా
- విద్యా సంస్థల్లో క్రీమిలేయర్‌పై విద్యావేత్తల అభ్యంతరం



న్యూఢిల్లీ : విద్యా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ, ఎస్టీలకు కల్పిస్తున్న రిజర్వేషన్ ప్రయోజనాల నుంచి క్రీమిలేయర్ మినహాయింపుపై ఇటీవల సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విస్తృత చర్చకు దారితీసింది. సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న అసమానతలను నివారించడంలో రిజర్వేషన్ విధానాల సమర్థతపై ఆందోళనలు కూడా వ్యక్తమవుతున్నాయి. యూజీసీ వార్షిక నివేదిక నుంచి తీసుకున్న సమాచారం ఆధారంగా సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంది. ఉన్నత విద్యలో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల నమోదు, ఉన్నత విద్యా సంస్థల్లో ఫ్యాకల్టీ సభ్యులుగా వారి ప్రాతినిధ్యం వంటి అంశాలపై యూజీసీ వార్షిక నివేదిక దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలు, ఫ్యాకల్టీ స్థానాల విషయంలో ఎస్సీ, ఎస్టీలకు లభిస్తున్న ప్రాతినిధ్యంపై 'న్యూస్‌క్లిక్' పోర్టల్ విశ్లేషణ జరిపింది. ఉన్నత విద్యా సంస్థల్లో క్రీమిలేయర్ పాటిస్తే సామాజిక సమానత్వం సాధించడం అసాధ్యమని, అసమానతలు మరింతగా పెరుగుతాయని పలువురు విద్యావేత్తలు అభిప్రాయపడ్డారు.

విద్యార్థుల చేరికలు ఇంతే

2006వ సంవత్సరపు కేంద్ర విద్యా సంస్థల చట్టం ప్రకారం ప్రవేశాల్లో ఎస్టీలకు 15 శాతం, ఎస్టీలకు 7.5 శాతం సీట్లు రిజర్వ్ చేశారు. అయితే ఆ మేరకు కూడా సీట్లు నిండలేదని న్యూస్‌క్లిక్ విశ్లేషణలో తేలింది. 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించి కేంద్ర విశ్వవిద్యాలయాల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ఎస్సీలు 13.4 శాతం, ఎస్టీలు 5.49 శాతం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలు 10.99 శాతం, ఎస్టీలు 6.91 శాతం, డీమ్డ్ వర్సిటీల్లో ఎస్సీలు 9.65 శాతం, ఎస్టీలు 3.83 శాతం చేరారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ఎస్సీలు 9.5 శాతం, ఎస్టీలు 18.48 శాతం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలు 13.45 శాతం, ఎస్టీలు 8.03 శాతం, డీమ్డ్ వర్సిటీల్లో ఎస్సీలు 11.01 శాతం, ఎస్టీలు 4.16 శాతం ప్రవేశాలు పొందారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎం.ఫిల్ కోర్సుల్లో ఎస్సీలు 9.5 శాతం, ఎస్టీలు 18.48 శాతం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలు 22.88 శాతం, ఎస్టీలు 1.57 శాతం మాత్రమే రిజర్వేషన్లు పొందారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో పీహెచ్‌డీ కోర్సుల్లో ఎస్సీలు 10.34 శాతం, ఎస్టీలు 22.8 శాతం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలు 11.73 శాతం, ఎస్టీలు 4.41 శాతం, డీమ్డ్ వర్సిటీల్లో ఎస్సీలు 6.9 శాతం, ఎస్టీలు 1.03 శాతం ప్రవేశాలు పొందారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ఎస్సీలు 4.53 శాతం, ఎస్టీలు 3.21 శాతం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలు 11.01 శాతం, ఎస్టీలు 7.41 శాతం, డీమ్డ్ వర్సిటీల్లో ఎస్సీలు 9.49 శాతం, ఎస్టీలు 2.25 శాతం సీట్లు సాధించారు. మొత్తంగా చూస్తే కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలు 11.25 శాతం, ఎస్టీలు 9.9 శాతం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలు 11.48 శాతం, ఎస్టీలు 7.16 శాతం, డీమ్డ్ వర్సిటీల్లో ఎస్సీలు 9.79 శాతం, ఎస్టీలు 3.72 శాతం మాత్రమే పొందారు.

రిజర్వేషన్ విధానాలు అమలు చేస్తున్నా...

> ఎస్సీ, ఎస్టీలకు గత 74 సంవత్సరాలుగా రిజర్వేషన్ విధానాలను అమలు చేస్తున్నప్పటికీ విద్యా సంస్థల్లో వారి ప్రతినిధ్యం కేటాయించిన కనీస కోటాల కంటే తక్కువగానే ఉంది. రిజర్వేషన్ విధానాలను పటిష్టవంతంగా అమలు చేయడం, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు అవసరమైన మద్దతు, వనరులు అందించడం, వారిలో అవగాహన కల్పించడం వంటి చర్యల ద్వారా పరిస్థితిలో మార్పు తేవచ్చు. ఈ అంశాలన్నింటినీ పరిశీలిస్తే ఎస్సీ, ఎస్టీలకు క్రీమిలేయర్‌ను వర్తింపజేయడం వల్ల సమస్య మరింత జటిలమవుతుందని అర్థమవుతోంది. సామాజిక సమానత్వం కూడా మరింత దూరమవుతుంది.

ఫ్యాకల్టీ కూడా అంతే

ఇక బోధనా సిబ్బంది విషయానికి వస్తే 2022-23లో కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలకు చెందిన 11.9 శాతం మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, 7.21 శాతం మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేశారు. ఈ విద్యా సంస్థల్లో ఎస్టీలకు చెందిన 5.81 శాతం మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, 1.96 శాతం మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేశారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలకు చెందిన 14.38 శాతం మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, 10.35 శాతం మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేయగా ఎస్టీలకు చెందిన 5.23 శాతం మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, 3.11 శాతం మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేశారు.

డీమ్డ్ యూనివర్సిటీల్లో ఎస్సీలకు చెందిన 9.6 శాతం మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, 6.7 శాతం మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేశారు. ఎస్టీలకు చెందిన 1.27 శాతం మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా, 1.06 శాతం మంది అసోసియేట్ ప్రొఫెసర్లుగా పనిచేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలకు చెందిన 5.42 శాతం మంది, ఎస్టీలకు చెందిన 1.38 శాతం మంది ప్రొఫెసర్లుగా ఉండగా రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో ఎస్సీలకు చెందిన 7.59 శాతం మంది, ఎస్టీలకు చెందిన 1.87 శాతం మంది ప్రొఫెసర్లు ఉన్నారు. మొత్తంగా చూస్తే కేంద్ర విశ్వవిద్యాలయాల్లో 10.25 శాతం ఎస్సీ బోధనా సిబ్బంది, 4.52 శాతం ఎస్టీ బోధనా సిబ్బంది పనిచేస్తున్నారు. రాష్ట్ర విద్యాలయాల్లో వీరు వరుసగా 12.8 శాతం, 4.45 శాతం, డీమ్స్ వర్సిటీల్లో 8.3 శాతం, 1.14 శాతం విధులు నిర్వర్తిస్తున్నారు.

ఈ గణాంకాలను పరిశీలిస్తే ఫ్యాకల్టీ విషయంలో కూడా అసమానతలు కన్పిస్తున్నాయి. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో 10.25 శాతం, రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో 12.85 శాతం, డీమ్స్ యూనివర్సిటీల్లో 8.3 శాతం ఎస్సీ సిబ్బంది ఉన్నారు. ఆయా విద్యా సంస్థల్లో ఎస్టీలు వరుసగా 4.52 శాతం, 4.45 శాతం, 1.14 శాతం మాత్రమే ఉన్నారు. రాష్ట్ర యూనివర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీ బోధనా సిబ్బంది ఎక్కువ సంఖ్యలో, డీమ్డ్ వర్సిటీల్లో తక్కువ సంఖ్యలో ఉన్నారని ఈ గణాంకాలు చెబుతున్నాయి.

అర్హులైన ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులను ఎంపిక చేసుకోవడంలో కేంద్ర విశ్వవిద్యాలయాలు సమర్థవంతమైన విధానాలను అమలు చేస్తున్నాయి. అయినప్పటికీ కొన్ని కేటగిరీల్లో రిజర్వ్‌డ్ కోటా కంటే తక్కువగానే ఎస్సీ, ఎస్టీల ప్రాతినిధ్యం కన్పిస్తోంది.

కేంద్ర వర్సిటీలే బెటర్

దేశంలోని వేర్వేరు తరగతులకు చెందిన విశ్వవిద్యాలయాల్లో ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల ప్రవేశాల్లో అసమానతలు గణనీయంగా చోటుచేసుకున్నాయని ఈ గణాంకాలు చెబుతు న్నాయి. ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కేంద్ర యూనివర్సిటీల్లో అత్యధికంగా, రాష్ట్ర యూనివర్సిటీల్లో ఓ మోస్తరుగా ఉండగా డీమ్స్ వర్సిటీల్లో అతి తక్కువ సంఖ్యలో ఉండడం గమనార్హం. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో ఉన్నత విద్యా స్థాయిలో ఎస్సీలు 11 శాతం, ఎస్టీలు 10 శాతం ఉన్నారు. పీజీ (18.48 శాతం), పీహెచ్‌డీ (22.80 శాతం) స్థాయిల్లో ఎస్టీ విద్యార్థుల సంఖ్య బాగా పెరగడం విశేషం. రిజర్వ్ చేసిన కోటా కంటే ఇది అధికం. పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి జనరల్ కేటగిరీ కింద అర్హులైన వారిలో ఎస్టీలు కూడా ఉన్నారని దీనిని బట్టి అర్థమవుతోంది. రాష్ట్ర యూనివర్సిటీల్లో ఎస్సీలకు 11 శాతం, ఎస్టీలకు 7 శాతం ప్రాతినిధ్యం మాత్రమే లభించింది. డీమ్డ్ యూనివర్సిటీల్లో ఇది మరింత తక్కువగా 10 శాతం, 4 శాతం మాత్రమే ఉండడం గమనార్హం. రిజర్వేషన్ విధానాలు, ఆర్థిక సాయం వంటి కారణాల వల్ల ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కేంద్ర యూనివర్సిటీల వైపు ఎక్కువగా ఆకర్షితులవుతున్నారు. కేంద్ర యూనివర్సిటీలతో పోలిస్తే రాష్ట్ర యూనివర్సిటీల్లో ఎస్సీ, ఎస్టీల ప్రవేశాలు కొంత తక్కువగా ఉన్నప్పటికీ వారి ప్రాతినిధ్యం సహేతుకంగానే ఉంది. డీమ్స్ వర్సిటీల్లో మాత్రం ప్రవేశాలు చాలా నిరాశాజనకంగా ఉంటున్నాయి.

అది మా దేశపు ఫండ్ కాదు

షెల్ కంపెనీలను అనుమతించం
హిండెన్‌బర్గ్ నివేదికపై మారిషస్ వివరణ



న్యూఢిల్లీ : హిండెన్‌బర్గ్ రిసెర్చ్ నివేదికలోని కొన్ని అంశాలను పరిగణనలోకి తీసుకున్నానని మారిషస్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కమిషన్ (ఎఫ్ఎస్‌సీ) తెలిపింది. విదేశీ వ్యాపారులు, వ్యక్తులకు పన్ను మినహాయింపులు ఇస్తూ మారిషస్ వారి పాలిట స్వర్గధామంగా మారిందని హిండెన్‌బర్గ్ వ్యాఖ్యానించింది. పరస్పర విరుద్ధ ప్రయోజనాలకు సంబంధించి సెబీ చీఫ్ మాధబి పురి బచ్‌పై హిండెన్‌బర్గ్ ఆరోపణలు చేసిందని, ఈ ఆరోపణలకు ఆఫ్‌షోర్ నిధి కారణమని, అయితే అది తమ దేశానికి చెందినది కాదని, షెల్ కంపెనీల ఏర్పాటుకు తమ దేశం అనుమతించదని ఎఫ్ఎస్‌సీ తెలిపింది. ఈ నెల 10న హిండెన్‌బర్గ్ చేసిన ప్రకటనను గమనంలోకి తీసుకున్నామని చెప్పింది. ఆ ప్రకటనలో 'మారిషస్‌లోని షెల్ కంపెనీలు', 'పన్ను చెల్లింపుదారులకు మారిషస్ స్వర్గధామం' వంటి ప్రస్తావనలు ఉన్నాయని వివరించింది. ఐపీఈ ప్లస్ ఫండ్ అనేది చిన్న ఆఫ్‌షోర్ మారిషస్ ఫండ్ అని, ఐపీఈ ప్లస్ ఫండ్-1ను మారిషస్‌లో రిజిస్టర్ చేశారని హిండెన్‌బర్గ్ తెలిపింది. దీనిపై ఎఫ్ఎస్‌సీ వివరణ ఇస్తూ ఐపీఈ ప్లస్ ఫండ్, ఐపీఈ ప్లస్ ఫండ్-1 తమ లైసెన్సులను పొందలేదని, అవి మారిషస్‌కు చెందినవి కావని తెలియజేసింది. మారిషస్‌లో బ్యాంకింగ్ యేతర ఆర్థిక సేవలను, అంతర్జాతీయ వ్యాపారాన్ని ఎఫ్ఎస్‌సీ నియంత్రిస్తుంది. ప్రపంచ వ్యాపార కంపెనీలన్నింటికీ తాను లైసెన్స్ ఇవ్వాల్సి ఉంటుందని కమిషన్ చెప్పింది. ప్రపంచంలో అనుసరిస్తున్న మెరుగైన విధానాలను మారిషస్ పాటిస్తోందని, ఆర్థిక సహకార అభివృద్ధి సంస్థ (ఓఈసీడీ) ప్రమాణాలను అమలు చేస్తున్నామని తెలిపింది. మారిషస్ పన్ను వ్యవస్థలో ప్రమాదకరమైన అంశాలేవీ లేవని ఓఈసీడీ సంతృప్తి చెందుతోందని, మారిషస్‌ను అది పారదర్శకమైనదిగా, చట్టానికి లోబడి పనిచేసేదిగా, మెరుగైన నియంత్రణ కనబరిచేదిగా గుర్తించిందని వివరించింది. కాబట్టి మారిషస్ పన్ను చెల్లించే విదేశీయులు, వ్యాపారులకు సర్గధామం కాదని ఎఫ్ఎస్‌సీ తెలిపింది.

ఒడిశాలో దారుణం

ఇద్దరు రోగులపై వైద్యుడి లైంగికదాడి...అరెస్ట్




కటక్ : ఒడిశాలోని ప్రధాన ఆరోగ్య కేంద్రాల్లో ఒకటైన కటక్‌లోని ఎస్‌సీబీ వైద్య కళాశాల ఆస్పత్రిలో రెసిడెంట్ డాక్టర్‌గా పనిచేస్తున్న దిల్‌బాగ్ సింగ్ ఠాకూర్ కామాంధుడిగా మారాడు. ఆస్పత్రి ప్రాంగణంలో ఇద్దరు రోగులపై లైంగికదాడి చేశాడు. అతనిని పోలీసులు అరెస్ట్ చేసి కటకటాల వెనక్కి నెట్టారు. అత్యాచార ఘటన నేపథ్యంలో రోగుల బంధువులు, బాధితుల స్నేహితులైన కొందరు జూనియర్ డాక్టర్లు అతనికి దేహశుద్ధి చేశారు. తీవ్రంగా గాయపడిన ఠాకూర్‌ను ఆస్పత్రి ఐసీయూలో చేర్చి చికిత్స అందిస్తున్నారు. ఠాకూర్ మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌కు చెందినవాడు. లైంగికదాడి ఘటన ఆదివారం జరిగిందని పోలీసులు తెలిపారు. కార్డియాలజీ విభాగంలో పనిచేస్తున్న ఠాకూర్ ఎకో పరీక్ష కోసం ఆస్పత్రికి వచ్చిన మహిళా రోగులతో మాటామంతీ కలిపాడు. వారు శుక్రవారం పరీక్ష కోసం రాగా ఆదివారం రమ్మని చెప్పాడు. పరీక్ష జరిపేటప్పుడు ఎవరినీ లోపలికి అనుమతించ లేదు. కాగా ఈ నెల 11న బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ ప్రారంభించారు. భారతీయ న్యాయ సంహిత కింద కేసు నమోదు చేశారు. ఘటనపై త్రిసభ్య కమిటీ విచారణ జరుపుతోందని రాష్ట్ర ఆరోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

'ఛోటా మోడీ' అవతారాలు ఎన్నెన్నో!

రీడర్ నుంచి యూపీఎస్సీ ఛైర్మన్ స్థాయికి మనోజ్ సోనీ

- నరేంద్రునికి నమ్మినబంటుగా పేరు
- ఆయన కెరీర్ మొత్తం వివాదాలమయమే



వడోదర / ఆనంద్: విద్యా పరంగా ఆయన రికార్డు చాలా దారుణంగా ఉంది. అయినప్పటికీ యూపీఎస్సీ ఛైర్‌పర్సన్ అయ్యారు. ఆయనే 59 సంవత్సరాల మనోజ్ సోనీ. నుదుటిపై ఎప్పుడూ తిలకం పెట్టుకుంటారు. నరేంద్ర మోడీకి అత్యంత విశ్వాసపాత్రుల కోటరీలో సోనీ కూడా ఒకరు. 2017 నుండి యూపీఎస్సీ సభ్యుడిగా ఉన్న సోనీ గత సంవత్సరం దానికి ఛైర్మెన్ అయ్యారు. అయితే పదవీకాలం మరో ఐదు సంవత్సరాలు ఉన్నప్పటికీ 'వ్యక్తిగత కారణాల'తో గత నెలలో రాజీనామా చేశారు. స్వామినారాయణ్ సంస్థకు చెందిన అనూపమ్ మిషన్‌లో నాయకత్వ బాధ్యత చేపట్టేందుకే యూపీఎస్సీ పదవిని వదిలేశారని ఆయన సన్నిహితులు అంటారు. ఈ మిషన్‌లో ఉండేవారు 'ప్యాంటు, షర్టు ధరించిన సాధువుల'మని చెప్పుకుంటారు. ఇందులో వ్యాపారులు, వైద్యులు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అగరు బత్తీల అమ్మకం నుంచి...

ముంబయి వీధుల్లో అగరుబత్తీలు అమ్ముకున్న సోనీ దేశ రాజధానిలో ఓ అత్యున్నత పదవిని నిర్వహించారు. మోడీ ఆశీస్సులతో యూపీఎస్సీ చీఫ్ పదవిని అధిష్టించిన సోనీ రాజీనామా చేయడం అనేక ఊహాగానాలకు తెర లేపింది. ఆయన ఆర్ఎస్ఎస్-సంఘ్ నియమించిన వ్యక్తి అని, నియామకాల వివాదం కారణంగానే పదవికి రాజీనామా చేశారని కాంగ్రెస్ నేతలు విమర్శించారు. అయితే ఆయన కుటుంబసభ్యులు, స్నేహితులు మాత్రం పెదవి విప్పడం లేదు. అనూపమ్ మిషన్ నాయకుడు జష్‌భాయ్ పటేల్‌తో కలిసి ప్రస్తుతం బ్రిటన్‌లో ఉన్నారని మాత్రం చెబుతున్నారు. ప్రధానితో ఉన్న సాన్నిహిత్యం కారణంగా మిషన్‌కు పేరు ప్రతిష్టలు తెచ్చారని, త్వరలో దాని బాధ్యతలు చేపడతారని మాత్రం వడోదరలో స్థానికులు అంటున్నారు.

రీడర్ నుంచి వీసీగా...

2005లో వడోదరలోని ఎంఎస్ యూనివర్సిటీకి సోనీ వైస్ ఛాన్సలర్ అయ్యారు. రీడర్‌గా జూనియర్ స్థాయి నుండి ఒక్కసారిగా ఉన్నత స్థాయికి ఎగబాకారు. మోడీ మద్దతే దీనికి కారణమని వేరే చెప్పాల్సిన అవసరం లేదు. ఆయన పూర్తి స్థాయి ప్రొఫెసర్‌గా పనిచేయకపోయినప్పటికీ వైస్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్లను ఇంటర్వ్యూ చేశారు. ఆయనది రాజకీయ నియామకమని వర్సిటీ అంతా గుసగుసలాడింది. గతంలో ప్రొఫెసర్‌గా అర్హత సాధించలేకపోయిన వ్యక్తి తమను ఇంటర్వ్యూ చేసే స్థాయికి చేరడాన్ని పలువురు ప్రొఫెసర్లు అవమానకరంగా భావించారు. సోనీ తన హయాంలో క్యాంపస్‌ను కాషాయీకరణ చేశారని ఆరోపణలు వచ్చాయి.


గోద్రా హింస తర్వాతే...

> 1990వ దశకం చివరలో యూపీఎస్సీ పరీక్షకు సన్నద్ధమవుతున్న సోనీ, ఎంఏ ఫైనల్ పరీక్షలకు దుమ్మా కొట్టారు. ఆ తర్వాత ఐఎఫ్ఎస్ పరీక్షకు హాజరైనా ర్యాంక్ రాలేదు. చివరికి ఎంఏ పూర్తి చేశారు. సర్దార్ పటేల్ యూనివర్సిటీలో పీహెచ్‌డీ విద్యార్థిగా పేరు నమోదు చేసుకున్నారు. 1991 నుంచి 2016 వరకూ అంతర్జాతీయ సంబంధాలపై విద్యార్థులకు బోధించారు. గోద్రా మారణకాండ తర్వాత 2002లో సోనీ దశ తిరిగింది. సర్దార్ పటేల్ యూనివర్సిటీలో 'గోద్రా అల్లర్లు-ఆ తర్వాత' అనే అంశంపై ఆయన ఓ సింపోజియం నిర్వహించారు. దీని ద్వారా అప్పటి విద్యా మంత్రి ఆనందిబెన్ పటేల్, ముఖ్యమంత్రి నరేంద్ర మోడీకి చేరువయ్యారు. ఈ సింపోజియంలో వక్తలు ముస్లిం మైనారిటీలకు వ్యతిరేకంగా ప్రసంగాలు చేశారు. మదర్సాలపై దుమ్మెత్తిపోశారు. గోద్రా ఉదంతం నేపథ్యంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న మోడీకి ఈ కార్యక్రమం బాగా నచ్చింది.

పాదాభివందనంతో స్వామిభక్తి ప్రదర్శన

2007లో చంద్రమోహన్ అనే విజువల్ ఆర్ట్ విద్యార్థి తన పరీక్ష కోసం రూపొందించిన కొన్ని మతపరమైన పెయింటింగ్స్‌ను సోనీ తొలగించడం వివాదాస్పదమైంది. వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నిరసన కారణంగా ఆయన వాటిని తొలగించారు. ఓ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు వర్సిటీ క్యాంపస్‌కు వచ్చిన నరేంద్ర మోడీకి సోనీ పాదాభివందనం చేసి తన స్వామిభక్తిని చాటుకున్నారు. వీసీగా ఉండి ఇలా చేయడమేమిటని పలువురు ప్రశ్నించారు కూడా. గుజరాత్ ప్రభుత్వంతో సోనీకి ఉన్న సన్నిహితత్వం కారణంగా క్యాంపస్‌లో ఆయనను 'ఛోటా మోడీ' అని పిలిచేవారు. వర్సిటీలో ఆయన తీసుకున్న ప్రతి నిర్ణయం రాజకీయం అయిందని కాంగ్రెస్ నేతలు గుర్తు చేశారు. వివాదాల కారణంగా సోనీ వీసీ పదవీకాలాన్ని పొడిగించనప్పటికీ రాష్ట్రంలోని పలు యూనివర్సిటీలకు వీసీలను నియమించడానికి ఏర్పాటు చేసిన కమిటీలపై ఆయన ముద్ర ఉండేది. సోనీ పలు వర్సిటీల పాలక మండళ్లలో సభ్యుడిగా కూడా పనిచేశారు. 2009లో గాంధీనగర్‌లోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ వీసీగా నియమితులై రెండుసార్లు ఆ పదవిని నిర్వహించారు.

మోడీ ప్రచార ప్రసంగాలను ఆంగ్లంలో సోనీయే రూపొందించే వారు. మోడీకి ఆయన నమ్మకస్తుడైన మేధావిగా మారిపోయారు. 2014లో మోడీ ప్రధాని అయిన తర్వాత 2017లో సోనీని ఢిల్లీకి పిలిపించి యూపీఎస్సీ సభ్యుడిని చేశారు. ఇంటర్వ్యూల్లో ఆయన తనకు ఇష్టమైన వారిని ఎంపిక చేసుకునే వారు. నచ్చకపోతే మార్కులే వేసే వారు కారు.



రామా కనవేమిరా..?

- అయోధ్య రామపథ్‌లో దొంగతనం
- రూ. 50 లక్షల విలువైన 3,800 వెదురు దీపాలు చోరీ
- మూడు నెలల తర్వాత ప్రస్తుతం ఎఫ్ఐఆర్

లక్నో : యూపీలోని అయోధ్యలో అత్యంత సురక్షితమైన భక్తి పథ్, రామపథ్ నుంచి దాదాపు 3,800 కొత్త వెదురు లైట్లు, 36 గోబో ప్రొజెక్టర్ లైట్లు చోరీకి గురయ్యాయి. ఈ చోరీకి సంబంధించి అయోధ్యలోని రామజన్మభూమి పోలీస్ స్టేషన్‌లో చోరీకి సంబంధించి ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్న దావా వాస్తవికతను పరిశీలిస్తున్నట్టు అయోధ్య పోలీసులు తెలిపారు. పోలీసు వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. యష్ ఎంటర్‌ప్రైజెస్, కృష్ణ ఆటోమొబైల్స్ (లైట్ల ఏర్పాటుకు కాంట్రాక్ట్‌ను పొందిన కంపెనీలు) ప్రతినిధి శేఖర్ శర్మ రెండ్రోజుల క్రితం ఈ-మెయిల్ ద్వారా ఒక నివేదికను సమర్పించినప్పుడు దొంగతనం బయటపడింది. ఈ ఏడాది మే 9న తాను గతంలో తనిఖీ చేసిన నెల తర్వాత సాధారణ తనిఖీలో లైట్లు కనిపించకపోవటాన్ని గమనించినప్పుడు దొంగతనం జరిగిన విషయం తనకు తెలిసిందని శర్మ పేర్కొన్నారు. అయోధ్య డెవలప్‌మెంట్ అథారిటీ (ఏడీఏ)తో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థలు రామ్‌పథ్‌లో చెట్లపై 6,400 వెదురు లైట్లు, భక్తి మార్గంలో 96 గోబో ప్రొజెక్టర్ లైట్లను ఏర్పాటు చేశాయి. సంస్థకు మేలో దొంగతనం జరిగినట్టు తెలిసినప్పటికీ, ఎఫ్ఐఆర్ మాత్రం మూడు నెలల తర్వాత(ఆగస్టు 9న) నమోదు కావటం గమనార్హం.

కాగా, ఈ విషయాన్ని ఫిర్యాదు చేయటంలో జరిగిన జాప్యాన్ని ఫిర్యాదుదారు వివరించకపోవటం పలు అనుమానాలకు తావిస్తున్నది. లైట్లను అమర్చడానికి బాధ్యత వహించే సంస్థ ముందుగా చెప్పిన దానికంటే తక్కువ లైట్లను ఏర్పాటు చేసి ఉండవచ్చని ఊహాగానాలు వెలువడుతున్నాయి. అయితే, చోరీకి గురైన లైట్ల సంఖ్య కచ్చితత్వాన్ని సమీపంలోని సీసీటీవీ ఫుటేజీ ద్వారా ధృవీకరిస్తున్నారు. విచారణలో పోలీసు అధికారులకు సహాయం చేయాల్సిందిగా శర్మను అభ్యర్థించినట్టు అయోధ్య సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాజ్ కరణ్ నయ్యర్ తెలిపారు. కాగా, దొంగతనం కేసుపై ఏడీఏ నుంచి నివేదిక ఇవ్వాలని అయోధ్య డీఎం చంద్ర విజయ్ సింగ్ కోరారు.

కళాశాలల్లో ఆరెస్సెస్ నాయకులు
రచించిన పుస్తకాలు

- మధ్యప్రదేశ్ ఉన్నత విద్యాశాఖ సిఫారసు
- కాంగ్రెస్ నుంచి వ్యతిరేకత
- మేధావులు, సామాజికవేత్తల నుంచి కూడా..

భోపాల్ : మధ్యప్రదేశ్ ప్రభుత్వం సంఘ్ సిద్ధాంతాలను, భావజాలాన్ని వ్యాప్తి చేసే పనిలో పడింది. ఇందులో భాగంగా ఆరెస్సెస్ ప్రముఖ నాయకులు రచించిన పుస్తకాలను కళాశాలల్లో ప్రవేశపెట్టే చర్యలకు దిగుతున్నది. వీటితో పాటు మరికొన్ని పుస్తకాలను చేర్చాలని చూస్తున్నది. భారతీయ సాంప్రదాయ విజ్ఞానాన్ని విద్యా పాఠ్యాంశాల్లో చేర్చే ప్రయత్నాల్లో భాగంగా వీటిని సేకరించాలని ఆదేశిస్తూ మధ్యప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 88 పుస్తకాల జాబితాను కళాశాలలకు పంపింది. సురేశ్ సోనీ, దీనానాథ్ బాత్రా, డి అతుల్ కొఠారీ, దేవేంద్రరావు దేశ్‌ముఖ్ వంటి ప్రముఖ ఆర్ఎస్ఎస్ నాయకులు రచించిన పుస్తకాలు ఇందులో ఉన్నాయి. వీరంతా ఆరెస్సెస్ విద్యా విభాగమైన విద్యాభారతితో సంబంధం కలిగి ఉన్నారు. వివిధ అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ఈ పుస్తకాలను ప్రవేశపెట్టేందుకు వీలుగా ప్రతి కళాశాలలో 'భారతీయ జ్ఞాన్ పరంపర ప్రకోష్ట' (భారతీయ జ్ఞాన సంప్రదాయ కణం) ఏర్పాటు చేయాలని ఉన్నత విద్యాశాఖ సిఫారసు చేసింది. కాగా, సంబంధిత సబ్జెక్టులు మాత్రమే బోధించాలనీ, కళాశాలలో రాజకీయ భావజాలంపై విభేదాలు పెంచకూడదని కాంగ్రెస్ నుంచి వ్యతిరేకత వ్యక్తమైంది. కాగా, ఈ పుస్తకాల్లో అభ్యంతరకరం ఏమీ లేదనీ, దేశ నిర్మాణం, దేశభక్తి అనే భావజాలాన్ని తాము బోధిస్తామని బీజేపీ వెల్లడించింది. అయితే, బీజేపీ సర్కారు చర్యపై ఇటు రాజకీయంగానే కాదు.. మేధావులు, సామాజికవేత్తల నుంచి కూడా వ్యతిరకత వ్యక్తమవుతున్నది. ఆరెస్సెస్ వంటి సంస్థకు చెందిన నాయకులు రచించిన పుస్తకాలను విద్యా పాఠ్యాంశాల్లోకు చేర్చే ప్రయత్నం విద్యను కాషాయీకరణ చెందించటమేనని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ 88 పుస్తకాల సెట్‌ను ఆలస్యం చేయకుండా కొనుగోలు చేయాలని మధ్యప్రదేశ్‌లోని అన్ని ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలల ప్రిన్సిపాల్‌లకు రాసిన లేఖలో ఉన్నత విద్యా శాఖ సీనియర్ అధికారి డాక్టర్ ధీరేంద్ర శుక్లా ఆదేశించారు.

అమృత్ ఉద్యాన్ ఓపెన్

సందర్శకులకు రేపటి నుంచి అనుమతి

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రాష్ట్రపతి భవన్‌లో 'అమృత్ ఉద్యాన్ (మొఘల్ గార్డెన్)'ను ప్రజల సందర్శనార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు (శుక్రవారం) ప్రారంభించనున్నారు ఈ నెల 16 నుంచి సెప్టెంబర్ 15 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రజలు దీన్ని సందర్శించేందుకు అనుమతించనున్నారు. అన్ని సోమవారాల్లో సెలవు ఉంటుంది. సందర్శకులకు తమ ఇండ్ల ఆవరణలో నాటుకోవడానికి వీలుగా తులసి మొక్కల విత్తనాలతో కూడిన 'సీడ్ పేపర్ల'ను (విత్తన పత్రాలు) పర్యావరణహిత జ్ఞాపికగా ఇవ్వనున్నట్లు సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఉద్యాన వనంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా రాళ్లతో రూపొందించిన అబాకస్, ధ్వని వెలువడే గొట్టాలు, సంగీత కుడ్యాలు ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి భవన్ ఆవరణలో 15 ఎకరాల్లో విస్తరించిన అమృత్ ఉద్యాన్‌ను ప్రజలు ఉచితంగా సందర్శించవచ్చు. దీని కోసం రాష్ట్రపతి భవన్ అధికారిక వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. 35వ ప్రవేశ ద్వారం వద్దకు చేరుకున్నాక కియోస్కుల ద్వారా కూడా ఈ పని చేసుకోవచ్చు. సమీప మెట్రోస్టేషన్ నుంచి అక్కడికి ఉచిత బస్సులు ఏర్పాటు చేశారు.

17న ఢిల్లీకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

- పీసీసీ అధ్యక్షుల సమావేశానికి హాజరు
- భవిష్యత్తు కార్యాచరణ, పీసీసీల మార్పుపై చర్చ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఆగస్టు 17న ఢిల్లీలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన జరిగే పీసీసీ అధ్యక్షుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరుకానున్నారు. సమావేశానికి పీసీసీ అధ్యక్షులతోపాటు రాష్ట్రాల ఇన్‌చార్జీలు, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు కూడా హాజరు కానున్నారు. రాజకీయ పరిణామాలు, భవిష్యత్తు కార్యాచరణ, పీసీసీ అధ్యక్షుల మార్పు తదితరాంశాలపై చర్చించనున్నారు. త్వరలో జార్ఖండ్, మహారాష్ట్ర, జమ్మూ కాశ్మీర్, హర్యానా ఎన్నికలతోపాటు వచ్చే ఏడాది చివరిలో బీహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. మరి కొన్ని రాష్ట్రాలలో పీసీసీ చీఫ్‌లను మార్చాల్సి ఉంది. తెలంగాణ, ఒడిశా వంటి రాష్ట్రాల్లో కొత్త పీసీసీ అధ్యక్షులను నియమించాలని అధిష్టానం భావిస్తున్నది. అదే సమయంలో కాంగ్రెస్ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో సాధించిన సీట్లు, ఓట్లపై చర్చించనుంది. ఎన్నికలు రాష్ట్రాల్లో ఏయే పార్టీతో పొత్తు పెట్టుకోవాలనే విషయంలో ఏఐసీసీ దిశా నిర్దేశం చేయనుంది. ఇప్పటికే ఇండియా కూటమి పక్షాలతో కాంగ్రెస్‌కు పొత్తులున్నాయి. కొన్ని రాష్ట్రాలలో ఒంటరిగా ముందుకు వెళ్తుంది. ఆయా చోట్ల కాంగ్రెస్ అనుసరించే విధానంపై కూడా కీలక సూచనలు చేయనున్నారు. దాదాపుగా ఎనిమిది నుంచి పది రాష్ట్రాల్లో ప్రస్తుతం ఉన్న పీసీసీ చీఫ్‌లను మార్చాలని కాంగ్రెస్ అధిష్టానం ఆలోచిస్తున్నట్లుగా పార్టీ వర్గాలు చెప్పాయి సమావేశానంతరం తెలంగాణ రాష్ట్రానికి కొత్త సారథి రానున్నట్టు ప్రచారం జరుగుతున్నది. ప్రస్తుత రాష్ట్ర పీసీసీ అధ్యక్షునిగా ఉన్న రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. ఆయన అధ్యక్షపదవీ కాలం కూడా ముగియడంతో కొత్త వారిని నియమించాలని అధిష్టానం కసరత్తు చేస్తున్నది.

ఆ దశలో పోటీ తీవ్రం కావడంతో ప్రక్రియను పెండింగ్‌లో పెట్టినట్టు తెలిసింది. ఎంపిక తుది దశకు చేరినా చివరి నిమిషంలో వాయిదా వేస్తూ వచ్చింది. ఇది కూడా ఈ సమావేశంలో కీలకంగా చర్చకు రానుంది. దేశ వ్యాప్తంగా పార్టీ బలోపేతం, కుల గణన, ఆయా రాష్ట్రాల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించనున్నారు. మారుతున్న రాజకీయ పరిణామాలతో బలమైన పోరాటం చేసేందుకు పార్టీని సిద్ధం చేసే దిశగా సూచనలు చేయనున్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

బిజినెస్

భారత ఎగుమతులు బలహీనం

- దిగుమతుల్లో 7.5 శాతం వృద్ధి
- పెరిగిన వాణిజ్య లోటు



న్యూఢిల్లీ : ప్రపంచ మార్కెట్‌లో భారత ఉత్పత్తులకు డిమాండ్ తగ్గింది. ప్రస్తుత ఏడాది జులైలో దేశీయ సరుకుల ఎగుమతులు 1.4 శాతం తగ్గి 33.98 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. ఇదే సమయంలో దిగుమతులు 7.5 శాతం పెరిగి 57.48 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఎగుమతులు తగ్గి.. దిగుమతులు పెరగడంతో భారత వాణిజ్య లోటు 23.5 బిలియన్ డాలర్లకు పెరిగింది. ఇంతక్రితం జూన్ మాసంలో ఈ లోటు 20.98 బిలియన్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే జులై మాసంలో భారత ఎగుమతులు, దిగుమతులు వరుసగా 34.39 బిలియన్లు, 53.49 బిలియన్లుగా చోటు చేసుకున్నాయి. 2024 జులైలో భారత వాణిజ్య లోటు 21.35 బిలియన్లుగా ఉండొచ్చని ఆర్థిక నిపుణులు వేసిన అంచనాల కంటే ఎక్కువగా చోటు చేసుకోవడం గమనార్హం.

"ప్రపంచవ్యాప్తంగా పలు సవాళ్లు నెలకొన్నప్పటికీ భారత ఎగుమతులు కొనసాగుతున్నాయి. ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో మంచి పెరుగుదల ప్రతిబింబిస్తుంది. ముడి చమురు ధరల వల్ల ఎగుమతుల్లో నెలవారీ హెచ్చు తగ్గులు ఎక్కువగా ప్రభావితమవుతాయి" అని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్వాల్ అన్నారు. గడిచిన జులైలో సేవల రంగం ఎక్స్‌పోర్ట్స్ 28.43 బిలియన్లుగా, దిగుమతులు 14.55 బిలియన్లుగా నమోదయ్యాయి. ఇంతక్రితం జూన్‌లో ఈ ఎగుమతులు 28.82 బిలియన్లుగా, దిగుమతులు 15.02 బిలియన్లుగా చోటుచేసుకున్నాయి. అంతర్జాతీయంగా అనేక సవాళ్లు నెలకొన్నప్పటికీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 800 బిలియన్ డాలర్ల ఎగమతులను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ ఇటీవల పేర్కొన్నారు.

అదరగొట్టిన హిందుస్తాన్ ఏరోనాటిక్స్

- రూ.1,437 కోట్ల నికర లాభాలు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఏరోక్రాఫ్ట్ తయారీ సంస్థ హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఎఎల్) ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 77 శాతం వృద్ధితో రూ.1,437 కోట్ల నికర లాభాలు సాధించింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.814 కోట్ల లాభాలు నమోదు చేసింది. ఇదే సమయంలో రూ.3,915 కోట్లుగా ఉన్న రెవెన్యూ.. గడిచిన క్యూ1లో 11 శాతం పెరిగి రూ.4,348 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం 18 శాతం ఎగిసి రూ.5,083 కోట్లుగా నమోదయ్యింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.4,325 కోట్ల ఆదాయం ప్రకటించింది.

కాఫీ డేకు కోర్టులో ఉపశమనం

చెన్నయ్ : కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్‌కు చెన్నయ్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యూనల్ (ఎన్‌సీఎల్‌టీ) ఉపశమనం కల్పించింది. దివాలా ప్రక్రియకు సంబంధించి ఎన్‌సీఎల్‌టీ ఇటీవల ఇచ్చిన ఆదేశాలపై బుధవారం స్టే విధించింది. రూ.228.45 కోట్ల ఎగవేత ఆరోపణలపై దివాలా ప్రక్రియ చేపట్టాలంటూ ఐడీబీఐ ట్రస్టీషిప్ సర్వీసెస్ దాఖలు చేసిన విజ్ఞప్తిని ఆగస్టు 8న ఎన్‌సీఎల్‌టీ బెంగళూరు బెంచ్ ఆమోదించిన విషయం తెలిసిందే. దీనిపై కాఫీ డే ఎంటర్‌ప్రైజెస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఈఓ మాళవిక హెగ్డే దాఖలు చేసిన పిటిషన్‌పై చెన్నయ్ బెంచ్ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి విచారణ జరిగే వరకు ఈ స్టే అమల్లో ఉంటుందని తెలిపింది.

ఓలా ఎలక్ట్రిక్‌కు రూ.346 కోట్ల నష్టాలు

బెంగళూరు : ప్రముఖ ద్విచక్ర విద్యుత్ వాహనాల కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ నికర నష్టాలు పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికం (క్యూ1)లో 346 కోట్ల నష్టాలు చవిచూసింది. గతేడాది ఇదే త్రైమాసికంలో రూ.288 కోట్ల నష్టాలు నమోదు చేసింది. గడిచిన క్యూ1లో కంపెనీ రెవెన్యూ 32.26 శాతం పెరిగి రూ.1,644 కోట్లుగా చోటు చేసుకుంది.

వోల్టా, ఓహెచ్ఎం ఆటోమోటివ్ భాగస్వామ్యం

హైదరాబాద్ : రైడింగ్ బుకింగ్ యాప్ వోల్టా, ఓహెచ్ఎం ఆటోమోటివ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యం ద్వారా అందరికీ విలాసవంతమైన, సౌకర్యవంతమైన, పర్యావరణ అనుకూల రవాణా సేవలను అందించాలని నిర్దేశించుకున్నాయి. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌కు కేవలం రూ.779 నుంచి రైడ్‌లను కల్పిస్తున్నట్టు తెలిపింది. ఈ ఒప్పందంపై వోల్టా యాప్ వ్యవస్థాపకుడు షషికాంత్ కనపరి. ఓహెచ్ఎం ఆటోమోటివ్ సీఈఓ రాజా విక్రమ్ ఒప్పందంపై సంతకాలు చేశారు. 600 కంటే ఎక్కువ వాహనాలతో, ఓహెచ్ఎమ్ పర్యావరణహిత రవాణా పరిష్కారాలను అందించడంలో ముందుందని రాజా విక్రమ్ పేర్కొన్నారు.

ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండిపెండెన్స్ డే ఆఫర్లు

న్యూఢిల్లీ: ప్రముఖ ఎలక్ట్రానిక్స్ ఉత్పత్తుల బ్రాండ్ ఎల్‌జీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. ఫ్రీడమ్ ఆఫర్లలో భాగంగా వినియోగదారులు 26 శాతం వరకు క్యాష్ బ్యాక్ లేదా గరిష్టంగా రూ.40,000 వరకు డిస్కౌంట్ పొందవచ్చని తెలిపింది. అర్హులైన కస్టమర్లు రూ.15 డౌన్ పేమెంట్‌తో తమ ఉత్పత్తులను కొనుగోలు చేయవచ్చని పేర్కొంది.


సెప్టెంబర్ 11న ఎంజీ విండ్సర్ విడుదల

గూర్‌గావ్ : జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా కొత్తగా తన మూడో విద్యుత్ కారును ఆవిష్కరించనుంది. సెప్టెంబర్ 11న విండ్సర్ ఈవీని విడుదల చేయనున్నట్లు ఆ కంపెనీ ప్రకటించింది. ఈ వాహనాన్ని 50.6 కిలోవాట్ల ఎల్ఎఫ్‌పీ బ్యాటరీ ప్యాక్‌తో తీసుకొస్తోంది. సింగింగ్ చార్జింగ్‌తో 460 కిలోమీటర్ల దూరం ప్రయాణించనుందని కంపెనీ వర్గాలు తెలిపాయి. కేవలం 30 నిమిషాల్లోనే 30-100 శాతం చార్జింగ్ అవుతుందని వెల్లడించాయి.

రాయల్‌ఓక్ ఫర్నీచర్ స్టోర్‌లో బిగ్ ఫ్రీడమ్ సేల్

హైదరాబాద్ : ప్రముఖ ఫర్నిచర్ బ్రాండ్ అయిన రాయల్‌ఓక్ ఫర్నిచర్ తమ స్టోర్‌లో బిగ్ ఫ్రీడమ్ సేల్ ఆఫర్లను అందిస్తున్నట్లు తెలిపింది. 10,000 పైగా ఫర్నీచర్, గృహాలంకరణ వస్తువులపై 31 ఆగస్టు 2024 వరకు ప్రత్యేకమైన బిగ్ ఫ్రీడమ్ సేల్‌ను కూడా పరిచయం చేస్తోంది. రూ.75,000కు పైగా షాపింగ్ చేసే కస్టమర్లు పలు ఉచిత ఫర్నీచర్ వస్తువులను పొందవచ్చని పేర్కొంది. కొత్తగా అందుబాటులోకి తెచ్చిన కరీంనగర్‌లోని తమ స్టోర్‌లోనూ అసాధారణమైన ఫర్నీచర్ డిజైన్‌లు లభ్యమవుతాయని తెలిపింది.

కెనరా విద్యా జ్యోతి స్కాలర్‌షిప్‌లు పంపిణీ



హైదరాబాద్ : ప్రభుత్వ రంగంలోని కెనరా బ్యాంక్ బుధవారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కెనరా విద్యా జ్యోతి స్కాలర్‌షిప్ కార్యక్రమాన్ని చేపట్టింది. హైదరాబాద్‌లోని కెనరా బ్యాంక్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కాస్ట్స్ నేషనల్ కమిషన్ డైరెక్టర్ జి సునీల్ కుమార్ బాబు, తెలంగాణ ఎస్‌సి, ఎస్‌టి కమిషన్ ఛైర్మన్ బిక్కి వెంకటయ్య, కెనరా బ్యాంక్ సర్కిల్ హెడ్ బి చంద్ర శేఖర్ పాల్గొన్నారు. ఈ కార్పొరేట్ సామాజిక సేవ (సిఎస్ఆర్) కార్యక్రమంలో భాగంగా తెలంగాణలోని 1236 మంది ఎస్‌సి, ఎస్‌టి మెరిట్ విద్యార్థినీలకు రూ.49.44 లక్షలు స్కాలర్‌షిప్‌లను పంపిణీ చేయనున్నట్లు ఆ బ్యాంక్ వెల్లడించింది.

నిధుల సమీకరణలో శ్రేస్తాఫిన్‌వెస్ట్ దృష్టి

Srestha Finvest Limited

హైదరాబాద్ : ఫైనాన్సియల్ సొల్యూషన్స్ సంస్థ శ్రేస్తాఫిన్‌వెస్ట్ బోర్డు ఆగస్టు 19న భేటీ కానున్నట్లు ప్రకటించింది. ఆ సమయంలో నిధుల సమీకరణ ప్రతిపాదనలపై చర్చించనున్నట్లు పేర్కొంది. ఈక్విటీ షేర్లు లేదా కన్వర్టేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ లేదా ఇతర సెక్యూరిటీలను జారీ చేయడం ద్వారా నిధులు పొందే యోచనలో ఉన్నట్లు వెల్లడించింది. ఇందుకోసం మర్చంట్ బ్యాంకర్లు, ఆర్థిక నిపుణులు, లీగల్ అడ్వైజర్లను నియమించుకోవాల్సి వస్తుందని పేర్కొంది. దీనికి పలు రెగ్యూలేటరీ అనుమతులు పొందాల్సి ఉంటుంది.

ఇజ్రాయిల్‌కు మరో విడత అమెరికా ఆయుధాలు !

- 2వేల కోట్ల డాలర్ల విలువైన ఆయుధ సరఫరాకు పచ్చజెండా
- గాజాలో 40వేలు దాటిన మృతులు



గాజా, వాషింగ్టన్ : ప్రపంచ దేశాలు, అంతర్జాతీయ సంస్థలు ఎంత మొత్తుకుంటున్నా పెడచెవిన పెట్టి మూర్ఖంగా, నిరంకుశంగా గాజాపై ఇజ్రాయిల్ దాడులు కొనసాగిస్తుంటే, దానికి మద్దతుగా అమెరికా తన వంతు సాయాన్ని అందిస్తూ దాడులకు ఆజ్యం పోస్తోంది. తాజాగా ఇజ్రాయిల్‌కు 2వేల కోట్ల డాలర్ల విలువ చేసే ఆయుధాల అమ్మకాలకు అమెరికా పచ్చజెండా ఊపింది. హమాస్ చీఫ్ హనియె హత్యకు ప్రతీకారంగా తాము ఇజ్రాయిల్ దాడులు చేసి తీరుతామని ఇప్పటికే ఇరాన్, మరోవైపు హిజ్బుల్లా ప్రకటించిన నేపథ్యంలో ఆ దాడులకు సమాయత్తమయ్యేలా ఆయుధాలను అమెరికా అందచేస్తోంది. గాజాలో, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో అంతర్జాతీయ చట్టాలను ఇజ్రాయిల్ బలగాలు పదే పదే ఉల్లంఘిస్తున్నాయని సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నా అమెరికాకు చీమ కుట్టినట్లు కూడా అనిపించడం లేదు. ఇజ్రాయిల్‌కు వత్తాసు పలుకుతునే వుంది. తాజాగా ఆమోదించిన ఆయుధాల అమ్మకాల్లో యుద్ధ విమానాలు, క్షిపణులు వున్నాయని అమెరికా విదేశాంగ శాఖ మంగళవారం ప్రకటించింది.ఇజ్రాయిల్ ఆత్మరక్షణ సామర్ధ్యాన్ని సముపార్జించుకోవడం అమెరికా జాతీయ ప్రయోజనాలకు కీలకమని అందువల్లే ఇజ్రాయిల్‌కు భద్రతకు అమెరికా కట్టుబడి వుందని విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ప్రకటించారు. బోయింగ్ ఎఫ్-15 యుద్ధ విమానాలు, గాల్లో నుండి గాల్లోకి ప్రయోగించగల అడ్వాన్స్‌డ్ మీడియం రేంజ్ క్షిపణులు, 120ఎంఎం ట్యాంక్ మందుగుండు, శక్తివంతమైన మోర్టార్లు, వ్యూహాత్మకమైన వాహనాలు ఇలా పలు రకాలు ఇజ్రాయిల్‌కు అందించే వాటిలో వున్నాయి. 50కి పైగా యుద్ధ విమానాలతో సహా కొన్ని ఆయుధాలను అందచేయడానికి సంవత్సరాలు కూడా పట్టవచ్చని భావిస్తున్నారు. 50వేల మోర్టార్ కాట్రిడ్జ్‌లు, 33వేల ట్యాంక్ షెల్స్‌తో సహా పలు పరికరాలు త్వరలో ఇజ్రాయిల్ చేరనున్నాయి. ప్రస్తుత, భవిష్యత్ శత్రు భయాలను ఎదుర్కొనడానికి ఈ ట్యాంక్ షెల్స్ బాగా ఉపయోగపడతాయని అమెరికా వ్యాఖ్యానించింది.

గాజాలో 56మంది మృతి

గత 24గంటల్లో గాజాలో 36మంది మరణించగా, బుధవారం ఉదయం సెంట్రల్, దక్షిణ గాజాల్లో జరిగిన దాడుల్లో మరో 20మంది మరణించారు. తాజా దాడులతో గాజాలో మృతుల సంఖ్య 40వేలు దాటింది. ఆక్రమిత్ వెస్ట్ బ్యాంక్‌లోని తమున్ పట్టణంపై ఇజ్రాయిల్ భద్రతా బలగాలు బుధవారం ఉదయం జరిపిన డ్రోన్ దాడిలో ఐదుగురు చనిపోయారు. గాజాలో ఇటీవల స్కూలుపై జరిగిన దాడి ఇజ్రాయిల్ ఉద్దేశ్యపూర్వకంగా చేసిందేనని ఐక్యరాజ్య సమితి మానవతా వ్యవహారాల సంస్థ భద్రతా మండలికి తెలియచేసింది. ఇటీవల పాఠశాలలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేయడాన్ని ఇజ్రాయిల్ ముమ్మరం చేసిందని పేర్కొంది. ఖాన్ యూనిస్‌పై ముమ్మరంగా దాడులు జరుపుతామని తక్షణమే ప్రజలు వెళ్లిపోవాలని ఇజ్రాయిల్ ఆర్మీ మళ్ళీ ఆదేశాలు జారీ చేసింది. ఖాన్‌యూనిస్ పట్టణంపై జరిపిన తాజా దాడిలో ముగ్గురు పిల్లలతో సహ ఐదుగురు మరణించారు.

పట్టణ సంస్థలకు అధికారాలు..వనరులు లేవు

- యూపీలో పరిస్థితులపై కాగ్ నివేదిక



న్యూఢిల్లీ : యూపీలోని పట్టణ స్థానిక సంస్థల(యూఎల్‌బీలు)కు అధికారాలు, వనరులు కరువయ్యాయి. వాటి మొత్తం నిధులలో 68.72 శాతం ప్రభుత్వ గ్రాంట్ల నుంచి, 16.16 శాతం మాత్రమే వాటి స్వంత రాబడి నుంచి సమకూరుతున్నాయి. ఈ విషయాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) గుర్తించింది. 74వ రాజ్యాంగ సవరణ అమలుపై పనితీరు ఆడిట్ నివేదిక.. చట్టం ప్రకారం మొత్తం 18 విధులను యూఎల్‌బీలకు అప్పగించటంలో యూపీ ప్రభుత్వం విఫలమైందని పేర్కొన్నది. దీనిని ఆగస్టు 8న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఏప్రిల్ 2015 నుంచి మార్చి 2020 మధ్య కాలాన్ని కవర్ చేసే ఆడిట్ నివేదిక.. యూఎల్‌బీల సంస్థాగత యంత్రాంగం కేటాయింపు, పనితీరులో లోపాలను గుర్తించింది.

మొత్తం 707 యూఎల్‌బీలలో.. 2017లో కేవలం 652 యూఎల్‌బీలకు మాత్రమే ఎన్నికలు జరిగాయి. దీంతో, ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికైన సంస్థతో యూఎల్‌బీలకు అధికారం ఇవ్వటానికి 74వ రాజ్యాంగ సవరణ చట్టం ఆదేశం ప్రాథమిక స్థాయిలో నెరవేరడం లేదని నివేదిక పేర్కొన్నది. శ్మశాన వాటికల నిర్మాణం, నిర్వహణ, ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రణాళికలు ఇంకా యూఎల్‌బీలకు అప్పగించని విధులు అని నివేదిక పేర్కొంది. 2017లో 653 యూఎల్‌బీలకు ఎన్నికలు జరగటానికి ఐదు నెలల పాటు డిలిమిటేషన్, రిజర్వేషన్లలో జాప్యానికి గల కారణాలపై పట్టణాభివృద్ధి శాఖ సమాధానం మౌనంగా ఉందని నివేదిక వివరించింది.

యూఎల్‌బీలు కూడా కనిష్ఠ ఆదాయాన్ని కలిగి ఉన్నాయని గుర్తించింది. కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే గ్రాంట్లపై ఆధారపడవలసి వచ్చిందని వివరించింది. "2015 నుండి 2020 వరకు రూ. 57,108.47 కోట్ల మొత్తం రాబడిలో.. యూఎల్‌బీల స్వంత ఆదాయం రూ. 9,230.84 కోట్లు. జీఎస్టీ కింద ఉపసంహరించబడిన పన్నుల కారణంగా యూఎల్‌బీలకు ఎటువంటి పరిహారం అందించబడలేదు" అని నివేదిక వివరించింది. మునిసిపాలిటీల అధికారాలు, విధులకు సంబంధించిన రాజ్యాంగంలోని 12వ షెడ్యూల్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధులు, బాధ్యతలను యూఎల్‌బీలకు అప్పగించాలని కాగ్ సిఫారసు చేసింది. సిబ్బంది నియామకంపై రాష్ట్ర ప్రభుత్వం యూఎల్‌బీలకు తగిన అధికారాలు ఇవ్వాలని కూడా సూచించింది.

మంజీరా అభయారణ్యానికి

'రాంసర్'గుర్తింపు కోసం ప్రతిపాదనలు



దీవుల్లో ఎన్నో రకాల జీవ వైరుధ్యాల జీవులు

అభయారణ్యాన్ని సందర్శించిన కేంద్ర బృందం

నవతెలంగాణ - మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

సంగారెడ్డి జిల్లా మంజీరా బ్యారేజీ సమీపంలో ఉన్న మంజీరా అభయారణ్యానికి 'రాంసర్' గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపినట్టు స్టేట్ వెట్లాండ్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రశాంతి తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'సౌభాగ్యత మిషన్' కార్యక్రమంలో భాగంగా మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన రెండు రోజుల వర్క్‌షాప్‌లో ఆయన పాల్గొన్నారు. అందులో భాగంగా ఐఎఎస్ అధికారుల కేంద్ర బృందం సీనియర్ ఐఎఎస్ అధికారి ప్రశాంతి ఆధ్వర్యంలో బుధవారం మంజీరా అభయారణ్యాన్ని సంద ర్శించారు. ఈ సందర్భంగా ప్రశాంతి మాట్లా డుతూ.. బయోడైవర్సిటీ కార్యక్రమాల్లో భాగంగా మంజీరా అభయారణ్యాన్ని రాంసర్ గుర్తింపు కోసం ప్రతిపాదనలు పంపామని తెలిపారు. మంజీరా నుంచి సింగూరు బ్యారేజీ వరకు మంజీరా నదిలో 20 చదరపు కిలో మీటర్ల విస్తీరణముందన్నారు. మంజీరా నదిలో తొమ్మిది దీవులున్నాయని, వీటిల్లో ఎన్నో రకాల జీవ వైరుధ్యాల జీవులు నివశిస్తున్నాయని తెలిపారు. 300 రకాల పక్షులు, 160 రకాల ఇతర జీవులు ఈ దీవుల్లో ఉన్నాయని అధికారులు గుర్తించినట్టు చెప్పారు. ఎన్నో అరుదైన జాతుల పక్షులు సైతం మంజీరా అభయారణ్యం వైల్డ్ లైఫ్ శాంక్చురిలో ఉన్నట్టు తెలిపారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ.. ప్రతేడాది వర్షాకాలం, శీతాకాలం, వేసవికాలంలో ఆయా సీజన్లకు అనుగుణంగా వివిధ రకాల వలస పక్షులు మంజీరా నది మధ్యలో ఉన్న ఈ తొమ్మిది దీవులకు వలస వస్తున్నట్టు తెలిపారు. రాంసర్ గుర్తింపు వల్ల మంజీరా అభయారణ్యానికి ప్రపంచ స్థాయి గుర్తింపు లభిస్తుందన్నారు. ఇందుకోసం అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు.

ఈ సందర్భంగా బోటుపై ఐఎఎస్ అధికారుల బృందం మంజీరా అభయారణ్యంలోని తొమ్మిది దీవుల సముదాయంలో విస్తరించి ఉన్న వైల్డ్ లైఫ్ శాంక్చురిని సందర్శించారు. అక్కడ ఏర్పాటు చేసిన ఫోటో ప్రదర్శనను సభ్యులు తిలకించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర బృంద సభ్యులు కీర్తి మాన వస్తీ, కల్వేరసన్, డాక్టర్ జాన్సె మాత్యూ, వికాస్ చంద్రగుప్త, శ్రీకాంత్, డాక్టర్ మనోజ్, చంద్రం సింగ్, రాంబాబు, సంబంధిత బృంద సభ్యులు, సంగారెడ్డి జిల్లా ఫారెస్ట్ అధికారి శ్రీధర్ పాల్గొన్నారు.

తెలంగాణకు 29, ఏపీకి 26 మెడల్స్

- దేశవ్యాప్తంగా 1,037 పతకాలు
- తెలంగాణకు చెందిన చదువు యాదయ్యకు రాష్ట్రపతి శౌర్య పతకం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పోలీసు, ఫైర్ సర్వీస్, హెూంగార్డ్, సివిల్ డిఫెన్స్ అధికారులకు వివిధ పోలీసు పతకాలను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ బుధవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా 1,037 మందికి గ్యాలంట్రీ/సర్వీసు పతకాలను అందజేయనుంది. ఈ మేరకు అవార్డుల జాబితాను విడుదల చేసింది. 213 మందికి గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జీఎం), ఒకరికి రాష్ట్రపతి శౌర్య పతకం (పిఎంజి), 94 మందికి విశిష్ట సేవ రాష్ట్రపతి మెడల్ (పిఎస్ఎం) మెడల్స్, 729 మందికి మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఎంఎస్ఎం) ప్రకటించింది.

దేశవ్యాప్తంగా ఒకే రాష్ట్రపతి శౌర్య పతకం (పిఎంజీ) ప్రకటించగా అది, తెలంగాణకు చెందిన చదువు యాదయ్యకు దక్కింది. ఇక గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జీఎం)లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి నాలుగు మెడల్స్, తెలంగాణకు ఏడు మెడల్స్ దక్కాయి. పిఎంఎస్‌ఎంలో ఏపికి రెండు, తెలంగాణకు మూడు మెడల్స్ దక్కాయి. ఎంఎస్‌ఎంలో ఏపికి 20, తెలంగాణకు 18 మెడల్స్ వచ్చాయి. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాలను పురస్కరించుకొని కేంద్ర హెూం శాఖ ఏటా రెండు సార్లు ఈ పోలీసు పతకాలను ప్రకటిస్తోంది.

తెలంగాణకు 29 మెడల్స్

రాష్ట్రపతి శౌర్య పతకం(పిఎంజి) తెలంగాణ పోలీసు శాఖకు చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్యకు లభించింది.

గ్యాలంట్రీ (శౌర్య) మెడల్స్ (జీఎం) సునీల్ దత్ (ఎస్‌పి), మోరా కుమార్ (డిప్యూటీ అసాల్ట్ కమాండర్ / రిజర్వ్ ఇన్స్పెక్టర్), శనిగరపు సంతోష్ (అసిస్టెంట్ అసాల్ట్ కమాండర్ / రిజర్వ్ సబ్-ఇన్‌స్పెక్టర్), అమిలి సురేష్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్), వెల్ముల వంశీ (జూనియర్ కమాండో /పోలీస్ కానిస్టేబుల్), కంపాటి ఉపేందర్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్), పాయం రమేష్ (జూనియర్ కమాండో / పోలీస్ కానిస్టేబుల్)కు దక్కాయి.

విశిష్ట సేవ కోసం రాష్ట్రపతి మెడల్స్ (పిఎస్ఎం) సంజయ్ కుమార్ జైన్ (ఎడిజి), కటకం మురళీధర్ (డిసిపి), ఫైర్ సర్వీస్ విభాగంలో వెంకటేశ్వర్లు కందిమల్ల (డ్రైవర్ ఆపరేటర్)కు దక్కాయి.

మెరిటోరియస్ సర్వీస్ మెడల్ (ఎంఎస్ఎం) అవినాష్ మొహంతి (పోలీస్ కమీషనర్), సయ్యద్ జమీల్ బాషా (కమాండెంట్), పి. కృష్ణమూర్తి (ఎఎస్‌పి), కొమరబత్తిని రాము (ఎస్ఐ), అబ్దుల్ రఫీక్ (ఎస్ఐ), ఇక్రమ్ అబ్ ఖాన్ (ఎస్ఐ), శ్రీనివాస మిశ్రా (ఎస్ఐ), కుంచాల బాలకాశయ్య (ఎస్ఐ), లక్ష్మయ్య (ఎఎస్ఐ), గుంటి వెంకటేశ్వర్లు (ఎఎస్ఐ), నూతలపాటి జ్ఞాన సుందరి (ఇన్‌స్పెక్టర్), ఫైర్ సర్వీస్ విభాగంలో మాధవరావు తెలుగు (లీడింగ్ ఫైర్‌మెన్), వాహెదుద్దీన్ మహ్మద్ (లీడింగ్ ఫైర్‌మెన్), హెూంగార్డ్ విభాగంలో లక్ష్మి బందోళ్ల (ఉమెన్ హెూం గార్డ్), మల్లేష్ మేడిపల్లి (హెూం గార్డ్), కవిత ఇంటూరి (ఉమెన్ హెూం గార్డ్), గాలయ్యా నమల (హెూం గార్డ్), సుమలత ఎనుముల (ఉమెన్ హెూం గార్డ్) దక్కాయి.

విద్యార్థినుల పట్ల

బస్ కండక్టర్ అసభ్య పదజాలం

- షాద్‌నగర్ డిపో ఎదుట తల్లిదండ్రులతో కలిసి నిరసన
- చర్యలు తీసుకోవాలంటూ డిపో మేనేజర్‌కు ఫిర్యాదు



నవతెలంగాణ-షాద్‌నగర్

చదువుల కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న విద్యార్థినుల పట్ల కండక్టర్ పరుషంగా ప్రవర్తిస్తున్న తీరును నిరసిస్తూ రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ బస్ డిపో ఎదుట విద్యార్థినులు వారి తల్లిదండ్రులతో కలిసి ధర్నా చేపట్టారు. షాద్‌నగర్ నుంచి కేశంపేట మండలంలోని సంగెం గ్రామానికి ప్రతిరోజూ ఉదయం సాయంత్రం వేళల్లో ఆర్టీసీ బస్సు నడుస్తుంది. ఇదే బస్సులో ఆయా గ్రామాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు చదువుల కోసం షాద్‌నగర్‌కు వస్తుంటారు. ఈ బస్‌కండక్టర్ రాములు తమ పట్ల పరుషంగా మాట్లాడుతూ బూతులు తిడుతున్నాడని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ అప్ డేట్ లేకపోయినా, బ్యాగ్‌లో నుంచి ఆధార్ బయటకు తీయడంలో ఆలస్యమైనా బండబూతులు తిట్టి మధ్యలోనే బస్ ఆపి దింపేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఆగ్రహించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు బుధవారం సంగెం గ్రామానికి వచ్చిన బస్‌లోనే షాద్‌నగర్ బస్ డిపో వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. విద్యార్థినుల పట్ల అసభ్య పదజాలాన్ని ఉపయోగించి ఇబ్బందులకు గురిచేసిన బస్ కండక్టర్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేశారు.

ఏపీలో సీనియర్ ఐపీఎస్‌లకు షాక్

- వెయిటింగ్‌లో వున్నా రోజూ హెడ్‌క్వార్టర్స్‌కు రావాల్సిందే
- 16 మందికి డీజీపీ మెమో

అమరావతి : వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక వెలుగు వెలిగిన సీనియర్ ఐపీఎస్‌లకు టీడీపీ కూటమి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. డీజీ స్థాయి అధికారులైన పీఎస్ఆర్ ఆంజనేయులు, పివి సునీల్‌కుమార్, అడిషనల్ డిజి స్థాయిలో వున్న ఎన్ సంజయ్‌తో కలిపి మొత్తం 16 మంది సీనియర్ ఐపీఎస్‌లకు డీజీపీ ద్వారకా తిరుమలరావు బుధవారం మెమో ఇచ్చారు. వెయిటింగ్‌లో వున్నా.. ప్రతిరోజూ పోలీస్ హెడ్ క్వార్టర్స్‌కు వచ్చి సంతకం చేసి ఉదయం పది నుంచి సాయంత్రం వరకు కార్యాలయంలో ఉండాలని మెమోలో పేర్కొన్నారు. సాయంత్రం రిజిష్టర్‌లో సంతకం చేసి వెళ్లాలన్నారు. కాంతి రాణా టాటా, కొల్లి రఘురామిరెడ్డి, ఆర్ఎస్ అమ్మిరెడ్డి, సి విజయరావు, విశాల్ గున్ని, రవిశంకర్ రెడ్డి, వై రిషాంత్ రెడ్డి, రఘువీరా రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, పి జాషువా, కృష్ణకాంత్ పటేల్, జి పాలరాజు తదితరులకు డిజిపి మెమో ఇచ్చారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర ఇంటెలిజెన్స్ చీఫ్‌గా పిఎస్ఆర్ ఆంజనేయులు, సీఐడీ చీఫ్‌గా పివివి సునీల్‌కుమార్, ఎన్ సంజయ్, సిట్ అధికారిగా కొల్లి రఘునాథ్‌రెడ్డి ఏకంగా చంద్రబాబుపైనే కేసు నమోదు చేసి అరెస్టు చేసి జైలుకు పంపడాన్ని టీడీపీ సీరియస్‌గా తీసుకుంది.

'స్మార్ట్' అదానీకే!

- మీటర్ల బిగింపులో గత సర్కారు బాటలోనే టిడిపి కూటమి ప్రభుత్వం
- ఎపిఇపిడిసిఎల్ పరిధిలో రూ.900 కోట్ల కాంట్రాక్టు



విశాఖ :ప్రభుత్వం ఏదైనా సరే అదానీ పట్టు కొనసాగుతోంది. గత జగన్ ప్రభుత్వ హయాంలో రూ.900 కోట్లతో ఎపిఇపిడిసిఎల్ పరిధిలోగల 11 జిల్లాల పరిధిలో సుమారు 10 లక్షల విద్యుత్తు కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లను బిగించాలన్న ఒప్పందాన్ని టిడిపి కూటమి ప్రభుత్వమూ కొనసాగించేందుకు సిద్ధమైంది. రాష్ట్రంలోని ఇపిడిసిఎల్‌లో భాగమైన శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో ప్రభుత్వ కార్యాలయాలకు, వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. విశాఖపట్నం కేంద్రంగా గల ఎపిఇపిడిసిఎల్ పరిధిలో విద్యుత్తు శాఖ ఉన్నతాధికారులు అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ పనులు చకచకా సాగేందుకు ఐటి సెంటర్ వింగ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. ఇక్కడ డేటాతో ముందుకు సాగుతున్నారు. ఈ నెల 9న విశాఖ నగరంలోని పబ్లిక్ హెల్త్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయంలో తొలి స్మార్ట్ మీటర్‌ను ఏర్పాటు చేశారు. ఇపిడిసిఎల్ పరిధిలోని 11 జిల్లాల్లో సుమారు 80 లక్షలు కనెక్షన్‌లుండగా వీటిలో ప్రభుత్వ కార్యాలయాలను గుర్తించి స్మార్ట్ మీటర్లు అమర్చనున్నారు. వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించి ఇప్పటికే అనకాపల్లి, శ్రీకాకుళం, తూర్పుగోదావరి జిల్లాల్లో కొన్నిచోట్ల స్మార్ట్ మీటర్లు బిగించినట్టు ఓ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 'ప్రజాశక్తి'కి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలు, వ్యవసాయ పంపుసెట్ల కనెక్షన్లు సుమారు 10 లక్షల వరకూ ఉన్నాయి. 2023 ఆగస్టులో అదానీ ఎనర్జీ కంపెనీతో జరిగిన ఈ ఒప్పందం ప్రకారం 2025 ఆగస్టులోగా 10 లక్షల కనెక్షన్లకూ స్మార్ట్ మీటర్లు బిగించాల్సి ఉండగా పనులు ఇప్పటికే నత్తనడకన సాగుతున్నాయని మరో ఇంజనీరు వెల్లడించారు. నెమ్మదిగా డొమెస్టిక్ వినియోగదారులకు స్మార్ట్ మీటర్లు అలవాటు చేస్తారన్న అనుమానాలు ప్రజల్లో నెలకొన్నాయి.

యుజిసి పనుల పురోగతి అంతంతే..

విశాఖలో భూగర్భ విద్యుత్ కేబుల్ (అండర్ గ్రౌండ్ కేబుల్) వర్క్స్ పనుల కాంట్రాక్టును 2022లో గత ప్రభుత్వం సుమారు రూ.1130 కోట్లతో అమలు చేయాలని ప్రణాళిక వేసింది. కేంద్ర ప్రభుత్వం రివేంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం (ఆర్‌డిఎస్ఎస్) కింద విశాఖపట్నంలో ఈ భూగర్భ పనులను తగరపువలస నుంచి ఆగనంపూడి వరకూ చేపట్టాలని ప్లాన్ చేసినా ఇంతవరకూ విశాఖ బీచ్‌రోడ్డు, పెదవాల్తేరులో మినహా అనుకున్నంతగా ఎక్కడా ఈ పనులు ముందుకు సాగలేదు. తెలంగాణకు చెందిన రాఘవ కన్‌స్ట్రక్షన్స్ ఈ కాంట్రాక్టును దక్కించుకోగా గడచిన కొద్ది నెలలుగా కాంట్రాక్టరు పత్తాలేకుండా పోయారని ఎపిఇపిడిసిఎల్ అధికారులు వాపోతున్నారు.

వర్షాకాలం, ఇతర తుపాన్ల వంటి విపత్తుల కాలంలో విద్యుత్తు వ్యవస్థకు నష్టాలు, సరఫరాలో ఇంటరప్షన్స్ వస్తున్న నేపథ్యంలో ప్రజలకు ఇబ్బంది రాకుండా అండర్ గ్రౌండ్ కేబుల్ వర్క్స్‌కు శ్రీకారం చుట్టినా జోన్ - 1 పరిధిలోని బీచ్‌రోడ్డుకే ఈ పనులు పరిమితం అయ్యాయి. మిగతా నగరం అంతా అవుతాయా ? లేదా ? అన్న మీమాంస కొనసాగుతోంది.